ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## గురువారం, డిసెంబర్ 27, 2001

**11శా. స. VI స. వాల్యూం -- IV సంబరు --1**

శకసంవత్సరము - **1923**, పుష్యం **-6**

***THURSDAY, THE 27th DECEMBER, 2001***

**11 L.A. VI S. VOL-- IV No. 1**
**6 - PAUSH , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఆరవ సమావేశము : ఏడవరోజు )

**గురువారము, డిసెంబర్ 27, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

**27.12.2001**

## విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ
7. సభాకార్యక్రమము
8. ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యంత ప్రజాప్రాముఖ్యంగల విషయములు

1. రాష్ట్రంలో కొబ్బరితోటలకు ఎరిఫైడ్ బగ్ వల్ల సంభవించిన నష్టం గురించి

2. నిరుద్యోగ సమస్య గ్రూప్ – II – తదితర పోస్టుల భర్తీ గురించి

9. సభాసమక్షములో ఉంచిన పత్రములు

10. సభాసమక్షములో పెట్టిన పత్రము

11. ప్రభుత్వ బిల్లులు

1. 2001, భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం . 44/2001)

2. 2001, భారత సుంకముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ఎల్.ఎ. బిల్లు నెం . 45/2001)

3. 2001, ఆంధ్రప్రదేశ్ అధికార భాష (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం . 46/2001)

4. 2001, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం .47/ 2001)

5. 2001, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ విద్యా సిబ్బంది (వేతన క్రమబద్దీకరణ) (సవరణ) బిల్లు

( ఎల్.ఎ.బిల్లు నెం .43/2001) ( ఆమోదించబడినది)

12. చట్టబద్ధ తీర్మానము

2001, ఆంధప్రదేశ్ సాధారణ అమ్మకపుపన్ను (సవరణ) ఆర్డినెన్సు

(ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు నెం .9/2001)

13. ప్రభుత్వ బిల్లు

6. 2001, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపుపన్ను (రెండవ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం . 49/2001)

(ఆమోదించబడినది)

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) ః అధ్యక్షా, రిటైర్‌మెంట్ అయిన వారికి కూడా డి.ఎ. చెల్లించాలి. అలా మాట్లాడడం బాగా లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః నువ్వు మాట్లాడిన దాని గురించి కాదు. ఊ అని లేసే సరికి ముసలివాడి లాగా లేశావని అన్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః మీరు కూడా ముసలి వాళ్లు అవుతారు. డిఎ అందరికీ ఇవ్వండి. ఇతర రాష్ట్రాలలో కూడా ఇస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా ఇంతకుముందు ఎప్పుడూ ఇచ్చేవారు. కనీసం ఇస్తామని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding the issue of Dearness Allowane (DA) to the employees of Autonomous Bodies, Public Enterprises etc., and to the pensioners due from July, 2001 and also implementation of Krishnaswami Panel direction has been dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding partial attitude of Government towards enhancement of DA for about seven lakh employees of Local, Aided and Autonomous Bodies in the State has been dis-allowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : నాలుగు లక్షల మందికి ఇస్తున్నారు. మిగిలిన వారికి ఇవ్వడం లేదు. దీని గురించి చర్చలో పెడితే అయినా వారికి కరుణ కలుగుతుందేమో. అన్ని పనులు చేసేది వారు. వారిని ప్రభుత్వం వదిలి పెడుతుంది ఫైనాన్సు మినిస్టరుగారు వారి మీద కరుణ, జాలి చూపించడం లేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ముప్పై సంవత్సరాలు వారితో పని చేయించుకొన్నారు. దాని గురించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. అది పెద్ద పాయింట్ కాదు. అది ఆనవాయితీగా ఇచ్చేది. Let them come out with a statement.

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కమ్ ఇన్ అనదర్ ఫార్మ్. I will allow.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : మేడమ్, మా రెక్వెస్ట్ ఏమిటంటే దాని మీద షార్ట్ క్వశ్చన్ వేశాము.దానిని అలౌ చేసినప్పుడు అది వస్తుంది కదా.

MADAM SPEKER: I will look into it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## హైదరాబాద్‌లో గులాబీ తోటలు

ప్ర. నెం .51(2775)

శ్రీ బి.కృష్ణయ్య (ఆత్మకూరు) –గౌరవనీయులైన చక్కెర, ఉద్యానవన శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాధానం తెలియ చేస్తారా?

అ. దేశంలోని చాలా అందమైన గులాబి తోటలలో ఒక దానిని హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్న మాట వాస్తవమేనా?
ఆ. అపురూపమైన గార్డెన్‌ను నెలకొల్పడానికి అధ్యయనం చేసి సలహాలు ఇవ్వడానికి వివిధ శాఖలలోని అధికారులు నగరంలోని గులాబి అభిమానులతో ప్రభుత్వం ఒక కమిటీని నియమించిన మాట వాస్తవమేనా?
ఇ.అయితే , సదరు గులాబి తోటను ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేయడమౌతుంది?

**చక్కెర, ఉద్యానవన శాఖామంత్రి(శ్రీ పి.నారాయణస్వామి నాయుడు)**

అ.అవునండీ.

ఆ. సంజీవయ్య పార్కులో ఈ తోటను అభివృద్ధి చేయడానికై రోజ్ గార్డెన్ కమిటీని ఏర్పాటు చేయడానికి హైదరాబాదు రోజ్ సొసైటీతో ప్రభుత్వం అంగీకరించింది.
ఇ. గులాబి తోట అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయడానికి హైదరాబాదు గులాబి సంఘం చర్యను తీసుకుంటుంది.

శ్రీ బి.కృష్ణయ్యః అధ్యక్షా, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సులో కూడా ఇటువంటి రోజ్ గార్డెన్ పెట్టడానికి ప్రపోజల్ ఉందా? సంజీవయ్య పార్క్‌లో పెడుతున్నారు. కాబట్టి ఇందిరాపార్క్‌లో కూడా ఈ రోజ్ గార్డెన్ పెట్టే ప్రపోజల్ ఉందా?

శ్రీ పి.నారాయణ స్వామి నాయుడుః ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్ ఒక సామెత ఉంది.

మేడమ్ స్పీకర్ః సామెత వద్దు. ప్రశ్న అడగండి.

శ్రీ డి.నాగేందర్ః మంత్రిగారు సమాధానం చెబుతూ సంజీవయ్య పార్క్‌లో రోజ్ గార్డెన్ పెడుతున్నామని అన్నారు. Existing Public Garden is one of the biggest Rose Gardens not only in Hyderabad but in the entire State. ఇది మాత్రమే. ఉన్నది ఊడ్చుకుపోతే లేని దాని గురించి ఏమిటి? ఎగ్జిస్టింగ్‌లో ఉన్న పబ్లిక్ గార్డెన్స్‌ను గురించి ముందు చేయండి. ఈ మధ్య కాలంలో a number of shows have been organised in Jubilee Hall. ఫ్లవర్ షోస్ కంపేర్ చేసినట్లయితే వేరే స్టేట్స్ నుండి వచ్చే ఫ్లవర్స్, ఇతరత్రా ఉన్నాయో అవన్నీ చూసి చాలామంది అట్రాక్ట్ అవుతున్నారు. ఈ మధ్య కాలంలో ఫ్లవర్ షో జరిగింది. దీనిలో ప్రకృతి వల్ల ఫ్లవర్స్ ద్వారా ఏకాగ్రతను పెంచే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ రకంగా ఫ్లవర్స్ ఇతర స్టేట్స్ నుండి వచ్చిన వాటిని మన దగ్గర ఉత్పత్తి చేయడానికి ఆలోచన చేస్తున్నారా? పబ్లిక్ గార్డెన్స్‌లో కూడా చాలా పెద్ద రోజ్ గార్డెన్ ఉండేది. దానిని పెద్దగా చేస్తారా?

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం) : ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పెడుతుంది. ప్రభుత్వ కార్యాలయాలలో క్లీన్ చేస్తున్నారు. కాని గ్రీన్ చేయడం లేదు. గ్రీన్ ప్లాంటేషన్ క్రింద ప్రభుత్వ కార్యాలయాలతోబాటు కొన్ని సంస్థలను ప్రోత్సహించే రీతిగా ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పి.నారాయణస్వామి నాయుడుః అధ్యక్షా, ఇందిరాపార్క్‌లో గులాబీలు పెంచుతున్నాము. కాని జాతీయ స్థాయిలో చక్కని గులాబి తోట ప్రతి పార్క్‌లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. పబ్లిక్ గార్డెన్ అభివృద్ధికి కూడా ఒక ప్రణాళిక తయారు చేశారు. దానిని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, హైదరాబాదు పట్టణానికి ఈ దిశలోనే అతి సుందరమైనటువంటి రోజ్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్న మాట గౌరవ మంత్రివర్యులు చెప్పడం జరిగింది. ఈ రోజ్ గార్డెన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఎంత డబ్బు వెచ్చిస్తుంది? ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్నారా? రోజ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతుందా? అనేది తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను అడిగేది గులాబి తోటలకు సంబంధించినది కాదు . కాని ఇది హార్టీకల్చర్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఒక అథారిటీ ఉంది. విజయ నగరం జిల్లాకు సంబంధించి హార్టీకల్చర్‌లో ఇబ్బందులున్నాయి. మా

జిల్లాకు ఒక అథారిటీ ఉంది. వారు , వారి ప్రాంతంలో తోటలు వేసిన వారి దగ్గరకు వెళుతున్నారా? దీనిని రెవ్యూ చేశారా? దీని గురించి సూటిగా చెప్పమనండి.

ఉ . 8 . 40

శ్రీ పి . నారాయణస్వామి నాయుడు : అధ్యక్షా, ప్రభుత్వం నియమించిన గులాబీ సంఘసభ్యుల పేర్లను నేను చదువుతాను . డా . పి . ఎస్ . రావు, శ్రీ నవాబ్ అలిఖాన్, శ్రీ ఎన్ .జి . రెడ్డి, వి.ఎల్.ఎన్ . ప్రసాద్, డా . ఎస్ .ఎన్ . గౌడ్, శ్రీ ఎం .ఎం . హుస్సేన్, శ్రీ విజయ గాంధి, శ్రీమతి ఇందిర సుబ్బరామిరెడ్డి, శ్రీ టి . తిరుమల చంద్రశేఖర్, శ్రీమతి బి . విజయలక్ష్మి, శ్రీ బోసు బాబు, శ్రీ అలీమ్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనరు, ఉద్యానవనశాఖ అధికారి సలహాదారు, ఉద్యానవనశాఖ అసిస్టెంటు డైరెక్టరు, ఉద్యావన శాఖ అధికారి మునిసిపల్ కార్పొరేషన్, అదే విధంగా సలహాదారులు శ్రీ ఎం .ఎస్ . శ్రీ రాఘవన్ ఒ.ఎ.ఎస్ . తమిళనాడు మెంబరు శ్రీ కస్తూరి రంగన్, కర్నాటక నుంచి రామారావు, జగదల్‌పూర్ నుంచి వీరితో కమిటిని వేయడం జరిగింది . దీని ద్వారా ప్రభుత్వం కోట్ల ది రూపాయల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కార్పొరేషన్లలో కెళ్లా ఆంధ్ర రాష్ట్రంలో హైదరాబాదు నగరాన్ని అందమైన గులాబి తోటలతో అభివృద్ధి చేయడానికి గత జనవరి 7, 2001న హైదరాబాదులో జరిగిన– దేశ వ్యాప్తంగా జరిగిన గులాబీ ప్రదర్శనలో ఈ ప్రభుత్వం గులాబిల తోటల విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నది . ఈ బాధ్యతను హైదరాబాదులోని గులాబీ తోటల అభివృద్ధి సంఘానికి అప్పగించడం జరిగింది . ఈ సంఘం గులాబీ తోటలను అభివృద్ధి చేస్తుంది . మొదట సంజీవయ్య పార్కులో అభివృద్ధి చేయడానికి 6 ఎకరాలు భూమిని కేటాయించడం కూడా జరిగింది . ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం ఇప్పుడు చదివిన పేర్లతో , సంఘ సభ్యులతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది . అధ్యక్షా, అదేవిధంగా హైదరాబాదులో గులాబీ సంఘం వారు ఢిల్లీలోని కంపెనిని నియమించారు . కావలసినవ సదుపాయాలు ప్రభుత్వం సమకూర్చుకొనుటకు అంగీకరించింది . దీనిని అతి త్వరలో పూర్తి చేయుటకు కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం వుంది . ఈ గార్డెన్‌కు సుమారు 34 లక్షల 48 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు . ఈ కార్యక్రమం ఫిబ్రవరిలో మొదలు పెట్టి, 10 మాసాలలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకునేటటువంటి పరిస్థితులున్నాయి . కాబట్టి, ఎవరికీ ఎటువంటి అనుమానం లేకుండా ఈ పార్కును సుందరవనంగా తయారు చేయడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

## పిల్లలకు వారం వారం ట్రాఫిక్ శిక్షణా తరగతులను ప్రవేశపెట్టుట

ప్ర . నెం . 52(3124.)

సర్వశ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి) , సీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం) , కె దయాకర్ రెడ్డి (అమరచింత) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) పిల్లలకు ట్రాఫిక్ ఎడ్యుకేషన్‌ను భోదించడానికి పాఠశాలల్లో వీక్లీ ట్రాఫిక్ శిక్షణ తరగతులను ప్రవేశపెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిన విషయం వాస్తవమేనా :

ఆ) రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వ్యక్తులకు అత్యవసర వైద్య సహాయాన్ని అందించడానికి, వారిని తరలించడానికి హైవే పెట్రోలింగ్‌ను ప్రవేశపెట్టబోతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే పాఠశాలలో దీనిని ఎప్పుడు ప్రవేశపెట్టడం జరుగుతుంది?

**హోం శాఖ మంత్రి (శ్రీ టి . దేవేందర్ గౌడ్ ):**

అ) ముఖ్యమైన నగరాలు, పట్టణాల పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహనలో శిక్షణ ఇప్పుడు జరుగుతుంది .

ఆ) అవునండి . ఇది ప్రభుత్వ పరిశీలనలో వుంది .

ఇ) త్వరలో ప్రవేశపెట్టడం అవుతుంది .

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా మంచిది . చాలా ప్రధానమైంది కూడా . తమరు ఒక నిముషం టైమ్ ఇవ్వాలి . పిల్లలకు ట్రాఫిక్ ఎడ్యుకేషన్ అనేది చాలా మంచి అంశమే . అయితే ఇది ఒక్క పట్టణాలకే పరిమితం చేస్తామంటున్నారు . సామాన్యంగా, పల్లెటూరుల నుంచే నేషనల్ హైవేస్ పోతాయి . విద్యాశాఖ – 5 – 6 తరగతి పిల్లలకు ట్రయినింగు ఇచ్చే విధంగా ప్రవేశపెట్టితే బాగుంటుంది . అది ప్రవేశపెడతారా? రెండవది – నేషనల్ హైవేస్‌లో పెట్రోలింగు స్క్వాడును పెడతారని అన్నారు . ఇది తమరు వినాలి అధ్యక్షా . రాష్ట్రంలో అయ్యే ఎక్సిడెంట్లు 72 పర్సెంటు నేషనల్ హైవేస్‌లో జరుగుతున్నాయి . అయితే, మంత్రిగారు ఈ ఎక్సిడెంట్సుకు గురి అయినవారిని, ఈ పెట్రోలు స్క్వాడ్ వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లడానికి పెట్టారు . చాలా మంచిదే కాని, నేషనల్ హైవేస్ నెం . 5 లో ఎక్సిడెంట్సు ఎక్కువగా జరుగుతున్నాయి . ఎక్సిడెంట్సు కావడానికి మూడు కారణాలు ఉన్నాయి . ముఖ్యముగా మీకు తెలుసు – మీ నియోజవర్గం లో రెండు జిల్లాలలో నేషనల్ హైవే వుంది . 30 కి .మీ . వుంది . ఒక సంగతి మీకు తెలుసు . మొన్న 9 మంది చనిపోతే ఆరోజున వెంటనే ఆపద్బంధువును ఇచ్చిన సంగతి తెలుసు – మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను . కేవలం ఎక్సిడెంట్సులో గురైన వారిని తీసుకెళ్లడమే కాకుండా ఇంకా ఇతర డ్యూటీలు వారికి కేటాయించాలి . ఎక్సిడెంట్సు జరగడానికి ముఖ్యంగా మూడు కారణాలు వున్నాయి . డ్రైవర్సుకు దారిలో వెళ్తున్నప్పుడు మంచి భోజనం దొరుకుతుంది . త్రాగడానికి లిక్కర్ దొరుగుతుంది . సెక్సు వర్కర్సు విపరీతంగా వున్నారు . నేషనల్ హైవేలో ప్రయాణం చేస్తున్నప్పుడు చూస్తున్నాము . ఒక డ్రైవరు ఈ మూడు కారణాల వల్ల మరియు డ్రింకు చేసి, సముద్రం ప్రక్కన వున్న నేషనల్ హైవేలో చల్లగాలి వుండడం వల్ల నిద్ర రావడం వల్ల విపరీతంగా ఎక్సిడెంట్సు జరుగుతున్నాయి . ఎక్సిడెంట్సుకు కారణమైన, లిక్కర్, సెక్సు వర్కర్సు వగైరా వాటిని కూడా అరికట్టడానికి ఈ పెట్రోలింగు స్క్వాడ్‌కు ఈ డ్యూటీలు కూడా అప్పచెప్పితే కొంతవరకు నిరోధించడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను . నేషనల్ హై వే 5 లో ప్రతి రోజూ కూడా మా జిల్లా మేరకు 5 ఎక్సిడెంట్సు జరుగుతున్నాయి . ఈ మూడు విషయాలుపై చర్యలు తీసుకోవాలి . ప్రతి డ్రైవరు 15 – 20 రోజులు డ్యూటీ చేస్తారు . 20 రోజులు నిద్ర లేకపోవడం వల్ల ఎక్సిడెంట్సు జరుగుతున్నాయి . వీటిని నిరోధిస్తారా?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, శ్రీ గద్దెబాబూరావు మాట్లాడుతూ స్కూలు చిల్డ్రన్ పట్టణ ప్రాంతంలో వున్న వారికి మాత్రమే ఎడ్యుకేట్ చేయడం జరుగుతుందాయని అడిగారు . గ్రామీణ ప్రాంతం విద్యార్థులకు కూడా ఈ సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు . ఈవెన్ పట్టణ ప్రాంతాలలో వున్న అన్ని స్కూల్సును కవర్‌చేయడానికి సాధ్యం కావడం లేదు . ఎందుకంటె, ఇక్కడ ట్రాఫిక్ అనే చాలా ముఖ్యమైన సమస్యగా తయారైంది . మేము సర్వే చేయించాము . మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన పట్టణాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఏ విధంగా పోలీసు యంత్రాంగం సహకరించాలి, ఏ విధంగా ఇప్పుడు చేస్తున్న సేవలు సరిపోతాయి, ఇంకా ఏదైనా రంగంలోసేవలు తక్కువ ఉన్నాయా యని భావిస్తున్నారాయని సర్వే చేస్తే మెత్తం అన్ని సిటిస్‌లలో ఇంచుమించుగా ఫస్టు ప్రయారిటిగా ట్రాఫిక్ అని వ్రాశారు . ట్రాఫిక్ సమస్య వల్ల చాలా ఇబ్బంధి పడుతున్నాము – ట్రాఫిక్ నిబందనలను ఇంప్లిమెంటు చేయాలని ఇన్‌ఫర్‌మేషన్‌అ వచ్చింది . అందువల్ల ట్రాఫిక్ ఎడ్యుకేషన్ అనేది స్టార్టు చేస్తే బాగుంటుందని స్కూలు చిల్డ్రన్ కు ఎడ్యుకేట్ చేయాలని అనుకున్నాము . ప్రతి స్కూలులో ఈ విధంగా వెళ్లి చెప్పాలంటె, స్టాఫ్ సరిపోదు . కనుక అక్కడ వున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సుకు ఈ ట్రాఫిక్‌పై సెన్స్‌టైజ్ చేస్తూ ట్రయినింగు ఇవ్వాలి అనుకున్నాము . So that they can in their turn train their students. లేకపోతే, టీచరును డెప్యూటేషన్‌పై ఇవ్వండి, వారంలో ట్రాఫిక్ గురించి ట్రయినింగు ఇస్తాము . ఇది, సిటిలో మొదట స్టార్టు చేస్తున్నాము . మళ్లీ గ్రామీణ ప్రాంతాలలో చేస్తాము . రూరల్ ఏరియాస్‌లో ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ లేవు . తరువాత, నెమ్మదిగా ఎక్సుటెండు చేయడానికి ప్రయత్నం

చేస్తాము అని మీద్వారా తెలియచేస్తున్నాను . హైవేస్‌కు సంబంధించి శ్రీ గద్దె బాబూరావుగారు అన్నట్లుగా ఎక్సిడెంట్సు చాలా జరుగుతున్నాయి . It is really a serious problem.

ఉ.8.50

మన రాష్ట్రంలో యాక్సిడెంట్స్ వల్ల 8 వేల మంది ప్రతి సంవత్సరం చనిపోతున్నారు. 20 వేల మంది వరకూ అంగవైకల్యం పొందుతున్నారు. వాస్తవంగా ఇది చాలా సీరియెస్ ప్రాబ్లం. ఈ సంవత్సరం కొంత తగ్గింది కానీ ఇంకా తగ్గించవలసిన అవసరం ఉంది. హైవే అథారిటీని క్రియేట్ చేసి, పెట్రోలింగ్ వెహికిల్స్‌ను ప్రవేశపెట్టడానికి ప్రోగ్రాంను తయారుచేశాము. దాంతో పాటు బేసిక్‌గా ట్రెయినింగ్ ప్రోగ్రాం ఇస్తే పెట్రోలింగ్‌తో పాటు, రెగ్యులేటరీ పవర్స్ కూడా ఇవ్వాలనే ఆలోచన ఉంది. హైవేస్ మీద ఇటువంటి సంఘటనలు జరగకుండా, ఎఫెక్టివ్‌గా పని చేసేట్లు ట్రెయినింగ్‌ను, కొన్ని పవర్స్‌ను ఇవ్వాలని అనుకుంటున్నాము.

SMT. R. SHOBA (Madanapalle) : Madam Speaker, I am very happy that the Government of Andhra Pradesh is going to take-up the high-way patrolling system in the State. In this connection, what I would like to know from the Hon'ble Minister for Home is that what is the total cost involved in it and whether sufficient staff is there with the Government to run such a system or is the Government going to recuirt necessary staff for that purpose?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : మేడమ్ స్పీకర్, ఇంతకు ముందు 10వ అసెంబ్లీలో కూడా ఈ ప్రశ్న వచ్చింది. మంత్రి గారు అప్పుడు పరిశీలిస్తామని చెప్పారు. హైవేస్ యాక్సిడెంట్స్ వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. యాక్సిడెంట్ కాగానే హైవే మీద పోయే వారు ఎవరయినా వారిని వెంటనే హాస్పటల్‌కు తీసుకుపోవాలంటే రిస్క్, ఎందుకని వదిలిపోతున్నారు కనుక వెంటనే వైద్యసహాయం అందక చనిపోవడం జరుగుతోంది. ఆ రకంగా తోటి పాసింజర్స్ వారిని హాస్పటల్‌కు తీసుకువెడితే, వారిని కేసులలో ఇన్‌వాల్వ్ చెయ్యడం వంటివి లేకుండా, ఇన్సెన్టివ్స్ ఏవయినా ఇచ్చే ఆలోచన చేస్తారా? హైవే పెట్రోలింగ్ తదితర చర్యలు ఖర్చుతో కూడుకున్నవి. ఎంత బడ్జెట్ పెట్టారు? 10వ సెషన్‌లోనే దానిని ఆలోచిస్తామన్నారు. ఆ ఆలోచన ఎంత వరకూ వచ్చింది? చట్టంలో అటువంటివేమయినా పొందుపరుస్తారా?

డా. డి. శివరాం (కందుకూరు) : హైవే యాక్సిడెంట్స్‌లో వెంటనే బాధితులను హాస్పటల్‌లో చేరిస్తే 50 శాతం యాక్సిడెంట్స్‌లో సేవ్ అయ్యే అవకాశం ఉంటుంది. అక్కడ నుంచి షిఫ్ట్ చేసే బదులు, హైవే ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న చోట 100 కి.మి పరిధిలో ట్రామా సెంటర్స్ పెట్టడం, ఫస్ట్ ఎయిడ్ సదుపాయం, ఆర్థోపెడిక్ సర్జన్ ఉండేలా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. 8 వేల మంది ప్రతి సంవత్సరం చనిపోతున్నారని చెప్పారు. ఈ రకంగా ఏర్పాటు చేస్తే 4 వేల మందినయినా సేవ్ చేసే అవకాశం ఉంటుంది. ఆలోచిస్తారా?

శ్రీ జె. రత్నాకర రావు (బుగ్గారం) : కరీంనగర్ జిల్లాలో నేషనల్ హైవేస్‌కు సంబంధించిన రోడ్స్ చాలా ఉన్నాయి. మంత్రిగారు చెప్పారు. రూరల్‌లో ఈ కార్యక్రమం తీసుకోడానికి లేదని అన్నారు. కానీ నేషనల్ హైవేస్ గల సిటీస్‌లో అయినా కనీసం తీసుకోవలసిన అవసరం ఉంది. యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. యాక్సిడెంట్ జరిగిన వెంటనే డ్రైవర్ లైసెన్స్ సస్పెండ్ చేసేలా పోలీసులు చర్య తీసుకోవాలి. యాక్సిడెంట్ కాగానే ఏదో రకంగా డబ్బు ఇచ్చో, ఏదో విధంగా బ్రేక్ ఫెయిల్ అయిందని చెప్పో, తప్పుకుంటున్నారు. కరీంనగర్ నుంచి ఇక్కడకు రావాలంటే చాలా ప్రమాదంగా ఉంటోంది. రోడ్ యాక్సిడెంట్స్ విషయంలో డ్రైవర్స్ మీద ప్రభుత్వపరంగా తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, శోభ గారు బడ్జెట్ గురించి, స్టాఫ్ గురించీ అడిగారు. అవైలబుల్ స్టాఫ్‌లోనే రీఅడ్జస్ట్ చేసి చెయ్యాలని ఉంది. వెహికిల్స్‌కు రు. 5 కోట్లు మినిమం అవసరం. 60 వెహికిల్స్ కావాలని ఐడెంటిఫై చేశాము. దశలవారీగా చెయ్యాలనే ఆలోచన ఉంది. ఆ విధంగా కొన్ని ప్రాంతాలలో ప్రారంభించాము. మిగతా చోట్ల ఎక్స్‌టెండ్ చేస్తాము. కన్నా లక్ష్మీనారాయణగారు చెప్పారు.  డెత్స్ బాగా జరుగుతున్నాయి కనుక పెట్రోలింగ్‌కు వెహికిల్స్ ఎప్పటి లోగా ఇస్తారన్నారు. గతంలోచెప్పాను. హైవే అథారిటీ గురించి చెప్పాము. పోలీసు డిపార్ట్‌మెంట్ మాత్రమే కాకుండా ఇతర శాఖలు కూడా ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. ఆర్ అండ్ బి వారు రోడ్స్ వేస్తారు. యాక్సిడెంట్ జోన్స్‌లో ఇంజనీరింగ్ విభాగం వారు చాలా మార్పులు చెయ్యాలి. దానిని పాయింట్ అవుట్ చేశాము. మెడికల్ డిపార్ట్‌మెంట్‌ని కూడా ఇన్‌వాల్వ్ చేస్తున్నాము. స్పెసిఫిక్‌గా కొన్ని హాస్పటల్స్‌ను ఐడెంటిఫై చేసి, నియర్‌బై హాస్పటల్‌కు రషఫ్ చేసేలా చూడాలి. శివరాంగారు చెప్పారు. వెంటనే గంటలోగా హాస్పటల్‌కు తీసుకువెడితే 50 శాతం మరణాలు తగ్గుతాయి అన్నారు. ఆ రకంగా ఏర్పాటు చెయ్యాలని ప్రయత్నం ఉంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: నేను అడిగింది అది కాదు. హైవేస్ మీద యాక్సిడెంట్స్ జరిగితే తోటి వారు ఆ పేషెంటును హాస్పటల్‌కు తీసుకువెడితే ఆ కేసులో వారిని ఇన్‌వాల్వ్ చెయ్యకూడదు. ఆ రకంగా ఇన్‌వాల్వ్ చేస్తున్నారనే పట్టించుకోవడం లేదు రిస్క్ ఎందుకు అని. శివరాంగారు చెప్పారు. ఇన్‌టైంలో హాస్పటల్‌కు తీసుకువెళ్లడం ప్రధానం. ఆ రకంగా తీసుకువెళ్లిన వారికి ఏదయినా ఇన్సెన్టివ్ ఇస్తారా? ఇన్సెన్టివ్ సంగతి ఎట్లా ఉన్నా, సాక్ష్యాలని చెప్పి, వారిని కేసులో ఇన్‌వాల్వ్ చెయ్యడం, హెరాస్‌మెంట్ వంటివి లేకుండా చేస్తారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: వారు చెప్పింది వాస్తవమే. చాలా మంది కేసులలో ఇన్‌వాల్వ్ చేస్తారని, చూస్తూ ఊరుకుంటారు. వారు చెప్పింది తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గత సారే చెప్పారు. ఆలోచిస్తామన్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:  డెఫినిట్‌గా ఆలోచిస్తాము. హైవే ఫెసిలిటీస్ గురించి శివరాంగారు చెప్పారు. నిజమే. ఫెసిలిటీస్ ఇంప్రూవ్ కావాలి. ఒకేసారి అంతటా చెయ్యలేము. గ్రాడ్యువల్‌గా ఇంప్రూవ్ చేస్తాము. రత్నాకర రావు గారు చెప్పారు. లైసెన్స్ విషయంలో వారు చెప్పింది వాస్తవమే. ఇంటర్‌స్టేట్ వెహికిల్స్ కూడా వస్తూ ఉంటాయి.  వెంటనే చర్య తీసుకునే ప్రపోజల్ ఉంది.

ఉ. 9.00

## ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగం ఉర్దూలో పరీక్షలు రాసే సౌకర్యాన్ని కల్పించుట

ప్ర. సెం. 53(3584)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్) , సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) , అక్బరుద్దీన్ ఒవైసీ (చాంద్రాయణగుట్ట) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థాపించిన తేదీ నుండి డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలలోని అభ్యర్థులను వారి బోధన మాధ్యమంతో సంబంధం లేకుండా ఉర్దూ, తెలుగు భాషలలో పరీక్షలను వ్రాయడానికి అనుమతించడం జరిగిన విషయం వాస్తవమేనా?
ఆ) ఉస్మానియా విశ్వవిద్యాలయం, దూర విద్యను అభ్యసిస్తున్న అభ్యర్థులకు ఉర్దూ భాషలో పరీక్షలను వ్రాయడానికి ఈ సౌకర్యాన్ని కల్పించలేదన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఉస్మానియా విశ్వవిద్యాలయం, దూరవిద్య విధానంలో అందిస్తున్న డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులలో ఉర్దూ మాధ్యమంలో పరీక్షలను వ్రాయడానికి ప్రభుత్వం అనుమతించడం జరుగుతుందా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ కరణం రామచంద్రరావు)**

అ) అవునండీ , 1918 నుచీ 1948 వరకు డిగ్రీ, పి.జి స్థాయి అభ్యర్థులు ఉర్దూలో పరీక్షలను వ్రాయడానికి అనుమతించడం జరిగింది. ఇప్పటికీ అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు మాత్రమే ఆదేశాలు ఇచ్చిన చోట ఉర్దూ, తెలుగు భాషలలో విద్యార్థులు పరీక్షలు వ్రాయడానికి అనుమతించడమయింది. ప్రభుత్వం ఇటీవల ఎం.ఎ (ఎకనామిక్స్) కోర్సును ఉర్దూలో మంజూరు చేయడం జరిగింది. ఈ విద్యార్థులు ఉర్దూ భాషలో వ్రాయవచ్చును.
ఆ) లేదండీ. దూర విద్యా విధానంలో బి.ఎ, బి.కాం కోర్సులలో ఉర్దూ భాషలో విద్యార్థులు పరీక్షలను వ్రాయడానికి అనుమతించడమయింది. అయితే, దూర విద్యా విధానంలోని ఎం.ఎ, ఎం.ఎస్‌సి, ఎం.కాం వంటి పి.జి కోర్సులలో విద్యార్థులు ఇంగ్లీషు, తెలుగు భాషలలోనే పరీక్షలు వ్రాయడానికి అనుమతించడమయింది.
ఇ) దూర విద్యావిధానంలో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను ఉర్దూలో పరీక్షలను వ్రాయడానికి అనుమతించడమయింది. అయితే, ఈ సౌకర్యం దూరవిద్యా విధానంలోని పి. జి స్థాయిలో అందుబాటులో లేదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, what I would like to know from the Hon'ble Minister for Higher Education is that what hurdles are coming in the way of conducting examinations in Urdu medium at the Post Graduation level in distance education? What real problems are faced by the Department of Higher Education in this regard? Whether this Government is serious enough to give Urdu its rightful share when it has made Urdu as the Second Official Language in fifteen districts of the State? I would like to enlighten the Hon'ble Minister that the Osmania University is one of the poineering universities in India for providing education in Urdu medium. But, it is unfortunate that the university despite starting education in Urdu medium, does not offer Urdu medium courses at post-graduation level. There are numerous students who are coming forward to write their post-graduation courses in Urdu medium in distance education. Therefore, I request the Government to give a commitment to conduct examinations in Urdu medium at post-graduate level in distance education.

శ్రీ ఎం. ధర్మారావు (హన్మకొండ) : గతంలో ఉస్మానియా యూనివర్సిటీలో మాతృభాష అయిన తెలుగులో పి.జి వరకు పరీక్షలు వ్రాయడానికి అనుమతినివ్వాలని కోరితే మంత్రిగారు తప్పకుండా చర్య తీసుకుంటామని చెప్పారు. కానీ ఇంగ్లీషులో వ్రాస్తేనే అవకాశం ఇవ్వడం దురదృష్టకరం.

SRI KARANAM RAMACHANDRA RAO: At Intermediate level, the students are writing their examinations in Urdu medium only. But when the question of post graduation courses comes, the faculty members since retired. Therefore, this difficulty has arisen. However, the Centre for Distance Education is co-ordinating with other agencies and is supplying the necessary teaching material to the students who are writing various examinations being conducted by the Osmania University from time to time. As far as the Economics subject at post graduation level in Nampally is concerned, the students are writing their examination in Urdu medium only as the required faculty is made available. Further, I would like to make it clear that the Government is encouraging Urdu in fifteen districts of the State. But, due to non-availability of faculty members, we are unable to conduct the examinations for the post graduation courses in Urdu medium.

శ్రీ ఎం. ధర్మారావు: నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

మేడమ్ స్పీకర్: సెపరేట్ క్వశ్చన్ వెయ్యండి.

## మహిళా గ్రూపులకు డ్వాక్రా నిధులను సమకూర్చుట

ప్ర. నెం. 54(3558)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) , ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) , ఆనం రామనారాయణ రెడ్డి (రాపూరు) , కె. వెంకట రెడ్డి (నల్గొండ) , జి. చిన్నారెడ్డి, కె. ప్రభాకర రెడ్డి (తంబల్లపల్లి) : గౌరవనీయులైన ఉపాధి కల్పన, డ్వాక్రా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని మహిళా గ్రూపులకు డ్వాక్రా క్రింద కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తున్నదా?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**ఉపాధి కల్పన, డ్వాక్రా శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి)**

అ) 1999-2000 నుండి డ్వాక్రాను స్వర్ణ-జయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజనతో విలీనం చేయడమయింది. ఎస్‌జిఎస్‌వై నిధి నుండి 10 శాతాన్ని స్వయం సహాయక గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్‌గా ప్రత్యేకించడమయింది.
ఆ) ప్రత్యేకించిన 10 శాతం ఎస్‌జిఎస్‌వై నిధి క్రింద గత 3 సంవత్సరాలలో రు. 1945.45 లక్షల మొత్తాన్ని సమకూర్చడమయింది. వీటికి అదనంగా గత 3 సంవత్సరాలలో రాష్ట్ర పథకం క్రింద రు. 11,800 లక్షల మొత్తాన్ని సమకూర్చడం జరిగింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, డ్వాక్రా మహిళలకు ఇచ్చిన షేర్స్‌ను బట్టి చూస్తే మన మంత్రిగారు ఇచ్చిన దాని ప్రకారం చూసినా సంవత్సరానికి దాదాపు రు. 48 కోట్ల షేర్ రిలీజ్ కావలసి ఉంది. నేను అడిగేది, లాస్ట్ టైం 1999-2000 లో రు. 1.53 కోట్లు కేంద్రం రిలీజ్ చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం మొన్నటి వరకూ కూడ వారి షేర్‌ను కలిపి, రిలీజ్ చెయ్యలేదు. పట్టణ ప్రాంత పేద

ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోడానికి ఉపయోగిస్తున్నటు ఉంది. 1999-2000లో పథకం సరిగ్గా అమలు కాలేదు. నిబంధనల ప్రకారం కేంద్రం నుంచి వచ్చే డబ్బుకు రాష్ట్ర వాటా నెల రోజుల లోగా కలిపి చెయ్యాలి. అది ఈ నాటి వరకూ కాలేదు. సంబంధిత సం స్థలకు పంపవలసి ఉంది. 3 నెలల నుంచి 18 నెలల వరకూ కేంద్రం నుంచి వచ్చిన డబ్బు రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఉండిపోయింది. పి.ఎం .ఆర్.వైకి కూడా స్టేట్ షేర్ కలిపి ఈ సంవత్సరం తీసుకోలేదు. అది కూడా 9 నెలలుగా జాప్యం అవుతోంది. లెక్కలు సరిగ్గా ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. డ్వాక్రా మహిళలకు ఈ నిధుల క్రింద ఇచ్చే పనులను వారు కాకుండా ఇన్‌ఫ్లుయెన్స్ చేసి బినామీ కాంట్రాక్టర్లు చేస్తున్న పరిస్థితి ఉంది. మహిళలను ముందుకు తీసుకుపోవాలి, వారిని అభివృద్ధి చెయాలనేది లక్ష్యం కనుక ఖచ్చితంగా మహిళలే చేసేలా చూడాలి. పట్టణ ప్రాంతాలలో కానీ పల్లెలలో కానీ డ్వాక్రా తరఫున జరిగేప్రతి  పని మహిళలతోనే చేయించే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? స్టేట్ గవర్నమెంట్ షేర్ కరెక్ట్‌గా నెల రోజుల లోగా సంబంధిత సంస్థలకు అందించేలా సరిగ్గా నిధులు విడుదల చేస్తారా?

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, డ్వాక్రా గ్రూప్స్‌కు కేంద్రం నుంచి రావలసిన నిధులు ఎంత? మనం ఎంత మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి? ఇప్పటి వరకూ ఎంత ఇచ్చాము? డ్వాక్రా గ్రూప్స్‌ను ఈ ప్రభుత్వం ఎన్నో రకాలుగా వాడుకోవచ్చునో అంతగా వాడుకుంటోంది. జన్మభూమిలో, వివిధ తెలుగుదేశం కార్యక్రమాలలో డ్వాక్రా గ్రూప్స్ అటెండెన్స్ తప్పనిసరిగా పెట్టారు. పొదుపు సంఘాలకు  రివాల్వింగ్ ఫండ్ ఇప్పటి వరకూ ఎంత ఇచ్చారు? ఇంకా ఎంత ఇవ్వాలి? ఇవ్వకపోతే అందుకు కారణం ఏమిటి? కొంతమంది సోదరీమణుల నుండి నాకు రిప్రజంటేషన్స్ వచ్చాయి. డ్వాక్రా గ్రూప్స్‌లో మాచింగ్ గ్రాంట్ క్రింద రివాల్వింగ్ ఫండ్ రావడం లేదని, అందుకు అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, జాప్యం చేస్తున్నారని చెప్పారు. ఎందుకు జాప్యం చేస్తున్నారు? ఎంత కాలంలోగా రిలీజ్ చేస్తారు?  ఇబ్బంది ఏమిటి? మహిళల మీద ఈ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందని చెబుతారు. కనుక అడుగుతున్నాను. వారిని ఇబ్బంది పెడుతున్నారు. డ్వాక్రా గ్రూప్‌లో చేరితే ఏదో రకంగా ఉపాధి దొరుకుతుందనే ఆశతో వాటిలో చేరి, ముందుకు  పోతున్నారు. వారిని డిస్కరేజ్ చెయ్యకుండా, ఎంకరేజ్ చెయ్యడానికి ఎప్పటి లోగా నిధులు రిలీజ్ చేస్తారు? ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది.
ఉ. 9.10

శ్రీయన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా,  for the question 'whether the Central Government is providing funds to the Mahila Groups in the State under DWCRA', the Hon'ble Minister has answered 'that 10% of the SGSY is earmarked towards  revolving fund to self-help groups.  రివాల్వింగ్ ఫండ్ రు. 19 కోట్లు వచ్చిందని అన్నారు.  ఆ యొక్క రు. 19 కోట్లు రిలీజ్ చేశారా?  10 శాతం అంటే, మొత్తం యస్‌జియస్‌వై క్రింద మనకు వచ్చిన ఎమవుంట్ ఎంత?  ఆ పది శాతం ఎమవుంట్ రిలీజ్ చేశారా?  స్టేట్ స్కీమ్స్ క్రింద రు. 118 కోట్లు  అని అన్నారు.  స్టేట్ స్కీమ్స్ అంటే ఏవి?  అందులో కూడా సెంట్రల్ గవర్నమెంట్ షేర్ వున్న మాట వాస్తవమేనా?  ఎంత శాతం సెంట్రల్ షేర్ వుందనేది స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు:  తెలుగు దేశం వారి పట్ల ప్రేమ వుందనే మాట వాడారు. వారు సభను తప్పుదారి పట్టిస్తున్నారు.

( ఇంటరప్షన్స్ )

SRI D.NAGENDER: Madam Speaker, in what way he is concerned? I have got number of representations. I will pass on the representations to you. It is non e of his business.

శ్రీ గద్దె బాబూరావు:  నువ్వు ఎవరు అలా మాట్లాడడానికి?

SRI D.NAGENDER: What is this? It is none of his business. They cannot misuse like this. He is not supposed to talk like that. Is he a Minsiter?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఏమిటమ్మా ఇదంతా? మీ ఛాంబర్‌లో కావాలంటే యిస్తామమ్మా. వారికి ఎందుకు యిస్తామమ్మా?

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం . ముఖ్యమంత్రిగారు దీని పైన చర్చ పెట్టవలసిన అవసరం వుంది. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ఈమధ్య కాలంలో యస్‌జియస్‌వై క్రింద బ్యాంకుల ద్వారా రు. 3 లక్షలు రుణంగా యిస్తున్నారు. అందులో 50 శాతం సబ్సిడీ రూపంలో యిస్తున్నారు. కానీ ఒక్కొక్క మండలంలో 400 నుండి 500 దాకా గ్రూప్స్ వున్నాయి. యస్‌జియస్‌వై క్రింద కేవలం నాలుగైదు గ్రూపులకు మాత్రమే రు. 3 లక్షలు యివ్వడం వల్ల మిగతా గ్రూప్స్‌లోని మహిళల్లో అసంతృప్తి నెలకొని వుంది. అందువల్ల ఆ ఎమవుంట్‌ను తగ్గించి అయినా సరే ఎక్కువ గ్రూప్స్‌కు ఈ పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తే మంచిదని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో ఈస్ట్ గోదావరి తరువాత అత్యధికంగా మహిళా గ్రూప్స్ వున్న జిల్లా శ్రీకాకుళం జిల్లా. కానీ నిధుల విడుదలకు సంబంధించి ఈస్ట్‌గోదావరి జిల్లాకు, శ్రీకాకుళం జిల్లాకు వ్యత్యాసం చూపుతున్నారు. ఈస్ట్ గోదావరి జిల్లాతో సమానంగా నిధులను విడుదల చేసి మా జిల్లా మహిళలకు కూడా సకాలంలో ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, డ్వాక్రా స్కీమ్ ఏ సంవత్సరంలో ప్రారంభించబడింది? స్కీమ్‌ను ప్రారంభించినప్పటినుండి ఈనాటివరకు రాష్ట్రంలో సంవత్సరాల వారీగా ఎన్ని గ్రూప్స్ ఏర్పాటు చేశారో గౌరవ మంత్రిగారు తెలియజేయాలి. డ్వాక్రా గ్రూప్స్‌కు యిచ్చే రివాల్వింగ్ ఫండ్‌లో ఎక్కువ భాగం సెంట్రల్ గవర్నమెంట్ యిస్తోందనే భావం సాధారణంగా వుంటోంది. దానికి మ్యాచింగ్ గ్రాంట్ స్టేట్ గవర్నమెంట్ యిస్తున్నట్లుగా అనుకుంటున్నాము. ఇక్కడ యిచ్చిన గణాంకాలను చూసినట్లయితే రు. 118 కోట్లు స్టేట్ గవర్నమెంట్ యిచ్చినట్లు, కేవలం రు. 19 కోట్ల 45 లక్షలు మాత్రమే సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చినట్లు తెలుస్తోంది. సంవత్సరాల వారీగా డ్వాక్రా పథకం మొదలుపెట్టినప్పటినుండి ఎన్ని గ్రూప్స్ ఏర్పడ్డాయి? ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల షేర్ ఎంత? అచ్చన్నాయుడు గారు చెప్పినట్లుగా శ్రీకాకుళం జిల్లాలో మహిళా గ్రూప్స్ ఎక్కువగా వున్నాయి. మేము అనుకునేది ఏమంటే, అచ్చన్నాయుడి గారి అన్నగారు రూరల్ డెవలప్‌మెంట్ మినిష్టర్‌గా వున్నప్పుడు డ్వాక్రా స్కీమ్ వారి పరిధిలో వుంటుంది కనుక రివాల్వింగ్ ఫండ్, మ్యాచింగ్ గ్రాంట్ ఎక్కువగా రిలీజ్ చేశారనే భావన వుంది. మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఈ గ్రూప్స్‌ను కంప్యూటరైజ్ చేసి , బెంచ్ మార్క్ పెట్టి , సంవత్సరమో, ఒకటిన్నర సంవత్సరమో సీనియారిటీ పెట్టి, ఎలిజిబిలిటీ వున్న వారికి రివాల్వింగ్ ఫండ్, మ్యాచింగ్ గ్రాంట్ యిచ్చే విధంగా చేయండి. దీనికి పక్షపాతానికి తావు లేకుండా సీనియారిటీ ప్రకారం, ఎలిజిబిలిటీ ప్రకారం గ్రూప్స్‌కు ఆర్థిక సహాయం అందిస్తే బాగుంటుంది.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, డ్వాక్రా పథకం వల్ల మహిళలు ఆర్థికంగా ముందంజ వేయడం జరుగుతోంది. వారు బ్యాంక్‌లో డబ్బు జమ చేసుకున్నప్పటికీ వారికి రివాల్వింగ్ ఫండ్, మ్యాచింగ్ గ్రాంట్ రు. 5000 మాత్రమే యివ్వడం జరుగుతోంది. ఇందువల్ల మహిళా గ్రూప్స్ మధ్య తగాదాలు వస్తున్నాయి. వీరికి లోన్ పొందే సదుపాయం వుందా? లోన్ పొందడానికి బ్యాంక్ కన్‌సెంట్ లేకపోవడం వల్ల వారు వేరే చోట్లకు లోన్ కోసం పోవలసి వస్తోంది. మహిళలు తమ కార్యక్రమాలను చేసుకోకుండా ఆఫీసుల చుట్టూ తిరగవలసి వస్తోంది. దీనికి పరిష్కారం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా వారికి లోన్స్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. మండలంలోని ఒకటి, రెండు

గ్రూప్స్‌కు మాత్రమే యివ్వడం జరుగుతోంది. ఇంకా ఎక్కువ గ్రూప్స్‌కు యిచ్చినట్లయితే వారు ఆర్థికంగా ముందుకు రాగలుగుతారు. ఆరకంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. ఉమ (తెనాలి) : అధ్యక్షా, మహిళా గ్రూప్స్‌కు సంబంధించి, సినియారిటీ ఉన్న గ్రూప్స్‌లో కూడా ఒక సభ్యురాలు సక్రమంగా డబ్బు కట్టకపోవడం వల్ల , ఈ యొక్క రివాల్వింగ్ ఫండ్ సీనియారిటీ లేని గ్రూప్‌కు రావడం జరుగుతోంది. అందువల్ల సీనియారిటీ వున్న గ్రూప్‌లోని యితర సభ్యులు నష్టపోతున్నారు కనుక, సీనియారిటీ వున్న గ్రూప్ వారు డబ్బు కట్టని మహిళ స్థానంలో వేరే వారిని చేర్చుకుంటే సీనియారిటీ ప్రకారం రివాల్వింగ్ ఫండ్ యివ్వడం జరుగుతుందా?

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. సీనియారిటీని బేస్ చేసుకొని మ్యాచింగ్ గ్రాంట్‌ను ప్రభుత్వం యిస్తోంది. కానీ సీనియారిటీ పేరుతో పది శాతం గ్రూప్స్‌కు కూడా యివ్వడంలేదు. 1999కి ముందు డ్వాక్రా గ్రూప్స్‌గా ఏర్పడిన వారికే యిస్తామని, ఆ తరువాత గ్రూప్స్‌గా ఏర్పడిన వారికి యివ్వము అని ప్రభుత్వం చెప్పడం వల్ల ఈ రాష్ట్రంలోని వేలాది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కానివ్వండి, డ్వాక్రా గ్రూప్స్ కానివ్వండి కార్పస్ ఫండ్ పొందడంలేదు. వెంటనే వీరికి కార్పస్ ఫండ్ యిస్తారా? యస్‌సి, యస్‌టి మహిళలతో ఏర్పడిన గ్రూప్స్‌కు , సీనియారిటీ విధానం వల్ల న్యాయం జరగడం లేదు. ఈయొక్క యస్‌సి, యస్‌టి మహిళా గ్రూప్స్ అన్నింటికీ సీనియారిటీతో నిమిత్తం లేకుండా మ్యాచింగ్ గ్రాంట్ యివ్వడానికి ప్రభుత్వం ఏమయినా ప్రయత్నం చేస్తుందా? యస్‌జియస్‌వై క్రింద గత మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి ఎంత మొత్తం వచ్చింది? 10 శాతం రు. 19 కోట్లు అని అంటున్నారు. అంటే రు. 200 కోట్లు మొత్తం వచ్చిందా? 10 శాతం అని ఎందుకు నిర్ణయం చేశారు? ప్రభుత్వం ఈయొక్క మ్యాచింగ్ గ్రాంట్ రిలీజ్ చేయడం లేదు. సమకూర్చడం అంటే రిలీజ్ చేయడం కాదు. ఎప్పటివరకు డబ్బు మొత్తం రిలీజ్ చేస్తారు? చేయకపోతే ఎందుకు చేయలేదు?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో మహిళా సంఘాలకు అత్యధిక ప్రాధాన్యత యిస్తున్నాము. మా శక్తివంచన లేకుండా ఎంత మేరకు సహాయం చేయగలమో అంతమేరకు చేయాలనే తపనతో పని చేస్తున్న విషయం మీ ముందు వుంచుతున్నాను. మహిళల పుణ్యం వల్లనే ఈ ప్రభుత్వంలో యిక్కడ కూర్చున్నామని భావిస్తున్నాము. మేము వారికి ఎంత చేసినా వారి రుణం తీర్చుకోలేమని అనుకుంటున్నాను. సభ్యులు అడిగిన దానికి సంబంధించి వారి అపోహలు కొన్ని వున్నాయి. కేంద్రం యిచ్చే నిధులను మనం రిలీజ్ చేస్తున్నామని, మన రాష్ట్రం రిలీజ్ చేయవలసిన వాటా రిలీజ్‌చేస్తున్నామా, లేదా అని వారడిగారు. కౌన్సిలింగ్ చేసి, సీనియారిటీ పద్ధతిలో యిస్తున్నారా, లేదా అని కూడా ప్రశ్నించారు.
ఉ.9.20

1994 వరకు ఈ రాష్ట్రంలో మొత్తం 10 వేల గ్రూపులుండగా, ఇప్పుడు నాలుగు లక్షల పైన గ్రూపులున్నాయి. నాబార్డు నుండి దాదాపు 300 కోట్ల రూ.లను ఋణంగా స్వీకరించి, ఒక లక్ష 73 వేల గ్రూపులకు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల షేర్ 75:25 గా ఉంటుంది. మీకు ఇచ్చిన ఆన్సర్‌లోనే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే షేర్ కంటే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగానే ఇస్తున్నదని చిన్నారెడ్డిగారే చెప్పారు. అయితే వారు అనుమానం కూడ వ్యక్తం చేశారు. మేము ఇచ్చిన ఆన్సర్‌కు కట్టుబడి ఉన్నాం . ఆన్సర్‌లోనే క్లియర్‌గా ఇచ్చాను. దాంట్లో వేరే ఆలోచన అవసరం లేదు. 19 కోట్ల 45 లక్షల 45 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఎస్‌జిఎస్‌వై పథకం క్రింద మూడు సంవత్సరాల్లో ఇస్తే, వాటికి అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం 11.8 కోట్ల రూ.లను సమకూర్చింది. సంవత్సరం వారీగా బ్రేకప్ కూడ ఇస్తాను. 1999-2000 సంవత్సరానికి 8 కోట్ల 29 లక్షల 27 వేల రూ.లు. ఇందులో కేంద్రం నుండి వచ్చే 10 శాతం నిధులను ఎస్‌జిఎస్‌వై నుండి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు రిలీజ్ చేసింది కూడా

ఉంది. అదే విధంగా 2000-01 సంవత్సరానికి గాను 7 కోట్ల 7 లక్షల 7 వేల రూ.లు, 2001-02 సంవత్సరానికి 4 కోట్ల 9 లక్షల 11 వేల రూ.లు కేంద్రం నుండి రిలీజ్ చేయగా, వాటిని గ్రూపులకు రిలీజ్ చేయడం జరిగింది. కేంద్రం రిలీజ్ చేసిన దానిని రిలీజ్ చేయకుండా ఎక్కడా ఒక్క పైస ఉంచలేదు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సుకు 1998-99 లో 19 కోట్ల రూ.లు 1999-2000 సంవత్సరంలో 11 కోట్లు రూ.లు, 2000-01 సంవత్సరంలో 44 కోట్లు రూ.లు, 2001-02 సంవత్సరంలో 44 కోట్ల రూ.లు, మొత్తం 118 కోట్ల రూ.లు రివాల్వింగ్ ఫండ్ ను రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన విషయం గుర్తు చేస్తున్నాను. అదే విధంగా దాదాపు 12 లక్షల గ్యాస్ కనెక్షన్స్‌ను సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఇవ్వడం జరిగింది. అందుకు గాను1000 రూ.ల సబ్సిడీ ఇచ్చిన ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలియపరచుకుంటున్నాను.......

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వనాలు )

ఇంకా 15 లక్షల గ్యాస్ కనక్షన్స్ ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం . రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన వాటా ఇవ్వడం లేదని గౌ.సభ్యులన్నారు. వాస్తవానికి ఎక్కువుగా రిలీజ్ చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రోజున ఎస్‌జిఎస్‌పై క్రింద కేంద్రం నుండి 19 కోట్ల రూ.లు వస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం 118 కోట్ల రూ.ల అమౌంట్‌ను రిలీజ్ చేసింది. వివేకానందరెడ్డిగారు, ఇంద్రసేనారెడ్డిగార్లు మ్యాచింగ్ గ్రాంట్స్ గురించి చెప్పారు. అదే విధంగా ఉమ గారు మాట్లాడుతూ, ఒక గ్రూపులోని ఒక మెంబర్ డిఫాల్ట్ అయినా, మొత్తం గ్రూపును డిఫాల్ట్‌గా పరిగణిస్తారా అని అడిగారు. అట్లా లేదు. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, కంప్యూటరైజ్ చేసి, కౌన్సలింగ్ సిస్టమ్‌ను పెట్టి, ఆఫీసర్స్‌కు డిస్‌క్రీషనరీ పవర్స్ లేకుండా లోన్స్ ఇస్తే బాగుంటుందని చెప్పారు. రెడ్యా నాయక్‌గారు కూడ చెపుతూ, సీనియార్టీని బేసిస్ చేసుకుని ఇస్తున్నారని చెప్పారు. వారు చెప్పినట్లుగా సీనియార్టీనే ఆధారంగా చేసుకుని ఇవ్వడం జరుగుతుంది తప్ప వేరే విధంగా ఇవ్వడం లేదు. ఒక సంవత్సరంపాటు ఎవరయితే రివాల్వింగ్ ఫండ్‌ను యూజ్ చేసుకుంటారో వారికే, ఆ తరువాత ఋణ సౌకర్యం ఇచ్చే పద్ధతి ఉంది. వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ, డ్వాక్రా గ్రూపులకు ఎన్‌ట్రస్ట్ చేసిన వర్క్సును బినామీ పేర్లతో చేస్తున్నారన్నారు. నాకు తెలిసి ఎక్కడా బినామీ పేర్లతో జరగడం లేదు. అటువంటిది ఎక్కడయినా జరిగితే, స్పెసిఫిక్‌గా ఎక్కడ జరిగింది వివరాలు ఇస్తే, దానిపైన చర్యలు తీసుకుంటాం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : నేను అడిగింది మీరు ఇచ్చిన 118 కోట్ల రూ.లతో ఏయే స్కీమ్‌లు చేపట్టారు అని. నాబార్డు నుండి 300 కోట్ల రూ.లు రిలీజ్ అయింది అన్నారు. మీరు చెప్పినట్లుగానే 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇవ్వాలంటే 30 కోట్ల రూ.లు మీరు ఇవ్వాలి. కాని మీరు ఇచ్చింది 19 కోట్ల రూ.లే. మిగతా 11 కోట్ల రూ.ల ఏమి అయినట్లు? తరువాత రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచే స్కీమ్స్‌ల్లో సెంట్రల్ షేర్ ఉన్న విషయం వాస్తవమా, కాదా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : అధ్యక్షా, నాబార్డు స్కీమ్స్‌కు మ్యాచింగ్ గ్రాంటు లేదు. నాబార్డు నుండి బ్యాంక్స్ ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు డైరక్టుగా లోనింగ్ ఇవ్వడం జరుగుతుంది. కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చే లోనింగ్‌లో 75:25 రేషియోలో ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : 118 కోట్ల రూ.లు అని చెప్పారు కదా, అవి ఏ స్కీమ్స్?

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి : అది స్టేట్ బడ్జెటరీ సపోర్టు మాత్రమే.

డా.ఎం .వి.మైసూరారెడ్డి (కమలాపురం) : 1999-2000 సంవత్సరానికి గాను, సెంట్రల్ షేర్ 8 కోట్ల 89 లక్షల రూ.లు అయితే, 11 కోట్ల రూ.లు స్టేట్ షేర్ అన్నారు. 2000-01 లో 7 కోట్ల రూ.లు సెంట్రల్ షేర్ అయితే, 44 కోట్ల రూ.లు స్టేట్ షేర్

, 2000-01 కు గాను 4 కోట్ల 90 లక్షల రూ.లు సెంట్రల్ షేర్ అయితే, 44 కోట్ల రూ.లు స్టేట్ షేర్ అన్నారు. ఇది అలోకేషనా? రిలీజ్ చేసిందా? రిలీజ్ చేసినట్లయితే, ఎంత ఎక్స్‌పెండేచర్ వచ్చిందో ఇయర్‌వైజ్ చెప్పండి.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి : అధ్యక్షా, ఇది టోటల్‌గా 25 శాతం మ్యాచింగ్ గ్రాంటే కాకుండా, దాని కంటె అడిషనల్‌గా ఇచ్చిన బడ్జెట్ సపోర్టు ఇది. అది అంతా రిలీజ్ చేశాం . ఎంటైర్ బడ్జెట్ అమౌంట్ రిలీజ్ చేయడం జరిగింది.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : 1999-2000 సంవత్సరానికి గాను 19 కోట్ల 89 లక్షల రూ.లు ఖర్చు అయిందా లేదా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : ఎంటైర్ అమౌంట్‌ను సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రిలీజ్ చేయడమయింది. అంటే మొత్తం అమౌంట్ ఖర్చు అయినట్లే.

## తిరుపతి - తిరుమల పట్టణంలో త్రాగునీటి కొరత

ప్ర. సం. 55(3553-వి)

సర్వశ్రీ సి.కృష్ణమూర్తి (తిరుపతి) , ఆర్ రాజశేఖర్‌రెడ్డి (పుత్తూరు) , ఎన్.ప్రసన్నకుమార్ రెడ్డి (కోవూరు) , కె.కోటేశ్వరరావు (మధిర) , శ్రీమతి ఆర్.శోభ (మదనపల్లె) - గౌరవనీయులైన మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) తిరుపతి-తిరుమల పట్టణంలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్నమాట నిజమేనా?
(ఆ)ఈ విషయంలో శాశ్వత ప్రాతిపదికపై ఏవైన చర్యలు తీసుకోవడం జరిగిందా?
(ఇ)అయితే, ప్రస్తుతం బాలాజీ రిజర్వాయరు నిర్మాణం ఏ దశలో ఉంది?

**మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి.ఫరూఖ్):-**

(అ)లేదండీ.
(ఆ)ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(ఇ)భవిష్యత్‌లో బాలాజీ రిజర్వాయరు వాడుకలోకి వచ్చినట్లయితే, రిజర్వాయరు నుండి కావలసిన నీటిని తీసుకోవడం జరుగుతుంది. బాలాజీ రిజర్వాయరు నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనల దశకు సంబంధించిన సమాచారాన్ని సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖ నుండి పొందవచ్చును.

SMT.R.SHOBA: Madam Speaker, Tirumala Tirupathi town is a very fast growing town and many lakhs of pilgrims will be visiting the town every day. Hence, there is a growing demand for drinking water. But the Hon'ble Minister says that there is no scarcity of drinking water. But practically, as such, in summer season, there is severe scarcity of drinking water. Last year, many water tanks have been taken to Tirumala town for supplying of water to the town. Hence, I would like to draw the attention of the Hon'ble Minister to this problem and I request him to take permanent measures for combating this problem.

శ్రీ ఎస్.ఎం .డి. ఫరూఖ్ : మేడమ్ స్పీకర్, గౌ.సభ్యురాలు చెప్పినట్లుగా తిరుపులలో గాని, తిరుపతిలో గాని ప్రస్తుతం ఏలాంటి నీటి ఎద్దడి లేదు. గత రెండు, మూడు సంవత్సరాల్లో గౌ.ముఖ్యమంత్రిగారు యావరేజ్‌గా 74 కోట్ల రూ.లను

తిరుమల, తిరుపతిల్లో మంచి నీటి వసతి కల్పించేందుకు విడుదల చేశారు. దానిని ఖర్చు పెట్టడం జరిగింది. యావరేజ్‌గా 130 నుండి 140 లక్షల లీటర్ల వరకు అక్కడ నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.
ఉ.9.30

## అన్ని నగరాలలోను, ఆస్తులను కలిగివున్నవారిపై ఫైర్‌టాక్స్

ప్రశ్న నెం. 56 (3541)

సర్వశ్రీ డి. శివరాం, పల్లె రఘునాథరెడ్డి,డి. ఉమామహేశ్వరరావు (నందిగామ) , రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , ఎస్. స్వామిదాస్ (తిరువూరు) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. అగ్నిమాపక శాఖ అన్ని నగరాలలో ఆస్తి యజమానులపై ''ఫైర్ టాక్స్ '' ను విధించాలని ప్రతిపాదించిన మాట వాస్తవమేనా?
ఆ. అయితే ఆ పన్నును ఎప్పటి నుండి విధిస్తారు?

**శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః**

అ. అవునండీ .
ఆ. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

డా. డి. శివరాం ః అధ్యక్షా, మీకు కూడా తెలుసు. ముఖ్యంగా రూరల్ ఏరియాస్‌లోను, పట్టణాలలోనూ కూడా ఫైర్ ఇంజన్ సర్వీసెస్ సరిగ్గా లేక, ఎవలబుల్‌గా లేక ఎన్నో సమస్యలు వస్తున్నాయి. నిజానికి ఎవరినీ ' బ్లేమ్ ' చేయలేని పరిస్థితి. సరైన ఫండ్సు లేవు. ఇంజను పాడైన చోట్ల రిపేర్సు చేసే అవకాశం లేదు. ఒక విధంగా చూస్తే ఫైర్ సర్వీసెస్ నెగ్లెక్టెడ్ డిపార్టుమెంటుగా ఉంది. మీ ద్వారా మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను, దీనికి తగు ఫండ్సు ఇవ్వడం, లేదా ఫండ్సు డెవలప్ చేయడం వంటివి చేస్తారా? దీనికి కొన్ని ప్రావిజన్సు ఉన్నాయి. పట్టణాలలో ప్రాపర్టీ ఓనర్సు నుంచి కొంత సెస్ వసూలు చేసి, ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంటును బలోపేతం చేయడానికి అవకాశం ఉందా? దీనికి కాలయాపన చేయకుండా, because this is very very important matter కాబట్టి వీలైనంత త్వరగా పాజిటివ్‌గా నిర్ణయం తీసుకుని ఈ ఫైర్ సర్వీసెస్‌ను బలోపేతం చేస్తే, పబ్లిక్‌కి ఉపయోగపడుతుంది. ఫైర్ ఇంజన్సు అవసరమైనపుడు అవి 100 నుంచి 150 కిలోమీటర్సు దూరం నుంచి వస్తున్నాయి. త్వరగా ఈ వ్యవస్థను మోడర్నయిజు చేయాలి. మంత్రి గారు పరిశీలించి వీలైనంత త్వరగా let them work on this. దీనిని ప్రభుత్వం ఎంత త్వరగా చేస్తే అంత మంచిది. అంటే may be within a month itself, యాక్షను తీసుకుంటే కామన్ పబ్లిక్‌కి బాగా ఉపయోగపడుతుంది.

రెండవ క్వశ్చన్, ఫైర్ ప్రోన్ బిల్డింగ్సుకి పర్మిషన్సు ఇస్తున్నపుడు పక్కనే ఉన్న కామన్ పీపుల్ యొక్క ఇంట్రెస్టుకు భంగం కలగకుండా చూస్తున్నారా? ఫైర్ సులభంగా క్యాచ్ చేసే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని వీటికి పర్మిషన్సు ఇచ్చేటప్పుడు అన్ని ప్రికాషన్సును తీసుకుని ఇస్తున్నారా? ఇవన్నీ జాగ్రత్తగా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః– మేడమ్ స్పీకర్, డాక్టర్ శివరాం గారు చెప్పినట్లు ఈ డిపార్టుమెంటును మోడర్నయిజు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇందుకు రూ.35 కోట్లు ఖర్చు చేసినా సరిపోవడం లేదు. కనుక వీటి అవసరాలు గుర్తించి, 1999 ఫైర్ టాక్సెస్‌లో ప్రావిజన్ పెట్టడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఈ ప్రావిజన్ ఉంది. ఇతర రాష్ట్రాలలో ఈ టాక్సు సర్‌ఛార్జిగా వేస్తున్నారు. అక్కడ ఇది 10 శాతం ఉంది. మనం 5 శాతం మించకుండా సర్‌ఛార్జి వేసి, ఆ డబ్బును మోడర్నయిజు

చేయడానికి, ఎక్విప్‌మెంటు తీసుకోడానికి, మెయింటెనెన్సు కొరకు పెట్టుకోడానికి వీలవుతుందని అనుకుంటున్నాము. త్వరలోనే నిర్ణయం తీసుకుని ఆ విధంగా టాక్సు కలెక్టు చేయడం జరుగుతుంది.

అలాగే బిల్డింగు పర్మిషన్సు టైములో సరౌండింగ్ బిల్డింగ్సు గురించి ఆలోచించాలని అన్నారు. ఇది క్లియర్‌కట్‌గా యాక్టులో ఉంది. అన్ని ప్రికాషన్సు తీసుకున్నాకనే పర్మిషను ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అల్లోపతిక్ వైద్యులుకానివారు అల్లోపతిక్ వైద్య పద్ధతిని ప్రాక్టీస్‌చేయుట

ప్ర.నెం 57 (3575-క్యు)

DR. G.KUTHUHALAMMA (Vepanjari) : Will the Hon'ble Minister for Health, Medical and Family Welfare be pleased to state:

(a) Whether it is a fact that Non-Allopathic Doctors viz., Ayurvedic, Homoeopathy, Unani are practising Allopathic system of medicine against the Registration Rules; and
(b) If so, whether any action is being taken against such practitioners.

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE:(DR.N.JANARDHAN REDDY)

(a) No Sir. But the integrated graduates holding the qualifications of GCIM of Ayurveda and Unani Systems and Licentiates in Integrated Medicines (LIM) are allowed to practice Allopathy besides Ayurveda, and Unani medicines respectively.
(b) Does not arise.

డా. జి. కుతూహలమ్మ :- అధ్యక్షా, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్సుకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతించలేదని అన్నారు. అర్హత కలిగిన వారికి అలోపతిలో ప్రాక్టీసు చేయడానికి అనుమతించడ మయిందని అన్నారు. అయితే ఏ జిఓ ప్రకారం ప్రభుత్వం ఆదేశాలిచ్చారు?

రెండవది, రిజిస్ట్రేషన్సులో లోపం లేదన్నారు. కాని రిజిస్ట్రేషను చేసుకోడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌లో అర్హత పొందని బోగస్ సంస్థల ద్వారా సర్టిఫికెట్సు తీసుకున్న మాట వాస్తవమేనా? రాష్ట్రంలో 43 వేల మంది మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఉంటే నకిలీ వైద్యులుగా రిజిస్టరు అయినవారు లక్ష మంది ఉన్నారని సమాచారం ఉంది. ముఖ్యంగా పశ్చిమగోదావరి, కృష్ణా, చిత్తూరు జిల్లాలలో ఎక్కువ మంది నకిలీ వైద్యులు ఈ విధంగా రిజిస్ట్రేషను చేసుకుని వైద్యం చేస్తున్నారు. వీరిపై ఎటువంటి చర్య తీసుకుంటారు? నకిలీ సర్టిఫికెట్సు ఇచ్చిన సంస్థలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి? వాటిని గుర్తించారా? 1999లో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్, హైదరాబాదులో 50 మంది నకిలీ వైద్యులుగా రిజిస్టరు అయిన వారిని పట్టుకున్నారు. వారి మీద ఎటువంటి చర్య తీసుకున్నారు?

రాష్ట్ర మెడికల్ అధికారుల ద్వారా గాని, జిల్లాలలోడిఎంహెచ్‌ఓ అధికారుల ద్వారా గాని నిర్దిష్టమైన పర్యవేక్షణ కొరవడింది. అందువల్లనే ఇలా జరుగుతోంది. అమాయకులైన గ్రామీణ ప్రజల నుంచి అక్రమార్జన చేస్తూ, వారిని ప్రలోభపెడుతూ డబ్బు ఆర్జిస్తున్నారు. జబ్బు సరిగా గుర్తించకుండా, ఒక జబ్బుకి మరొక జబ్బుగా గుర్తించి, కాంప్లికేషన్సు రావడం, కాలయాపన చేయడం వల్ల ప్రాణ నష్టం కూడా జరుగుతోంది. వీటిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

DR.N.JANARDHAN REDDY: Madam Speaker, LIM was in the State of Madras and GCIM of Ayurveda and Unani were in the States of Madras and Andhra Pradesh. Actually, these courses were abolished in the year 1964. But those people who have graduated before 1964, they can practice alongwith Ayurveda and Unani. But for recent graduates, they are not supposed to practice in any other system than the system in which they are trained. There were certain complaints. That is why we have already instituted an enquiry into this and we are taking action. Regarding RMPs and PMPs, that is a separate question. Any how, the Hon'ble Member has brought to my notice. I will enquire into it and I will take action.

## అనంతపురం జిల్లా, నల్లమడ నియోజకవర్గంలో ఎస్.సి.లకు, బి.సి.లకు ఆవాస పాఠశాలలు

ప్ర. నెం. 58 (3552-ఇ)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. అనంతపురం జిల్లా నల్లమడ నియోజకవర్గంలోని తనకల్లు, నల్లచెరువు వద్ద షెడ్యూల్డు కులాలు, వెనకబడిన తరగతుల నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?
ఆ. అయితే, వాటిని ఎప్పటికి ఏర్పాటు చేస్తారు?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్.పుష్పరాజ్) :**

అ. లేదండి. ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- మేడమ్ స్పీకర్, తనకల్లు మండలంలో ఎస్సి పాపులేషను ఎక్కువ ఉంది. ఎస్సి హాస్టల్సు మొత్తం 3 పక్కపక్కనే ఉన్నాయి. వీటికి తగిన భవన సదుపాయం కూడా ఉంది. కాబట్టి ఈ 3 హాస్టల్సును కలిపి ఒక రెసిడెన్షియల్ స్కూలుగా ఇచ్చే ఆలోచన చేయమని కోరడం జరిగింది.

నల్లమడలో రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గరల్స్‌కు తగినంత వసతి లేక ఇబ్బంది పడుతున్నారు. 8 ఎకరాల భూమి సేకరణ చేయమని ప్రతిపాదన పంపించారు. అది ఎంతవరకూ వచ్చింది? దీనికి భవన నిర్మాణం ఎప్పుడు చేపడతారు?

అనంతపురం ఎస్సి రెసిడెన్షియల్ స్కూలులో 10వ తరగతి, ఇంటర్మీడియట్ రిజల్ట్సు ఏ విధంగా ఉన్నాయి? రాష్ట్ర యావరేజ్ ఏ విధంగా ఉంది?

అలాగే డిపిఇపి స్కూల్సు ఎన్ని ప్రారంభమయ్యాయి?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- మేడమ్ స్పీకర్, నల్లమడ నియోజకవర్గంలో తనకల్లులో రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభించే ఆలోచన లేదు. అయితే గౌరవ సభ్యులు సూచించిన విధంగా ప్రభుత్వ పరిశీలన జరుపుతుంది.

ఉ . 9 . 40

అదేమాదిరిగా నల్లమడ ప్రాపర్‌లో ఒక రెసిడెన్షియల్ స్కూలు ఉంది . దానికి సంబంధించి నల్లమడ మండలం, రెడ్డిపాలెం గ్రామంలో 8 . 14 ఎకరాల భూమిని ఫైనలైజ్ చేయడం జరిగింది . ఇందుకుగాను రు 2,35,000 లు రిలీజ్ చేయడం కూడా జరిగింది . అనంతపూర్ జిల్లా పెర్ఫార్మెన్స్ గురించి ప్రశ్నించడం జరిగింది . జనరల్‌గా ఎస్ఎస్‌సి ఉత్తీర్ణతా శాతం రాష్ట్రవ్యాప్తంగా 65 .1 శాతం ఉంటే అనంతపూర్ జిల్లాలో 86 . 51 గా ఉంది . ఇంటర్‌మీడియట్ రాష్ట్రంలో ఉత్తీర్ణతా శాతం 41 . 8 ఉంటే అనంతపూర్ జిల్లాలో 73 . 17 తం ఉంది . ఈ ఉత్తీర్ణతా శాతం పెంచడానికి రాష్ట్రప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుంది . డిపిఇపి క్రింద ఎన్ని ఇనిస్టిట్యూషన్స్ ప్రారంభించారు అని అడుగుతున్నారు . ఎంపికచేసిన 6 వెనుకబడిన జిల్లాల్లో ఈ కార్యక్రమం క్రింద 24 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రు 132 కోట్ల వ్యయంతో రాష్ట్రప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభించడం జరిగింది . ఇవి మొత్తం బాలికలకు ఉద్దేశించబడినవని తెలియజేస్తున్నాను .

## క్యాన్సర్ భీమా పథకమును ప్రవేశపెట్టుట

ప్ర.నెం. 59 (3506)

DR. K.LAXMAN (Musheerabad), SRI N.INDRASENA REDDY AND SRI M.A.VEMA: Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) whether it is a fact that nearly seventeen to eighteen thousand people are afflicted with cancer every year;
b) if so, the amount allocated in the Budget for annihilation of cancer patients during the year 2001 to 2002 and the manner in which the amount is being spent;
c) whether there is any proposal before the Government to introduce Cancer Insurance Scheme in the State;
d) if so, when the scheme will be materialized;
e) whether it is also a fact that the equipment to treat cancer patients remained useless in the hospitals due to negligent attitude of the medical staff; and
f) if so, action taken by the Government in this regard.

**DR.N.JANARDHAN REDDY:**

a) Yes Sir. As per the report of International Agency for Research on Cancer, the annual incidence is 95 per 1 lakh population.
b) Total budget released as Grant-in-aid is Rs.457.62 lakhs to MNJIO & RCC for purpose of salaries and for purchase of general medicines, Chemotherapy drugs, diet for the patients, clothing and tentage etc., and for maintenance of equipment and other office expenses. Apart from MNJ Cancer Hospital, 8 more cancer centers attached to Medical Colleges are functioning. The Budget for running these units is met from the concerned Institutional funds.
c) No Sir.
d) Does not arise.
e) No Sir.

f) Does not arise.

డా కె లక్ష్మణ్ ః మేడమ్ స్పీకర్, క్యాన్సర్ వ్యాధి మనలను అందరికీ కలవరపరుస్తున్న వ్యాధి . ఏవిధంగా ఎయిడ్స్ పట్ల చర్చచేసి నివారణ కోసం ప్రత్యామ్నాయ చర్యల గురించి నిర్ణయం తీసుకున్నామో, క్యాన్సర్ క్యూరబుల్ డిసీజ్ కాదు . At the most, it may prolong the life for six more years. దానికి కావలసిన నిధులు సమీకరించడంలో ఆ మేరకు మంత్రిగారి జవాబులో 457 . 62 లక్షలు ఎం ఎన్ జె ఐ ఓ అండ్ ఆర్‌సిసి కోసం గ్రాంట్లు ఇస్తున్నారని అంటున్నారు . ఇవన్నీ జీతాలు, జనరల్ మెడిసెన్స్ కీమోథెరపీ డ్రగ్స్ అని క్లియర్‌గా అంటున్నారు . సాలరీస్‌కు ఎంత కేటాయిస్తున్నారు ? కీమోథెరపీ డ్రగ్స్ అంటే మినిమం మూడుసార్లు డాక్టరు రికమండ్ చేస్తే కూడా దాదాపు రు 1 లక్ష అవుతుంది . రేడియేషన్ థెరపీలో కూడా అదేవిధంగా రు 75 వేలు అవుతుంది . ఇంత వ్యయంతో కూడుకున్న ఈ వ్యాధిచికిత్స కామన్‌మ్యాన్ ఎఫర్ట్ చేసే పరిస్థితి ఉంటుందా ? ప్రైవేటు హాస్టిటల్స్‌లోనూ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో గాని ఈ డ్రగ్స్ అందుబాటులో ఉంటాయి . ఎం ఎన్ జెలో మంచి యూనిట్ ఉన్నప్పటికీ ఫిలిం గానీ, మెటీరియల్ గానీ, మందులు గానీ లేకపోవడం వలన రేడియోథెరపీ చేయలేకపోతున్నామని డాక్టర్లు అంటున్నారు . ఈ క్యాన్సర్ నిర్మూలన కోసం ఎయిడ్స్ పట్ల ఎంతో ఆసక్తి కనపరుస్తూ శ్రద్ధ చూపుతున్నామో, క్యానర్ నివారణకు కూడా నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి ప్రజలలో అవగాహన పెంపొందించడానికి ప్రభుత్వం ఏదయినా చర్యలు చేపడుతుందా ? రాజీవ్‌గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, న్యూఢిల్లీలో ఒక ఇన్‌స్యూరెన్స్ స్కీము ప్రపోజ్ చేశారు . అటువంటి స్కీము మన ఎం ఎన్ జె హాస్పిటల్లో, ఇతర గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ప్రపోజ్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా ? ఈ క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రజలను చైతన్యపరుస్తూ అవగాహన సదస్సులు , నిర్దిష్టమైన కార్యక్రమాలు ప్రభుత్వ రూపొందిస్తుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

డా ఎన్ జనార్థన రెడ్డి ః మేడమ్ స్పీకర్, ఈనాడు రు 457 లక్షలలో రు 2 . 5 కోట్లు శాలరీస్‌కు గానీ ఇతర ఎక్విప్‌మెంటు రిపేరుకు పోతుంది . దాదాపు రు 2 . 01 కోట్లు మందులకు ఇస్తున్నాము . రేడియోథెరపీ, కోబాల్ట్‌థెరపీకి భారతప్రభుత్వం నుండి తీసుకోవడం జరుగుతున్నది . ఫిలిం గానీ మెటీరియల్ గాని షార్టేజి లేదు . రాష్ట్రంలో ఇన్‌ఫెక్టియస్ డిసీజెస్ ఏ విధంగా కంట్రోల్ చేయాలి, నాన్ ఇన్‌ఫెక్టియస్ డిసీజెస్ డయాబెటీస్, క్యాన్సర్, హార్ట్ డిసీజెస్ ఏవిధంగా చేయాలనే దానిపై ఒక విజన్‌తో యాక్షన్‌ప్లాన్ తయారు చేసి వీటిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఈ విధంగా ప్రజలలో అవగాహన కలిగించడానికి ఎవేర్‌నెస్ కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది . అదేవిధంగా జనరల్ హెల్త్ కోసం ఇన్‌స్యూరెన్స్ ఉంది . ఓరియంటల్ ఇన్‌స్యూరెన్స్ కంపెనీ, మెడిక్లెయిమ్ కంపెని, ఎల్ ఐ సి హెల్త్ ఇన్‌స్యూరెన్స్ చేసే అవకాశం ఉంది . వాటిని వినియోగించుకోవచ్చు . రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూషన్‌లో ఇన్‌స్యూరెన్స్ ప్రవేశపెడుతున్నారని ఏదయితే చెప్పారో దానిని పరిశీలించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## పేరుపాలెం బీచ్‌ని పర్యాటక స్థలంగా అభివృద్ధిపరుచుట

ప్ర. సెం. 60 ( 3350 )

సర్వశ్రీ శీతం శెట్టి వెంకటేశ్వరరావు, గద్దె బాబూరావు, రేవతి పతి (టెక్కలి) , రమేష్ రాథోడ్ – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృ తిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . సుదూర ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులను ఆకర్షించడానికి పశ్చిమ గోదావరి జిల్లా డెల్టా ప్రాంతంలోని పేరుపాలెం బీచ్‌ని అభివృద్ధి చేస్తున్న మాట వాస్తవమేనా ?

ఆ . సదరు బీచ్‌కి చెందిన 200 ఎకరాలను మధ్య తరహా శ్రేణి రిసార్టు కమ్ ఎమ్యూజ్‌మెంట్ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్న మాట నిజమేనా ?

ఇ.    అయితే, సదరు బీచ్‌రిసార్టు పనుల పురోగతి ఏమిటి ? సదరు ప్రాజెక్టును ఎప్పటికి పూర్తిచేస్తారు ?

**పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్) :**

అ .    అవునండీ .
ఆ .    100 ఎకరాల విస్తీర్ణం గల ప్రదేశాన్ని గుర్తించడం జరిగింది .
ఇ .    ప్రకటనను పురస్కరించుకుని ఒకే ఒక ప్రతిపాదన అందింది . దీనిని పరిశీలించడం జరుగుతున్నది .

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రంలో రాబోయే సంవత్సరంలో ఇంకా ఏ ఏ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయదలచుకున్నారు ? గతంలో ఈ సభలో హామీ ఇవ్వడం జరిగింది . నా ఎల్లవరం నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి లేఖ ఇచ్చాను . అది ఏ దశలో ఉందో తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, ఇక్కడ ప్రశ్న పేరుపాలెం బీచ్‌కు సంబంధించి గౌరవసభ్యులు అడగడం జరిగింది . ఇప్పుడు వేరే అడగడం జరిగింది . వేరే ప్రశ్న దీనికి సంబంధించి వేస్తే తప్పకుండా జవాబు చెబుతాను .

## గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్ర. నెం . 60 – ఎ ( 3809 )

శ్రీమతి జి. ఉమ (తెనాలి) – హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ?

అ . గుంటూరు జిల్లా , తెనాలి పట్టణంలో ట్రాఫిక్ పోలీసుస్టేషను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?
ఆ . అయినచో, ప్రస్తుతం అది ఏ దశలో ఉన్నది ?
ఇ . ఎప్పటిలోగా అది పూర్తగును ?

**శ్రీ టి దేవేందర్ గౌడ్**

అ . లేదండీ .
ఆ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .
ఇ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా జి . ఉమ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ ప్రశ్నకు తావు లేదని అన్నారు . తెనాలి పట్టణంలో రెండు లక్షల జనాభా, పరిసర గ్రామాల నుండి వచ్చే ప్రజానీకంతో ప్రతిరోజు సామాన్య మానవుడు నడవడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది . పట్టణంలో కెనాల్స్ వలన వెళ్ల వలసిన ట్రాఫిక్ బ్రిడ్జిల మీద వెళ్లడం , వ్యవసాయ ఉత్పత్తులు, ఇసుక, చెరుకు లారీలతో ప్రతిరోజు ట్రాఫిక్ జామ్ కావడం జరుగుతోంది .

ఉ.9.50

ఉన్నటువంటి పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేని పరిస్థితి మా పట్టణంలో వుంది కాబట్టి గౌరవ మంత్రిగారు అక్కడ ఒక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అవసరాన్ని గుర్తించి తెనాలి పట్టణానికి ఒక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను శాంక్షన్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ టి.దేవేందర్ గౌడ్ :** మేడమ్ స్పీకర్, గౌరవ శాసన సభ్యురాలు కోరినట్లుగా అక్కడ అవసరమైతే వుంది. రాష్ట్రంలో చాలా పట్టణాలలో ఈ సమస్య ఏర్పడుతోంది. స్థానికంగా వుండే పోలీసు స్టేషన్స్‌లో వుండే సిబ్బందితో మేనేజ్ చేయమని చెబుతున్నాము. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఎక్స్‌పెండిచర్ అవుతుంది, అయినా కూడా ఆ విషయాన్ని పరిశీలిస్తాము. ఈ విధంగా ఇంకా ఇతర ప్రాంతాలలో కూడా అవసరమున్నాయి, ఏ రకంగా సమస్యను తీర్చాలి అనేది ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుంది.

## నెల్లూరు జిల్లా, వెంకటగిరి మండలంలోని గురుకుల పాఠశాలకు సదుపాయాల కల్పన

స్వల్ప వ్యవధి ప్ర. నెం.60-బి(3812-హెచ్)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) , జి. కుతూహలమ్మ – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. నెల్లూరు జిల్లా, వెంకటగిరి మండలంలో 1990-91లో ఒక కో-ఎడ్యుకేషన్ గురుకుల పాఠశాలను ప్రారంభించిన విషయం వాస్తవమేనా?

ఆ. ఇంతవరకు నీరు, పాఠశాల గదులు, లైట్లు, బాలికల హాస్టలు, ఆట స్థలం, గ్రంధాలయం సిబ్బందికి నివాస వసతి వంటి కనీస సౌకర్యాలను సమకూర్చని విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే ఈ సౌకర్యాలను ఎప్పుడు సమకూరుస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వర రావు)**

అ. అవునండీ. పైన పేర్కొన్న నైవాశిక పాఠశాల 1991-92 విద్యా సంవత్సరంలో ప్రారంభమైంది.

ఆ. లేదండీ. నీరు, పాఠశాల గదులు, లైట్లు, బాలికల హాస్టలు, ఆట స్థలం, గ్రంధాలయం, సిబ్బందికి నైవాశిక వసతి మొదలైనవి లభ్యంగా వున్నాయి.

ఇ. పై పాఠశాలకు 1-12-2001 తేదీ గల విద్య (ప్రోగ్రాములు-1) శాఖ ఎం.ఎస్. నెం.162 జి.ఒ.లో రాష్ట్ర అబ్కారీ శాఖ నుండి విడుదలైన నిధులతో అదనపు సౌకర్యాలను సమకూర్చడమవుతుంది.

డా. జి.కుతూహలమ్మ : అధ్యక్షా, 1990-91 సంవత్సరంలో ఈ పాఠశాలకు శాంక్షన్ ఆర్డర్స్ వచ్చాయి కాని, ఆ సంవత్సరంలో దానిని ప్రారంభించకుండా 1991-92 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించినట్లు మంత్రిగారు సెలవిచ్చారు. 9 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన ఈ గురుకుల (కో-ఎడ్యుకేషన్) పాఠశాలలో బాలురతోపాటు బాలికలు కూడా వుంటారు. 9 సంవత్సరాలపాటు నీరు కాని, మరుగుదొడ్లు కాని, సెపరేట్ ఆటస్థలం కాని, సెపరేట్ హాస్టల్ కాని, గ్రంధాలయం కాని, లైట్ల వంటి కనీస సౌకర్యాలు కూడా లేకుండా వుంది. ఈ సదుపాయాలను ఈప్రశ్న వేసిన తరువాత కల్పించినట్లున్నారు. 1-12-2001 నాడు విడుదల చేసిన జి.ఓ.లో నిధులు ఇచ్చామని చెప్పారు. ఎన్న నిధులు వీటికి కేటాయించాయ, ఎంత షెడ్యూల్డ్ టైమ్‌లో ఈ సదుపాయాలను కల్పించబోతున్నారనేది తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా కో-ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజ్ కూడా అందులో తీసుకురావడంవల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతోంది. దానిని కూడా గుర్తించి అదనపు నిధులతో తొందరలో పూర్తి చేయించడానికి ఎస్టిమేట్లు వేయించడం జయగుతోంది. తొందరలోనే ఈ నిధుల నుంచి గ్రౌండ్ చేయడం జరుగుతుంది.

డా. జి.కుతూహలమ్మ : అధ్యక్షా, అక్కడ ప్రాధమిక వసతుల కల్పనకు జి.ఓ.ను ఈ నెలలోనే ఇచ్చారు కాబట్టి, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడానికి శాఖాపరమైన ఆలస్యం జరుగుతుంది కాబట్టి, ఈ లోపల మరుగు దొడ్లు, మంచినీరు వంటి ప్రాధమిక సదుపాయాలకు తాత్కాలిక ఏర్పాట్లనైనా చేపట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, అక్కడ రెండు బోర్లు, రెండు పంపులు వున్నాయి, నీటికి ఇబ్బంది లేదు. అదనంగా నీటి వసతి కల్పించడానికి బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టడానికి ప్రయత్నిస్తున్నాము. ఆ విధంగా ఆ సమస్యలను త్వరలోనే పరిష్కరించే ప్రయత్నం చేస్తాము.

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్, నౌ జీరో అవర్

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-1)

## జీ రో అ వ ర్

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు) : అధ్యక్షా, నేను ప్రస్థావించబోయే అంశం ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి సంబంధించింది. రాష్ట్రంలో చాలా మంది చదువుకున్న నిరుద్యోగులు, తమకు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులలో వారి వారి కుటుంబాలను పోషించుకోడానికి సి.ఎం.ఇ.వై., పి.ఎం.ఆర్.వై, బి.సి. వెల్ఫేర్, ఎస్.సి. వెల్ఫేర్ సంస్థల ద్వారా

బ్యాంకుల నుంచి రుణాలను పొంది జీప్‌లను, టాటా సుమోలను కొనుక్కొని, ఓనర్లే డ్రైవర్లుగా వుండి తమ తమ వెహికిల్స్‌ను నడుపుకుంటున్నారు.

గతంలో ఇటువంటి వెహికిల్స్‌కు వర్తింపజేసే టాక్స్‌ను గవర్నమెంట్ విపరీతంగా పెంచేసింది. 9 ప్లస్ 1 కు గతంలో రు.1134.00 టాక్స్ వుంటే, దానిని ఇప్పుడు రు.5,400.00 కు పెంచేసారు. అందువల్ల వారికి చాలా భారమవుతోంది. బాంకులలో లోన్స్ కట్టుకుని, ఈ టాక్స్‌ను కూడా భరించాలంటే వారికి చాలా కష్టంగా వుంటోంది. పైగా వెహికిల్ డిప్రీసియేషన్, ఇతర మెయిన్టెనెన్స్ వుండనే వుంటుంది. నెలలో కేవలం 10, 15 రోజులే వారికి బాడుగ దొరుకుతుంది. తమిళనాడు రాష్ట్రంలో 9 ప్లస్ 1 కు రు.1575/-, కర్నాటక రాష్ట్రంలో రు.2,950/- వుండగా మన రాష్ట్రంలో మాత్రం దానిని రు.1,134/- నుంచి ఒకేసారి అత్యధికంగా రు.5,400/- లకు పెంచేసారు.

బి.ఎ. లు, బి.కాం.లు చదువుకుని వారే డ్రైవర్లుగా వుండి వెహికిల్స్ నడుపుకుంటున్న యువత కుటుంబాలు చాలా గడ్డు పరిస్థితులలో నడుస్తున్నాయి. వారికి వెసులుబాటు కల్పించే విధంగా గతంలో వున్న విధంగా రు.1,134/- మాత్రమే టాక్స్‌గా నిర్ణయిస్తే బాగుంటుంది. వారిని పోలీసు వారు, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వారూ చాలా హెరాస్ చేస్తున్నారు. నిన్న సాయంత్రం కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు చెందిన వారు తమను పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్స్ వారు హెరాస్ చేస్తున్నారని, ఆ హెరాస్‌మెంట్‌ను నివారించాలని, టాక్స్‌ను రు.1,134/- కు తగ్గించాలని కోరుతూ 100 మంది వరకు ఇక్కడకు రావడం జరిగింది.

ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వారు ఒక జిల్లా నుంచి ఇంకొక జిల్లాకు వెళ్లి కేసులు వ్రాయడం జరుగుతోంది. ఆర్.టి.ఒ.లకు నెలకు ఇంత మొత్తాన్ని వసూలు చేయాలని ప్రభుత్వం వారిపై ఒత్తిడి తీసుకువస్తున్న కారణంగానే ఇవన్నీ జరుగుతున్నాయి. మాక్సీ క్యాబ్ క్రింద లైసెన్సులు ఇవ్వడం మంచిదే. కాని, పోలీసుల, ట్రాన్స్‌పోర్ట్ అధికారుల వేధింపులు లేకుండా చూడాలని, గతంలో వున్నట్లుగానే టాక్స్ రు.1,134/- 9 ప్లస్ 1 కు వుంచాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. గౌరవ సభ్యులతో నిన్న సాయంత్రమే అన్ని విషయాలనూ మాట్లాడడం జరిగింది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, విశాఖపట్నం లోని గాజువాక మునిసిపాలిటీ పరిధిలో, భానోజీరావు అనే భూస్వామికి చెందిన సుమారు 900 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ సుప్రీం కోర్టు 1997లో తీర్పు చెప్పింది. గతంలో ఈ విషయాన్ని శాసన సభలో ప్రస్తావించగా ఒక హౌజ్ కమిటీని వేయడం జరిగింది. ప్రభుత్వం కూడా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అక్కడ స్థలాన్ని తీసుకోవడం జరిగింది. అయితే హౌజ్ కమిటీ సిఫార్సులను వెక్కిరిస్తూ, అక్కడ కొన్ని ఇళ్లు రావడం జరిగింది. అందుచేత 31-8-98 నాడు హౌజ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును అమలు చేసే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గాజువాక భూ బాధితులు ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని తమరికి పంపిస్తున్నాను.

ఉ. 10.00

SRI V.SHOBHANADRISWARA RAO: Madam Speaker, I have noted down what the Hon'ble Member has mentioned. I will pass it on to the Hon'ble Minister for Revenue for taking necessary action.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue relates to Hon'ble Minister for Revenue. This is regarding the problems faced by ex-servicemen who are residing in Mohammadiya Lines, First Lancer and other areas of Twin Cities. I raised this issue in the X Assembly and gave a petition also. The Petitions Committee had given their report to this august House asking for the land to be transferred or given on hire purchase scheme to them. Madam, I lost hope and faith in this Government. But I have hope and faith in your authority. So I request you to please come to the rescue of the ex-servicemen who have given their blood and life to ensure that the borders of this country are safe. Many of them are dying. The Government can give the land at least on hire-purchase basis. The Government land has been encroached by land-grabbers. But the Government is turning Nelson's eye towards them. I request the Hon'ble Speaker to kindly come to the rescue of the ex-servicemen. The Collector is not taking any action. Why is it that the Government is not accepting the recommendations of the Committee on Petitions after its report was given? Let the Government respond on this. This is election time also. The Government can get sympathy from them. I request the Hon'ble Speaker to come to the rescue of the ex-servicemen who are residing in Hyderabad City and ensure that the recommendaions of the Committee on Petitions are implemented.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speker, I have noted down the point. I will definitely pass it on to the Minister for Revenue for necessary action.

SRI ASADUDDIN OWAISI: Madam, day in and day out the Hon'ble Minister reads Rules and Kaul and Shakdher. What about the implementation of recommendations of the Committee on Petitions? The report was given on 20.11.1997. Telugu Desam has been in power for the past 6 1/2 years. Please implement the recommendations.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I had the feelings of the Hon'ble Member. The issue was raised in X Assembly. The Committee must have examined it. I do not know what happened to it. Anyhow, I will pass it on to the Minister for Revenue.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I request you to come to the rescue of the ex-servicemen and give a ruling. Why is the Government not implementing the report of the Committee on Petitions? Day in and day out they are quoting Rules, Kaul and Shakdher and Parliamentary practices. Is it not Parliamentary practice to implement the report of the Committee?

SRI Y.RAMAKRISHNUDU: Madam, it is an issue relating to ex-servicemen. It was informed to this House by the Hon'ble Member that it was referred to the Petitions Commitee. I think that Committee must be looking into it. Anyhow, I will inform the Minister for Revenue to take note of it.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, please come to my rescue. I personally request you to give a ruling that the report should be implemented. The Committee on Petitions gave its report. When will the report be implemented? The ex-servicemen are expecting some justice from you. So many ex-servicemen who have given their blood for the sake of country and made sacrifices are dying. What sort of message will go to the people if this Government cannot come to their rescue?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది మొత్తం 11 లక్షల మంది ఉద్యోగులకి చెందింది. అయితే 11 లక్షల మంది ఉద్యోగులలో 4 లక్షల మంది ఉద్యోగులకు డిఏ ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వకుండా ఉండడంవల్ల వస్తున్నటువంటి ఆందోళన, పొరపాటు. ప్రత్యేకించి ప్రభుత్వం గతంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్, ఇతర ఉద్యోగులకు అందరికి డిఏ ఇస్తూ వచ్చింది. ఈసారి విభజించి పాలించాలని 4 లక్షల మందికే ఇచ్చి మిగతా స్థానిక సంస్థలకు సంబంధించిన వారికి మీ సోర్సెస్‌తో మీరు మొబిలైజ్ చేసుకోండని అంటున్నది. ఈనాడు టీచర్స్ ఆ విధంగా అయితే ఎలా మొబిలైజ్ చేసుకోవాలి. విద్యార్థుల నుండి తీసుకోవాలా? ఇక స్థానిక సంస్థలలో డబ్బు లేదు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులకు మూడు నెలలకు ఒకసారి వేతనం ఇస్తున్నాము. ఈ పరిస్థితిలో వారు మొబిలైజ్ చేసుకుంటారా? ఈ ప్రభుత్వం విభజించి పాలించమని చెప్పడం, మనలను పరిపాలించిన పరాయివారు చేసిన రూల్‌ను ఇంప్లిమెంట్ చేసి ఉద్యోగులను విభజిస్తోంది.

వారు ఉదయం లేచినప్పటినుండి గ్రామాన్ని స్వర్ణాంధ్ర చేస్తామని అంటారు. ఈ సంస్థలన్నీకూడా క్రింది స్థాయిలో పని చేసేవే. రోజూ విపరీతంగా కనీస నిత్యావసర వస్తువులధరలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం మాత్రం వారికి తగిన విధంగా డిఏ ఇవ్వడానికి, వారికి ఇచ్చే డబ్బు ఇవ్వడానికి సిద్ధంగా లేదు. ప్రత్యేకించి ఇప్పుడు 26 ఆర్గనైజేషన్స్ అంటే షుమారు 10 వేల మంది ఈనాడు హైదరాబాదుకు వచ్చి ఉన్నారు. వారు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఖడ్గమృగం మాదిరిగా వ్యవహరిస్తోంది. ఖడ్గమృగం మీద నీరు పోసినా అది కదలదు. అంత దుర్మార్గంగా వ్యవహరిస్తే ఉద్యోగులందరూ వీరిని అనేక రకాలుగా అనుకుంటున్నారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు ఎంతోఇబ్బంది పడుతున్నారు. దయచేసి దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I request the Hon'ble Member to withdraw the word దుర్మార్గం. It does not look nice. The Government never acted in that way.

( అంతరాయం )

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్దిపేట) : మన రాష్ట్రంలోషుమారు 8 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు. అందులో దాదాపు ఏడున్నర లక్షల మంది కార్మికులు తెలంగాణా ప్రాంతంలోనే పని చేస్తూ బ్రతుకుతున్నారు. ఈ కార్మికులకి సంబంధించి ప్రభుత్వం ఏ మాత్రమూ శ్రద్ధ వహించడం లేదు. వీరి సమస్యలు అనేక సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయి. 8 లక్షల మంది కార్మికులలో కేవలం 5,000 మందికి మాత్రము బీడీ కంపెనీ యజమానులు ప్రావిడెంట్ ఫండ్ గుర్తింపు ఇచ్చారు. మిగతా 3లక్షల మంది కార్మికులతో సంవత్సరాల తరబడి వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు, తప్ప వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదు. బీడి కార్మికులకి సంబంధించి కనీస వేతన ఒప్పందం గత 4 సంవత్సరాల నుండి వాయిదా పడుతూ పెండింగ్‌లో ఉంది. దీనివల్ల బీడీ కార్మికులు షుమారు రు.100 కోట్ల నష్టానికి గురిఅయినారు. దీనిని పట్టించుకునే పరిస్థితే లేదు.

బీడీ కార్మికులకు కనీస ఆరోగ్య వసతులు లేవు. వారికి కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన ఇండ్ల మంజూరీ, ఆరోగ్య వసతులు మొదలయిన విషయాల్లో వారిపట్ల అమలుపరచే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదు. వీరు కేవలం తెలంగాణా ప్రాంతంలో ఉన్నారు. కాబట్టి తీవ్రమయిన వివక్షకు గురిఅవుతున్నారు. కార్మిక శాఖా మంత్రి, ముఖ్యమంత్రి బీడీ కార్మికుల ఇండ్ల మంజూరీ విషయంలో, వారి వేతన విషయంలో వెంటనే స్పందించి సరయిన న్యాయం వారికి చేకూర్చాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి ఢిల్లీ యాత్రల్లో ఈ కార్మికుల సమస్య ఎప్పుడూ నోచుకోదు. అక్కడ వారు ఈ బీడీ కార్మికుల గురించి మాట్లాడిన ఉదంతాలు లేవు. బీడీ కార్మికుల గురించి ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార మార్గాలను కనుక్కోవాలని కోరుతున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్య: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

డా.డి. శివరాం : అధ్యక్షా, తమ దృష్టికి తీసుకువస్తున్నది వేలాది మంది ఆంధ్ర, తెలంగాణాఅని కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యంగా పొగాకుకు సంబంధించినవారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. టొబాకో బోర్డ్‌కు సరయిన అధికారాలు ఉన్నప్పటికీ వాటిని వాడకుండా ఉండడం వల్ల, పెద్ద ట్రేడర్స్, మల్టీ నేషనల్ కంపెనీల ఇన్‌ఫ్లుయన్స్‌కి లోబడి టొబాకొ బోర్డ్ సరయిన చర్యలు తీసుకోనందున సామాన్య రైతులు చాలా మంది నష్టపోతున్నారు. ఇప్పుడు ఈ సంవత్సరం, క్రితం సంవత్సరం కష్టాలను అధిగమించడం కోసం ఈ ఆంధ్ర రాష్ట్ర రైతులందరూ క్రాప్ హాలిడే తీసుకొని కాస్త ఈ సంవత్సరంలో పాత స్టాక్ పోతుంది, వచ్చే సంవత్సరంలో బాగా ఉంటుందిఅనే పద్ధతిలో తీసుకుంటే దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సపోర్ట్ఇచ్చారు.

ఉ.10.10

పొగాకు బోర్డు తప్పుడు నిర్ణయాల వల్ల, రాష్ట్ర రైతాంగం ఇబ్బంది పడుతోంది. కర్నాటక రాష్ట్రములో ఎక్కువగా పొగాకు పండించడం జరుగుతోంది. అది అక్రమ మార్గాల ద్వారా మన రాష్ట్రంలోకి రవాణా అవుతోంది. దీన్ని అరికట్టాలి. కర్నాటక నుంచి సక్రమంగా వచ్చే పొగాకు పై, ఎంట్రీ ట్యాక్స్‌ని మన ప్రభుత్వం ఎక్కువగా వేస్తే, ఇటువంటివి కంట్రోలవడమేగాక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుమారుగా 40 కోట్ల రూపాయల వరకు, ఆదాయం వచ్చే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. నా దురదృష్టమేమంటే, నేను ఈ అంశాన్ని రేయిజ్ చేసేప్పుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో లేరు. రైతు పక్షపాతి అయిన శోభనాద్రీశ్వరరావు గారు సభలో ఉన్నారు. ఈ విషయమై నోట్ చేసుకొని ఆంధ్ర రాష్ట్ర పొగాకు రైతులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నాను. పొగాకు బోర్డు సరైన పద్ధతిలో పనిచేయకపోవడం వల్లనే ఈ కష్టాలు వచ్చాయి. పొగాకు బోర్డుకి ఉన్న అధికారాలు సరిగా వాడుకోవడం లేదు. పెద్ద వ్యాపారస్థులు, అక్రమ మార్గాలకు పాల్పడి, మల్టీనేషనల్ కంపెనీల అక్రమ మార్గాలకు సపోర్టు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఎవరికోసం పొగాకు బోర్డు తయారైందో, ఆ బోర్డు లోని పెద్దలు, ఆ పద్ధతిలో నడవడం లేదని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ ఎంట్రీ ట్యాక్స్ విషయం పరిశీలించి చేస్తే బాగుంటుంది. రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని రైతుల సంక్షేమానికి వాడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. దీని విషయమై వెంటనే యాక్షన్ తీసుకోవాల్సినదిగా కోరుతున్నాను. మంత్రి గారు ఇప్పటికిప్పుడే ఏమీ చెప్పలేరు. కాబట్టి, దయచేసి పూర్తి స్థాయిలో దీని విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జనవరి మూడవ వారం నుండి వేలం పాటలు ప్రారంభమౌతాయి. దీనిపైన యాక్షన్ తీసుకోవాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకొవడం జరిగింది. తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ బి.జనార్ధన్ (చిన్నూరు) :– అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. దక్షిణ భారతదేశంలో అతి పెద్ద బొగ్గు గనులు అదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం మరియు వరంగల్ జిల్లాల్లో ఉన్నాయి. మన రాష్ట్రములో సింగరేణి సంస్థ ఉంది. లక్షా పదిహేను వేల మంది కార్మికులు ఈ బొగ్గు గనుల్లో పనిచేస్తునారు. సింగరేణి సంస్థ, 40 శాతం మంది కార్మికులకు టోటల్ వసతులు కల్పించింది. అక్కడ అనేక కాలనీలలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. 60 శాతం మంది కార్మికులు గుడిసెలు వేసుకొని నివశిస్తున్నారు. నిరుద్యోగ యువకులు చిన్న చిన్న ఆసుపత్రులను, స్కూల్స్‌ని పెట్టుకొని జీవిస్తునారు. ఈ మధ్య సింగరేణి సంస్థ, డైరెక్టర్ (పర్సనెల్) గారు CRP/ ESPA/002/1675 Dt. 27.12.2001 న ఒక సర్క్యులర్ జారీ చేశారు. గుడిసెలు, చిన్న చిన్న వ్యాపారం చేసుకొనే వారి నుంచి అద్దెని వసూలు చేయాల్సినదిగా ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ప్రొక్లేన్స్‌ని తీసుకు వెళ్లి గుడిసెలను కూల్చడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. ఒక్కో షెడ్‌కి వంద రూపాయల చొప్పున వసూలు చేయడం జరిగింది. ఇలా చేసినప్పుడు అనేక ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. అక్కడున్న స్థలాలన్నీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి లీజ్‌కి తీసుకొన్నవని తెలియజేస్తున్నాను. మరి లీజ్‌కి తీసుకొన్న స్థలాలను సబ్ లీజ్‌కి ఇచ్చే అధికారం ఉందా అని సింగరేణి సంస్థ ని అడుగుతున్నాను. ఈ అంశం ముఖ్యమంత్రి గార్కి సంబంధించింది. సభలో ముఖ్యమంత్రి గారు, సంబంధిత శాఖ మంత్రి గారు లేరు. ఈ విషయమై వారు వెంటనే స్పందించి, సింగరేణి సంస్థ యాజమాన్యముతో మాట్లాడి, ఆ సర్క్యులర్‌ని నిలుపు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI Y.RAMAKRISHNUDU : Madam, this issue will be informed to the Minister for Energy.

## అర్జీల సమర్పణ

SRI P.KISHTA REDDY (Narayankhed): Madam, this petition is with regard to filling up backlog posts in Medak District.

( పిటీషన్‌ను మేడమ్ స్పీకర్‌కు సమర్పించారు. )

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోరకల్) :– లక్ష్మణ్ అనే ట్రైబల్ ఎంప్లాయికి కోర్టు ఆర్డరు ఇచ్చినా ఆర్.డి.ఓ. గారు ఉద్యోగం ఇవ్వలేదు.

( పిటీషన్‌ను మేడమ్ స్పీ కర్‌కు సమర్పించారు. )

శ్రీ ఎమ్. మారెప్ప (ఆలూరు) :– అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తముగా సాంఘీక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగములోని సిబ్బందికి 12 మాసాలుగా జీతాలు రాలేదు.

( పిటీషన్‌ను మేడమ్ స్పీకర్‌కు సమర్పించారు. )

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని) :– కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయితీ ఆఫీసులో గత 20 సంవత్సరాల నుండి........

( పిటీషన్‌ను మేడమ్ స్పీకర్‌కు సమర్పించారు. )

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి :– కడపజిల్లా మైదుకూరు నియోజకవర్గంలో ఉల్లి ఎక్కువగా పండుతోంది. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సంస్థను ఏర్పాటు చేసి......

( పిటీషన్‌ను మేడమ్ స్పీకర్‌కు సమర్పించారు. )

డా.జి.చిన్నారెడ్డి :- విద్యార్థులకు, నిరుద్యోగులకు సంబంధించిన 11 పిటిషన్స్‌ని మీకు పంపిస్తున్నాను.

( పిటీషన్‌ను మేడమ్ స్పీకర్‌కు సమర్పించారు. )

MADAM SPEAKER : Now, Tea-Break for ten minutes.

( The House then adjourned at 10-17 AM for Tea-Break for ten minutes)

( సభ టీ బ్రేక్ అనంతరం ఉదయం 10.30 గంటలకు సమావేశమైనది. )

( శ్రీ ఎమ్.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

## సభా కార్యక్రమము

శ్రీ కె. చంద్ర శేఖర రావు :- అధ్యక్షా, మన రాష్ట్రంలో గత రెండున్నర దశాబ్దాలుగా వామ పక్ష తీవ్ర వాద సంస్థలు, పోలీసులు హోరాహోరీగా సాగిస్తున్నటువంటి విధ్వంసకాండగానీ, మారణకాండ గానీ మనందరికీ బాధకలిగించే విషయం . అయితే ఇటీవలి కాలంలో పీపుల్స్ వార్ గ్రూప్ నక్సలైట్స్‌కు చెందిన సెంట్రల్ కమిటీ సభ్యులు జంపన్న గారు ఒక వేళ ప్రభుత్వం వెంటనే ఎన్‌కౌంటర్‌లను నిలిపి వేసినట్లయితే బేషరతుగా మేము చర్చలకు రావడానికి సిద్ధంగా వున్నామని పిలుపు యిచ్చారు. ప్రభుత్వం వైపు నుంచి స్పందన రావాలి. ఇటీవల క్యాబినెట్‌లో ఈ అంశం పై చర్చ జరిగినట్లు నేను పత్రికలలో చూశాను. గతంలో అనేక ఉదాహరణలు వున్నాయి. ఎక్కడ ఏ తీవ్రవాద సమస్య వచ్చినా, ఎంత భయంకరమైన తుఫాను వచ్చినా తరువాత ప్రశాంతత రావడం సహజ సిద్ధం .

ఈ సమస్యకూ ఒక చోట పరిష్కారం రావాలి. ఉదాహరణకు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఉదాహరణలున్నాయి. శ్రీలంకలో ఎల్‌టిటిఇ విషయంలో ఆ ప్రభుత్వం ఈ మధ్యనే ఒక నెల కాల్పుల విరమణ ప్రకటించి వారితో అక్కడ చర్చలకు సిద్ధపడుతున్నది. మన దేశంలోనే నాగా తీవ్ర వాద సంస్థ, మిజో తీవ్ర వాద సంస్థలతో అక్కడి ప్రభుత్వాలు స్పేర్ ప్రకటించడంతో శాంతి పూర్వక చర్చల వాతావరణం కొనసాగుతున్నది. ఈ నాడు జరుగుతున్న విధ్వంస కాండలో ఎవరు చనిపోయినా, అంటే చనిపోయిన వారు నక్సల్స్ అయినా, పోలీసులు అయినా, సామాన్యులు అయినా కారుతున్నది తెలంగాణా రక్తము. ఎక్కువగా తెలంగాణా ప్రాంతంలో గడబిడ వుంది. అందువల్ల నేను ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఈ నాడు భేషజాలకు పోకుండా నక్సలైట్స్ నుంచి ఒక కాల్ వచ్చింది కాబట్టి ప్రభుత్వం కండిషన్స్ పెట్ట కుండా ఓపెన్ మైండుతో సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు రావాలి. పత్రికలలో ప్రభుత్వ పరంగా కొన్ని వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలను చదివితే చాలా బాధగా వుంది అనేక సందర్భాలలో పోలీసులు ఎన్ కౌంటర్ చేస్తున్నారు. పట్టుకెళ్లి కాల్చి చంపుతున్నారని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. అందులో నిజానిజాలు ఎంత వున్నప్పటికీ ఈ విధంగా వార్తలు వచ్చే వాతావరణం ప్రభుత్వానికి మంచిది కాదు. మొట్టమొదటిసారిగా నక్సల్స్ నుంచి పిలుపు వచ్చింది కాబట్టి , ప్రజల జీవించే హక్కును హరించే అధికారం ఎవరికీ లేదు. హింస ఎటువైపు జరిగినా వాంఛనీయం కాదు. ఈ రక్త స్రావాన్ని అరికట్టడానికి , శాంతిని నెలకొల్పడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి, వెంటనే చర్చలకు పూనుకోవాలని, ఎన్‌కౌంటర్‌లను ఆపాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) :- అధ్యక్షా, చంద్ర శేఖర్ గారు ఒక ఇష్యూను మూవ్ చేశారు. ఈ రోజు జరుగుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ పరంగా , నక్సలైట్స్ పరంగా వస్తున్న స్టేట్‌మెంట్స్‌ను మనం అవగాహన చేసుకుంటే , ఈ రోజు నక్సల్స్ ముందుకు వచ్చి వారు చర్చలకు సిద్ధమని తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తున్నారు. అంటే అది చాలా పాజిటివ్ సైను. ఒక

వైపు ప్రభుత్వం నక్సలైట్స్ అందరినీ జనజీవన స్రవంతిలో కలవాలని చెపుతున్నది. దినదినం ముఖ్య మంత్రి గారు ఈ విధంగా స్టేట్‌మెంట్స్ యిస్తున్న తరుణంలో, నక్సల్స్ వారంతట వారే ముందుకు వచ్చి మేము సిద్ధంగా వున్నాము , అయితే మమ్ములను ఇబ్బంది పెట్టే కండిషన్స్ లేకుండా చేయమని అడుగుతున్నారు. ప్రభుత్వం మీది, మీ చేతుల్లో అధికారం వుంది. ఈ రకమయిన సంస్థలు ముందుకు వచ్చినపుడు , వారితో చర్చలు జరిపి ప్రభుత్వం ఒక అవగాహనకు వస్తే, డిమాండ్స్ కొంతవరకూ యాక్సెప్ట్ చేస్తే, డైలాగ్ అన్నది మొదలు పెట్టినపుడే దానికి పరిష్కార మార్గం వుంటుంది. వారే ముందుకు వచ్చినపుడు ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించి, ఏళ్ల తరబడిగా వున్న , ఈ రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యకు పరిష్కారం కనిపెట్టాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

**SRI ASADUDDIN OWAISI:** Chairman sir, this endless and mindless violence has to be stopped. There should be an end to it. Many innocent people have lost their lives, many families have been destroyed, many children have become orphans and many women have become widows. It is the need of the hour that an atmosphere of trust and confidence should first of all be created among both the Government and the P.W.G. We should first of all stop the fake encounters. The Government should take up the confidence building measures. There is a Committee of concerned citizens, which had called for many meetings. I had also attended the meetings. The Committee had meetings with the Government also. But some how it did not materialise. The proposals given by the Committee did not conceptualize so far. Through you, I request the Government that they should come forward. Mere issuing of statements that we are ready will not solve the problem. Who is there to talk? We have to create an atmosphere. It is like a puzzle. Once the puzzle starts falling then every thing will fall.

It is not only the problem of this State but it is a problem of other States also. Let us make a beginning. History tells us that it is only through dialogue, through sitting across a table, through a meeting we can solve this problem. This problem particularly relates to the telangana region. This endless, mindless bloodshed should be stopped. Let the Government come forward. They should not issue statement but they should implement it practically. Merely by standing up and telling that we are ready to discuss will not solve the problem. There is a responsibility on the Government of the day. Mere pressing of the finger, mere killing of innocent people will not solve the problem. The development of the region should also be taken up. I hope that the Minister for Home will respond positively.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, మనం ఈ విషయాన్ని ఇంతకు ముందు కూడా చాలా సార్లు డిస్కషను చేశాము. నిన్న ఈ నక్సలైట్స్ ద్వారా బాధితులయిన వారు వచ్చారు. విడోస్, ఆర్ఫన్స్ అందరూ వచ్చారు. వారు వచ్చి మెమొరాండం యిచ్చారు. ఏదయితే వయలెన్స్ స్టేట్‌లో వుందో దానిని నిర్మూలించవలసిన అవసరం ఎంతయినా వుంది . అయితే కొంత మంది వాళ్లతో డైలాగ్ చేయండి, చర్చలు పెట్టండి అంటున్నారు. వారు చర్చలకు సిద్ధంగా వున్నారు, వాళ్లను చర్చలకు పిలవమని కొంతమంది మాట్లాడుతున్నారు. ఈ చర్చలకు పిలవమనే వారు గానీ , లేకపోతే చర్చలకు సిద్ధమనే వారు ఏ యాస్పెక్ట్‌తో వాళ్లను పిలుస్తున్నారో, వాళ్లను లీడ్ తీసుకోమని చెప్పండి. అంతేకాని హ్యూమన్ రైట్స్, పౌర హక్కులు అనే దానితో ఎవరయితే దానిని అమలు చేయడంతో వాళ్లకే ఈ హక్కులు వస్తున్నాయి. కాబట్టి వాళ్లు ఏ పర్పస్‌తో పిలుస్తున్నారు అన్నది ముందుగా , ఆ విషయాలను బయటకు చెప్పాలి. అప్పుడు బాగుంటుంది. అలా కాకుండా వేగ్‌గా చెప్పడం వల్ల లాభం లేదు. ఇంతకు ముందు చెన్నారెడ్డి గారు వున్నపుడు బ్యాన్ ఎత్తి వేశారు. ఫ్రీగా ఎలవ్ చేశారు.

ఉ.10.40

దానివల్ల ఎక్కువ మెబలైజ్ చేయడానికి ఎక్కువ రిక్రూట్ చేయడానికి అవకాశం దొరికింది. ఆ రకంగా కాకుండా మీరు కర్బ చేయడం కొరకు ఏ బేసెస్‌సో చెప్పమనండి.

(అంతరాయం)

ఎవరు సపోర్టు చేస్తున్నారో ఇంతకు ముందు స్పీచస్ ఉన్నాయి. ఏ బేసెస్ అనేటటువంటిది హౌస్ దృష్టికి తీసుకొనిరండి మేము అందరం కూడా సపోర్టు చేస్తాము. ఇక్కడ ఉన్నటువంటి వైలెన్సు తగ్గించాలి పౌర హక్కుల పేరు మీద ఒకరు చేయడము, ఇంకొక

దాని పేరు మీద ఒకరు చేయడం అనేటటువంటిది సరైనటువంటిది కాదు. కాబట్టి ప్రభుత్వం తరుపున, పెద్ద మనుష్యులు తరుపున దీని మీద డైలాగులకు పిలవండి. మేము రావడానికి సిద్ధం అని చెబుతున్నారు. వాళ్లయొక్క ముందుకు తెమ్మనమనండి ఆ తరువాతనే ప్రభుత్వం డిసిషన్ తీసుకోవాలి, మమ్ములను కాన్ఫిడెన్సులోకి తీసుకొని విషయాలు అన్నీ డిస్కస్ చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఒక ప్రత్యేకమైనటువంటి విషయాన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. విషయం ఏమో అమాయకులు అనుకొనేవాళ్లు సంబంధం లేని వాళ్లు చచ్చిపోయారు. హింస పెట్రేగిపోతున్నది.

CHAIRMAN: I will not allow it for discussion. Why do you want to go into the subject? I have not given you the mike for misusing it.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు చర్చించిన సందర్భంగా ఒక మంచి అట్మాస్ఫియర్ క్రియేట్ చర్చలకు పిలవాలని ప్రభుత్వం సిద్ధం అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ రోజు పత్రికల నుంచి అటువైపు నుంచి ఒక స్టేట్మెంటు వచ్చింది . ప్రత్యేకించి ఇప్పుడు పోలీసులు నక్సలైట్స మధ్య పోరాటం కాదు. సోషియో ఎనమిక్ ప్రాబ్లమ్స్ దీంట్లో ఇన్వాల్వు అయి ఉన్నాయి.

CHAIRMAN: You are telling that it is a socio economic problem. Why do you want to elaborate it?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇక్కడ ఒక్క విషయం ఆలోచించాలి ఏ ఒక్కరినో సైడ్ చేయడమో ఏ ఒక్కరినో మనం ఎదో పద్దతుల్లో మోయడమో కాదు. ఏ మాటల వెనుక ఏరకమైనటువంటి ఉద్దేశ్యం దాగి ఉన్నదో ప్రజలందరికి తెలుసు. అటు వైపు పోవడం లేదు. ఒక్క మాట గేదె పోయి పిల్లి కాలు త్రొక్కితే పిల్లిపోయి ఎలుక మీద మీసం తొక్కినట్లుగా , నిన్న , మొన్న చూడండి ఫేక్ ఎన్కౌంటర్సు అవుతున్నాయి. వాస్తవాన్ని వాస్తవాల తీరుగా చూడాలి. వారు ఒక వైపు నుంచి చర్చలకు వస్తామని చెప్పినప్పుడు ప్రభుత్వం మీద ఇప్పుడు ఆ బాధ్యత వున్నది. పౌరహక్కులు కాదు పిలవాల్సింది. ఇట్ ఈజ్ డ్యూటీ ఆఫ్ ది స్టేట్. రాజ్యయంత్రానికి సంబంధించిన బాధ్యత, రాజ్య యంత్రం ఏమి చేయదల్చుకుందో తమ వైపు నుంచి ఏరకమైన వాతావరణం క్రియేట్ చేస్తున్నామని చెప్పి ఏ ప్రతిపాదనలతో ముందుకు రావలసిన అవసరం లేదా? ఇది రాజ్య యంత్రం బాధ్యత కాని ఇక్కడ ప్రతిపక్షాలాది కాదు. ప్రత్యేకించి ఇచ్చినటువంటి అంశం ఇది.

CHAIRMAN: Kindly stop it. I have not allowed it for discussion. It is only a mention, which you are supporting.

శ్రీ కె.చంద్రశేఖరరావు:అధ్యక్షా, it is highly objectionable. We are not supporting any body. The acts of the Government should be rectified. నేను మెన్షన్ చేసినప్పుడు అండర్ యువర్ పర్మిషన్. నేను చాలా స్పష్టంగా చెప్పింది ఏమంటే ప్రపంచంలో కాని మన దేశంలో కాని అనేక ఉధాహరణలు ఉన్నాయి. ఎంత తీవ్రమైన సమస్య అయినా దానికి ఎండ్ అనేది ఎక్కడైనా ఉంటుంది. ఎంత భయంకరమైన తుపాను తరువాతనైనా గ్యారింటీగా ప్రశాంతత రావలసిందే. ఏది ఆగినా ఎక్కడ కాంప్రమైజ్ స్ట్రైక్ అయినా ఒక చర్చ అనేది ఒక డైలాగు అనేది స్టార్టు అవుతుంది. ప్రస్తుతానికి ఈ విషయంలో స్పష్టతలేదు. నేను హోం మంత్రిగారిని కోరేది ఏమంటే ఇది ఎవరి ఒక్కరిదో సమస్య కాదు. ప్రభుత్వ సమస్యనో, ప్రతిపక్షసమస్యనో కాదు యావత్ ఆంధ్రరాష్ట్ర ప్రజలయొక్క సమస్య. ఆ సమస్య ఎక్కడో ఒకచోట అంతం కావలసిన అవసరం వుంది. దాని కోసం ఒకవైపు నుంచి పిలుపు వచ్చింది. దాని మీద ప్రభుత్వం కూడా స్పందించి ఒక కంజీనియల్ అట్మాస్ఫియర్ దిశగా అడుగుపడే ప్రయత్నం ప్రభుత్వం చేయాలని చెప్పాను తప్ప, పౌర హక్కులు, వాళ్లు , వీళ్లు అని నేను చెప్పలేదు. ఆవిషయాల లోపలకి నేను

వెళ్లలేదు. వివాదాలలోకి వెళ్లలేదు. ఒక మంచి వాతావరణం వస్తున్నప్పుడు సద్వినియోగం చేసుకొని సమస్యకు పరిష్కారం కనుగొనమని మాత్రం నేను చెప్పాను.

CHAIRMAN: Let us not go into the subject.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు ఉన్నటువంటి వయలెన్సును దానిని రూపుమాపవలసినటువంటి అన్ని స్టెప్పు తీసుకోవలసిన అవసరం ఉన్నది. వాళ్లు చర్చలకు సిద్ధం అని అంటున్నారు. ఈయొక్క జనజీవనస్రవంతిలో కలసిపోవడానికి సిద్ధం అని అన్నారు. మాకు డెమొక్రటిక్ సిస్టం మీద విశ్వాసం ఉంది అని చెప్పి డైలాగ్సుకు వస్తే తప్పకుండా దానిని వెల్కం చేస్తూ ముందుకు పోవాలి. మాపాటికి మేము చేసుకుంటాము, మీరు మాత్రం ఇది చేయాలి అనేటటువంటి పద్ధతి సరైనటువంటిది కాదు. ఆ రకంగా వచ్చినట్లయితే తప్పకుండా చేయాలని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, అన్నీ రాజకీయ పార్టీలు కూడా రాష్ట్రంలో గత 30 సంవత్సరాల నుంచి ఎదుర్కొంటున్న సమస్యపైన చర్చల ద్వారా పరిష్కారం చేసుకుంటే బాగుంటుందనే అభిప్రాయన్ని వ్యక్తం చేశారు. ఈ సమస్య రాష్ట్ర ప్రజలయొక్క జీవనంపైన చాలా ప్రభావం చూపినట్టి సమస్య ఇది. ఎందరో తమ ప్రాణాలను కోల్పోయారు, ఎందరో ఆస్థులు నష్టపోయారు. ఆ విధంగా సమస్య మన ముందు ఉన్నది. మనం అందరం కూడా సమస్యను ఎదుర్కొంటున్నాము. ఈ ప్రభుత్వానికి సంబందించినంతవరకు మాకు ఎలాంటి పట్టింపులు లేవు. ఏదైనా సమస్య పరిష్కారం జరగాలనే ప్రభుత్వంయొక్క లక్ష్యం . అది చర్చల ద్వారా జరిగితే చాలా మంచిది. దాంట్లో ఎలాంటి అభ్యంతరం మాకు లేదు. చర్చలు అనేటటువంటివి దానికి ఏదైనా చర్చలు జరిగినప్పుడు కొంత పరిష్కారం అనేది దొరుకుతుంది. ఆ యొక్క వాతావరణం కూడా క్రియేట్ చేయాలి. గౌరవ శాసన సభ్యులు చాలా మంది అటువైపు నుంచి చర్చలకు మొదటిసారి ప్రపోజల్ వచ్చింది కనుక మీరు కూడా స్పందించాలని చెప్పికోరారు. ప్రభుత్వ పరంగా మేము ఖచ్చితంగా దానికి సిద్ధమే. కాకపోతే కొన్ని రాజకీయపార్టీలకు సంబంధించిన సమస్యకాదు. కొన్ని సమస్యలు రాజకీయ పార్టీలకు అతీతంగా మనందరం ఆలోచనచేయాలి. మొన్న క్యాబినెట్ పెట్టినప్పుడు ఈ సమస్యపైన ఆల్ పార్టీస్ మీటింగ్ పిలుద్దామని అనుకోవడం జరిగింది. అన్నీ రాజకీయ పార్టీలను పిలుస్తాము. అతి తొందరలోనే వారు ఇచ్చిన ప్రపోజల్ ఏవిధంగా ఉన్నది మనం ఏ విధంగా దానిపైన స్పందించాలి అనే దానిపైన మనందరం కలసి ఆలోచన చేస్తే బాగుంటుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ప్రపంచంలో ఎక్కడైనా హింస అనేది దేనికి పరిష్కారం మార్గం కాదు. వారు ఈ రోజు హింసే ప్రధానంగా ఒక ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోతున్నారు. దాని మూలంగా ఆస్థి, ప్రాణ నష్టం జరుగుతున్నాయి. ప్రజల ఆస్థిపాస్థులు, ప్రాణాలు కాపాడవలసిన భాద్యత ప్రభుత్వం పైన ఉన్నది. ఆ భాద్యత నెరవేరుస్తుంది కూడా. ప్రపంచంలో ఎక్కడ లేని సిద్ధాంతాలతో, ఆచరణ యోగ్యం కాని సిద్ధాంతాలు పట్టుకొని ముందుకు పోవడం భావ్యంకాదు. చర్చలు అనేది జరిగితే మంచిదే. ఎవరైతే జనజీవనశ్రవంతిలో కలుస్తారో వారికి కూడా సదుపాయలు కలుగచేసుకుంటూ ఆ విధంగా కలవమని పిలుపు ఇస్తాము. చాలామంది కలుస్తున్నారు. ఈ రోజు ఏకంగా వాళ్లతో చర్చలు పెడతామని దానికి ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదు. ఖచ్చితంగా ప్రభుత్వం కూడా సిద్ధంగా వుంది. దానికి కావలసినటువంటి మొడాలిటీస్ ఏమిటి? ఏ విధంగా ఉండాలి? ఏ విధమైనటువంటిఅంశాలు మీద చర్చించాలి? ఎందుకంటే మనం రాజ్యాంగ పరిధిలో మనందరం ఎన్నికైన వ్యక్తులం .

ఉ.10.50

ఆవిధంగా మనయొక్క పరిధిలో ఏవిధంగా చర్చించుకోవాలనేదానిపై ఒక మీటింగ్ ఏర్పాటుచేసుకుని ఆ మీటింగ్‌లో modalities work-out చేసుకుని పార్టీలకు అతీతంగా సమస్యకు పరిష్కార మార్గం కనుక్కోగలిగితే బాగుంటుంది. ఆవిధంగా

తొందరంలోనే ఒక మీటింగ్ ఏర్పాటుచేయటం జరగుతుంది. ఆల్ పార్టీస్ మీటింగ్‌లో దాని modalities work-out చేయటం జరుగుతుంది.

## ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడిన అత్యంత ప్రజాప్రాముఖ్యంగల విషయములు

## 1. రాష్ట్రంలో కొబ్బరితోటలకు ఎరిఫైడ్ బగ్ వల్ల సంభవించిన నష్టం గురించి

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్‌లో ఈ కొబ్బరితోటలు సుమారు 1.02 లక్షల హెక్టార్లలో ఉన్నాయి. 1996లో ఈ ఎర్రనల్లి వ్యాధి ప్రప్రథమంగా చిత్తూరు జిల్లాలో సోకినట్లు కన్పిస్తోంది. సుమారు 932 హెక్టార్లలో ఈ వ్యాధి వ్యాపించింది. వెంటనే హైదరాబాదులోని కొబ్బరి అభివృద్ధి బోర్డు రాష్ట్ర విభాగం సమన్వయంతో ఒక సెమినార్ ఏర్పాటుచేయటం జరిగింది. అలాగే అంబాజీపేటలోని పరిశోధక సంస్థవారినుండి పరిశోధకులను కూడా ఆహ్వానించటం జరిగింది. ఈ కొబ్బరి తోటలను సాగుచేసే జిల్లాలలోని అధికారులను అప్రమత్తం చేసి ముందు జాగ్రత్త చర్యలుగా సస్యరక్షణ చర్యలు అమలుచేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వటం కూడా జరిగింది. ఈ వ్యాధి క్రమక్రమంగా ఇతర జిల్లాలకు కూడా వ్యాప్తి చెందింది. నివారణ చర్యలు గైకొన్న పిదప ఈ వ్యాధి క్రమంగా తగ్గుముఖం పట్టిందని సంబంధిత అధికారులు, సాగుచేస్తున్న రైతులు కూడా చెప్పారు. ఎర్రనల్లి వ్యాధి సోకిన పంటలకు నష్టం కూడా చాలా ఎక్కువగా ఉందని వారు చెప్పటం జరిగింది. గ్రామవారీ శిబిరాల ద్వారా ముమ్మర జాగృతి కార్యక్రమాలు, కరపత్రాలు, పోస్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ ద్వారా ప్రచారం చేయటం జరిగింది. అదేకాకుండా వారం వారీ నివేదికల ద్వారా ఈ వ్యాధి స్థితిని క్రమబద్ధంగా పర్యవేక్షించడమవుతున్నది. ప్రచారం నిమిత్తం ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరుచేయటం జరిగింది. ఇప్పటికే దాదాపు రూ.11.20 లక్షలు ఖర్చుచేయటం జరిగింది.

శ్రీ జె. బాబాజీరావు (గోపాలపురం) : అధ్యక్షా, మీద్వారా మంత్రివర్యుల దృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలచాను. ఈ అంశం శాసనసభలో ప్రస్తావనకు రావటం మన రైతాంగానికి మేలుకరంగా నేను భావిస్తున్నాను. కొన్ని రాష్ట్రాలలో కొబ్బరిపంట అతి ముఖ్యమైన పంటగా ఉన్నది. తీరప్రాంతాల్లో, ముఖ్యంగా నర్సాపురం, పాలకొల్లు, తూర్పుగోదావరి జిల్లాలోని కోనసీమ ప్రాంతాలలో ఈ పంట ఎక్కువగా ఉన్నది. అయితే 1996లో సైక్లోన్ వచ్చిన తరువాత ఈవిధంగా మచ్చ ఉన్న కొబ్బరికాయలు రావటం జరిగింది. నివారణ చర్యలు అంతంతమాత్రంగానే ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 1996లో సైక్లోన్ సంభవించినప్పుడు 1997, 1998, 1999 సంవత్సరాల్లో పంట దిగుబడి లేకపోవటం, 2001లో వచ్చిన పంటకు నల్లమచ్చ తెగులు రావటం రైతాంగాన్ని చాలా ఇబ్బందుల్లో పడేసింది. మంత్రివర్యులు చేసిన సూచన ప్రకారం కొన్నిచోట్ల పెస్టిసైడ్స్ స్ప్రే చేయటం జరిగింది. ఈ నివారణ చర్యలు సరిపోని కారణంగా రానురాను ఈ నల్లమచ్చ తెగులు పెరుగుతూ వచ్చింది. గతంలో కేరళ రాష్ట్రంలో ఈ నల్లమచ్చ తెగులు వచ్చినప్పుడు అక్కడ కొన్ని నివారణ చర్యలు తీసుకున్నారు. కనుక ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి మనవిచేసేదేమంటే మన రైతాంగాన్ని కూడా కేరళ రాష్ట్రానికి పంపించి అక్కడ నల్లమచ్చ తెగులు నివారణకు వారు ఎటువంటి చర్యలు తీసుకున్నారు, అక్కడ రైతులు పాటించిన పద్ధతులు తెలుసుకునేట్లు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తాటికల్లు, ఈతకల్లు మాదిరిగా కొబ్బరికల్లు కూడా తీసే పద్ధతి కూడా ప్రోత్సహిస్తే ప్రభుత్వానికి కూడా ఈ విధానం లాభదాయకంగా ఉంటుంది. ఇటువంటి చర్యలు ఏవైనా ప్రభుత్వం తీసుకుంటుందా?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో కొబ్బరితోటలన్నింటికీ ఈ ఎరోఫైడ్‌మైట్ వ్యాధి సోకినట్లు మంత్రిగారు చెప్పారు. కొబ్బరి రైతులను పట్టిపీడిస్తున్న ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నది? కేంద్రప్రభుత్వం ఈ వ్యాధి నివారణకు ఎంత డబ్బు కేటాయించింది? రాష్ట్రప్రభుత్వం ఎంత మొత్తాన్ని దీని నివారణ కొరకు సమకూర్చింది? ఉద్యానవన శాఖాధికారులు, వ్యవసాయ శాఖాధికారులు కలసి ఈ వ్యాధిని నివారించటానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఈ ఎరోఫైడ్‌మైట్ వ్యాధి సోకి కేరళలో కొబ్బరిపంటలకు తీవ్ర నష్టం వాటిల్లటం జరిగింది. అక్కడ

ఉన్న అధికారులు దీనిని పారద్రోలగా అది అక్కడనుండి చిత్తూరు జిల్లాకు, చిత్తూరునుండి గోదావరి జిల్లాలకు ఈ ఎరోఫైడ్‌మైట్ వ్యాధి వ్యాపించటం జరిగింది. దీనివల్ల పండిన కొబ్బరిపంటను కొనుగోలు చేసేవారు లేక రైతులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. అక్కడ ఉన్న కొంతమంది రైతులు ప్రభుత్వాధికారులు ఈ వ్యాధి నివారణకు అనుసరిస్తున్న విధానాలపట్ల అసంతృప్తితో ఉన్నారు. శీతాకాలంలో ఈ తెగులుపై పిచికారీచేసే మందులు అవసరమైన పరిమాణంలో వాడినట్లయితే దీనిని నివారించటానికి అవకాశాలు ఉన్నాయి. గతంలో మెక్సికో దేశంలో ఈ తెగులు వ్యాపించింది. మన శాస్త్రవేత్తలను, అధికారులను అక్కడికి పంపి అచ్చటి ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యలను తెలుసుకోవాలి. ఇది ఎంతకాలం నుండి వ్యాపించింది? ప్రభుత్వం దీనిని నివారించటానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఎంతమేరకు దీని నివారణకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుంది? కర్ణాటక రాష్ట్రంలో తాటి చెట్లనుండి, ఈత చెట్లనుండి మాత్రమేకాక కొబ్బరి చెట్లనుండి కూడా కల్లు తీస్తారు. ఆవిధంగా ఇక్కడ కూడా చేస్తారా? రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలను కూడా ఈ రంగంలో ప్రోత్సహించటానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటుంది?
ఉ.11.00

శ్రీ బి.సత్యానంద రావు (కొత్తపేట) : అధ్యక్షా, రాష్ట్రంలోని కొబ్బరి పంటకు సోకిన ఎరిఫైడ్ బగ్ అనే ఎర్ర నల్లి.... ఆశించడం వల్ల కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులకు గౌ.మంత్రివర్యులు చెప్పినట్లుగా విరివిగా ఆదుకోవలసిన అవసరముంది. రాష్ట్రంలో లక్ష హెక్టార్లలో ఈ కొబ్బరి పంటను పండిస్తున్నారు. అందులో ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 50 వేల ఎకరాలు సాగవుతుండగా దాదాపు 40 వేల ఎకరాలు కోనసీమలో సాగవుతున్నది. అయితే ఈ పంటకు ఏ మాత్రం ఆదాయం రాని విధంగా కాయలు రాలిపోవటం, మచ్చలు సోకటం ఒక వేళ కాయలు వచ్చినా అవి చాలా చిన్నవిగా రావటం వల్ల ఆ పంటను ఏమి చేసుకోవాలన్న ఆందోళనతో కొబ్బరి రైతులు సతమతమవుతున్నారు. వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు ఈ విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి చేసిన సూచనల గురించి తెలుసుకున్న రైతులు అందుకు వాడవలసిన మందులను కూడా కొనలేని పరిస్థితిల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరి రైతులు ప్రభుత్వం యొక్క సహాయం కోసం చూస్తున్నారు. అధికార్లు చెప్పినట్లుగా మోనోక్రోటోఫాస్‌ను రూట్ ఫీడింగ్ చేయడం ద్వారాను, డైనోఫాల్స్ స్ప్రే చేయడం ద్వారా దానిని తొలగించుకోవాలని సూచించడంతో అందుకు కావలసిన డబ్బు వారి దగ్గర లేకపోవడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్న సందర్భంలో ప్రభుత్వం ఎకరానికి రు.2-40 చొప్పున అందించిన సహాయం ఏమూలకూ సరిపోదు. వారు చెప్పిన విధంగా ఆ మందులు కొబ్బరి మొవ్వు దాకా స్ప్రే చేయాలంటే ఫుట్ స్ప్రే కావలసివుంటుంది. కాబట్టి కాబట్టి ఆవిధంగా చేయాలంటే ఎకరానికి కనీసం రు.20 చొప్పున చెల్లించాలని కోరుతున్నాను. అదేవిధంగా కొబ్బరి తోటల్లో అంతర పంటగా వేసుకోవడానికి కోకో, మిరియం పంటలను ప్రోత్సహించడానికి సబ్సిడీ అందించాలని కోరుతూ కొబ్బరి పంటపై సోకిన ఈ ఎర్రనల్లిని నివారించడానికి గాను మన పొరుగు రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటకలలో ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారో వాటిని పరిశీలించి అవసరమైతే అటువంటి చర్యలు మన రాష్ట్రంలో కూడా తీసుకుంటే కొబ్బరి రైతులకు మేలు జరిగే అవకాశముందని గౌ. మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.వేణుగోపాల్ రెడ్డి (రాయదుర్గ్) : అధ్యక్షా, ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యులు తెలియచేసిన విషయాలతో ఏకీభవిస్తూ దాదాపు 40 ఎకరాల్లో 2,000 చెట్లు ఉన్న కొబ్బరి రైతుగా అనుభవంతో చెబుతున్నాను. ఈ కొబ్బరి రైతులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నల్లమచ్చ తెగులు వచ్చి కొబ్బరిచెట్లు ఏపుగా ఎదగకుండా చిన్నచిన్న కాయలు మాత్రమే వస్తున్నాయి. కొబ్బరి కాయలో నీరు కూడా త్రాగటానికి వీలుకాకుండా ఈ నల్లమచ్చ తెగులు కాయ గట్టిపడకుండా చేస్తోంది. దీనికి రూట్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా కంట్రోల్ కాలేదు. సైంటిస్ట్‌లు ఏమి చెబుతున్నారంటే వేరులోనే గాలి ద్వారా ఇన్‌ఫెక్షన్ సోకడంవల్ల దెబ్బతినే పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. ఇది మన రాష్ట్రంలోనే కాదు ప్రక్కనున్న కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా ఆవిధంగా జరుగుతున్నదని తెలుస్తోంది. ఈ పరిస్థితివల్ల కొబ్బరికాయలకు మార్కెట్‌లో రేటు రావటంలేదు. ఈనాడు కొబ్బరినీటికి ఎంత

గిరాకీ ఉన్నదో మనందరికీ తెలిసిందే. డాక్టర్లు కూడా గ్లూకోజ్‌కు బదులుగా కొబ్బరినీరు త్రాగమని చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ దెబ్బతిన్న కొబ్బరిపంటను ఆదుకోవటం కోసం తగిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. కర్ణాటకలో ఈ కొబ్బరినీరు నీరాగా చేసి అమ్ముతున్నారు. అంటే కాయను సంవత్సరంపాటు కోయకుండా అలాగే ఉంచితే అది నీరాగా మారుతుంది. అప్పుడు దానిని నీరాగా ఉపయోగించుకోవచ్చు. కాబట్టి ఈ నీరాగా దానిని ఉపయోగించుకునే అవకాశాన్ని పరిశీలించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నా ను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, ప్రస్తుతం కొబ్బరిపంటకు సోకిన ఎర్రనల్లిగురించి ఈ హౌస్‌లో సభ్యులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. నేను కూడా రైతు బిడ్డను. సభ్యుల ఆవేదన నాకు తెలుసు. ప్రస్తుతం ఉన్న పరిస్థితి చూస్తే రైతుకు కలిగిన పంట నష్టాన్ని భర్తీచేయటానికి గాను ఈ రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సస్య రక్షణ మందులు స్ప్రేచేయటానికి రూ.12 లక్షలు కేటాయించింది. అదేవిధంగా కేంద్రప్రభుత్వం రూ.3.70 కోట్లతో సస్య రక్షణ కార్యక్రమాలను అమలుచేయటం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అందించటం జరిగింది. అందులో రూ.1.80 కోట్లు వివిధ జిల్లా కలెక్టర్లకుఇప్పటికే పంపించటం జరిగింది. ప్రస్తుతం ఈ వ్యాధి తగ్గుముఖం పట్టిందని సంబంధిత అధికారులు చెప్పటం జరిగింది. అయినప్పటికీ ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులను ఆదుకోవాలని, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలనే సదుద్దేశ్యంతో ఈ ఎర్రనల్లి తెగులు నివారించటానికి ముమ్మరంగా కార్యక్రమాలను చేపడుతోంది. సభ్యులు చెప్పిన అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకుని దాని నివారణకు కావలసిన కార్యక్రమాలను చేపట్టటానికి సిద్ధంగా ఉన్నది. అన్ని సమస్యలూ మాకు తెలుసు. ఈ వ్యాధి నివారించటానికి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులతో సంప్రదించి వారు సూచించిన సిఫారసులను తూ.చ. తప్పకుండా పాటించి ఆ కార్యక్రమాలను చేపడతామని తెలియచేస్తున్నాను.

ఉ. 11.10

CHAIRMAN: Second Calling attention of the Chief Minister regarding un-employment problem, filling up of Group-II and other posts and abolition of posts.

## 2. నిరుద్యోగ సమస్య గ్రూప్ – II తదితర పోస్టుల భర్తీ గురించి

SRI Y. RAMAKRISHNUDU (Deputising the Chief Minister): Madam Speaker, in the State there are 31.00 lakhs job seekers registered in the employment exchanges out of which 18.00 lakhs are without any skills. 60% of the unemployed in live registers are from general education category (matriculates and graduates). Unemployment rate in India is 6.07%. Currently 69% of the work force is employed in agriculture and 31% are employed in industries and services sector. By 2020 the trend is expected to be reversed.

In Vision 2020 document 19 growth engines have been identified as thrust areas to build the State strengths, create greater economic impact and to capture global opportunities by the people. Employment Generation Mission is created to co-ordinate the activities of all concerned departments in employment generation, man-power planning and promote the investments across agriculture, industries and service sectors of the State economy to ensure the achievement of envisioned goals.

Strategy of the Employment Generation Mission is to bring in convergence of programmes, activities and efforts, which are essential for coordination amongst the various development departments. To increase the skilled manpower levels State Government have established 1,072 professional education centers with an intake of 1,59,679.

Training & Technology Development Centres (TTDCs) established in all the 22 rural Districts are functioning as a nodal agencies to integrate all training programmes for the beneficiaries of various

departments of State, Government of India, Banks, NGOs, Educational Institutions and user groups. the TTDCs are networking all the training institutions and integrating the training activities at District level for technology adoption assimilation, innovation and demonstration. Swamy Ramananda Teertha Rural Institute (SRTRI) will act as a nodal agency for procurement, display, and demonstration of dissemination of small technologies for rural and urban artisans.

5.72 lakh beneficiaries are covered annually under the various self-employment schemes like SGSY, PMRY, CMEY, KVIB, DWCRA, DWCUA etc. Annually financial institutions disburse Rs. 3788 crores creating employment opportunities to 10.2 lakh beneficiaries.

Massive wage-employment opportunities are created to the illiterate and semi-illiterate, unskilled and semi-skilled, rural unemployed by taking up wage-employment programmes like Watershed development, Joint forest management, Neeru-Meeru, Food for Work Programmes etc. with an investment of Rs. 1032.56 crores creating an employment of 1429.26 lakh man-days.

Creating centers of excellence like Apparel park at Gundlapochampally, Knowledge park, Indian School of Business, Leather parks, Bio-technology park, IT enabled services, National Academy of Construction etc., are some of the Government initiatives to name a few.

Poverty eradication and employment generation continues to be main agenda for the State Government. Rs. 2,000 crores will be spent on poverty eradication in the Velugu project implemented by Poverty Eradication Mission in 2 phases. Rs. 745 crores will be spent in 32 class-I Municipalities for creating employment to the urban poor.

As far as employment in Government services is concerned, the State Government has followed a consistent policy of need-based recruitment, particularly in departments that provide critical public services such as education, health and law and order. During the period 1994-95 to 2000-01, the State Government has recruited 1,01,423 school teachers, 38,822 Vidya Volunteers, 3,392 Civil Assistant Surgeons, 2,252 Paramedical staff, 16,982 police constables and 41,730 Anganwadi workers. Besides this, the Government also filled up SC/ST backlog vacancies to the extent of 11,090 from July 1999 onwards till date. Thus, the total recruitment in Government and Government sponsored institutions since 1994-95 to 2000-01 amounts to 2,15,691.

Even during the current year 200-02, despite difficult financial situation, the State Government has given high priority for meeting the needs of the social services. Selection of 32,129 more school teachers is almost completed. An additional 7,465 Vidya Volunteers, 434 Civil Assistant Surgeons, 1974 Para medical staff, 1,330 Junior Lecturers, 2,000 Contract Lecturers and 1,666 policemen have been recruited so far, making a total of 46,998 for the current year. Thus, during the tenure of the present Government, a total of 2,62,689 persons have been recruited in Government services.

With reference to the specific issue of filling up of Group-II posts, I would like to inform this august House that the government has recently taken a positive decision to request the A.P. Public Service Commission to go ahead and complete the process of selection against vacancies of Assistant Section Officers, Assistant Labour Officers, Municipal Commissioners and Assistant Commercial Tax Officers. Even in the case of other Group II as well as other vacant posts, the state government will take appropriate decisions from time to time on the basis of need and justification for the continuation and filling up such posts.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, 1992లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు కొన్ని పోస్టులకు ఇంటర్వ్యూలు కండక్ట్ చేశారు, కాని వాటిని ఫిలప్ చేయలేదు. అప్పుడు వచ్చిన వేకన్సీలను ఫిలప్ చేయాలని ఒక మీటింగులో వాళ్లకు చెప్పడం కూడా జరిగింది. కాబట్టి అప్పుడు ఎనౌన్స్ చేసిన స్పెసిఫిక్ పోస్టులను ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారో చెబితే సరిపోతుంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః  అధ్యక్షా,  ఒక ప్రధానమైనటువంటి నిరుద్యోగ విషయం మీద మంత్రిగారు తన స్టేట్‌మెంటు ద్వారా బాధ్యతాయుతంగా స్పందించలేదని చెప్పక తప్పదు.  మేము ఇచ్చిన నోటీసులో  రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, గ్రూపు-2 పోస్టులు, abolition of posts తదితర వాటి గురించి అడిగితే, abolition of posts గురించి మంత్రిగారు ఎక్కడా పేర్కొనలేదు. He was silent on it. మంత్రిగారు తన స్టేటుమెంటులో అగ్రికల్చర్‌లో 69శాతం, ఇండస్ట్రీస్‌లో 31శాతం అంటే నూటికి నూరు శాతం అందరికీ ఉద్యోగాలు వున్నాయనే మాటను చాలా గొప్పగా చెబితే, ఇక ఈ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యే లేనట్లుగా మేమందరమూ భావించవలసి వస్తోంది.

ఉ. 11.20

బై 2020 ది ట్రెండ్ ఈజ్ ఎక్స్పెక్టెడ్ టు బి రివర్స్డ్ అని అన్నారు.  రివర్స్ ఏమిటో నాకు అర్థం కావడం లేదు.  విజన్ 2020 గురించి జనానికి చెప్పి మూడు సంవత్సరాలు అయింది.  ఆ రివర్స్ ఏమిటో, అది ఎంతవరకు సాధించగలిగారో చెబితే సంతోషిస్తామని తెలియచేస్తున్నాను.  మంత్రిగారు ఈ సర్వీసు సెక్టారులో చాలా గొప్పగా ఎడ్యుకేషన్ సెక్టారులో, లా అండ్ ఆర్డర్‌లో వేకెన్సీస్ ఫిలప్ చేస్తామంటున్నారు.  వ్యవసాయం గురించి పల్లెత్తు మాట మాట్లాడడం లేదు.  వ్యవసాయ శాఖ గురించి, యానిమల్ హజ్‌బెండరీ గురించి, హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడడం లేదు.  మీరు 2,62000 పోస్టులు ఈ సంవత్సరం ఇవ్వపోయే వాటితో పాటు మేము ఫిలప్ చేస్తామన్నారు.  ఎంతమంది రిటైర్ అయ్యారు?  ఎన్ని వేకెన్సీలున్నాయి?  అనే విషయాలు స్టేట్‌మెంట్‌లో చెప్పి ఉంటే సంతోషించేవాడిని.  ఇది చాలా తీవ్రమైన సమస్య.  నిన్న ఎయిడ్స్ గురించి చర్చించాము.  అది ఎంత భయంకరమైందో దాని కంటే కూడా నిరుద్యోగం పెద్ద జాడ్యంగా అవతరించింది.  దీనిని అందరూ బాధ్యతతో తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు వాలంటరీగా వచ్చి మాట్లాడతారని ఎక్స్పెక్ట్ చేశాను.  కాని ముఖ్యమంత్రిగారు  అనెంప్లాయ్‌మెంట్ మీద మాట్లాడతారని అనుకున్నాను.  ఈ రోజు ఆర్థిక శాఖామాత్యుల వారి బొక్కసం ఎప్పుడూ వేదిస్తూ ఉంటుంది.  అతని వేదింపులకు గురి కావడమే  కాకుండా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులను  ఇంకా ఎక్కువ వేదింపులకు గురి చేసే  విధంగా , వారికి ఆత్మస్థైర్యం లేకుండా చేసే విధంగా  ఈ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తన ఛాంబర్‌లో కూర్చుని ఉన్నారు.  అర కోటి మంది నిరుద్యోగులున్నారు.  అర్థవంతమైన చర్చ జరుగుతుందని  వారంతా ఆశతో ఉన్నారు.  ముఖ్యమంత్రిగారు వచ్చి నిరుద్యోగ యువకుల గురించి పరిష్కారం చెబితే బాగుంటుందని మరొక్కసారి మీద్వారా కోరుతున్నాను.  ఈ రాష్ట్రంలో విద్యావంతులైన నిరుద్యోగ యువకులు, యువత నిరాశా నిస్పృహలతో  ఉన్నారు.  మేము ప్రతిపక్షంలో ఉన్నామని మాట్లాడడం కాదు.  మంత్రులు కాని, అధికారంలో ఉన్న వారు కాని ఎంతమంది ఉద్యోగాల కోసం  మీ దగ్గరకు వస్తారో తెలియంది కాదు.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలలో 36  లక్షల మంది రిజిస్టర్ చేసిన వారున్నారు.  రిజిస్టరు చేసుకోని వారితో కలిపితే అరకోటికి పైగా రాష్ట్రంలో నిరుద్యోగులు చదువుకున్నవారున్నారు.  1988 నుండి 93 వరకు ఉద్యోగుల పెరుగుదల 15 శాతం ఉండేది.  94 నుండి ఇప్పటి వరకు చూస్తే 8.8 శాతానికి తగ్గింది.  ఇది గమనించవలసిన విషయం .  2020కి రివర్స్ అవుతుందని, బ్రహ్మాండంగా ఉంటుందని చెబుతున్నారు.  పదిహేను శాతం నుండి 8.8 శాతానికి తగ్గిందని గుర్తుంచుకోవాలి. డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్సు వారు  వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో వివిధ శాఖలలో  ఒక లక్షా యాభై నాలుగు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన కార్పోరేషన్సు, అటానమస్ బాడీస్, కోపరేటివ్ సెక్టార్సులో  మరో లక్ష ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి.  ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో మొత్తం రెండున్నర లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి.  దాని

గురించి మంత్రిగారు ఎక్కడా ప్రస్తావించిన పాపాన పోలేదు. మే 14, 1998లో జి.ఒ.ఎల్.ఆర్.నెం . 1151/ఎస్.ఎస్./ఫిన్/సిఎమ్‌పి /98న ముఖ్యమంత్రిగారు ప్రపంచ బ్యాంకు ఛైర్మన్ ఉల్ఫెన్‌సన్‌గారికి ఒక ఉత్తరంలో చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. దానిలో వచ్చే ఐదు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం 2.5 శాతం చొప్పున ఉద్యోగాలను తగ్గిస్తామని , ఆ విధంగా హామీ ఇస్తున్నామని వ్రాయడం జరిగింది. ఈ విధంగా వారు ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ రోజు నిరుద్యోగ యువత ఎంతో అశాంతికి గురౌతున్నారు. ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంవత్సరం పదిహేడు వేల ఉద్యోగాలను రద్దు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేసింది. పదిహేడు ప్రభుత్వ సంస్థలను మూసి వేయడానికి అన్ని హంగులు తయారు చేసుకున్నారు. అంత భయంకరమైన పరిస్థితి ఉంటే మంత్రిగారు చాలా గొప్పగా చెప్పారు. అన్నింటిలో ముందున్నామని చెబుతారు. ముఖ్యమంత్రిగారు ఇటీవల ముంబాయిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాబోయే రోజులలో ఒక్క డాక్టరు పోస్టులు మినహాయిస్తే ఎటువంటి పోస్టులు ఫిలప్ చేసే ప్రశ్నే లేదని, ఇదే నా నిర్ణయమని ఆయన అన్నారు. ఇందాక మంత్రిగారు సెలవిచ్చినట్లు 2020 నాటికి మొత్తం రివర్స్ చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఎన్నికల ప్రణాళికలో రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మీ దగ్గరున్న రెండున్నర లక్షల ఉద్యోగాలే ఫిలప్ చేయకపోతే రెండు కోట్ల ఉద్యోగాలు ఎలా ఇస్తారో సెలవివ్వవలసిందిగా కోరుతున్నాను. రిటైర్ అయిన వారి , చనిపోయిన వారి ఖాళీలను భర్తీ చేయకుండా, వాటిని అబాలిష్ చేస్తున్నారు. షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ డిసెంబర్ 31 నాటికి ఫిలప్ చేస్తామని పదే పదే చెబుతున్నారు. ఆ విధంగా కలెక్టర్స్ కాన్ఫరెన్సులో కూడా చెప్పారు. చిత్తూరు జిల్లాలో కూడా ఈ రోజు ఎస్‌సి, ఎస్‌టి పోస్టులు ఫిలప్ చేయలేదు. రాష్ట్రం మొత్తం ఇదే విధమైన పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో పదహారు వేల చిన్నతరహా పరిశ్రమలు మూత పడ్డాయి. భారీ పరిశ్రమలు కూడా అనేకం మూత పడ్డాయి. దీని వల్ల లక్షలాది మంది కార్మికులు వీదిన పడ్డారు. ఇది వాస్తవమా కాదా? చెప్పాలని కోరుతున్నాను. ఈ ఆంధ్ర రాష్ట్రంలో పనిచేసే కార్మికుల సంఖ్య 17,43,000 మంది ఉన్నారు. మన కంటే చిన్న రాష్ట్రం కర్నాటకలో 28,24,000 మంది కార్మికులు ఈ రోజు పరిశ్రమలలో పని చేస్తున్నారు. తమిళనాడులో మన కంటే చిన్న రాష్ట్రంలో 33,38,000 మంది పని చేస్తున్నారు. మనతో పోలిస్తే రెండింతలు ఎక్కువగా పని చేస్తున్నారు. పారిశ్రామికంగా గొప్ప అని చెబుతున్నాము. ఉద్యోగావకాశాలు ఎక్కువ చేస్తామంటున్నారు. ఏ విధంగా ఉంది? పెరుగుతుందా? లేక తగ్గుతుందా? చెప్పాలని కోరుతున్నాను. సిఎమ్‌ఇవై పథకం గురించి, మిగిలిన ,పథకాల గురించి చెప్పారు. ఇటీవల ఒక సమావేశంలో ముఖ్యమంత్రిగారు సిఎమ్‌ఇవై గురించి మాట్లాడితే, సిఎమ్‌ఇవై కాదు యువశక్తి అని అన్నారు. అప్పుడు ముఖ్యమంత్రిగారు సిఎమ్‌ఇవై యువశక్తిగా ఎప్పుడు మారిందని ఆశ్చర్యపోయారు. వీరందరికీ పేర్ల మీద మాత్రమే మమకారం కాని సంవత్సరం నుండి ఒక్క గ్రూప్‌కు ఏమి ఇవ్వలేదని మంత్రిగారు గుర్తుంచుకోవాలి. కొత్తగా చేసిన నిబంధనల ప్రకారం ఉపయోగించుకున్న అవకాశాలు లేవు. డబ్బు ఉన్న ధనవంతులకే లాభం జరుగుతుందనేది మీ దృష్టికి తెస్తున్నాము. రు.3000కోట్లు స్వయం ఉపాధి కోసం కేటాయిస్తున్నామని పదే పదే చెబుతున్నారు. ఎక్కడి నుండి తెస్తున్నారు? ఇది నిరుద్యోగ యువతను మోసం చేసేది కాదా? దీనికి స్పష్టమైన సమాధానం చెప్పాలి. ఎక్కడి నుండి డబ్బు తెస్తారో చెప్పాలని కోరుతున్నాను.
ఉ. 11.30

ఒక లక్షా 59 వేల మందికి మేము సీట్లు ఇస్తున్నాము అంటున్నారు . 25 గ్రామాలకు, గ్రామానికి దాదాపు సంవత్సరానికి ఆరుగురు టెక్నికల్ పర్సన్స్ తయారు అవుతున్నారు. వారికి దారి చూపడం లేదు. ఎంతో మంది టెక్నికల్ పర్సన్స్ ఉన్నారు . వారి గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు . ఏ విధంగా సమాజంలో బ్రతుకడానికి సౌకర్యాలు కల్పిస్తున్నారో స్పష్టం చేయవలసిన బాధ్యత మీ మీద వుంది . ఈరోజు హైటెక్ సిటి గురించి చెప్పారు .టూరిజం గురించి చెప్పరు . వీటన్నిటి గురించి మాట్లాడుతున్నారు . చాలా సంతోషం . కాని, దీని వల్ల ఎన్ని ఉద్యోగాలు క్రియేట్ చేస్తున్నారో చెప్పితే బాగుంటుంది . ఈరోజు ఉద్యోగాలు ఫిలప్ చేయకపోవడం వల్ల నిరుద్యోగ యువకులు బాధపడుతున్నారు . అంతే కాకుండా ప్రధాన రంగాలు అయిన వ్యవసాయం, ఎనిమల్ హస్బెండరి, హయ్యర్ ఎడ్యుకేషన్ లలో ఎంతో భయంకరమైన పరిస్థితి వుందో ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను . ఎగ్రికల్చరు ఆఫీసర్స్ మహా రాష్ట్రలో 5910 వుంటె, ఆంధ్రలో శాంక్షన్ పోస్టులు 2063 వున్నాయి . అందులో 920 పోస్టులు ఖాళీగా వున్నాయి .

సగానికి సగం ఖాళీగా వున్నాయి . ఎక్సుటెన్షన్ ఆఫీసర్స్ మహారాష్ట్రలో 19110 వుంటె, మన రాష్ట్రంలో శాంక్షన్డ్ స్ట్రంథ్ 4312 అయితే, అందులో 1269 వెకెన్సిస్ ఉన్నాయి . దాదాపు 2200 ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ , ఎగ్రికల్చరు ఆఫీసర్స్ పోస్టులను ఎగ్రికల్చరులో ఖాళీగా వుంటె వ్యవసాయాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోతారు అనుకుంటున్నారు . నాకు అర్థం కావడం లేదు . ఎగ్రికల్చరులోగాని, ఇతర శాఖల్లో గాని ఖాళీగా వున్నా నిరుద్యోగులను డైరెక్టు రిక్రూట్‌మెంటు చేయడం లేదు . కాంట్రాక్టు అంటున్నారు . అది కాడా నిరుద్యోగులకు ఇవ్వడం లేదు . నిరుద్యోగ యువకులను చాలా కృంగతీస్తున్న ప్రభుత్వా విధానాన్ని మార్చుకోవలసిన అవసరం వుందని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను . ఇందాక హాస్పిటల్ గురించి చెప్పారు . ఈ రాష్ట్రంలో లాబ్ టెక్నిషియన్స్, స్టాఫ్ నర్సెస్, ఫార్మాసిస్టున 5188 పోస్టులు ఖాళీగా వున్నాయి . నిన్న ఏడ్స్ గురించి మాట్లాడారు . అక్కడ మెడికల్ స్టాఫ్ లేదు మరి ఏ విధంగా ఏడ్స్‌ను నివారిస్తారు? దానిని ఆలోచించాలి . నిరుద్యోగులకే కాకుండా, సమాజానికి కూడా చాలా నష్టం జరుగుతుంది . దీనిని ప్రభుత్వం ఆలోచించాలి . డిఎస్‌సి. గురించి చెప్పారు . మొన్న వారు నొటిఫికేషన్ ఇచ్చారు . లక్షలాది మంది వ్రాశారు . నాలుగు నెలలు అయింది . అంటె, ఎలక్షన్స్‌లో లబ్ది పొందడానికి తీసుకున్నారు . కాని, ఇప్పటికి నాలుగు నెలలు అయినా కూడా ఇవ్వలేదు . ప్రకటించిన మంత్రిగారు మారిపోయారు . కడియం శ్రీహరిగారు పురోహితునిలాగా – పెళ్లిళ్లకు ముహూర్తాలు పెట్టినట్లు డేట్లు ఇస్తూపోయారు . ఆ విధంగా 8– 10 డేట్లు నిర్ణయించారు . కాని చవరకు కాలేదు . శాఖ కూడా మారింది . కొత్త మంత్రిగారు ఈ నెలాఖరులో అన్నారు . కేవలం ఈ నెలలో 4 – 5 రోజులు మాత్రమే ఉన్నాయి . మీరు ఎందుకు ప్రకటించలేదు . నాకు అర్థం కావడం లేదు . స్పెసిఫిక్‌గా ఈరోజు గ్రేడ్ – 2 పోస్టులు గురించి మేము నోటీసు ఇచ్చాము . ఇది ఎంత దగాకోరు అంటె, దయచేసి ఆలోచించండి? డిసెంబరు 29,1999 లో ఒక నొటిఫికేషన్ ఇచ్చారు . ఆ నొటిఫికెషన్‌లో చాలా స్పష్టంగా ఇచ్చింది . ఈ ప్రభుత్వ ం ఆగస్టు 31, 2000 వరకు పోస్టులన్నిటిని ఈ నొటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించారు . తద్వారా ఈ రాష్ట్రంలో 3 లక్షల మంది నిరుద్యోగ యువకులు టెస్టు వ్రాశారు . అందుకు రాష్ట్రప్రభుత్వానికి సుమారు 4 కోట్ల రూపాయలు ఖర్చు అయింది . నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి కేవలం 104 పోస్టులను మాత్రమే ఫిలప్ చేశారు . ఈరోజు మేమ చాలా అనుకూలంగా స్పంధిస్తున్నాము అని మంత్రిగారు అంటున్నారు . మంత్రిగారి నొటిఫికేషన్ ప్రకారం 4,500 పోస్టులు ఆ రోజు ఖాళీగా వున్నాయి . 1500 పోస్టులు ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా వున్నాయి . చివరకు కోర్టును ఆశ్రయించారు . కోర్టు అయితే, ప్రభుత్వాన్ని చాలా సీరియస్‌గా మందలించింది . కోర్టు చెప్పిన మాటలు చదువుతాను . గత 10 సంవత్సరాలుగా అన్ని పోస్టులు డైరెక్టు రిక్రూట్‌మెంటు కోటా కిందకు వచ్చి వుండాలని, ఇది నిర్వివాదాంశం అని, ప్రభుత్వానికి నిజంగా సర్‌ప్లస్ మాన్ పవర్ భర్తీ చేసే ఆలోచని వుంటె, ఈ గ్రూప్ – 2 క్యాడర్‌ను డైరెక్టు రిక్రూట్‌మెంటు కోటాలో భరీచేయాలి . డిపార్టుమెంటల్ ప్రమోషన్స్ ఎందుకు ఇచ్చారని కోర్టు ప్రశ్నించింది . ఈ విధంగా భర్తీచేయాలని, డైరెక్టు రిక్రూట్‌మెంటు కోటాలో, పోటీ పరీక్షల ద్వారా నిరుద్యోగులను భర్తీచేయాలని చట్టబద్ధమైన హక్కును కాల రాయకూడదని కోర్టు మందలించడం జరిగింది . ఇంత స్పెసిఫిక్‌గా వుంది . మీరు అనుకూలంగా స్పంధించాలని కోర్టు ఆర్డర్ ఇచ్చింది . ఏడుగురు ఆమరణ నిరాహారదీక్ష కూర్చున్నారు . అక్కడ, యూనివర్సిటిలో కృష్ణారెడ్డి స్పృహ తప్పి పడి పోయారు . వారి జీవితాలను కాపాడవలసిన అవసరం వుంది . 1500 పోస్టుల గురించి మంత్రిగారు క్లియర్‌గా చెప్పాలి . 104 – 218 మంది కోసం ఇంత ప్రక్రియ చేయడం ఎందుకు? ఒక్కొక్క విద్యార్థి రు . 10 వేలు, 30 వేలు కోచింగు తీసుకోవడానికి అప్పు చేస్తున్నారు . మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను . ఖచ్ఛితంగా 1500 పోస్టులను ఫిలప్ చేయాలని కోరుతున్నాను . గ్రూప్ – 2 పోస్టుల గురించి నేను మంత్రిగారితో రిప్రజెంటు చేయడం జరిగింది . ప్రభుత్వం పాజిటివ్‌గా వుందంటారు . కాబట్టి, 1500 పోస్టులను ఎందుకు ఫిలప్ చేయడం లేదు . మళ్లీ నొటిఫికేషన్ అంటున్నారు . వారి ఆలోచన ఆ విధంగా వుంది . రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగా వున్నాయి . వాటికి నొటిఫికేషన్ ఇవ్వండి? సంతోషిస్తాము . 1500 పోస్టులకు సంబంధించి మళ్లి నొటిఫికేషన్ ఇస్తామనడం సరైంది కాదు . ప్రభుత్వం యొక్క బాధ్యతను గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను . ఈరోజు ప్రభుత్వం నక్సలైట్లను జనజీవన శ్రవంతిలో కలువాలని పదేపదే కోరుతున్నది . ఉద్యోగాలు లేక యువకులు నక్సలైట్లుగా మారుతున్నారు . జనజీవన స్రవంతిలో కలువకుండా వుండడానికి కారణం ఇదే . అలా జరుగకుండా చూడవలసిని బాధ్యత ప్రభుత్వానికి వుంది . యువకులు ఏమీ దిక్కు తోచని పరిస్థితుల్లో చేయడానికి పని లేనటువంటి

సమయంలో ప్రతి గ్రామంలో 30 – 40 మంది యువకులు ఊరకే తిరుగుతున్నారు . An idle man's mind is a devil's work shop. ఎప్పుడు అయితే ఈ నిరుద్యోగ యువకులకు దారి చూపించితే ఖచ్చితంగా మనం వారిని చక్కటి మార్గంలో నడిపించిన వారము అవుతాము . ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి . ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని విడనాడి, రెండున్నర లక్షల పోస్టులను ఫిలప్ చేయాలి . గ్రూప్ – 2 కి సంబంధించి 1500 పోస్టులను ఫిలప్ చేయాలి . అబాలిషన్ అయిన సంస్థలు, మూసివేసేటటువంటి కార్యక్రమాన్ని వెంటనే విరమించుకోవాలి . ఇది మంచిది కాదు . ఇండస్ట్రీస్ మూతపడుతున్నాయి . ఇండస్ట్రీస్ అన్‌రెస్టు అవుతున్నాయి .

ఉ. 11.40

ఈ రోజున ఏ కులం వారు ఇండస్ట్రీ పెడతారో, ఆ కులం వారికే వారు ఉద్యోగాలు ఇచ్చుకుంటున్నారు. నేను అడుగుతున్నాను. ఇది సామాజిక బాధ్యత కాదా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తుంది, కరెంటు ఇస్తుంది, భూమి, నీరు ఇస్తుంది. ప్రైవేట్ ఇండస్ట్రీల వారు ఎస్.సి, ఎస్.టిలకు, బి.సిలకు, మహిళలకు, మైనారిటీలకు ఉద్యోగాలు ఇస్తున్నారా? ఎంత పర్సంట్ ఇస్తున్నారు? ఎందుకు ఆలోచించడం లేదు? ఇది చాలా తప్పు. అటు వైపు కూడా ఆలోచించాలి. రాష్ట్రంలో అర కోటి నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఇది రూల్ 74 క్రింద క్వశ్చన్. ఇంచుమించు 21 క్లారిఫికేషన్స్‌తో డిస్కషన్ జరిగింది. 74 రూల్ క్రింద 1 లేదా 3 క్లారిఫికేషన్స్ ఎలవ్ చేస్తారు. స్పీకర్‌గారు టైం ఇచ్చారు, రఘువీరా రెడ్డిగారు ఉన్నవన్నీ ప్రశ్నించారు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) ః నోట్‌లో ఇచ్చిన దానిపైనే.

శ్రీ వై. రామకృష్ణుడుః మేము ఇచ్చిన నోట్‌లో గవర్నమెంట్ పాలసీ గురించి, ఏ విధంగా గవర్నమెంటులో ఉద్యోగాలు క్రియేట్ చెయ్యడం జరుగుతోంది అనేది చెప్పాము. పేరా మెడికల్ సర్వీసెస్‌లో, స్కూల్స్, మెడికల్ ఈ రకంగా అన్ని శాఖలలో ఏ విధంగా రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము, సైమల్టేనియస్‌గా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఏ విధంగా ఇంత వరకూ క్రియేట్ చేశాము, ఎంత చెయ్యబోతున్నాము అనేది రెండు రంగాలలో చాలా స్పష్టంగా చెప్పాము. విజన్–2020 క్రింద అగ్రికల్చర్ సెక్టార్, ఇండస్ట్రీస్ సెక్టార్, సర్వీస్ సెక్టార్‌లలో ఒక గ్రోత్‌ను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. దాని ప్రకారంగా వయబుల్ అట్మాస్పియర్ క్రియేట్ అవుతుంది. దాని వల్ల ఎక్కువ ఎంప్లాయిమెంట్ వచ్చే అవకాశం ఉంటుంది అని ఇక్కడ చెప్పాము. ట్రిబ్యునల్ జడ్జిమెంట్‌కు సంబంధించి కూడా స్పందనను ఈ స్టేట్‌మెంట్‌లో ఇవ్వడం జరిగింది. ఇది సభకు ఇవ్వబడిన కాంప్రెహెన్సివ్ స్టేట్‌మెంట్. ఇది చూసిన తరువాత కూడా రఘువీరా రెడ్డిగారు చాలా విపులంగా, చాలా ప్రశ్నలు వేశారు. ట్రిబ్యునల్ జడ్జిమెంట్ నుంచి వారు చదివారు. నేను చూసినంత వరకూ ఇంగ్లీష్‌లోనే జడ్జిమెంట్ వస్తుంది. తెలుగులో ఎట్లా చదివారో నాకు అర్థం కాలేదు.

( ''ట్రాన్స్‌లేషన్'' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదం)

దానిని బట్టే తెలుస్తోంది, ఏ విధంగా వక్రీకరించి బయట గల యువతను తప్పుదారి పట్టించడానికి, గవర్నమెంట్ ఏదో అన్యాయం చేస్తోంది అన్నట్లు చెప్పడం తప్ప మరొకటి కాదు. తెలుగు దేశం ప్రభుత్వం 1995 నుంచీ ఇప్పటి వరకూ అధికారంలో ఉండి ఎన్ని జాబ్స్ క్రియేట్ చేశాము అంటే గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ 2,60,000 క్రియేట్ చేశాము. స్పష్టంగా చెప్పాము. అన్ని పోస్టులను ప్రభుత్వం ఫిలప్ చెయ్యలేదు. ప్రభుత్వానికి ఆర్థిక భారం చాలా విపరీతంగా ఉంది. ఓవర్ హెడ్స్ ఎక్కువగా ఉన్నాయి. ఒక పాలసీని పెట్టి చేస్తున్నాము. గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ ఒక్కటే కాదు. గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ ఎప్పుడు అవసరం ఉందో అక్కడ ఫిలప్ చెయ్యడం జరుగుతుంది. తప్పకుండా ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఫిలప్ చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా ఎక్కడ

అవసరం ఉంటే అక్కడ క్రొత్త బ్లడ్‌ని అడ్మినిస్ట్రేషన్‌లోకి తెచ్చి ఫిలప్ చేస్తాము. వెనక్కి పోయే ప్రసక్తి లేదు. ఇప్పటి వరకూ అవసరాన్ని బట్టి రిక్రూట్‌మెంట్ చేస్తూనే ఉన్నాము. ముందు ముందు కూడా చేస్తాము. ఎస్.సి, ఎస్.టిల బ్యాక్‌లాగ్, టీచర్స్ రిక్రూట్‌మెంట్, లెక్చరర్స్ రిక్రూట్‌మెంట్, డాక్టర్స్ రిక్రూట్‌మెంట్, పేరా మెడికల్ స్టాఫ్, ఇంకా అనేక రంగాలలో ప్రభుత్వ పరంగా చేస్తున్నాము. ఇప్పటికే ఇంచుమించు 2,60,000 మందిని చేశాము. గవర్నమెంట్ రిక్రూట్‌మెంట్‌ను స్టాప్ చెయ్యలేదు. ఏ పరిస్థితులలో రిక్రూట్ చెయ్యాలి, దేని వల్ల ప్రొడక్టివిటీ వస్తుంది అనేది, ఫైనాన్సెస్ ఎంత వరకూ ప్రమోట్ అవుతాయి అనేది పరిశీలించిన తరువాత, అవసరమైన చోట రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము. ఇప్పుడే కాదు, భవిష్యత్తులో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ చేస్తాము. వీలు లేని చోట సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, స్కిల్స్, లోన్ ఫెసిలిటీ క్రియేట్ చేస్తున్నాము. ఆ విధంగా ప్రజలలో చదువుకున్న వారికి, చదువు కోని వారికి కూడా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చెయ్యడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. స్టేట్‌మెంట్ సభలో పెట్టాము. చాలా కాంప్రెహెన్సివ్‌గా ఉంది. మొత్తం ఆన్సర్స్ ఉన్నాయని మనవి చేస్తున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి రఘువీరా రెడ్డిగారు చెప్పారు. ఇది న్యాచురల్ ఇష్యూ. రాజ్యాంగం తయారుచేసినది రూల్ ఆఫ్ రిజర్వేషన్. దీనిని ప్రైవేటు సెక్టారులో పెట్టడానికి ఆలోచించాలి. రాజ్యాంగాన్ని అమెండ్ చేసే అవసరం ఉందని నా వ్యక్తిగత అభిప్రాయం. స్టేట్ గవర్నమెంట్ ఏ ఫెసిలిటీస్ ఇచ్చినా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చినా, ప్రైవేట్ సెక్టారులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం అంతగా కుదరదు. మనకి పవర్స్ లేవు. రాజ్యాంగంలో మెన్షన్ చేస్తే, సేఫ్ గార్డ్‌గా తీసుకుని, దాని ప్రకారం మనం ఏదయినా డైరెక్షన్ ఇచ్చేందుకు వీలుంటుంది. అమెండ్ చెయ్యకపోతే వయబుల్ కాదు. డి.ఎస్.సి గురించి చెప్పారు. నా స్టేట్‌మెంట్‌లో ఆన్సర్ ఉంది. ఇప్పటికే కొన్ని పోస్టులు ఫిలప్ చేశాము. త్వరలో కౌన్సిలింగ్ అవుతుంది. ఆ పోస్టులు ఫిలప్ అవుతాయి. గ్రేడ్ 11 గురించి చెప్పారు. ఆల్‌రెడీ పాజిటివ్‌గా డెసిషన్ తీసుకున్నాము. రెండు పాయింట్స్ మీద జడ్జిమెంట్ ఇచ్చారు. గ్రేడ్–11లో 141 పోస్టులు 1 నెల లోగా ఫిలప్ చెయ్యాలని లేదా అప్పీల్ వెయ్యండని అన్నారు. మిగతా పోస్టుల గురించి థరోగా ఎగ్జామిన్ చెయ్యాలని చెప్పారు. That is the operative portion of the judgment. రెండు పాయింట్స్ మీద ఇచ్చారు. టైం లిమిట్ ఉందనే ఉద్దేశంతో ఉన్నాము. ఈ పోస్టులకు సంబంధించి ఆల్‌రెడీ సర్వీస్ కమిషన్‌కు ఫిలప్ చెయ్యమని వ్రాశాము. దానినే నోట్‌లో మెన్షన్ చేశాను. క్రొత్తగా చెప్పే ఆన్సర్ ఏమీ లేదు. 16 వందల పోస్టులని రఘువీరా రెడ్డిగారు అన్నారు. 15 వందల పోస్టులని మరొకరు అన్నారు. ప్రస్తుతం జడ్జిమెంట్ గవర్నమెంట్ పరిశీలనలో ఉంది. ఆ విధంగానే చేస్తున్నాము. ఎంప్లాయిమెంట్ గ్రోత్ రేటు 15 శాతం నుండి 8 శాతానికి పడిపోయిందని అన్నారు. పొలిటికల్‌గా చెప్పాలంటే చాలా ఉంది. ఎంప్లాయిమెంట్ గ్రోత్ మన రాష్ట్రంలోనే కాదు వేరే రాష్ట్రాలలో, దేశంలో కూడా తగ్గింది. వాస్తవం. అనుమానం లేదు. స్టాటస్టిక్స్‌లోకి పోతే, చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నాడు ఆర్థిక పరిస్థితులు చూస్తే, గవర్నమెంట్ ఏది కానీ, దేశవ్యాప్తంగా అయినా, ఇంటర్నేషనల్‌గా కానీ ఒకే పరిస్థితి కనిపిస్తోంది. గవర్నమెంట్ రిక్రూట్‌మెంట్ అవసరమయిన వరకూ చేసుకోవాలనే విధానం అవలంభిస్తున్నారు. దాని ప్రకారమే ఈ ప్రభుత్వం కూడా చేస్తోంది. కొంత గ్రోత్ రేట్ తగ్గవచ్చు. కానీ రిక్రూట్‌మెంట్ మాత్రం, ఇన్‌పర్సన్ చూస్తే, 2,60,000 మందికి గవర్నమెంట్‌లో ఎంప్లయిమెంట్ ఇచ్చాము. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రింద సి.ఎం.ఇ.వై, డ్వాక్రా, డ్వాక్వా వంటి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయి. దాదాపు 71 లక్షల మందికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చెయ్యాలనేది ప్రభుత్వ ఆలోచన. దాదాపు 40 లక్షల మందికి 2004 నాటికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చెయ్యాలని ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తీసుకోవడం జరిగింది.

ఉ. 11.50

అందుచేత ఈనాడు డ్వాక్రా గ్రూపులు మనం చూసుకున్నట్లయితే 54 లక్షల మంది దానిలో మెంబర్లుగా ఉన్నారు. ఏ విధంగా ఫంక్షన్ చేస్తున్నాయో మనకు తెలుసు. మిగతా ఏ రాష్ట్రాలలో పని చేయనటువంటిది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డ్వాక్రా గ్రూపులు ఎక్కడా కూడా ఎంప్లాయ్‌మెంట్ లేకుండా ఉండే మహిళా విభాగంలో సరయిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేశాము. వారు ఈ నాడు చిన్న చిన్న రకాల బిజినెస్‌లు చేస్తున్నారు. వారు చేసే బిజినెస్ ద్వారా సర్వీస్ సెక్టార్ గ్రోత్ పెరుగుతోంది. సర్వీస్ సెక్టార్ గ్రోత్ పెరగడం వల్ల ఎకానమీ పెరుగుతుంది. ఎకానమీ గ్రోత్ పెరగడం వల్ల మహిళా ఎంప్లాయ్‌మెంట్ పెరిగే అవకాశం ఉంది. అందుచేత దాని ప్రకారం చూసినట్లయితే మనకు సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రింద డ్వాక్రా క్రింద దాదాపు 54 లక్షల మంది

ఉన్నారు. సిఎమ్ఇవై గ్రూపులలో 7.50 లక్షల మంది ఉన్నారు. పిఎమ్ఆర్వై గ్రూపులలో 1.80 లక్షల మంది ఉన్నారు. డ్వాక్వా గ్రూపులో 3 లక్షల మంది ఉన్నారు. కెవిఐబి లో 2 లక్షల మంది ఉన్నారు. ఎస్‌జిఎస్‌వై 3 లక్షల మంది ఉన్నారు. టోటల్ బెనిఫిషరీస్ 71.30 లక్షల మంది ఉన్నారు. దీనిలో 2004 సంవత్సరం వచ్చేసరికి 40 లక్షల మందికి ఉపాధి కల్పించాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. అదే రకంగా ఇప్పటి వరకూ కల్పించడం జరుగుతోంది. 2004 కు టార్గెట్ పెట్టుకుని 40 లక్షల మందికి ఉపాధి కలుగజేస్తే గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ఉండేవారికి కూడా ఉపాధి కలుగుతుందా, లేదా అన్నది మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఒకవైపు గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్ మరొకవైపు సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ గురించి చెప్పారు. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో జాబ్స్ ఏ విధంగా క్రియేట్ చేశామో ఈ ప్రభుత్వ హయాములో అన్నది తెలియజేస్తాను. ఆర్‌టిసిలో 1990-94 లో మొత్తం అన్ని క్యాటగిరీలు కలుపుకుని టోటల్ ఎంప్లాయ్‌మెంట్ 23,766 మందిని చేశాము. అదే విధంగా 1995-99 లో ఈ ప్రభుత్వ హయాములో చూసినట్లయితే 30999. 2000-2001 సంవత్సరంలో 4267 మందికి చేయడం జరిగింది. అందుచేత వారి ప్రభుత్వం ఉన్నటువంటి సమయం కంటే ఈ ప్రభుత్వ హయాములో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఏదైదే ఉన్నదో ఆర్ టిసి లో ఎక్కువ జాబ్స్ క్రియేట్ చేశామా, లేదా అన్నది ఒకసారి గమనించుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. లార్జ్ అండ్ మీడియం ఇండస్ట్రీస్‌లలో 1994 నుంచి 2001 సంవత్సరం వరకూ కూడా ఇందాక రఘువీరా రెడ్డి గారు మాట్లాడారు. ఏమి జాబ్స్ క్రియేట్ చేశారు? ఒకవైపు ఎస్ఎస్ఐ యూనిట్స్ పోతున్నాయి. లార్జ్ స్కేల్ ఇండస్ట్రీస్, మీడియం స్కేల్ ఇండస్ట్రీస్ క్లోజ్ చేస్తున్నారు అన్నారు. బహుశా వారి టైమ్‌లో పెట్టిన కొన్ని యూనిట్స్ సిక్ అవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఆ యూనిట్స్ కొన్ని మూసి వేశారు. అయితే కొన్ని యూనిట్స్ వస్తున్నాయి. కొన్ని కోట్ల రూపాయలు ఎపి లో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నారు. ఆ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నప్పుడు 1994 నుంచి 2001 వరకు 1.79 లక్షల జాబ్స్ క్రియేట్ చేయడం జరిగింది. లార్జ్ అండ్ మీడియం ఇండస్ట్రీస్ ఈనాడు మనం చేస్తున్నాము. ఎస్ఎస్ఐ యూనిట్స్ అంటే పాతవి సిక్ అవుతున్నాయి. కొన్నిటిని రివైవ్ చేశాము. కొన్ని కొత్త యూనిట్స్ వస్తున్నాయి. ఓవరాల్‌గా 1994-2001 వరకూ ఎస్ఎస్ యూనిట్స్‌లో దాదాపు ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేసింది 10,98,761పోస్టులు అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుచేత పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌తో కాని, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్‌లో కాని అదే విధంగా గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్‌లో కాని ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఎక్కడ ఎంత అవసరం ఉందో, అక్కడ గవర్నమెంట్ పోస్టులు క్రియేట్ చేయడం జరిగింది.

అదే విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడైతే క్రియేట్ చేయడం జరిగిందో అక్కడ ఐటి కాని టూరిజం కానీ ఇండస్ట్రీస్ కాని సరయిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తున్నపుడు కొంత ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసిన తరువాత ఇండస్ట్రీస్ వస్తున్నాయి. ఇండస్ట్రీస్ వచ్చిన తరువాత కొత్త ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. వీటి అన్నిటికి కూడా సూట్ కావడానికి స్కిల్డ్ పర్సన్స్ కావాలనే ఉద్దేశ్యంతో ఒకవైపు ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ పెడుతున్నాము. ఆ విధంగా గ్రాడ్యుయేట్స్‌కు, పోస్ట్ గ్రాడ్యుయేట్స్‌కు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఇల్లిటరేట్ వుమన్ కాని, పీపుల్ గాని ఉన్నట్లయితే గ్రామీణ ప్రాంతంలో వారికి కూడా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ పెడుతున్నాము. వారికి ఉన్న టెక్నాలజీని బాగా డెవలప్ చేసుకుని ఆ టెక్నాలజీ ద్వారా వారు బిజినెస్ చేసుకోవడానికి వారికి ఉపయోగపడుతుంది. గవర్నమెంట్ ప్రత్యేకంగా మార్కెట్ గురించి శ్రద్ధ తీసుకోవడం జరిగింది. తయారైన వస్తువులను నేషనల్, ఇంటర్నేషనల్, స్టేట్ మార్కెట్ ఇవన్నీ కూడా మార్కెట్ ఓరియెంటెడ్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో డ్వాక్రా ఢిల్లీలో పెట్టడం జరిగింది. దాని ఇంపాక్ట్ రావడం జరిగింది. అదే విధంగా ఆంధ్రలో చాలా చోట్ల పెట్టడం జరిగింది. ఒక కాంప్రెహెన్సివ్ పాలసీని ప్రభుత్వం తీసుకుని ఒకవైపు సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్, మరొకవైపు గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్ ఎంతవరకు అవసరమో అంతవరకు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా మరొకవైపు ఇండస్ట్రియల్ అట్మాస్ఫియర్ క్రియేట్ చేసి దాని ద్వారా యూత్‌కి ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయాలని ఆ

విధంగా ఒక కాంప్రహెన్సివ్ పాలసీతో ముందుకు వెళుతున్నాము. ఆ విధంగా ఐటి ఎనేబుల్డ్ సర్వీస్ క్రింద 2010-2015 వచ్చేసరికి దాదాపు రఘువీరా రెడ్డి గారు ఏ విధంగా అన్నారో ఆ విధంగా జాబ్స్ క్రియేట్ చేయడానికి ఐటి ఎనేబుల్డ్ సర్వీసెస్ క్రింద పాలసీ తయారయిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నా ను. అదే విధంగా అనెంప్లాయ్డ్ యూత్‌కు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం పెట్టుకుంటూ, ప్రత్యేకమైన కమిట్‌మెంట్‌తో ముందుకు వెళుతున్నది. ఈ రాష్ట్రంలో ఉన్న అనెంప్లాయ్డ్ యూత్, అగ్రికల్చర్ అనెంప్లాయ్డ్ వారికి కావలసిన విధానంలో స్కీమ్స్ తయారు చేసి పూర్తిగా ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేసి వారి జీవనోపాధికే కాకుండా స్థూల ఆదాయానికి ఉపయోగపడే విధంగా రిక్రూట్‌మెంట్స్ జరుగుతున్నాయి.

అదే విధంగా ప్రొడక్టివిటి పెంచాలనే ఉద్దేశ్యంతో వర్క్ ఫోర్స్ పెరగాలనే ఉద్దేశ్యంతో మన ప్రభుత్వంలో కూడా ఎఫెక్టివ్ వర్క్ ఫోర్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ ఉండడానికి వీలు లేదనే ఉద్దేశ్యంతో కావలసిన విధానంలో ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టి వీలయినంతవరకు, అవసరమైన మేరకు ఎంప్లాయ్‌మెంట్ రిక్రూట్‌మెంట్ చేసుకుంటామని మరొకసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

CHAIRMAN: Clarifications only. Already, discussion is over. Time is short. Let us try to be within the scope of the subject.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- నేను ఏమి చేసేది సర్? మేము అడిగినవి రెండు ప్రధాన సమస్యలు. ఒకటి – గ్రూప్-2 సర్వీస్ కమీషన్ ఫిలప్‌చేసే ఉద్యోగాల గురించి నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత 140 పోస్టులకు మూడు లక్షల మంది పరీక్ష వ్రాశారని మంత్రి గారు రిప్లయ్‌లో చెప్పారు. అంటే నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందో ఆంధ్రదేశంలో అన్నది మంత్రిగారికి అర్థం అయి ఉంటుంది. అందులో కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఖర్చు అయింది. క్యాండిడేట్స్‌కు ఖర్చు అయింది. వారు చదువుకుని ఈ 140 పోస్టులకు ఎక్జామ్ వ్రాశారు. వారు చెప్పే క్లెయిమ్ డైరెక్టు రిక్రూట్‌మెంట్ పోస్టులు ఫిలప్ చేయకుండా ప్రమోషన్స్ ఇచ్చుకుంటున్నారని. రెండవది – ఏవైతే పోస్టులు ఖాళీ పడుతున్నాయో ఆ పోస్టులలో కాంట్రాక్ట్ క్రింద, రిటైర్ అయిన వారిని నియమించుకుంటున్నారు. కొత్త పోస్టులు భర్తీ చేయకుండా బ్యాన్ విధించారు. ఎందుకంటే ఆర్థిక పరిస్థితి బాగాలేనందువల్ల ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకుని రేషనలైజేషన్ చేసుకుంటున్నారు. ఒప్పుకోకుండానే ఒప్పుకుంటున్నారు బ్యాన్ పెట్టిన విషయం. వాస్తవం. వాస్తవమా, కాదా? డైరెక్టు రిక్రూట్‌మెంట్ పోస్టులలో ప్రమోషన్స్ చేసుకోవడం వాస్తవమే. ఎక్కడైనా ఖాళీలు పడితే కాంట్రాక్ట్ బేసిస్ డిపెప్ క్రింద తీసుకుంటున్నారు. వెటర్నరీ డాక్టర్లను క్యాండిడేట్స్ లేరని రిటైర్ అయిన వారిని పెట్టుకున్నామని మంత్రి గారు చెప్పి ఈసభను మిస్‌లీడ్ చేశారు. 250 మంది వెటర్నరీ డాక్టర్లు ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నాను. మీకు నోటిఫికేషన్ ఇచ్చుకునే ముందు తెలియదా? కాలేజీలు మొదలు పెట్టే ముందు తెలియదా? ఏ పద్ధతిలో కాలేజీలు ఇచ్చారో చూడండి. డిగ్రీ కళాశాలలు మండలానికి ఒకటి. ఇంజనీరింగ్ రెవిన్యూ డివిజన్‌కు ఒకటి. మెడికల్ కాలేజీలు జిల్లాకు ఒకటి. బిఎడ్ కాలేజీలైతే లెక్కేలేదు. ఇంటర్మీడియెట్ కాలేజీలు లెక్కలేదు. వీరిని అందరినీ ఉత్పత్తి చేసి రోడ్లమీద పెట్టి గ్రోత్ ఇంజన్స్ మొదలు పెడదాము అనుకుంటున్నారా? 19 గ్రోత్ ఇంజన్స్ మొదలు పెట్టారు 2020 లో. డ్వాక్రా మహిళలకు ఇచ్చేదానికి వారు డిగ్రీలు చదవాలా? ఇంజనీరింగ్ కళాశాలల్లో, మెడికల్ కళాశాలల్లో, ఐటిలో చదవాలా? డ్వాక్రా మహిళలు సిఎమ్ఇవై గ్రూపులు ఇవన్నీ చదవలవలసిన అవసరం లేదు. ఉపాధి కోసం చదువుకోవాలా? మామూలుగా చదువుకోవాలని చదువుకోమంటున్నారా? 130 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని చెప్పక చెబుతూ ఒప్పుకున్నారు. విజన్ 2020 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి బుక్స్ వేయించారు. దానిలో చెప్పారు.

మ. 12.00

చైర్మన్: మైసూరారెడ్డిగారూ, త్వరగా ముగించండి.

డా. యం . వి. మైసూరారెడ్డి : నిరుద్యోగులను గురించి మాట్లాడడానికి సమయం కూడా కరువు అవుతే ఎట్లా? Agriculture today provides livelihood for over 70 % people of the State. The steadily decreasing land-man ratio has led to a significant under- employment and low per-capita agriculture income for sustained agriculture development. The agriculture share of employment will have to be progressively reduced from 70% to around 40%. This can be achieved only by effecting a major reform in employment from agriculture to services to industry. These sectors will have to provide the bulk of new value added jobs in future. కాకి నడకా పోయె, హంస నడకా పోయె అన్నట్లుగా వుంది పరిస్థితి. పరిమిత కుటుంబాలతో, వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తూ, బ్రతుకు తెరువు చూసుకుంటున్న వారిని ఐటి ద్వారా ఉద్యోగాలు క్రియేట్ చేస్తున్నామని, కాలేజెస్ తెరిపించి చదివించి, వారిని నిరుద్యోగులను చేశాము. గ్రోత్ ఇంజన్స్ అంటున్నాము . గ్రోత్ ఇంజన్స్ ఐటిలో ఏవంటే డాటా ఎంట్రీ, సైబర్‌కేఫ్ ,కేబుల్ టివి ఆపరేటర్స్ మొదలైనవి. ఆ మాత్రానికి గ్రోత్ ఇంజన్స్ స్టార్ట్ చేయాలా? టూరిజానికి సంబంధించి టూరిజం గైడ్స్, ట్యాక్సీ డ్రైవర్స్ , క్యాంటీన్స్, ధాబాస్, ఇన్‌ఫర్మేషన్ బూత్స్ మొదలైనవి చెబుతున్నారు. లాజిస్టిక్స్‌కు సంబంధించి రి డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ స్టాకిస్ట్స్, ఇంటర్ సిటీ బసెస్, రూరల్ అర్బన్ బసెస్, గూడ్స్ సర్వీసెస్, స్మాల్ టైమ్ ప్యాకేజెస్ మొదలైనవి. అవన్నీ ఇంతకుముందు జరగనట్లా? కొత్త కొత్త పదాలు, మెకన్‌జీ భాషో, మరే భాషో వాడుతున్నారు. నాలెడ్జ్ బేస్డ్ సర్వీసెస్. ఐటి నుండి క్రిందికి, పైకి వచ్చింది. ఇన్‌ఫర్మేషన్ గ్యాదరింగ్ సర్వీసెస్, ఎగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్, హెల్త్, , స్మాల్ రూరల్ డయగ్నోస్టిక్ సెంటర్స్ మొదలైనవి కూడా చెబుతున్నారు. పొద్దున మంత్రిగారు మాట్లాడుతూ పియంపి సర్టిఫికేట్ వున్న వారిని రికగ్నయిజ్ చేయమంటే దానికి వేరే క్వశ్చన్ వేయమన్నారు. వారు యింతకుముందూ వున్నారు, వారికి యిస్తే పోతుంది కదా. స్మాల్ రూరల్ క్లినిక్స్ అట. ఎక్విప్‌మెంట్, మందులు రిటెయిల్‌గా అమ్ముకోవడానికి ఎడ్యుకేషన్, కోచింగ్ క్లాసెస్, వొకేషనల్ ట్రైనింగ్ యిన్‌స్టిట్యూషన్స్, బేసిక్ కంప్యూటర్ ట్రైనింగ్, గ్రోత్ యింజన్స్ యివన్నీ ఎందుకు? కాలేజెస్ పెట్టడం చదివించడం, ప్రభుత్వానికీ ఖర్చు, చదువుకునే వారికి ఖర్చు. ఇంత ఖర్చు చేసి 19 గ్రోత్ ఇంజన్స్ స్టార్ట్ చేశారు. టీకొట్లు, దుకాణాల్లో పార్సెల్స్ చేయడం, వీటికోసం అన్నమాట. ఇది ఎట్లా వుందంటే '' కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వూడింది '' అన్నట్లుగా వుంది. వీళ్ల పరిస్థితి ఏమిటి? ఎన్నో కాలేజెస్ యిచ్చారు, ఎంతోమంది చదువుకున్నారు. ఇంటర్ చదివిన వారు, గ్రాడ్యుయేట్స్, ఐటిఐ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లమా హోల్డర్స్, మెడికల్ గ్రాడ్యుయేట్స్, ఎంసిఎ, బిసిఎ, బిఇడి చేసిన వారు ఈ రకంగా రకరకాలుగా చదువుకున్న వారు 33 లక్షల మంది ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజెస్‌లో మగ్గుతున్నారు. మంత్రిగారి దగ్గరకు వస్తారో రారో నాకు తెలియదు గాని నేను మాత్రం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంఎల్ఏ పదవి చేయడం లేదు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసర్‌గా నిరుద్యోగ యువకుల విషయంలో కౌన్సిలింగ్ చేస్తున్నాను. నిరుద్యోగ యువకులకు ఉత్త మాటలు చెబుతున్నారు. డ్వాక్రా, సియంఇవై వీటి అవసరం వ్యవసాయం చేసుకునే ప్రతి ఒక్కరికి వుంది. వ్యవసాయం వదలిపెట్టారు. ఇండస్ట్రీస్ లేవు.

చైర్మన్: ప్లీజ్, ముగించండి.

డా. యం . వి. మైసూరారెడ్డి: మీరు ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా వుండడానికి ప్లాన్ చేసిన మాట నిజమా, కాదా? ఖాళీ అయిన ఉద్యోగాల్లో రిటైర్ అయిన వారిని కాంట్రాక్ట్ బేసిస్ మీద తెస్తున్నారా? యన్‌యంఆర్ ఖాళీలను ఫిలప్ చేయకుండా బ్యాన్ విధించిన మాట వాస్తవమా? గ్రూప్ – 2(ఎ) పోస్టులు ఎన్ని ఖాళీ వున్నాయి? డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను ప్రమోషన్స్ ద్వారా నింపకుండా, ఎపిపియస్‌సి ద్వారా ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? దానికి సంబంధించి ప్రభుత్వ విధానం ఏమిటి? నేను క్లియర్ కట్‌గా అడుగుతున్నాను. మంత్రిగారు ఎక్కడెక్కడి పాలసీలో అన్నీ తెచ్చి చెప్పారు. ఇవి భర్తీ చేస్తారేమో చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమ ద్వారా ఫైనాన్స్ మినిస్టర్ గారిని రెండు, మూడు అంశాల్లో వివరణ అడుగుతున్నాను. వారు మేడి పండు లాంటి స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇట్ ఈజ్ వెరీ నైస్. పొట్ట విప్పి చూస్తే ఏముంటుందో వారికి అంతరం తెలుసు. వారిని ఆ రకంగా అనేటట్లు లేదు. ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ మాత్రం అడుగుతాను. రోజు వారీ ఖాళీలు నిరుద్యోగులకు సంబంధించి ఒక లక్షా 50 వేలు వున్నాయి. ఇది వాస్తవమని వారు ఒప్పుకున్నారు. ఇప్పటివరకు పదవీ

విరమణ చేసిన ఉద్యోగులకు సంబంధించిన ఖాళీలు ఎన్ని? అదనపు క్రియేషన్ ఆఫ్ జాబ్స్ ఎంత? మంత్రిగారు కొంత యిబ్బందిపడుతున్నారు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒక డైరెక్షన్ యిచ్చింది. 30 రోజులలోగా 140 ఎయస్‌వో పోస్టులను ఫిలప్ చేయాలని చెప్పింది. మిగతా పోస్టులనుగురించి సూచించింది. మన ప్రభుత్వాలు కోర్టు డైరెక్షన్ యిస్తేనే వినే స్థితిలో వున్నాయి. జడ్జిమెంట్ పేజ్ నం . 23, పేరా రెండు ప్రకారం it is very nice. It is very clear. దీని ప్రకారం ఏమయినా యాక్షన్ యినిషియేట్ చేశారా? చేశామని అంటున్నారు. అయితే ఎంతవరకు కార్యరూపం దాల్చింది?

( బెల్ )

నిరుద్యోగులను గురించి మాట్లాడడానికి సమయం యివ్వకపోతే ఎలా? వారి స్టేట్‌మెంట్‌ను మేడిపండు అని ఎందుకు అన్నానంటే ఒక వైపు డ్వాక్రా మహిళలు అంటున్నారు. మంత్రిగారు గ్రామీణ ప్రాంతాలకు పోవడం లేదు. నా నియోజకవర్గానికి వస్తే చెబుతాను. నల్గొండ జిల్లాలోనే సుమారు , ఉదయం మీ మంత్రిగారు చెప్పిన లెక్కల ప్రకారమే నాలుగు లక్షల డ్వాక్రా గ్రూప్స్ వున్నాయి. తమరు యిచ్చింది లక్షన్నర రూపాయలు. ఎంత గొప్పగా వుందో చూడండి. ఆ యిచ్చింది కూడా రు. 10 వేల మ్యాచింగ్ గ్రాంట్ అధ్యక్షా. రోజుకు మూడు రూపాయల చొప్పున మహిళలు వెనకేసుకోవాలి. ఒక్కొక్కరికి రు. 6,000 అవుతే దానికి సంబంధించిన మ్యాచింగ్ గ్రాంట్‌తో వారు బ్రతుకుతారట. విజన్ 2020లో స్వర్ణ ఆంధ్ర కోసం అతి తక్కువ రిసోర్సెస్‌తో ఆదాయం పెంచడానికి ఏర్పాట్లు ఏమయినా చేశారా? సియంఇవై పేరు మారి ముఖ్యమంత్రి యువశక్తి అయింది. నల్గొండ జిల్లాలో 200 సియంఇవై యూనిట్స్ వుంటే డబ్బు లేక వెనక్కి వచ్చాయి. ఇల్లు ఊడబీకి పందిరి వేసినట్లు కేవలం మాటలు చెప్పడం వల్ల లాభం లేదు. పక్కా ఎంప్లాయ్‌మెంట్ గురించి చెప్పండి. మరొక విషయం అధ్యక్షా. వారే చెబుతున్నారు, ఉద్యోగావకాశాలన్నీ కూడా బిజినెస్ స్కూల్స్, మంచి మంచి సుందరమైన పార్కుల నిర్మాణానికి యిచ్చారు. ఎవరిని ఉద్యోగావకాశాలు పూర్తిగా వుంటున్నాయి. నిరుద్యోగులు పొట్ట చేతపట్టుకొని, వ్యవసాయ కూలీలుగా మారి మభ్యపెడతారు ? గ్రామీణ వ్యవస్థలో వున్న భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు అందుకు సంబంధించిన అనేక ప్రాంతాలకు పోతున్నారు. డియస్‌సికి సంబంధించి జూన్‌లో నోటిఫికేషన్ వచ్చింది. కానీ డిసెంబర్ ఆఖరికి కూడా రిజల్ట్స్ రాలేదు. ఎప్పటివరకు చేస్తారో స్పెసిఫిక్‌గా చెప్పండి. కేవలం చేస్తున్నాము, చేస్తున్నామను అంటే ఎలా? వారు చేస్తున్నదాన్ని గురించి అనడం లేదు. లొట్టిపిట్ట పెదవులు పైన వ్రేలాడుతూ వుంటే, నక్క క్రింద కూర్చొని అవి రాలకపోతాయా, నేను తినకపోతానా అనుకుందట. నక్క నోరు ఎండి చచ్చే పరిస్థితి వుంది. ఒక పక్క ఎకాడమిక్ ఇయర్ నాశనం అవుతోంది. జూన్‌లో నోటిఫికేషన్ యిచ్చినా, యిప్పటివరకు రిజల్ట్స్ రాలేదు.
మ.12.10

రిజల్ట్సు కోసమని, కౌన్సిలింగ్ కోసం ఆపామని.....ఏమిటండీ ఇది? ఒక దానితో ఒకటి లింక్ అప్ చేసి విషయాలు చెపుతున్నారు. మీ వివరణలు పరస్పర విరుద్ధమైనవిగా ఉన్నాయి. ఒకవైపు ఏమో నిరుద్యోగ సమస్య రక్తపిపాసిలాగా వ్యాపిస్తున్నది. పాపం మంత్రిగారికి కూడ ఈ విషయం తెలుసు. He is nicely advocating on behalf of the Government. కాని మీరు వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని, వాస్తవ పరిస్థితి గురించి మాట్లాడండి. ఈ రోజున అక్కడ నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. మీ గూఢచారులను ఆ శిబిరంకు పంపి వాస్తవాలు తెప్పించుకోండి. కనీసం ఆ విషయాలన్నా చెప్పండి. మీరు ఎంతసేపూ మేము చేస్తున్నాం, మేము చేస్తున్నాం, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి అంటారు. ప్రతిపక్షం అంటే విమర్శించడానికే ఉంది అన్నట్లుగా మీరు భావిస్తారు. అసలు రాజకీయం చేసేది మీరు . మీ స్టేట్‌మెంట్‌లు పూర్తిగా వేగ్‌గా ఉన్నాయి.

చివరగా, గ్రామీణస్థాయిలో ఉపాధి అవకాశాల్ని పెంచగలిగేది వ్యవసాయ రంగం . దానికి సంబంధించి ఇచ్చే రాయితీల పరిస్థితి చూస్తే అధ్వాన్న పరిస్థితి. మన ఫైనాన్స్ మినిస్టర్‌గారికి అన్నీ తెలుసు పైన రిలీజ్ కాలేదని. ఒక్క పెండింగ్ ప్రాజెక్టు కూడ పూర్తి కాలేదు. అయితే ఉద్యోగాలు పెంచామంటున్నారు. కొత్త ప్రాజెక్టులే చేపట్టనపుడు కొత్త ఉద్యోగాలు ఎక్కడ నుండి

వస్తాయండీ? అందుకనే, మీరు ఇప్పుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రెక్టిఫై చేసుకోండి, ఉన్న వాస్తవాలు చెప్పండి. డి.ఎస్.సి., గ్రూప్ –2 ఉద్యోగాలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పి, ఒక క్లారిటీని తీసుకొని రండని చెపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, మూడు క్లారిఫికేషన్స్ . ఒకటి, గ్రూప్–2 పోస్టులకు సంబంధించి ఎసిటిఓ, లేబర్ ఆఫీసర్స్, ఎ.ఎస్.ఓ.లు, మున్సిపల్ కమీషనర్స్ నియామక విషయమై పాజిటివ్‌గా స్పందిస్తామని చెప్పారు. బయటేమో, అక్కడ నిరుద్యోగ యువతీ యువకులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఇక్కడ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పాజిటివ్‌గా డెసిషన్ తీసుకొంటామని చెప్పారు. ఆ డెసిషన్ తీసుకున్నారా? ఎపిపిఎస్‌సిని ఆదేశించారా? ఎప్పటిలోగా ఈ నియామకాలు చేస్తారు? రెండవది, ఎస్.సి, ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీల భర్తీ విషయంలో గవర్నమెంట్ ఏదైన నిర్ణయం తీసుకున్నదా? ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? మూడవది, మంత్రిగారే తమ సమాధానంలో ఆర్థిక మాంద్యం వల్ల మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడ ప్రభుత్వోద్యోగాల సంఖ్య తగ్గిసున్నారని చెప్పారు. ఆర్థిక మాంద్యం వల్ల మన రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం ఏదైన ఒక వ్యూహంతో వ్యవహరిస్తున్నదా? అయితే ఆ వ్యూహం ఏమిటి? దాని వల్ల ఇప్పటి వరకు మన రాష్ట్రంలో తగ్గించిన ఉద్యోగాల సంఖ్య ఎంత, ఎంత శాతం వరకు తగ్గింది చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ : అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో గ్రూప్–2 పోస్టుల భర్తీ కొరకు ఎపిపిఎస్‌సి వారిని రెక్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకొంటామని అన్నారు. కాని వారికి ఆదేశాలు ఇవ్వలేదు. ఇంకొకటి చెప్పారు అధ్యక్షా, "The State Government will take appropriate decisions from time to time on the basis of need and justification for the continuation and filling up of such posts." అంటే మిగతా లక్షా, ఏభై వేల ఖాళీల భర్తీ గురించి చెప్పలేదు. దీనివల్ల ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ కాక తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఇప్పటి వరకు 11090 ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేసామని ప్రభుత్వం ఇందులో చెప్పింది. కాని రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు దాదాపు 30 వేల వరకు ఉన్నాయి. మీరు రాబోయే జన్మభూమిని బలహీన వర్గాల జన్మభూమిగా ప్రకటించారు. కాబట్టి ఈ సందర్భంలో ఎస్.సి., ఎస్.టి. ల గురించి కూడ మాట్లాడకపోతే ఎట్లా? ఒక్క ఎస్.టి. క్యాటగిరిలోనే అనేక బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ కాకుండా ఉన్నాయి. నిమ్స్‌లో 124, తిరుపతిలోని స్విమ్స్‌లో 58, సింగరేణి కాలరీస్‌లో 248, తిరుమల–తిరుపతి దేవస్థానముల్లో 225, అన్ని యూనివర్సిటీల్లో లెక్చరర్లు, రీడర్లు , మినిస్టీరియల్ స్టాఫ్ క్యాటగిరిల్లో సుమారు 2 వేల ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలున్నాయి. అదే విధంగా ట్రాన్స్‌కో, జెన్‌కోల్లో హెల్పర్, ఎ.ఇ.ఇ., టైపిస్టు క్యాటగిరిల్లో సుమారు 1000 పైగా ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలున్నాయి. మున్సిపల్ కార్పోరేషన్స్‌ల్లోనూ, మున్సిపాల్టీల్లోనూ రాష్ట్ర మొత్తం మీద సుమారు 1800 వేకన్సీలున్నాయి. ఇక ఇప్పుడు గ్రామ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయబోతున్నారు. దాంట్లో కూడ ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలను భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా రాష్ట్రం మొత్తం మీద ఒక్క ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలే దాదాపు 12 వేల వరకు భర్తీ కావలసి ఉంది. కాని మీరు ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు రెండూ కలిపి 11 వేలు భర్తీ చేశామంటున్నారు. కేవలం అస్పృశ్యతా నివారణ, అంటరాని తనం రూపుమాపుతామంటూ పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చి లబ్ది పొందడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముందడుగు లేదు, చైతన్యం లేదు. మరో ప్రక్కన నిరుద్యోగ సమస్య నిర్మూలిస్తామని ఫైనాన్స్ మినిస్టర్‌గారు గొప్పగా చెపుతున్నారు. 43 వేల అంగన్‌వాడీ వర్కర్స్‌ను భర్తీ చేశామని అంటున్నారు. విద్యా వాలంటీర్స్‌ను నియమించామంటున్నారు. రేపు మార్చి నెలలో వారిని తీసివేస్తారు. ఈ విధంగా ఎందుకండీ మోసం చేయడం?

ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలను భర్తీ చేస్తారా, లేదా? ఎప్పటిలోగా చేస్తారు? మీరు ఎటువంటి పోస్టులను భర్తీ చేస్తున్నారంటే, అటెండర్లు, వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులను భర్తీ చేస్తున్నారు. పై ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ఈ నెల 31వ తేదీ లోపల ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేస్తామని గడువు పెట్టారు. మరో అయిదారు రోజుల టైమ్ మాత్రమే ఉంది. ఎప్పట్లోగా ఎట్లా భర్తీ చేస్తారు? ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన ఎం.ఎల్.ఏ.లతో ఒక మీటింగ్ పెట్టి, కమీషనరేట్స్‌ల్లోనూ, డైరక్టరేట్స్‌ల్లోనూ ఎన్నెన్ని బ్యాక్‌లాగ్ వేకన్సీలున్నాయి, వాటి భర్తీ కొరకు తీసుకొంటున్న చర్యలేమిటో చర్చించడానికి అవకాశం కల్పించండి. ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేయవద్దంటూ ఫైనాన్స్ డిపార్టుమెంట్ అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. వాటిని ఎత్తివేశారా? తద్వారా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నారా లేదా స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం సుందరమైన స్వప్నాలతో యువతను మోసం చేస్తూ, అంధకారం వైపు వారిని నడిపిస్తున్నారు. మంత్రిగారు చెపుతూ, ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు భర్తీ చేశామంటున్నారు. అది మీరు భర్తీ చేయడం ఏమిటి? రాజ్యాంగం వారికి ప్రసాదించిన రైట్ అది. ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీలు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అదే విధంగా ఓపెన్ కాంపిటేషన్ క్యాటగిరి క్రింద ఉన్న ఖాళీలను ఫిల్ అప్ చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? అలా లేనప్పుడు ఇన్ని ఇంజనీరింగ్ కాలేజీలు, ఇన్ని ప్రొఫెషనల్ కాలేజీలు పెట్టడం ఎందుకు? ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ విషయానికి వస్తే , స్టేట్ వైడ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ , డిస్ట్రిక్ట్ వైజ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో రెన్యూవల్స్ అంటున్నారు. అసలు నిరుద్యోగుకు ఈ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారా? ఒక్క మా నెల్లూరు జిల్లాలోనే 1 లక్షా, 24 వేల మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ లో తమ పేర్లను రిజిస్టర్ చేసుకొంటే, గత 8 సంవత్సరాలుగా కేవలం, వాళ్లల్లో మూడు నుండి నాలుగు శాతం మందికే ఉద్యోగాలు లభించాయి. ఎన్నికల ముందు సి.ఎం .ఇ.వై. పథకాన్ని పెట్టి ప్రజల్ని, యువతను చాల బాగా ఆకట్టుకోగలిగారు గాని, వాస్తవానికి ఆ పథకానికి ఇంతవరకు నిధులు కేటాయించలేదు. ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అసలు రిలీజ్ చేసే అవకాశం ఉందా లేదా? అలాగే ఓ.సి. పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉందా లేదా? ప్రయివేట్ ఇండస్ట్రీస్ కూడ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ల నుండి పేర్లు తెప్పించుకొని ఉద్యోగాలు భర్తీ చేయాలనే నిబంధనను తీసుకొని రావలసిందిగా మీ ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

మ.12.20

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇందాకా నేను అన్నీ వివరంగా చెప్పాను. గౌరవ సభ్యులు ఏవి రిపీట్ చేశారో అవన్నీ కూడా ఇంతకు ముందు చెప్పాను. గ్రూప్ 2 పోస్టులు ట్రిబ్యునల్ ఆర్డర్సు ఇచ్చిన మేరకు ఫిలప్ చేస్తున్నాం. ఆల్‌రెడీ చేస్తున్నాం. జడ్జిమెంటులో 141 పోస్టులు మెన్షన్ చేశారు. మిగిలిన పోస్టులు పిటిషనర్సు క్లెయిమ్ చేసినవన్నీ ఎగ్జామిన్ చేస్తున్నాము.

గవర్నమెంటు పోలసీ కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. మరోసారి క్లారిఫై చేస్తాను. ఇందాకా మాట్లాడుతూ చాలా స్టేట్సు గురించి చెప్పడం జరిగింది. కేంద్రంలో వుండే పోలసీ, ఏ ఏ రాష్ట్రాలు ఎట్లా చేశారో ఊరికే జనరల్‌గా చెప్పడం జరిగింది. మరీ మరీ స్ట్రెస్ చేసి మళ్లీ చెప్పించారు.

Sir, R.B.I. Bulletin for the month of October,2001, at page No.1008 దీనిలో స్టేట్స్ బడ్జెట్, స్టేట్స్ పాలసీ కన్సాలిడేట్ చేసి రిపోర్టు చేశారు. "Several States have proposed to conserve resources by compressing non-plan revenue expenditure along with economy measures such as freeze on non-essential recruitments, reviewing man-power requirements and cut in establishment exenses. Efforts are underway to review the organisational structure of major Departments to achieve rationalisation, efficiency and economy. Some States aim to undertake a comprehensive rationalisation of posts and introduce an apporpriate

voluntary retirement scheme in the coming years." దీనిలో కొన్ని స్టేట్సు గురించి చెప్పడం జరిగింది. ఈ పేరాగ్రాఫ్ లో మెన్షన్ చేసినది మన స్టేట్‌లో మనం అటువంటిది చేయడం లేదు. 2 లక్షల 60 వేల గవర్నమెంటు జాబ్సు ఇవ్వడం జరిగింది. ఇంకా రిక్రూట్‌మెంటు చేస్తున్నాము. కొన్ని రాష్ట్రాలలో రిక్రూట్‌మెంటు స్టాప్ చేశారు. కాంగ్రెసు అధికారంలో ఉన్నపుడు, యాక్టు 2 చేసినపుడు మైసూరారెడ్డి గారు క్యాబినెట్‌లో ఉన్నారు. యాక్ట్ 2 ఆఫ్ 94 పాస్ చేసింది డిసెంబరు 24, 1993. విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు, రోశయ్య గారు ఫైనాన్సు మినిస్టరుగా ఉన్నపుడు ఆ చట్టాన్ని పాస్ చేసి, ఫరదర్ రిక్రూట్‌మెంటు లేకుండా చేసి, బ్యాన్ చేసిన మాట వాస్తవమా కాదా? Then about State Finances. "A study of Budgets of 2000-2001." There are two important subjects. ఆర్‌బిఐ కంప్లీట్ రిపోర్ట్సు తీసుకుని ఒక టేబుల్ తయారు చేశారు. ఏ రాష్ట్రం ఏ విధమైన పోలసీ చేసిందో, ఫైనాన్షియల్ ఇంప్రూవ్‌మెంట్సు, అడ్మినిస్ట్రేషన్ ఇంప్రూవ్‌మెంట్సు, ఫిస్కల్ డిప్లాయ్‌మెంటు తీసుకురావడం -- అన్ని రిపోర్టు తెచ్చారు. కావాలంటే ఒక కాపీ పంపిస్తాను. "Major policy initiatives by State Governments in 2000-01" కర్ణాటక చూస్తే "To ensure that the borrowing programme would be confined to priority sectors and used for Government expenditure. Abolition of 80% of posts in the Government." This is the policy decision taken by the Govermment which is headed by Congress(I). మధ్యప్రదేశ్ రీసెంట్‌గా 30 వేల పోస్టులను ఎబాలిష్ చేయాలని నిర్ణయించింది. అదే విధంగా మహరాష్ట్ర లో వారి పార్టీ అధికారంలో ఉంది, అక్కడ restriction on filling up of vacancies....

(Interruptions from Sri D.Nagender)

అధ్యక్షా, క్లియర్‌గా నేను ఉన్నవి, స్టేట్‌మెంటు ఇచ్చాను. క్లారిఫికేషన్సు ఇచ్చాను. శాటిస్‌ఫై చేశాము. ఇంకా శాటిస్‌ఫై కాలేదని, రాజకీయం చేయాలనుకుంటున్నారు. ఈ రాష్ట్రం, భారత దేశం మొత్తం ఏ విధంగా ప్రవర్తిస్తున్నాయో చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది.

మధ్యప్రదేశ్‌లో 30 వేల పోస్టుల్ని ఎబాలిష్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మనం ఎ.పి.లో అలా నిర్ణయం తీసుకోలేదు. మహారాష్ట్రలో restriction on filling up of vacancies accruing due to retirements..... వాళ్లు కూడా ఎబాలిష్‌చేయాలని నిర్ణయం తీసుకున్నారు. This is what the R.B.I. report says. ఇక ఒరిస్సా స్టేట్‌లో చూస్తే, Orissa State administration to be pruned by 20% to contain non-plan revenue expenditure. Coming to Punjab, the curb in non-productivity expenditure....

(Interruptions)

I am referring only to the States which have taken decisions. But these decisions were not taken by the Andhra Pradesh Government. In the interest of youth we have not taken any such decisions. We are categorically saying that wherever need is there, we will recruit. We have not put any ban on any type of posts. We have not abolished so far any posts. This is very clear.

Coming to Punjab, it took decisions to curb non-productivity expenditure through ban on creation of new posts, redeployment of surplus posts, ban on purchase of new vehicles and control on expenditure on petrol.

అధ్యక్షా, ఈ విధంగా వివిధ రాష్ట్రాలలో నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ మధ్య కేరళలో ఆంథోని గారు ముఖ్యమంత్రి అయినాక ఒక వైట్ పేపర్ రిలీజు చేశారు. According to an article in The Hindu, Antony Government has virtually declared itself bankrupt by placing White Paper on Kerala's finances before the people.

అధ్యక్షా, వారు తీసుకున్న నిర్ణయం వైట్ పేపర్ చూస్తే, the White Paper says that without some big

sacrifices from all sections of the people it will be difficult to retrieve the situation. Again the suggestions include cutting of plan size drasticaly, improving tax collection through some bold initiatives, selling frozen assets such as unutilised Government land, restructuring PSUs, rise in the retirement age of Government employees to delay the payment of benefits, retaining a portion of their salaries in the Provident Fund, ban on fresh recruitment and increase in tariff in public utility services such as power supply and passenger transport. ఇది కేరళలో వాళ్ల పార్టీ అధికారంలో ఉన్న వారిచ్చిన స్టేట్‌మెంట్. ఒరిస్సా గవర్నమెంటు విజన్ 2020 కోసం కసరత్తు చేస్తోంది. మనం చేసిన విజన్ డాక్యుమెంటు ఆధారంగా వారు విజన్ తయారుచేసుకోడానికి దీనిని ఆదర్శంగా తీసుకోవడం చేస్తున్నారు. దీనిని అందరం అర్థం చేసుకోవాలి.

అదే విధంగా ప్లానింగ్ కమిషన్ బుక్‌లెట్. రేపు 10వ పంచవర్ష ప్రణాళిక ఏ విధంగా ఉండాలో, ఇప్పటి వరకూ వున్న పరిస్థితులను పరిశీలించి డాక్యుమెంటు తయారు చేసినదానిలో క్లియర్‌గా చెప్పారు. "The surplus staff in Government is a serious problem and corrective steps cannot be postponed. One should identify surplus staff, set up an effective redeployment plan, liberal system for exit. For the time being recruitment should take place only for functional posts and vacant posts of secretarial and clerical posts should not be allowed to be filled up. Since expenditure on staff has increased to an unsustainable level, we must seriously consider changing the service conditions at least for the new Government recruitment. "

This is the impression of the Planning Commission. Recently this has been released to all the State Governments.

అదే విధంగా సెంట్రల్ గవర్నమెంటు. ఈ మధ్యనే ప్రధానమంత్రి గారు అనౌన్సు చేశారు. The Prime Minister has recently announced reduction in Government staff by ten per cent in four years in order to effect economy in Gvernment expenditure. This requires 2% per year reduction in the number of Government employments with no recruitment, rationalisation of various Ministries and all additional requirements should be made through redeployment.

Sir, this is the policy of the Governments. అన్ని గవర్నమెంట్సు, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు చేస్తున్నారు. వారు మొత్తం పోస్టులను ఎబాలిష్ చేస్తే, మనం ఎబాలిష్ చేయలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు ఎక్కడైనా అవసరం ఉన్నచోట్ల పోస్టుల్ని ఫిలప్ చేస్తున్నాం. టీచర్సును భర్తీ చేస్తున్నాం. డాక్టర్సును చేస్తున్నాం. పేరామెడికల్ చేస్తున్నాం. టోటల్ పోస్టులు 2 లక్షల 60 వేలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఫిలప్ చేశాము. అదే విధంగా భవిష్యత్తులో కూడా భర్తీ చేయాలనుకుంటున్నాము. అవసరమైనవి ఫిలప్ చేయడానికి ప్రభుత్వం వెనుకాడటం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మ . 12 . 30

అధ్యక్షా, నేను చెప్పిన తరువాత కావాలంటే అడగండి . ఎ . పి రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్ అంతా చాలా క్లియర్‌గా చెప్పాను, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గానీ, వివిధ రాష్ట్రాలు కూడా చేసిన నిర్ణయాలు చెప్పడం జరిగింది . వాళ్లు అబాలిష్ చేస్తే మనం చేయలేదు . వాళ్లు రిక్రూట్‌మెంట్ స్టాప్ చేస్తే మనం చేయలేదు . యూత్‌కు ఎంప్లాయిమెంట్ ఇంకొక విధంగా క్రియేట్ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది అని చెబుతున్నాను . ఇంకా 1994 యాక్ట్ చాలా ముఖ్యమైనది . ఈ ఆర్డినెన్స్ చేసినప్పుడు బహుశా మైసూరా రెడ్డిగారు క్యాబినెట్‌లో ఉండి ఉంటారు . Ordinance 8 of 93, was promulgated by the Governor on 24-11-93 and it came ito effect from 25-11-93. It was passed in the Assembly on 24-12-93. It was brought by Sri Rosaiah garu, the then Finance Minister. The assent by the Governor was accorded on 15-1-1994. It has got retrospective effect. అదేవిధంగా

రోశయ్యగారు ఫైనాన్స్ మినిస్టరుగా ఉన్నారు . దానిని అనుసరించి అప్పుడు మెమో కూడా ఇస్యూచేశారు . మెమో నెం . 11792 /ఎఫ్/2/123/పి3/94, తేదీ 2 .4 . 1998 ఈ విధంగా ఇస్యూ చేయబడింది . ఈ చట్టంలో ఉండే ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్, సెక్షన్ 10(1) గానీ, సెక్షన్ 10 (2) గానీ ఒకసారి చూడండి . ఇదే హౌస్‌లో వారు అధికారంలో ఉన్నప్పుడు చట్టం పాస్ చేయడం జ రిగింది . ఈ విధమైన ఇండికేషన్స్ ఇచ్చారు . ఈ గవర్నమెంట్ ఉద్యోగాలు ఇవ్వడం ఆపివేస్తే, మేము ఇద్యోగాలు ఇవ్వడానికి నిర్ణయాలు తీసుకుంటున్నాము . ఈరోజు ఆ ప్రభుత్వం చట్టం చేసినపుడు, తెలుగుదేశం పార్టీ అపోజిషన్‌లో ఉండి అపోజ్ చేయడం జరిగింది . ఇది 1993 నవంబరు నుండి అమలులోకి వచ్చిన మాట వాస్తవమా కాదా గౌరవసభ్యులు ఆలోచించుకోవాలి . స్టేట్ మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ రెవ్యూచేసి రోశయ్యగారు ఫైనాన్స్ మినిస్టరుగా బిల్ ప్రవేశపెట్టారు. ఆర్డినెన్స్ రీప్లేస్ చేశారు .

Creation of posts - Section 10 (1) : No post shall be created in any office or establishment regarding public service without the prior sanction of competent authority.

Sub-section 2 of Section 10, which says " any appointment made to any post created in violation of sub-section 1 shall be invalid and the provision for section 5, 6 and 7 shall be mutatis mutandis applied to such appointments. అది చెబుతూ క్రింద చెప్పారు .

Sir, the Statement of Objects and reasons, which says " that the cost of such Government employees is therefore, a necessary item of expenditure on the State Government. But the amount so spent on its staff should be reasonable and should leave adequate amount for taking up welfare and development activities for the rest of the citizens. The percentage of employee population including their families, to the total population our our State is about 10%. It may not be always possible to limit the expenditure of employees to that percentage. But at the same time, it should not be such that the staff expenditure leaves very little for the remainng 90% of the people. The number of employees has been increasing at an enoromous pace, since the Government employees' census taken by the State Government in 1976, 1981 and as projected in 1993 shows that the number of employees of the Government universities, institutions receiving grant-in-aid and public sector undertakings, local bodies, had increased from 6.8 lakhs in 1976 to 12.34 lakhs in 1993, which constituted an increase of 82%. Out of this, the employees of the Department of the State alone increased from 2.88 lakhs to 5.56 lakhs, leading to an increase of 95%. Public Sector Undertakings grew as 128% from 1.44 lakhs to 3.28 lakhs. Among the Government and Local Bodies employees, Class-IV and other categories constituted about 41%. Sir, it was also stated that " since the expenditure on development is already 1.5% of the whole tax and non-tax revenues of the State, it could be seen that between these expenditures and other non-plan expenditure, Government would have exactly most of the resources, leaving very tlittle for wefare and developmental schemes. "

Sir, it has also stated " it is therefore, thought that the time has come that we have to provide for deterrent action on illegal and irregular appointments by enacting a law. It has been accordingly decided to enact a law to achieve the following objectives.

a) Totally banning such apointments in the institutions covered by legislation.

b) Imposing stringent penalties for making appointments by public servants by violating the law.

c) To protect public servants from being held for contempt for non-compliance of orders of Tribunal or High Court and also for commission on pending cases, claiming for regularisation of services which are filed before the courts of law, by making a suitable provision therefor." ఈ విధంగా ఇంత డీటెయిల్డ్‌గా ఇచ్చారు . అందుచేత గతంలో చేసిన చట్టంలో , అధికారంలో ఉన్నపుడు ఒక పాలసీ, అధికారంలో లేనప్పుడు వేరే వెర్షన్‌తో ఈ విధంగా చెబుతున్నారు . వారి సమక్షంలో ఇదే శాసనసభలో చేసిన చట్టం యొక్క ఆబ్జక్ట్స్

అండ్ రీజన్స్ . కాని ఈ గవర్నమెంట్ అదే స్పిరిట్‌తో ఉండకుండా రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము . సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తున్నాము . '' Government is committed to create employment in the State either in the self-employment field or in the public or private sectors." ఒక ఇష్యూ చెప్పడం జరిగింది . ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ గురించి చెప్పారు . ఇప్పుడు మనం గమనించితే మొత్తం 20,286 ఎస్‌సి ఎస్‌టి లకు 11,090 పోస్టులు భర్తీ చేశాము . మిగిలినవి 9,196 పోస్టులు కాగా ఇందులో ఎస్‌సి 4,908, ఎస్‌టి 4,288 మంది ఉన్నారు . ఇందులో కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్లు ప్రభుత్వం మీద ఏమీ లేకపోయినా చంద్రశేఖర్‌గారు, రెడ్యానాయక్ గారు మిగతా సభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను . మిగిలిన పోస్టులు కూడా ఫిలప్ చేస్తున్నాము . రాజ్యాంగంలో వున్నా, లేకపోయినా, వీకర్‌సెక్షన్స్ పట్ల గవర్నమెంట్ కమిట్‌మెంట్ ఉంది . ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ ఫిలప్ చేస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . గ్రూప్ II గురించి చెప్పారు . ఇందులో రెండు పాయింట్లు ప్రస్తావించారు . ఒక పాయింట్ గురించి ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగింది . We are asking the Government to fill up the posts. మైసూరా రెడ్డిగారు డైరెక్ట్‌గా పోస్టులు ప్రమోటీస్ ద్వారా భర్తీ చేశారని అన్నారు . ఆరోజు ఇబ్బంది జరిగిన మాట వాస్తవమే . ఇప్పుడు డైరెక్టుగా పోస్టులు ఫిలప్ చేయాలని అనుకున్నాము . వాళ్లకు కావాలంటే వేరేవిధంగా ఎడ్‌జస్ట్ చేయాలని అనుకున్నాము . జూనియర్ లెక్చరర్లు, డాక్టర్లు కొంతమందిని కంట్రాక్టు మీద తీసుకోవాలని అనుకున్నాము . ఇప్పటికి ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్లో పెన్షన్లు, జీతాలు ఇవస్తే మన స్వంత పన్నుల నుండి 72 . 06 శాతం డర్చవుతోంది . వారి టైంలో 105 శాతం అన్నారు . ఇప్పుడు 72 . 06 శాతానికి ఆ మొత్తాన్ని తేవడం జరిగింది . ఆ విధంగా ఒక డిసిప్లిన్ తేవాలని అనుకున్నాము . అనెంప్లాయిమెంట్ యూత్‌కు ఇబ్బంది కలుగుతుందని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . 1 లక్ష 50 వేల పోస్టులు భర్తీ చేయాలని అన్నారు . నా స్టేట్‌మెంట్‌లో క్లియర్‌గా చెప్పాను . ఎక్కడ నీడీ బేస్ట్ పోస్టులు ఉంటే అక్కడ ఫిలప్ చేయడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుందని నేను మనవిచేయడం జరిగింది .
మ.12.40

అంతే కాకుండా ఎంతమంది రిటైర్ అయ్యారు, ఎంతమందిని రిక్రూట్ చేసారని అడిగారు. ఎంతమంది రిటైర్ అయ్యారనేది ఫిగర్ నేను పంపిస్తాను, ఎంతమందిని రిక్రూట్ చేసుకున్నారనేది ఆల్‌రెడీ నేను నా స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది. 2.60 లక్షలకు పైన రిక్రూట్‌మెంట్ చేసాము. ఇప్పుడు 2001 ఎంప్లాయీస్ సెన్సస్ తీసుకుంటున్నాము. రాబోయే 610 జి.ఒ.కు సంబంధించినంతవరకు 2001 ఎంప్లాయీస్ సెన్సస్‌ను అర్జంట్‌గా తీసుకోవాలని గవర్నమెంట్ నిర్ణయించడం జరిగింది. 2001 సెన్సస్ తీసుకుంటే ఏ విధంగా ప్యాటర్న్ వుందో తెలుస్తుంది.

అందుచేత ఓవరాల్ సినారియోను తీసుకుని, ఏ స్టేట్ పాలసీ తీసుకున్నా, కంట్రీ పాలసీ తీసుకున్నా, మన రాష్ట్రం ఎంప్లాయ్‌మెంట్‌ను లిబరల్‌గా క్రియేట్ చేయాలనుకునే విధంగా, ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వున్నప్పటికీ కూడా అవసరమైన చోట్ల పోస్టులను క్రియేట్ చేసి అన్‌ఎంప్లాయ్డ్ యూత్‌కు న్యాయం చేయాలనేది ఈ గవర్నమెంట్ యొక్క కమిట్‌మెంట్ అని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

CHAIRMAN : All papers deemed to have been laid on the Table

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy in each of the following notifications with whch cerain amendments to the AP Minor Mineral Concession Rules, 1966 and AP Mineral Dealers Rules, 2000 were issued, as required under Section 28 (3) of the Mines and Minerals ( Development and Regulation) Act, 1957.

i) GO Ms. No.227, Industries and Commerce (MI) dt. 23-3-2000.
ii) GO Ms.No.334, Industries and Commerce (MI) dt. 18-6-2001.
iii) GO Ms.No.330, Industries and Commerce (MI) dt. 14-6-2001.

## సభాసమక్షములో పెట్టిన పత్రము

2. A copy of the recommendations made under Section 9 (1) of the National commission for Minorities Act, 1992, along with action taken memorandum.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి.నాగేందర్, శ్రీ వనమా వెంకటేశ్వర రావు పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ డి.నాగేందర్ : సర్, మాకు కూడా క్లారిఫికేషన్ అడగడానికి అవకాశం ఇవ్వండి. బయట లక్షలాది మంది వీధిన పడ్డారు.

CHAIRMAN : You need not come here. Please go to your respective seats.

శ్రీ డి.నాగేందర్ : మంత్రిగారి స్టేట్‌మెంట్ మీద మాకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వాలి.

CHAIRMAN : I cannot give you. You are not a signatory to this issue. కావాలంటే మీరు ఆయనతో పర్సనల్‌గా మాట్లాడండి.

శ్రీ డి.నాగేందర్ : గ్రూప్-2 కు సంబంధించిన అభ్యర్థులు అక్కడ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు, ఇక్కడ ప్రభుత్వం తనకేమీ పట్టనట్లుగా వుంది.

చైర్మెన్:- నాగేందర్ గారూ, మీరు కోపం తెచ్చుకుంటే లాభం లేదు.

(పోడియం వద్ద నుండి కాంగ్రెస్ సభ్యులు తమ స్థానాలకు వెళ్లారు)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, సమస్య చాలా గంభీరంగా వుంది. ఇది చాలా తీవ్రమైన సమస్య. అరకోటి మంది నిరుద్యోగులు ఏమి చెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో వున్నారు. ఇక్కడ హైదరాబాదులో సెక్రటేరియట్ ప్రక్కన ఏడుగురు నిరుద్యోగులు ఈ విషయాన్ని ప్రొజెక్ట్ చేయడానికి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. దయచేసి గమనించమని కోరుతున్నాను. చాలా మంది ఇంకా చాలా చాలా విషయాలను మాట్లాడారు. ఒక విషయాన్ని గమనించండి. ఈ వాళ ఫైనాన్స్ మినిస్టర్‌గారు

చెబుతున్నారు, వారు అధికారంలోకి వచ్చిన తరువాత, గడచిన 5 సంవత్సరాలలో 2,62,689 మందిని, ఈ సంవత్సరంలో ఫిలప్ చేసే వేకెన్సీలతో కూడా కలుపుకుని, రిక్రూట్ చేసామని అంటున్నారు. వీళ్లలో నెలకు రు.300/- వచ్చే 41,730 అంగన్‌వాడి వర్కర్లు, 38,822 మంది విద్యా వాలంటీర్లు, ఈ సంవత్సరంలో తీసుకోబోయే మరొక 7,465 మంది విద్యా వాలంటీర్లు, వెరసి 45,000 విద్యా వాలంటీర్లు వున్నారు.

ఈ విద్యా వాలంటీర్లను 2000 మార్చికల్లా తీసేస్తున్నారు. నెలకు రు.400/-ఇచ్చే విద్యా వాలంటీర్లు, నెలకు రు.300/- ఇచ్చే అంగన్‌వాడి వర్కర్లను కూడా ఉద్యోగాలు ఇచ్చినట్లుగా చూపించుకుంటున్నారు. మీరు చూపించిన 2.62 లక్షల మందిలో 1.00 లక్ష మంది అంగన్‌వాడి వర్కర్లు, విద్యా వాలంటీర్లే వున్నారు. ఇంకా కొందరు కాంట్రాక్ట్ లేబర్ మాదిరిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, పారా మెడికల్ సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిపై రిక్రూట్ చేసుకున్నవారు వున్నారు. వీరందరికీ కూడా ఉద్యోగాలు ఇచ్చినట్లు చూపిస్తున్నారు.

మిగిలిన రాష్ట్రాలకు సంబంధించి వారు వారు ఏ ఏ విధంగా అనుకుంటున్నారో, ఏ ఏ తీర్మానాలు చేసారో చెబుతున్నారు. 1993లో ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ఆ ప్రభుత్వం 1993 లోనే ఒక చట్టాన్ని తీసుకొచ్చిందని అంటున్నారు. అప్పుడు చట్టాన్ని ఏ విధంగా తీసుకొచ్చిందో మీకు తెలుసా? 5 సంవత్సరాల కంటె ఎక్కువ కాలం నుండి పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్.లను కలెక్టర్స్ ద్వారా కాకుండా, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్‌ల ద్వారా కాకుండా, మరే ఇతర ప్రాపర్ రిక్రూట్‌మెంట్ ఏజన్సీల ద్వారా కాకుండా అధికారులు ఇష్టారాజ్యంగా 'పొడుగు చేతుల పందారం' అన్న చందంగా రిక్రూట్ చేస్తున్నారు, ఆ విధంగా ఇర్రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ జరుగుతున్నాయి, అలా జరగకూడదనే సదుద్దేశ్యంతో చేసిన దానిని ఈయన గారు వక్రీకరిస్తున్నారు.

అధ్యక్షా, ఈయన గారు ఇంకా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాని, మిగలిన రాష్ట్ర ప్రభుత్వాలు కాని, ఎంప్లాయ్‌మెంట్‌ను తగ్గిస్తున్నాయి, మేము అదే విధమైన పద్ధతిలో చేయడం లేదు, మేము చాలా గొప్పవారం అనే పద్ధతిలో చెప్పుకుంటూ వచ్చారు. మిగిలిన రాష్ట్రాలలో వున్న పరిస్థితులు ఏమిటి అనేది తెలుసుకోవాలి. మన రాష్ట్రంలో మామూలు పరిస్థితి చూసినట్లయితే, రాష్ట్రంలో రూరల్ పోవర్టీ విపరీతంగా పెరుగుతోంది. వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు, అగ్రికల్చర్ సెక్టార్‌లో ఎంప్లాయ్‌మెంట్ మైనస్ ఎంప్లాయ్‌మెంట్‌గా వుంది. ఈవాళ్టికి కూడా నూటికి 70 మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. అటువంటి వ్యవసాయ రంగం పూర్తిగా చిక్కి శల్యమైపోయింది.

వారికి గిట్టుబాటు ధరలు రావడం లేదు. రావలసిన వేల కోట్లాది రూపాయలు రావడం లేదు. నేను ఇంతకు ముందే మనవి చేసాను. వట్టి వరి సాగు చేసుకున్న రైతులకు పోయిన ఒక్క సంవత్సరంలో రు.900.00 కోట్లు మేరకు వారికి రావలసిన కనీస మద్దతు ధర రాకపోతే, వ్యవసాయ రంగంలో ఉపాధి కల్పనావకాశాలు తగ్గిపోతే, ఎన్ని రకాలైన ఇబ్బందులున్నాయో ఒకసారి దయచేసి గమనించండి. విజన్-2020 డాక్యుమెంట్‌లో కాని, మరే ఇతర మీ ఆలోచనా విధానాలలో కాని, ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్‌ను క్రమేణా తగ్గిస్తామని అంటున్నారు. ఇప్పుడు వున్న పరిస్థితులలో వ్యవసాయానికి సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్ తగ్గిపోతోంది, ఉపాధి తగ్గిపోతోంది.

ఇక్కడేమైనా ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతోందా, టూరిజమ్‌కు సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతోందా, ఐ.టి. కి సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్ పెరుగుతోందా అంటే, ఒక విషయాన్ని దయచేసి గమనించాలి. ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్ గురించి చాలా చాలా చెప్పారు. విజన్-2020 డాక్యుమెంట్‌లో, 'ఈ రాష్ట్రం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా వుంటుంది, ఈ దేశంలో మిగిలిన రాష్ట్రాలకు మన రాష్ట్రంతో కంపారిజన్ వుండదు' అన్నారు. నిజంగానే కంపారిజన్

వుండే పరిస్థితి నాకు కనిపించడం లేదు. కారణం, రాష్ట్రంలో ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్‌లో కేవలం 17.43 లక్షల మంది వున్నారు. మన కంటె చిన్న రాష్ట్రమైన కర్ణాటకలో 28.24 లక్షల మంది వున్నారు.
ము.12.50

తమిళనాడు మనకన్నా చిన్న రాష్ట్రము. దాదాపు మనకు రెట్టింపు సంఖ్యలో 33,38,000 మంది ఉన్నారు. ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ గురించి మంత్రి చెబుతున్నారు మనకున్న 17,43,000 మందిలో గడచిన 6 సంవత్సరాల్లో వారు అధికారంలోకి వచ్చిన తరువాత మటుకు కొత్తగా క్రియేట్ చేసిన ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ 11,50,000అని అంటున్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ మొత్తం 17,43,000 అయితే, వీరు అధికారంలోకి వచ్చిన తరువాత 11,50,000 మందికి కొత్తగా ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేసామంటే ఇంతకన్నా పెద్దది ఇంకొటి ఉండదు. వీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో క్రియేట్ చేసిన ఎంప్లాయిమెంట్‌ని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చును. ఫీల్డ్ ఇండస్ట్రీలో 50మందికన్నా ఎక్కువ ఉపాధి కల్పించే ఇండస్ట్రీస్ ఏమేరకు ఉన్నాయో చెప్పగలరు.గడచిన 6 సంవత్సరాల్లో కొత్తగా ఇండస్ట్రీస్ ఎన్ని వచ్చాయి అంటే, ఐదారుకన్నా ఎక్కువ లేవు. మూతపడినవి గత 4 సంవత్సరాల్లో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ 39,000 వరకూ ఉన్నాయి. ఇదేనా విజన్ 2020. విజన్ 2020 అంటే ఉన్న ఇండస్ట్రీస్ మూతవేయడం, ఉన్న ఎంప్లాయిమెంట్‌ని తగ్గించుకోవడమా?

ఇండస్ట్రీస్ విషయం ఇంత భయంకరంగా ఉంది. ఎంప్లాయిమెంట్ తగ్గిపోతోంది. ఇండస్ట్రీస్ నెగెటివ్‌లో పోతున్నాయి. వీరు ఏపి ఎకనామిక్ స్టడీ సర్వేలో ఇచ్చారు. There is a deceleration in industries. వీరంతట వీరుగా నొక్కి వక్కాణించారు. ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ తగ్గిపోతోంది. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే సగం కూడా లేదు. తమిళనాడుతో చూస్తే సగం లేదు. ఇండస్ట్రీస్ మూతపడి అక్కడి ఎంప్లాయిస్ అంతా రోడ్డున పడుతున్నారు.ఉపాధి లేకుండా పోయింది. ఫ్యాక్టరీస్ మూతపడుతున్నాయి. కొత్త ఫ్యాక్టరీస్ రావడం లేదు. అగ్రికల్చర్ సెక్టార్ కూడా పోతోంది. పరిస్థితి ఇలా ఉంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కడి నుండి వస్తాయి. టూరిజంలో చాలాచాలా ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని అన్నారు. కడుపుకు ఇంత కూడు లేదు. టూరిజం దగ్గరకు ఎవరు పోతారు. టూరిజం మంత్రికే ఉద్యోగం పోయింది.

( అంతరాయం )

పరిస్థితి ఎంత గంభీరంగా ఉందో ఆలోచించాలి. 50 లక్షల మంది నిరుద్యోగులకు సంబంధించిన సమస్య. నిన్న రాష్ట్రంలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో విపరీతమయిన ఉద్యోగాలు వస్తాయన్నారు. మొత్తం రాష్ట్రంలో ఈ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజికి సంబంధించిన ఉద్యోగాలు 10,000 కూడా ఉండదు. పోయిన సంవత్సరం 10,000 ఉంటే ఈ సంవత్సరం అంతకన్నా అన్యాయం. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి గురించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిరోజూ మిద్దెలు, మేడలు ఎక్కి మాట్లాడుతూ ఉంటారు. ఇందులో మన రాష్ట్ర పొజీషన్ చూసినట్లయితే, 5 సంవత్సరాల క్రితం 3వ పొజీషన్‌లో ఉన్నాము. అప్పుడు మనకన్నా మేలయిన రాష్ట్రాలు కర్ణాటక, ఢిల్లీ ఉండినాయి. ఇవి రెండు కాకుండా ప్రక్కనున్న తమిళనాడు, మహారాష్ట్ర మనలను ఈనాడు అధిగమించాయి -- inspite of the hype that has been created by the Chief Minister ఇప్పుడు మన స్థానం ఐదవది.

ఇన్ని రకాల ఇబ్బందులు మన రాష్ట్రంలో ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో ఈ ఇబ్బందులు లేవు. ముఖ్యంగా ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్, అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ బాగా ఉన్నాయి. అన్ని రంగాలలోవారు ముందంజలో ఉన్నారు. ఎక్కడ ఏమయినా ప్రభుత్వ ఉద్యోగాలు అక్కడ తగ్గలేదు. కానీ ఇక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గడానికి వీలు లేదు. వీరు కాకి లెక్కలు చెప్పి గడచిన 5 సంవత్సరాల్లో అన్ని ఉద్యోగాలు ఇచ్చామంటున్నారు. ఎవరు అంటే ఎన్ఎమ్ఆర్‌లు, అంగన్‌వాడీ వర్కర్లు, డాక్టర్లు, మొదలైన కాంట్రాక్ట్ ఎంప్లాయిమెంట్ ఇవన్నీ చేశామని అంటున్నారు. స్పెసిఫిక్‌గా ఈనాటి వరకూ ప్రభుత్వంలో భర్తీకాని పోస్టులు దాదాపు

రెండు లక్షల వరకూ ఉన్నాయి. రెండు లక్షల పోస్టులు భ ర్తీ చేయనివి ఉన్నాయి. ఇది ఎలా ఉందంటే, అమ్మా పెట్టదు, అడక్కుతిననివ్వదు అన్నట్లు ఉంది.ఉపాధి చూపించరు, ప్రభుత్వ పోస్టులు భర్తీ చేయరు. ప్రభుత్వ ఎంప్లాయిమెంట్‌కు ఇన్ని విధాల ఇబ్బందులు ఉన్నాయి. కేంద్రంలో, మిగిలిన రాష్ట్రాల్లో పరిస్థితులు వేరు. ఈ రాష్ట్రానికి సంబంధించిన పరిస్థితులు భయంకరంగా ఉన్నాయి.

ఆత్మహత్యల విషయానికి వస్తే మన రాష్ట్రం దేశంలో నంబర్ వన్. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మొత్తం దేశంలో ప్రతి నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అందులో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు. చైల్డ్ లేబర్ విషయంలో చూసినట్లయితే మన రాష్ట్రం దేశంలో నంబర్‌వన్. ఎయిడ్స్‌లో చూసినట్లయితే నంబర్ టు. అక్షరాస్యత విషయంలో మన రాష్ట్రం సదరన్ స్టేట్స్‌లోనాలుగవది. మొత్తం సదరన్ స్టేట్స్ నాలుగయితే మన స్థానం నాలుగవది. ప్రత్యేకమయిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రంలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ పోస్టులు నూటికి నూరు పాళ్లూ భర్తీ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఊరికే ఏదో వేగ్‌గా మాట్లాడి నిరుద్యోగులను మోసం చేయకూడదు.1999 నోటిఫికేషన్‌కు కట్టుబడి కనీసం 1500 ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగాలను భర్తీ చేయడానికి స్పష్టమైన హామీ ఇచ్చి నిరాహార దీక్ష చేస్తున్న గ్రూప్2 ఉద్యోగాలకు సంబంధించినవారిని కాపాడవలసిన అవసరం ఉంది. ఇందులో రాజకీయం ఉండరాదు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్న ఖాళీ పోస్టులను అన్నింటి ని ఖచ్చితంగా భర్తీ చేయాలి. పబ్లిక్‌సెక్టార్‌లో కలుపుకుని రెండున్నర లక్షల పోస్టులు ఖచ్చితంగా భర్తీ చేయాలి.

**CHAIRMAN:** You are repeating every thing. Please conclude.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఈ రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 15,000 పోస్టులను రద్దు చేయాలన్నారు. అటువంటి పరిస్థితులు ఎప్పటికీ రానివ్వరాదు. బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ భర్తీ ఖచ్చితంగా చేయాలి. డిఎస్‌సిలకు సంబంధించి గడచిన 10 నెలల నుండి ఇదిగోఅదిగో అంటున్నారు. డిఎస్‌సిలకు సంబంధించి కూడా రిక్రూట్‌మెంట్ ఖచ్చితంగా పూర్తి చేయవలసిన అవసరం ఉంది. వెటర్నరీ డాక్టర్లు, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ లేకపోవడంవల్ల ప్రభుత్వం సక్రమంగా పని చేయడం లేదు. మొన్ననే చెప్పడం జరిగింది. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులు దాదాపు 1200 ఖాళీగా ఉండడంవల్ల మిగిలిన రాష్ట్రాలతో మనం పోల్చుకుంటే గడచిన ఐదారు సంవత్సరాల్లో అక్కడ ఎంతోకొంత ప్రొడక్టివిటి పెరుగుతూ ఉంటే, మన రాష్ట్రంలో పెరగలేదు. మనవద్ద ఉద్యోగస్తులు లేరు. ఎక్స్‌టెన్షన్ వర్క్ జరగడం లేదు. ఏదోవిధంగా, ప్రభుత్వ ఉద్యోగులను తీసే కార్యక్రమం చేయరాదు. ఏదో ఒక విధంగా ఈ రాష్ట్రానికి సంబంధించిన నిరుద్యోగులను బ్రతికించవలసిన అవసరం ఉంది.

**CHAIRMAN:** You are deviating from the subject. I will not allow. Please conclude.

డా.వై.ఎస్. రాజశేఖరరెడి: ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు 2,295, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు 736 ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ డాక్టర్ల పోస్టులు 350 ఈ విధంగా మొత్తం రాష్ట్రంలో రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. మిగిలిన రాష్ట్రాలతో పోల్చే సమస్యలేదు. అక్కడ ఆర్థిక స్థితిగతులు, స్వయంసమృద్ధి బాగా ఉంది. ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ అక్కడ బాగా ఉంది. ఇక్కడున్న పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి. ఇక్కడున్న నిరుద్యోగులను కాపాడవలసిన అవసరం ఎంతయినా ఉందని, దానిని దయచేసి గమనించాలని కోరుతున్నాను.

మ. 1.00

బ్రతకడమనేది ప్రతి మనిషికి రాజ్యాంగం ఇచ్చిన హక్కు. మనిషి బ్రతికే పరిస్థితులను మీరు కల్పించడం లేదు. పని చేయడానికి సిద్ధముగా ఉన్న వారికి మీరు పనులు కల్పించాలి. ఆ బాధ్యత ప్రభుత్వం పై ఉన్నప్పటికి మీరు ఉద్యోగాలు కల్పించడం లేదు.

ఉన్న పోస్టులు భర్తీ చేయడం లేదు. అందువల్ల యువత, ఎక్స్‌ట్రిమిజం వైపో, మరో వైపుకో అట్రాక్ట్ ఔతున్నారు. దీనికి కారణం నూటికి నూరు పాళ్లూ మీరే అని తెలియజేస్తున్నాను. This Government will have to take the whole of the responsibility. ఇటువంటి ఇబ్బందులున్నాయి కాబట్టి Government will have to categorically assure. ఖచ్చితంగా మేము మాట్లాడిన ప్రతి పాయింట్ పైన మీరు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రానికి సంబంధించిన గ్రూప్ 2 పోస్టులు 1500,2000లకు గాను మూడు లక్షల మంది నిరుద్యోగులు వ్రాత పరీక్ష వ్రాసిన సంగతి నాకు తెలుసు. దీన్నిబట్టి నిరుద్యోగ సమస్య ఎంత భయంకరంగా ఉందో తెలుస్తోంది. అయినప్పటికి, ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. కనీసం నాలుగైదు వేల పోస్టులను ఫిలప్ చేయాలని కోర్టు డైరెక్షన్ ఉంటే, 25 శాఖలకు సంబంధించి కనీసం 15వందల పోస్టులను ఫిలప్ చేస్తామని హామీ ఇచ్చి, కేవలం 151 పోసస్టలను మాత్రమే ఫిలప్ చేయడానికి సిద్ధమైనారు. ఇది చాలా బాధాకరమైన, దుర్మార్గమైన విషయం. The Government will have to come out categorically and will have to come totally clean. ఉన్న నిరుద్యోగ సమస్యను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. You have to come with definite positive answers. ప్రజలందరూ మిమ్మల్ని చూస్తున్నారు. ఏ విధంగా రాష్ట్రానికి సంబంధించిన నిరుద్యోగులను ఈ ప్రభుత్వం ఆదుకొంటుందా అని, రాష్ట్ర ం లోని నిరుద్యోగ యువత చూస్తోంది. యువత నక్సలిజం వైపో, మరో వైపో అట్రాక్ట్ కాకుండా చూడడానికి, ప్రభుత్వం తగు నిర్ణయాలు తీసుకోవాల్సినదిగా మనవి చేస్తున్నాను. You have to come to the rescue of the unemployed youth.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను వారు చెప్పిందంతా విన్నాను. వారి సభ్యులు ఏవైతే విషయాలు చెప్పారో, రాజశేఖరరెడ్డి గారు కూడా అవే విషయాలు మళ్లీ చెప్పారు. వారు ప్రస్తావించిన అంశాలన్నింటిపై, నేను ఈ రోజు సభలో పెట్టిన స్టేట్‌మెంట్‌లో ఆన్సర్ ఇచ్చాను. ఓరల్‌గా కూడా చెప్పాను. మళ్లీ రాజశేఖరరెడ్డి గారు లేచి, మేము ఏమీ చేయలేదని, 1993వ సంవత్సరంలో వారి వల్ల తప్పేమీ జరగలేదని, సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేశారు. దీనిని రాజకీయం చేయాలన్న ఆలోచనతో ప్రొలాంగ్డ్ స్పీచ్ ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తే మాత్రం, ప్రభుత్వం సమాధానం ఏవిధంగానూ చెప్పడానికి కుదరదు. అన్ని ఇస్యూలపైనా స్పష్టంగా నేను సమధానం చెప్పాను. 141 పోస్టులు భర్తీ చేయాలని ట్రిబ్యునల్ ఏదైతే అందో, వాటిని ఫిలప్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా సర్వీస్ కమీషన్‌ని డైరెక్ట్ చేస్తామని చెప్పాను. రెండవ ఆస్‌పెక్ట్ ఏదైతే ఉందో, అందులో 1500ల పోస్టులు, పిటీషనర్స్ క్లెయిమ్ చేసిన పోస్టులు, దాన్ని ఎగ్జామిన్ చేస్తున్నాము. లా డిపార్ట్ మెంట్ , ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తోందని క్లియర్‌గా చెప్పాను. రాజశేఖర రెడ్డి గారు దీనికి సంబంధం లేని విషయాల గురించి మాట్లాడడం జరిగింది. లిట్రసీ, అగ్రికల్చర్ గ్రోత్, ఇండస్ట్రియల్ గ్రోత్, సర్వీసెస్, ఐ.టి., టూరిజం మరియు ఎయిడ్స్ గురించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వారితో నేను మనవి చేసేదేమంటే, ఈ రాష్ట్రం యొక్క ఆర్థికాభివృద్ధి ఎవరి హయంలో జరిగిందన్న విషయాన్ని తేల్చడానికి గాను, ఒక చర్చకి మీరు అనుమతిస్తే, అప్పుడు టోటల్‌గా చర్చిద్దాము. అప్పుడు తెలుస్తుంది. ఆర్థికాభివృద్ధి ఎవరి హయంలో జరిగిందన్న విషయాన్ని ఇక్కడే కాకుండా, ప్రజల్లోకి కూడా వెళ్లి అడుగుదాము. వారే చెపుతారు. ఒకసారి హైదరాబాద్‌లోని నక్లేస్ రోడ్డుకి వెళ్లి ప్రజలను అడగండి. ఎవరి సమయంలో అభివృద్ధి జరిగిందో చెపుతారు. Not only small incidents, you may go to any section of the society and ask as to whose rule is good and whose rule is bad. క్లియర్‌కట్‌గా మా ప్రభుత్వం, ఎంప్లాయిమెంట్ గురించి ఏ విధంగా పాలసీలు తయారుచేస్తోంది చెపుతారు. రాజకీయం చేయడానికి ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వం ఏమిచేస్తోంది, మిగతా దేశాలు ఏమి చేస్తున్నాయి, తదితర విషయాలన్ని నేను చెప్పడం జరిగింది. అయినా, పోస్టులని, వేకెన్సీలని ఆయన చెప్పారు. వెకెన్సీలు లేవని చెప్పడం లేదు. వేకెన్సీలు ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటాయి. ప్రతి సంవత్సం ఎవరో రెటైర్ అవుతూనే ఉంటారు. మరోసారి గవర్నమెంట్ పాలసీ చెపుతున్నాను. Where there is a need, where there is a need for productive activity we are going to recruit persons. క్లియర్‌గా చెప్పాను. టోటల్ ట్యాక్స్‌లో 72.06 శాతం ప్రత్యేకంగా సాలరీస్, పెన్షన్‌కి , అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండీచర్‌కి వెళుతోంది. మనకు మిగిలిన 28 శాతం, మిగతా వాటి నుండి వచ్చే అన్ని సోర్సులను చూసుకొని వెల్ఫేర్, డెవలప్‌మెంట్ యాక్టివిటీలు చేయాలని ఆలోచిస్తున్నాము. ఈ విధానము నేను చెప్పడం కాదు. 1993వ

సంవత్సరంలో మీరు చట్టం తయారు చేసినప్పుడు, మీ రోశయ్య గారే చెప్పడం జరిగింది. దాన్ని నేను చదివి వినిపించడం జరిగింది. ఇక్కడ మనం రాజకీయాలు చేయడం కాదు. ఉన్న పరిస్థితుల్లో ఎంప్లయిమెంట్ క్రియేట్ చేయడానికి, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయడానికి కొన్ని పథకాలు పెట్టాము. మీరు మంచి సూచనలు ఇవ్వండి. వాటిని కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఈనాడు లక్షలాది పోస్టులు ఉన్నాయని, వాటిని భర్తీ చేయమంటే, వెంటనే స్పందించి చేయడానికి సిద్ధంగా లేము. ఎక్కడైతే అవసరముందో అక్కడ రిక్రూట్‌మెంట్ చేస్తాము. అగ్రికల్చర్ గురించి చెప్పారు. మన చరిత్ర తీసుకొంటే 1956వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు అగ్రికల్చర్ ప్రొడక్షన్ చూస్తే, ఒక్క చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వములోనే హయ్యస్ట్ అగ్రికల్చరల్ ప్రొడక్షన్ వచ్చింది. 1998-99 సంవత్సరంలో 149 లక్షల టన్నులు, , అంతకు ముందు సంవత్సరం తీసుకొన్నప్పుడు 120 లక్షల టన్నులకు మించలేదు. 1988-89వ సంవత్సరంలో 149 లక్ష టన్నులు వచ్చింది. 1999-2000 సంవత్సరంలో 136.25 లక్షల టన్నుల అగ్రికల్చర్ ప్రొడక్షన్ వచ్చింది. అంటే, అగ్రికల్చర్‌గా మనం అభివృద్ధి సాధించినట్లా? కాదా? రాజశేఖరరెడ్డి గారేమో కాలేదంటున్నారు. These figures have been supplied to the House and they may be looked into. ఆ విధంగా జి.ఎస్.డి.పి. చూడండి. ఒక ట్రెండ్ ఉంది. 1998-99వ సంవత్సరం వరకు మనం నేషనల్ ఆవరేజీ కంటే తక్కువగా ఉండేవారము. 1999-2000, 2000-2001వ సంవత్సరాలో నేషనల్ ఆవరేజీ కంటే ఈనాడు ఎకనామిక్ గ్రోత్‌లో ఎక్కువగా ఉన్నామో లేదో తెలుస్తుంది. 1998-99లో 10.5 ఉంటే 1999-2000 లో 5.2 అంటే, 2000-01లో 6.3 ఉంది. ఆల్ ఇండియా వైజ్‌గా తీసుకొంటే 1998 -99లో 6.9, 1999-2000లో 6.4, 2000-01లో చూస్తే ఆంధ్రప్రదేశ్ 6.73 ఉంది. అంటే ఇది డెవలప్‌మెంటే కాదా అని అడుగుతున్నాను. రాష్ట్ర ఎకానమి గురించి, 1956వ సంవత్సరం నుండి మీ సమయంలో ఎకనమిక్ గ్రోత్ ఎట్లా ఉంది, మా సమయములో ఎట్ల ఉంది, చూసుకోవచ్చు. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు పర్‌క్యాపిటా గ్రోత్ ఎట్లా వచ్చింది, మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఎట్లా ఉంది అన్న విషయమై సభలో చర్చిస్తే తెలుస్తుంది. 1989 నుండి 1994 వరకు వారు అధికారములో ఉన్నారు. ఆ 5 సంవత్సరాలలో 3.6 పర్సెంటేజీ ఎకనామిక్ గ్రోత్ ఉంది. ఎన్.టి. రామారావుగారి ప్రభుత్వం చూసినా, చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం చూసినా వారి(కాంగ్రెస్) సమయంలో ఉన్న ఎకనామిక్ గ్రోత్ కంటే ఎక్కువగా ఉందో, లేదో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. This Government is committed for the growth of our economy అని మనవి చేస్తున్నాను.

ను.1.10

అదే విధంగా ఇండస్ట్రీస్ గురించి చెప్పారు. అది ఒక పెద్ద సబ్జెక్టు. మనం చూసినట్లయితే SIA Statistics Volume 7 No.3, July, 2001- దీనిలో ఒక స్టేట్‌మెంట్ పబ్లిష్ చేశారు. దాని ప్రకారం చూసినట్లయితే జనవరి నుంచి జూన్ 2001 వరకు మన ర్యాంకు ఫస్ట్ ర్యాంకు. మిగతావన్నీ మన తర్వాతే. గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలన్నీ మన తరవాతే. కావాలంటే వెరిఫై చేసుకోండి. We are giving statistics and I am giving source also. They can verify and they can say what is the best. అంతేగాకుండా జనరల్‌గా చెప్పాలంటే మన రాష్ట్రం , కాంగ్రెసు ప్రభుత్వ హయాములో అంటే 1956 నుంచీ వాళ్లే అధికారంలో వున్నారు. దాదాపు 30, 35 సంవత్సరాలు అధికారంలో వున్నారు. అయినప్పటికీ ఏ విధమయిన అభివృద్ధి జరుగలేదు. ఆ నాడు మన రాష్ట్రం 20వ స్థానం కన్నా తక్కువ లో వుండేది. ఈ నాడు గమనించినట్లయితే, మన రాష్ట్రం 5 వ స్థానంలో వుంది . మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటకల తరువాత మన ఆంధ్ర ప్రదేశ్ అయిదవ స్థానాన్ని సంపాదించుకుంది. అది చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వంలోనే నెరవేరిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇండస్ట్రీస్‌లో మన రాష్ట్రం మొదటి స్థానంలో వుంది. ఆ విధంగా మనం యాక్సెప్ట్ చేస్తున్నాము. గ్లోబల్ ఫినామినా ఈ నాడు ఇన్వెస్ట్‌మెంట్ ఎఫ్‌డిఏ తక్కువ ఉంది. అది ఇండియాకు తక్కువ వచ్చింది. గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే ఇండియాకు వచ్చిన ఎఫ్‌డిఏలో మన రాష్ట్రానికి ఎక్కువ రావడం జరుగుతోంది.

ఇక అంగన్ వాడీ టీచర్స్ గురించి , ఉద్యోగుల గురించి చెప్పారు. వారికి గవర్నమెంట్ శాలరీ యిస్తున్నది. అదే విధంగా విద్యా వాలంటీర్స్ గురించి చెప్పారు. వారికీ గవర్నమెంటు శాలరీ యిస్తున్నది . విద్యా వాలంటీర్స్‌ను రేపు ఎకడమిక్ ఇయర్ వస్తే మేము క్లోజ్ చేస్తామని అన్నారు. I am assuring the people through this House విద్యా వాలంటీర్స్‌ను ప్రతి సంవత్సరం కూడా కంటిన్యూ చేస్తున్నాము. గత మూడు సంవత్సరాల నుంచీ వారిని కంటిన్యూ చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా కంటిన్యూ చేయడమే కాకుండా ఎకడమిక్ ఇయర్ ఎప్పుడు మొదలవుతుందో అప్పటి నుంచే వారిని తీసుకోవాలనీ, ఆ విధానాన్ని అవలంభించాలనీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటుకు చెప్పడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను.

టూరిజం శాఖా మంత్రి గారి పదవి పోయిందని వారన్నారు. మరి మీకు పిసిసి అధ్యక్షుల పదవి పోలేదా? మీరు ఏమి చేశారు? పదవులు అన్నవి వస్తూ వుంటాయి పోతూ వుంటాయి. We are all politicians. Some times we will get positions. Some times we don't get. It is the policy of the Government. We should not blame anyone.

*శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి :- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు కొన్ని విషయాలు లేవనెత్తారు. అదే విధంగా పర్ఫెక్ట్‌గా ఫైనాన్స్ మినిష్టరు గారు వాటిని with all care answered. అయితే ఈ రోజు అపోజిషన్ లీడర్ కొన్ని విషయాలు చెపుతూ సభను తప్పు తోవ పట్టిస్తున్న పరిస్థితులున్నాయి. ఎందుకంటే ఇతర రాష్ట్రాలలో అగ్రికల్చర్ ప్రొడ్యూస్‌కు రేట్లు ఎక్కువ వున్నాయని, ఇక్కడ తక్కువ వున్నాయని అన్నారు. పెక్యూలియర్ సిట్యుయేషన్స్ వున్నట్లుగా చెప్పారు. గ్లోబలైజేషన్ విషయంలో ఇంటర్ స్టేట్ మూవ్‌మెంట్‌లో కూడా రెస్ట్రిక్షన్ వుంది. ఎక్కడకు పోయినా అగ్రికల్చర్ ప్రొడక్టివిటీ వుంది. ఆ విషయంలో ఎక్కడా తేడా లేదు. ఇక్కడ ఎంత వుందో అక్కడా అంతే వుంది. వారు ఇక్కడేదో ఒక ప్రత్యేకమయిన పరిస్థితి వుందన్న భావన తీసుకు వచ్చారు. దానిపైన వారు క్లారిఫై చేయాలి. There is no difference in rates.

ఇన్ఫర్మేషను టెక్నాలజీ గురించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు దీని వల్ల ఎంతో బాగుంటుందని చెప్పి, ఆ ఉద్దేశ్యంతో అది ఒక మ్యానిఫెస్టోగా పెట్టుకుని ముందుకు పోయాము. ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు ఈ కంప్యూటర్లు కూడు పెడతాయా అన్నారు. ఈ రోజు మహా వస్తే 10 వేలు, 20 వేలు ఉద్యోగాలు వచ్చాయి. కర్ణాటకలో ఇంకా ఎక్కువ వచ్చాయి అన్నారు. ఇన్ఫర్మేషను టెక్నాలజీని బాగా ప్రమోట్ చేయాలన్నారు. It is a positive indication. ఐటిలో ముందుకు పోవాలనడం ఆయన ఆలోచనలో మార్పు వచ్చినట్లుగా తెలుపుతున్నది. అలా రావడం చాలా సంతోషం . I will really appreciate him.

ఆయన మొదట ప్రైసెస్ గురించి చెప్పారు. రెండవది కంప్యూటర్ టెక్నాలజీ గురించి చెప్పి, ఉద్యోగావకాశాలు ఎక్కువ వస్తాయి, కర్ణాటకలో బాగా చేస్తున్నారు, ఇక్కడకూ తీసుకు రమ్మని చెప్పారు. ఉద్యోగాల విషయంలో యివ్వలేదు అంటున్నారు. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నపుడు ఎన్ని ఉద్యోగాలు యిచ్చారు? ఈ రోజు చదువుకున్న యువకులు ఉద్యోగావకాశాలు లేక చాలా బాధలు పడుతున్నారు. పేదలయిన తల్లితండ్రులు తమ బిడ్డలను చదివించి వారు ఉద్యోగస్తులై తమ పేదరికాన్ని నిర్మూలిస్తారని ఆశిస్తున్నారు. జీవనాన్ని సాగిస్తున్నారు. ఆ విధంగా చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, దాదాపు మూడు వేల కోట్ల రూపాయలు అందుకు ఖర్చు పెట్టాలని ప్రపంచ బ్యాంకు వారు ఒప్పుకున్నారు. ఈ విధంగా ప్రభుత్వం నిరుద్యోగ యువత కొరకు టెక్నాలజీని తీసుకు వచ్చి ఈ రోజు వారికి పని కల్పించాలనుకుంటున్నాము. ఈ రోజు 50 లక్షల మంది నిరుద్యోగులు వున్నారని , అలాగే రెండు లక్షల ఉద్యోగాలున్నాయని అన్నారు. అయితే ఈ రెండు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించినట్లయితే నిరుద్యోగ సమస్య తీరుతుందా? కాబట్టి మొత్తం ప్రభుత్వమే ఉద్యోగాలు యివ్వడం

* An Asterisk mark before the name indicates confirmation by Member

సాధ్యం కాదనీ మీరు చెప్పారు.  అందువల్ల యువత వాళ్ల కాళ్ల మీద వారు నిలబడి కష్టపడి బ్రతకాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ,వారికి సహాయం చేయాలన్న  కృత నిశ్చయంతో వుందని  తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :– అధ్యక్షా, మంత్రి గారు చాలా వివరాలు యిచ్చారు.  వారు యిచ్చిన స్టేట్మెంట్ చూస్తే  తెలుస్తుంది. మనం నిరుద్యోగం గురించి మాట్లాడుతున్నాము.  పాపం మంత్రి గారికి మొన్ననే ఉద్యోగం వచ్చింది. ఆయన ఎన్నో చెపుతారు. జి.ఓ.ఎమ్.ఎస్. నెం . 360  క్రింద లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగం వస్తుందని పరీక్షలు రాశారు.   అందులో మీరు ఎంత మందికి ఉద్యోగాలు యిచ్చారు?  మీరు  క్యాటగారికల్గా చెప్పాలి.  మీరు యిచ్చిన జి.ఓ. 360 ప్రకారం మంత్రి గారు  తమ ద్వారా స్టేట్మెంట్ యిచ్చారు.   అందులో In the State there are 31.00 lakh job seekers registered in the Employment Exchanges - అని చెప్పారు.  Is it not shame on their part Sir?  ఈ ప్రభుత్వం నిరుద్యోగుల గురించి చర్చిస్తున్నట్లు,నిన్న మొన్న ఏవేవో చర్చించారు.   ముఖ్యమయిన ఇష్యూ –  నిరుద్యోగులయిన సుమారు 7 గురు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.  ఈ రోజు ఈ ప్రభుత్వం క్యాటగారికల్గా  హామీ యివ్వాలి . నిరుద్యోగులకు హామీ యివ్వాలి.  అలా కాకుండా కేవలం కాలయాపన చేస్తూ మీ ప్రభుత్వం ప్రతి దానికీ విజన్ 2020 అంటుంది.  స్వర్ణాంధ్ర ప్రదేశ్, విజన్ 2020 అంటుంది.   ఎంప్లాయిమెంట్ ఆఫీసులలో రిజిస్ట్రేషను చేయించుకున్న  యువకులు విజన్ 2020  అయ్యేవరకూ రిటయిర్మెంట్ ఏజ్ వచ్చే వరకూ  అన్ ఎంప్లాయ్డ్గా వుండాలని మీరు కోరుతున్నారా? There should be a limit for anything.  తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.  This Government is committed to growing economy. నిరుద్యోగం పెరుగుతూ వుంటే, ఆ విషయంపై  చిత్త శుద్ధి లేకుండా  మీ ప్రభుత్వం  కేవలం కాలయాపన చేయాలని  మంత్రులు చాలా లెంగ్తీ స్పీచ్లు యిచ్చారా అని అడుగుతున్నాను.   అడిగిన  వాటికి స్పెసిఫిక్గా సమాధానం యివ్వాలి . మంత్రులమని, మైకు దొరికిందనీ,  ఒక బహిరంగ సభగా యూజ్ చేసుకుంటున్నారు.  They cannot mis-use like this. In the larger interests of the un-employed youth -  ఆలోచించండి.  ఎంత మంది ఉద్యోగాలు లేక వీధిన పడ్డారు? ఎన్ని కుటుంబాలు , ఎంతమంది చదువుకున్న  పిల్లల తలితండ్రులు ఆర్థికంగా చితికి పోయారు?   వారి ఆవేదనను అర్థం చేసుకోవాలని మేము ప్రభుత్వం ముందుకు ఈ ఇష్యూను తీసుకు వచ్చాము.   మీరు విజన్ 2020 అని ఒక డెడ్లైన్ పెట్టుకున్నారు. Don't be under the impression that their Government would continue upto 2020.  It may collapse at any time.
మ. 1.20

ఈ ప్రభుత్వం  కేవలం విజన్ 2020 ద్వారానే ఎంప్లాయిమెంటు కాని  ప్రతి సమస్యను పరిష్కరిస్తామంటే  కేవలం భ్రమే అవుతుంది.  తల్లిదండ్రులు  ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఉన్నా అష్టకష్టాలుపడి ఆ పిల్లవాడిని ఉద్యోగంలోకి తీసుకురావాలని అనుకుంటావుంటే ప్రభుత్వం ఆదుకోవడంలేదు.  అందులో మీరు టోటల్ ఫైల్యూర్ అని  క్యాటగ్యారికల్గా చెబుతున్నాను.  గత సెషన్లో ముఖ్యమంత్రిగారు నిరుద్యోగుల విషయంలో  ప్రభుత్వానికి తప్పకుండా  చిత్తశుద్ధి వుందని చెప్పారు.  మీయొక్క చిత్తశుద్ధి వైట్ పేపర్ ద్వారా  సభ ముందు పెట్టండి.  ప్రభుత్వంయొక్క ట్రాన్సఫరెన్సీ ఇప్పుడు బయటకు రావలసిన అవసరం ఉన్నది. నిరుద్యోగ యువతను కాపాడేటటువంటి బాధ్యత మీ ముందు వున్నది.  ఇక్కడ మంత్రిగారు గొప్పగా స్పీచ్ ఇచ్చినప్పుడు  ప్రక్కన ఉన్న మంత్రిగారు  బ్రహ్మాండంగా  చెప్పారు అన్నప్పుడు అక్కడ సంతోషపడుతున్నారు.  నువ్వు నేను సంతోషపడటం కాదు. ఇక్కడ ఉన్నటువంటి ప్రతి సభ్యుడిపైన గురుతరమైన బాధ్యత వున్నది.  యూత్ను కాపాడేటటువంటి బాధ్యత ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీ అందరి పైన వున్నది. అధికారంలో ఉన్నవారు ఏమి చేసినా చెల్లుతుంది అంటే  పొరపాటు.  నిరుద్యోగ యువకులు రిజిష్టర్ అయిన వారు సుమారు 31 లక్షల మంది ఉన్నారు. రిజిష్టరు కాని  నిరుద్యోగ యువకులు ఎంతమంది ఉన్నారో ఆలోచించుకోండి. మీ స్టాటిస్టిక్సు ప్రకారంగా  రిజష్టరు చేసిన నిరుద్యోగులు 31 లక్షల మంది ఉన్నారు.  ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి క్యాటగ్యారికల్గా అస్యూరెన్సు ఇవ్వాలని చెప్పి కాంగ్రేస్ పార్టీ తరుపున డిమాండు చేస్తున్నాను.  మంత్రిగారు ఇప్పటికైనా స్పెసిఫిక్ ఆన్సర్ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఇది తీవ్రమైన సమస్య దాదాపు కోటి మంది నిరుద్యోగులు ఉన్నారు. 20 వేల మంది ఎయిడ్స్ పేషెంట్సు మీద చర్చ జరుగుతుంటే మూడు గంటల పాటు హౌస్‌లో కూర్చొన్నారు. తీవ్రమైన సమస్యలు ఉన్నప్పుడు అసలు హౌస్‌లోకి రావడం లేదు. రైతులకు మద్దతు ధర విషయం పైన చర్చ జరుగుతున్నప్పుడు రూమ్‌లో కూర్చొన్నారు. కోటి మంది నిరుద్యోగుల విషయం మాట్లాడుతుంటే మన ఆర్థిక మంత్రిగారు విజన్ 2020 చెప్పి మళ్లీ నిరుద్యోగులను బయట మోసం చేస్తు న్నారు. మరల హౌస్‌లో కూడా మోసం చేయడం జరుగుతావుందని మీద్వారా మనవిచేస్తున్నాను. మంత్రిగారు 50 వేల అంగనివాడీ టీచర్సును ఇంకో 50 వేల మంది విద్యావాలంటరీస్‌ను పొడిగిస్తామని అన్నారు. వారికి పేస్కేల్సు ఫిక్సు చేస్తారా లేదా? పర్మినెంటు చేస్తారా లేదా? దీని మీద మంత్రిగారు సూటిగా చెప్పాలని అడుగుతున్నాను. ఇప్పుడు విద్యా వాలంటరీస్‌కు 400 రూపాయలు ఇస్తున్నారు, రెగ్యులర్ టీచర్సు చేసే పనే వాళ్లు చేస్తున్నారు. 400 రూపాయలతోటి ఎట్లా పనిచేయగల్గుతాడని మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం రూపొందించిన విజన్ 2020 డాక్యుమెంటులో రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇస్తామని అన్న మాట వాస్తవమా?కాదా? ఇంకొక ప్రక్క ప్రపంచ బ్యాంకు అప్పుకు ఆశపడి ప్రపంచ బ్యాంకుతో ప్రతి సంవత్సరానికి కనీసం 2.5 శాతం తగ్గిస్తామని సంతంకం పెట్టడం వాస్తవమా? కాదా? ఆర్థిక శాఖ మంత్రిగారు మాట్లాడుతూ ఆర్థిక మాంద్యంవలన ఏ ఉద్యోగాలు భర్తీ చేయలేకపోతున్నామని అనే మాట చెప్పారు. ఇంకోకసారి మాట్లాడుతూ దేశంలోనే మన ఆర్థిక పరిస్థితి బాగుందని చెప్పడం జరిగింది. ఇందుట్లో ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో వారు తెలియచెప్పాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రానికి అత్యవసరమైన సర్వీస్‌లు అవసరం వుంటే వాటిని తప్పకుండా భర్తీ చేస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రధానమైన వృత్తి వ్యవసాయం . 70 శాతం మంది వ్యవసాయంపైన ఆధారపడి ఉన్నారు. అలాంటి వ్యవసాయ శాఖలో 800 అగ్రికల్చర్ ఆఫీసర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయశాఖ మాత్యులు నిన్న వారు ఎక్కడో ఒక కార్యక్రమంలో పాల్గొంటూ వ్యవసాయ శాఖలో విస్థరణ కార్యక్రమాన్ని మేము ప్రయివేటుపరం చేస్తామని అనే మాట వారు చెప్పడం జరిగింది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎంసెట్‌పాస్‌అయి చక్కటి స్టాండర్డ్సు ఉండేటటువంటి విద్యార్దులు ఈరోజు బయటకు వస్తావుంటే వారి సేవలను మనం వినియోగించుకోలేక పోతున్నాము. అలాంటి విద్యార్లులు ఈ రోజు కాంపిటిటివ్ పరిక్షలు రాసి ఐఎఫ్‌ఎస్, ఐఎఎస్, ఐపిఎస్ సెలక్టు అయిన విద్యార్థులను రాష్ట్రానికి వినియోగంచుకోలేక పోతున్నాము. దాదాపుగా 350 నుంచి 400 వెటర్నరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ పాస్ అయిన విద్యార్దులు ఉన్నా కూడా రిటైర్ అయిన డాక్టర్సును కన్సాలిడేటెడ్ పే మీద నియమించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈనాడు నీటిపారుదల శాఖలో అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు పోస్టులు దాదాపు 2,295 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డి.ఇ.ఇ. పోస్టులు 736 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విచిత్రం ఏమంటే ఇ.ఇ.పోస్టులు మొత్తం 501పోస్టులు వుంటే అందులో 481 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 96శాతం పోస్టులు ఇరిగేషన్ శాఖలో ఖాళీగా ఉన్నాయి. ఈరోజు ప్రభుత్వ శాఖలో ఎన్ని ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయో దానికి సూటిగా సమాధానం చెప్పమని కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్‌పోస్టులు 9 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ మధ్యనే సోషల్‌వెల్ఫేర్ శాఖ చేపట్టిన పుష్పరాజ్‌గారు ఈ నెలాఖరులోగా భర్తీ చేస్తామని చెప్పారు, దాని మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పమని కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశం మీద చిన్న వివరణ ఇద్దామని అనుకున్నాను. వారు మాట్లాడుతూ నిన్న ఒక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు విస్తరణ ప్రయివేటు రంగానికి అప్పచెబుతామని భావనను వారు వ్యక్తం చేశారు. ఆ విధంగా వారు పొరపాటుగా అభిప్రాయపడ్డారు. నేను చెప్పింది వ్యవసాయ రంగంలో విస్తరణ మరింత పటిష్టవంతంగా మారుమూల ప్రాంతాలకు తీసుకొని వెళ్లే దానికోసం ప్రభుత్వ కృషితోబాటు ప్రయివేటు సెక్టార్, ఎన్‌జిఓస్ తోడ్పాటు తీసుకుంటామని చెప్పాను. మధ్యప్రదేశ్‌లో మొదలు అయినది. 8 జిల్లాలో అక్కడ ప్రభుత్వం,

ప్రయివేటు సెక్టార్ ఇద్దరు జాయింట్‌గా కలెక్టివ్‌గా, కోపరేషన్‌తో వాళ్లు చేస్తు న్నారు. అక్కడ ఉన్న కార్యక్రమం జరిగితే మేము పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. రెండవది కాంట్రాక్టు బేసెస్‌లో వ్యవసాయశాఖలో కావలసినటువంటి వాటిని తీసుకోడానికి ఆల్‌రెడీ ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని సందర్భాలలో ఆ విధంగా ప్రకటన చేసినప్పుడు తగినటువంటి రెస్పాన్సు రావడం లేదు. అయినప్పటికి కూడా మళ్లీ తిరిగి కాంట్రాక్టు బేసెస్‌లో తీసుకోడానికి కృషి కొనసాగుతావుంది.

మ.1.30

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను. ఇప్పుడు 2001 ఎంప్లాయిస్ సెన్సస్ తీసుకుంటున్నాము. టోటల్ పోస్ట్స్ ఎన్ని ఉన్నాయి, ఖాళీలు ఎన్ని ఉన్నాయనేది తెలుస్తుంది. చెప్పిన విషయాలే సభ్యులు మరలమరల చెప్పారు. వరల్డ్‌బ్యాంక్‌తో ఒక ఒప్పందం చేసుకున్నామని అన్నారు, అటువంటిది ఏమీ లేదు. 1993లో ఒక చట్టం తయారుచేశాము. ఫైనాన్షియల్ పొజిషన్‌పై ఆధారపడి వీలునుబట్టి రిక్రూట్‌మెంట్ చేస్తూనే ఉన్నాము. ఎక్కడా పూర్తి బ్యాన్ పెట్టలేదు. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ ఒకవైపు ఎకానమి బాగుందని, మరొకవైపు డబ్బు లేదని మేము అంటున్నట్లు చెప్పారు. Cash management is different and economy is different. Therefore, we are trying to bring in improvement. క్యాష్ మేనేజ్‌మెంట్ అనేది గవర్నమెంట్‌కు వచ్చే రెవెన్యూ. ఇందులో ఎక్స్‌పెండిచర్ ఎట్లా ఉందనేది చూస్తాము. ఫైనాన్షియల్ constraint ఉన్న మాట నిజమే. ఎకానమీ విపరీతంగా పెరుగుతోంది. దానిని దృష్టిలో ఉంచుకుని ఉన్న మొత్తాన్ని ప్రొడక్టివ్‌గా ఖర్చుచేస్తున్నాము. ఈ సబ్జక్ట్‌పై మాట్లాడటానికి చాలా సమయం ఇచ్చారు. ఇంకా చాలా ఇంపార్టెంట్ ఇస్యూస్ ఉన్నాయి. I request all the members to cooperate with the Chair to take up other important issues.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సర్, గ్రూప్-2 విషయమై మంత్రిగారు కొన్ని విషయాలు ప్రస్తావించారు. కోర్టునుండి ఎటువంటి డైరెక్షన్స్ లేవని వారు అన్నారు. ఇందులో ఒక అబ్జర్వేషన్ ఏమంటే "the Government decided not to fill up the vacancies either by promotion or by direct recruitment. It is illegal, bad and arbitrary that the government has decided to fill up the posts only through the method of promotion without keeping any vacancy" అని క్లియర్‌గా చెప్పటం జరిగింది. 1500 పోస్ట్‌లలో ఎ.సి.పి., సబ్‌రిజిస్ట్రార్, డెప్యూటి తహసిల్దార్‌వంటి ఎగ్జిక్యూటివ్ పోస్ట్‌లు ఉన్నాయి. ఇవన్నీ ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే పోస్టులే. ఇవి మీరు ఫిలప్‌చేయండి. ఈ 1500 పోస్టులు ఖచ్చితంగా ఫిలప్ చేయవలసిన బాధ్యత వీరిపై ఉన్నది. పరిశ్రమలను ఎవరైతే స్థాపిస్తున్నారో వారికి చెందిన కులంవారికే ఆయా పరిశ్రమల్లో ఉద్యోగాలు ఇస్తున్నారు. షెడ్యూల్డ్ కులాలు, మైనారిటీలు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు అన్యాయం జరుగుతోంది. ఇందులో రిజర్వేషన్ కల్పన అనేది కేంద్రప్రభుత్వం చేయాల్సిన పని, తమ పరిధిలో లేదని చెప్పటం జరిగింది. చాలా రిజల్యూషన్స్ మన శాసనసభలో పాస్‌చేసి కేంద్రానికి పంపటం జరిగింది. అదేవిధంగా ఈ రిజర్వేషన్ కల్పన విషయంలోనూ మరొక రిజల్యూషన్‌ను మీరు మూవ్ చేయండి. We will pass the resolution and forward the same to the Government of India.

శ్రీ వై. రామకృష్ణుడు: అన్ని విషయాలను చాలా విపులంగా చెప్పాను. 1.30 వరకు కాలక్షేపం చేయాలనేది వారి ఆలోచన, ఆవిధంగానే కాలక్షేపం చేశారు. నిన్న ఎయిడ్స్‌కు సంబంధించిన డిస్కషన్‌లో కూడా ఇదేవిధంగా చేశారు. ఈనాడు ఇండియన్ సిమెంట్స్‌పైన ఇంపార్టెంట్ 304 ఉన్నప్పటికీ అది రాకుండా ఇప్పటివరకు, 1.30 వరకు ఇట్లా చేయటం జరిగింది. ఈవిధంగా ప్రవర్తించటం మంచిది కాదు. చట్ట సభలను పూర్తిగా సద్వినియోగపరచుకోవాలి. అందుకు అందరు సభ్యులూ కోఆపరేట్ చేయాలి. అన్ని ప్రశ్నలకూ ఆన్సర్స్ చెప్పటం జరిగింది. ఇంకా దీనిని పొలిటికలైజ్ చేస్తామంటే it is left to them.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం ఎంత ఇర్రెస్పాన్సిబుల్‌గా బిహేవ్ చేస్తున్నదో మీరే చూశారు. రాష్ట్రంలో ఉన్న రెండున్నర లక్షల ఉద్యోగాలను ఫిలప్‌చేయటానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకురాకపోవటానికి నిరసిస్తున్నాము. గ్రూప్-2 పోస్ట్‌లు 1500 వెంటనే ఫిలప్‌చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ 1500 పోస్టులు కాక ఖాళీగా ఉన్న మరొక 3000

పోస్టులను, మొత్తం కలిపి 4,500 పోస్టులను భర్తీచేయటానికి ప్రభుత్వం ముందుకురాకపోవటానికి నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నిరుద్యోగులపై ఈ ప్రభుత్వం దయలేకుండా ఉన్నది.

ఎస్.సి., ఎస్.టి. ఖాళీలను వెంటనే భర్తీచేయమని సంవత్సరం, రెండు సంవత్సరాలనుండి ప్రభుత్వమును కోరుతున్నప్పటికీ ప్రభుత్వం చేస్తాము, చేస్తాము అంటున్నారేగాని ఇంతవరకు చేయలేదు. కొన్ని గ్రూప్-4 పోస్టులు మాత్రమే ఫిలప్ చేయటం జరిగింది. ఈ పద్ధతిని మేము నిరసిస్తున్నాము. వరల్డ్‌బ్యాంక్ చెప్పినమేరకు ప్రతి సంవత్సరం రెండున్నర శాతం పోస్టులు ఎబాలిష్ చేయకుండా ఉంటామని సభకు హామీ ఇవ్వమని మేము కోరినప్పటికీ ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు. ఈ పద్ధతిని మేము నిరసిస్తున్నాము. ఇవన్నీ కాకపోతే నిరుద్యోగ భృతి కల్పించే ఆలోచనైనా చేయాలి. ఉద్యోగం లేని ప్రతిఒక్కరికి కనీసం రూ.400 నుండి రూ.500 వరకు నిరుద్యోగ భృతి కల్పించాలని మేము కోరినప్పటికీ అందుకు ప్రభుత్వం ముందుకురాని ధోరణికి నిరసనగా, మొత్తం మీద ఈ ప్రభుత్వం కొంచెమైనా ఈ రాష్ట్రంలోని నిరుద్యోగులను పట్టించుకోని విధానాలకు నిరసనగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభనుండి వాకౌట్ చేస్తున్నది.

( ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య: డి.ఎస్.సి. ద్వారా ఎప్పటిలోగా ఉపాధ్యాయుల నియామకం పూర్తిచేస్తారు? ఇప్పటికే డిసెంబర్ కూడా అయిపోవస్తున్నది. ఎప్పటిలోగా చేస్తారనే విషయంలో స్పష్టత లేదు. మంత్రిగారు అడిగిన విషయం తప్ప మిగిలిన అన్ని విషయాలు చెబుతున్నారు. నిరుద్యోగులకు చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. గ్రూప్-2కు సంబంధించి చేస్తున్నాము, ప్రాసెస్‌లో ఉందని చెబుతున్నారు. కోర్టు 30 రోజులు గ డువు ఇచ్చింది, దానిని పట్టించుకోవటంలేదు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోంది. ఎన్నికలముందు ఈ రకమైన నోటిఫికేషన్ ఇచ్చింది. నిరుద్యోగ భృతి ఇవ్వటానికి సిద్ధంగా లేదు. పేదలను, దళితులను పట్టించుకోని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉన్నది. క్రొత్తగా సచివాలయాలు పెడతామని అంటున్నారు. దాంట్లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి. 25 మంది గ్రామసేవకులను అందులో ఇస్తామన్న ప్రభుత్వం దాని గురించి ఆలోచన లేకుండా దయనీయ పరిస్థితుల్లో ఉన్నది. స్వర్ణాంధ్రప్రదేశ్ అంటున్నారుగాని దళితులకు, పేదలకు కనీస అవకాశాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి సిద్ధంగా లేదు. పెద్దపెద్దవారి కోసం బిజినెస్ స్కూల్స్ వంటివి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను వారికి కట్టబెడుతున్నారు. ఫేజ్-2కు సంబంధించి ఎన్ని మూసివేయబోతున్నారో స్పష్టమైన వివరణ లేదు. లెక్చరర్స్‌ను అపాయింట్ చేశామంటున్నారు. వారికి 8 మాసాలుగా వేతనాలు లేవు. మీరు ఇస్తామన్నది కూడా వారికి ఇవ్వటంలేదు. ఈ విధనాలకు నిరసనగా సి.పి.ఐ. (ఎం) పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నేను ఒక్కటే ఒక్క ప్రశ్న అడిగాను. గ్రూప్-2కు సంబంధించి పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. ఖాళీగా ఉన్న పోస్టులు ఫిలప్ చేస్తామన్నారు. ఇచ్చిన పోస్టులలో 141 ఒక కేటగిరీకి చెందినవి. మొత్తం 1300 పోస్టులు ఫిలప్‌చేయాలి. వీటిని వెంటనే ఫిలప్ చేస్తారా, లేదా? ఈ రోజు ఈ సబ్జక్ట్ ఇక్కడ డిస్కషన్‌కు రావటానికి కారణం బయట జరుగుతున్న agitation. బయట నిరుద్యోగులు agitations, indefinite hunger strikeటచేస్తున్నారు. దానిగురించి స్పష్టంగా చెప్పాలి. ఎగ్జిక్యూటివ్ కేడర్‌లలో 40% నుండి 50% వరకు డైరెక్ట్ రిక్రూటీస్‌ను తీసుకోవాలని ఉన్నది. దానిని అమలుచేస్తారా, లేదా? పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారు ఏ పోస్టులకైతే అడ్వర్టైజ్ చేశారో ఆ పోస్టులు ఫిలప్ చేస్తామని హామీ ఇవ్వండి.
మ.1.40

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఇంద్రసేనా రెడ్డి గారు మళ్లీ మెదటికొచ్చారు. నేను మొత్తం అన్ని విషయాలూ చాల డీటెయిల్డ్ గా చెప్పాను. ఒక సెక్షన్ యాక్సెప్ట్ చేశాము. Already ఫిలప్ చేయమని డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. మిగతా పోస్టుల గురించి ఆలోచిస్తాము. ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. As far as the second portion of the judgment is concerned, it is under the examination of the Government. ఎగ్జామిన్ చేసిన తరువాత ఏమి చేయాలన్నది Government will think over.

CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 p.m. today.

**(The House then adjourned at 1.41 p.m. to meet again at 4.30 p.m. )**

***

(The House re-assembled at 4.30 P.M)
(Sri M. V. Krishna Rao was in the Chair.)

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2001, భారత స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం . 44)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

> "That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2001 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion.

SRI BOMMA VENKATESHWAR: అధ్యక్షా, ముందుగా మంత్రివర్యులకు, ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే , గతంలో ఒర్జినల్ ఎనాక్ట్మెంట్స్‌కు సంబంధించిన కాపీలు హౌస్‌లో పెట్టేవారు, చదువుకోవడానికి అవకాశం వుండేది. Now, ignorance of fact is execusable. But, ignorance of law is not excusable. ఇప్పుడు మాకు ఒర్జినల్ ఆక్ట్స్ కాపీలు ఇవ్వకుండా, కేవలం అమెండ్‌మెంట్ కాపీలే ఇక్కడ పెట్టారు. వీటితోబాటు ఒర్జినల్ బిల్ కాపీలు పెడితే వాటిని చదువుకుని మేము స్పందించడానికి అవకాశం వుంటుంది. కావున ఈవిషయంలో మీరు రూలింగ్ ఇవ్వండి.

CHAIRMAN: O.K. I will examine it.

SRI BOMMA VENKATESHWAR (Indurty) : Please go through sub-clause (a) of Clause 2. The provision is like this: 'the proper duty or the amount required to make up the same should not be collected from him. The proposed amendment is 'the amount required to make up the deficit stamp duty should not be collected from him along with a penalty of three times of the deficit stamp duty'. One thing which I would like to ask the Hon'ble Minister is when the duty, itself, is not collectable then how

the question arises to collect the penalty on it? If the duty is not collectable then the proposed amendment is not correct. I think that it should be like this: Instead of the words "same should not be collected" the words "should be collected" be there. I think the Hon'ble Minister should give a thought to it. In other words I can say that when the principal is not collectable the question of collection of interest does not arise at all. In the proposed sub-clause (2) (b) (i) it is like this: ' for the words "the amount of duty" the words "the amount of duty and the penalty" shall be substituted.' A¯é²Ææÿ$. Similarly, in sub-clause (2) (b) (ii) it is like this:"for the word "duty" occurring at the end, the word "amount' shall be substituted. In sub-clause (c) of Clause 2 the words 'duty and penalty' should be there. But, he has written only 'amount'. The first correction is the amount of duty to be amended with the amount of duty and penalty. Another thing is the duty to be substituted with amount. This is self-contradictory.In sub-section 2 (b) (ii) the amount of duty and penalty should be there. This is another suggestion. Clause 3 is like this: "(2) The Chief Controlling Revenue Authority, or any officer generally or specially authorised by it in this behalf, may stay any such prosecution or compound any such offence by levying a compounding fee which shall include the deficit stamp duty, if any and a penalty of three times of the deficit stamp duty". ఒక ఆథరైజ్డ్ ఆఫీసర్ డెఫిసిట్ స్టాంప్ డ్యూటీకి సంబంధించి మూడింతలు ఫైన్ వేయవచ్చని ఇక్కడ మాండేటరీ చేశారు. అలా కాకుండా Fraudulent and wilful mis-representation చేసే వాళ్ల విషయంలో మూడింతలు ఆ అధికారి ఫైన్ వేసే విధంగా వుంటే బాగుంటుంది. ఎందుకంటే Where agricultural lands are there in some parts of the State particularly, in Telangana constant decrees are made like Ekbal decrees. We call them rectification of revenue records. If the stamp duty is three times more than the land value then the people go in for short-cut methods to overcome the financial burden. If it is made three times mandatory I think it will be burdensome for innocent people for doing agricultural land transfers. I request the Hon'ble Minister to make it discretionary like one to three times. What I mean to say is that the concerned Officer should exercise his discretion to levy one to three times. If it is made three times mandatory then the Officer has no discretion. Where small and marginal farmers are involved in one acre to three acres if the land value is one thousand to two thousand rupees per acre the penalty will become Rs.8,000 or Rs.10,000 and it is highly burdensome. My submission is you consider to make it discretionary. If the penalty is made one time to three times and kept at the discretion of the Officer it will be good. Then there is the issue of recovery of deficit stamp duty for indulging in fraudulent and wilful mis-representation. I am bringing to the notice of the Government that innocent people are involved. In urban areas where big land dealings are there the purchaser will include himself as a partner and he will continue as partner and the original partner will retire. The proposed purchaser will continue as partner. They evade the stamp duty and registration charges. In such cases where multi-crore transactions take place heavy stamp duty is evaded. Such compulsion may be there. But, where agricultural lands are there people go for decrees of rectification of revenue kasra pahanis the innocent people have to be protected and if the Officers have no discretion to distinguish between innocent purchasers and fraudulent purchasers it is difficult. Hence my request to the Hon'ble Minister is to consider these changes. I also request that the first two clauses may be explained. Proper duty or the amount required should not be collected with penalty అన్న దాని గురించి కొంచెం ఎక్స్‌ప్లెయిన్ చేయాలని కోరుతున్నాను.

SRI K. HARI BABU (Visakhapatnam): అధ్యక్షా, ఈరోజు భారత స్టాంపు చట్టానికి సవరణ ప్రతిపాదించారు. ప్రభుత్వానికి స్టాంప్పు, రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇంకా కొంచెం పెంచుకోవాలనే ఆలోచనతో, కొంత ఆదాయం సమకూర్చుకోవాలనే ఆలోచనతో అపరాధ రుసుముకు సంబంధించి ఈ సవరణ తీసుకొచ్చారని నేను భావిస్తున్నాను. ప్రభుత్వానికి ఆదాయం రావాలనే దానికి నేను వ్యతిరేకిని కాను. ప్రభుత్వానికి ఆదాయం రావలసిన మాట వాస్తవమే. ఆదాయం రావలసిన అవసరం కూడా వుంది. Sir, the amount required under sub-clause (1) should not be quoted. I think that the words to be substituted should be like this: "amount should be collected from him along with penalty of three times." Should not be collected అన్నారు, ఇందులో no అనే పదం అదనంగా పడిందేమోనని నేను అనుకుంటున్నాను. Should not be collected అంటే మరి ఏమి అర్థం వస్తుందో నాకు అర్థం కావడం లేదు. పూర్తి చట్టాన్ని, ఒర్జినల్ కాపీని చూస్తే తప్ప ఆ వర్డ్స్ రైటా, తప్పా అన్నది అర్థం అయ్యే పరిస్థితి ఇక్కడ లేదు.

సా. 4.40

అధ్యక్షా, దాని గురించి మంత్రిగారు వారి యొక్క సమాధానంలో వివరిస్తారని ఆశిస్తున్నాను. దీనికి సంబంధించి 2, 3 అంశాలు గమనించవలసి ఉన్నాయి. ఈ బిల్ 1899కి సంబంధించిన దానిని మనం 2001లో కూడా దానినే ఉపయోగిస్తున్నాము. ఇంకా నాలుగైదు రోజులలో 2002 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాము. 1899లో ఏర్పాటు చేసిన స్టాంపుల చట్టాన్ని మనం ఈ రోజు చర్చించి సవరణలు చేసుకుంటున్నామంటే నాకు చాలా బాధాకరంగా ఉంది. పురాతన కాలంగా వస్తున్న చట్టాలను అనాదిగా పాటిస్తున్న ఆచారాలను బ్రిటిష్ సామ్రాజ్య వాద పద్ధతులను ఈనాటికీ పాటిస్తూ వాటికి సవరణలు చేసుకుంటూ ఉంచుకోవడం చాలా దురదృష్టకరం . దీనిలో మూడు రెట్లు అదనంగా విదిస్తున్నామంటున్నారు. దాని గురించి నాకు అర్థం అయినంత వరకు రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో అయినా భూమి యొక్క విలువ ఏ సర్వే నెంబర్‌లో ఏ గజానికి ఎంత వసూలు చేయాలో మీరు చాలా అధికారికంగా ప్రకటిస్తున్నారు. బిల్డింగ్ కట్టినా, అపార్ట్‌మెంట్ కొనుక్కున్నా చదరపు అడుగుకు ఎంత స్టాంప్ డ్యూటి పెట్టాలో, ఏ ప్రాంతంలో ఎంతనేది స్పష్టంగా ప్రకటించిన తరువాత కూడా రిజిస్ట్రేషన్ ఆఫీసులో తప్పు జరుగుతుందని మీరెందుకు భావిస్తున్నారు? ఆ విధంగా తప్పు జరగడానికి అవకాశాలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ చేసే అధికారులు మీరు చెప్పిన ధరకు కాకుండా తక్కువ రేటుతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారా? లేకపోతే ప్రతి ప్రదేశంలో దాని రేటు స్పష్టంగా ఉన్నప్పుడు ఈ విధంగా తక్కువగా పెట్టే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం ఎందుకు భావిస్తుందో వివరంగా చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ రిజిస్ట్రేషన్ శాఖలో రిజిస్ట్రేషన్ పద్ధతులలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నాము. కార్డు విధానాన్ని ప్రవేశపెట్టాము. కంప్యూటరైజ్డ్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ విధానాన్ని చేశాము. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని రిజిస్ట్రేషన్ శాఖలో అమలు చేసి విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నాము. ఈ రోజున్న రిజిస్ట్రేషన్ విధానమే లోప భూయిష్టంగా ఉందని మీ దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడున్న విధానాల వల్ల మనకు ఈ రోజు ఇబ్బందులు వస్తున్నాయి. భూకబ్జాలు, ప్రభుత్వ భూములను ఎవరో వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరుగుతుంది. లోప భూయిష్టమైన విదానాల వల్ల ఈ విధంగా జరుగుతుంది. కోట్ల రూపాయల విలువ కలిగిన ఆస్థిని కొనుక్కున్నప్పుడు ఆ డాక్యుమెంటులో కొనుక్కునే వారి ప్రమేయం ఉండదు. రిజిస్ట్రేషన్ జరిగేటప్పుడు అమ్మే వారే సంతకం పెడతారు. కొనుక్కున్న వారెవరో తెలియదు, కాని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ జరుగుతుంది. మరల కొనుక్కున్నతను అమ్మేటప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంటులో అతను సంతకం పెడతాడు. కాని అతని సంతకం ఈ ఒరిజినల్ డాక్యుమెంటులో ఎక్కడా కనిపించదు. ఈ సిస్టమ్‌ను మనం సమగ్రంగా మార్చుకోవాలి. లిటిగేషన్‌కు తావు లేకుండా, వివాదాలకు తావు లేకుండా, భూ కబ్జాలకు, భూ వివాదాలకు తావు లేకుండా సరి కొత్త విధానాన్ని తీసుకురావాలి. లేనట్లయితే 1899 చట్టాన్నే 2010 వరకు కూడా తీసుకుపోతే పరిస్థితి ఇలాగే ఉంటుందని మనవి చేస్తున్నాను. దీని గురించి ఆలోచన చేయాలి. రిజిస్ట్రేషన్ డాక్యుమెంటులో అమ్ముతున్న వారి సంతకం పెడుతున్నప్పుడు, కొనుక్కున్న వారి సంతకం ఎస్టాబ్లిష్ చేస్తే, కొనుక్కున్న వ్యక్తి అమ్మేటప్పుడు , అమ్ముతున్నవాడి ఐడెంటిటీ వెరిఫై చేసుకునే పరిస్థితి కల్పించకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి. నగరాలు విస్తరిస్తున్నప్పుడు వారెవరో తెలియనప్పుడు, ఈ భూమి ఎవరికి చెందిందో తెలుసుకునే పరిస్థితి రిజిస్ట్రేషన్ విదానంలో లేదు . స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు తేవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ చట్టాన్ని పూర్తిగా సమూలంగా మార్చి కొత్త చట్టాన్ని చేస్తే ఈ లొసుగులకు ఆస్కారం ఉండదు. క్రయ విక్రయాల లావాదేవీలలో ఏ విధమైన అవకతవకలు జరగవు. దీనికి సంబంధించి సమగ్ర చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలి. దీనికి సవరణలు చేస్తూ పోతే దీనికి అర్థం లేకుండా పోతుంది. దీనిని అర్థం చేసుకొని ప్రభుత్వం దీనిని సమగ్రమైన వివరాలతో మార్పులతో రాబోయే రోజులలో మన ముందుకు తీసుకొస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును పరిశీలన చేస్తే దీని ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్‌లో క్లియర్‌గా ఉంది. Section 70 is already there and it is provided to collect insufficient stamp duty from any person. దీనికి సంబంధించి మంత్రిగారిని క్లారిఫై చేయమని కోరుతున్నాను. నిర్దేశించబడిన డ్యూటీ స్టాంప్ ఎందుకు పే

చేయకుండా రిజిస్ట్రేషన్ జరుగుతుంది? దీని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? ఆ రిజిస్ట్రేషన్ చేసే వారెవరో కారు కదా. దానికి ప్రత్యేకమైన కారణాలేమిటి? ఆ కారణాలకు సంబంధించినంత వరకు Only for monetary benefit there is collusion. We are collecting it. దీనిని అరికట్టకపోవడం వల్ల ఇన్‌సఫిషియంట్ స్టాంప్ డ్యూటి పే చేసి రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. మరొక సెక్షన్‌ను బేస్ చేసుకొని మనం నోటీసులు పంపించి డబ్బు వసూలు చేసుకుంటున్నాము. ఆ విధంగా మనం కలెక్ట్ చేసుకుంటున్నాము. ఆ రకంగా జరగ కుండా ఉండడానికి మీరేమైనా చర్యలు తీసుకుంటున్నారా? అటువంటివి ఏమైనా మీ దృష్టికి వచ్చాయా? Mere bringing amendment to the act is not sufficient and useful to the for the public. ఇంకొక విషయం దీనిలో నాకు అర్థం కానిది But, neither of these Sections specifically provides for levy of any penlty even when the non-payment of proper duty was by reason of fraud, collusion or any wilful mis-statement or suppression or contravention of any of the provisions of the Act or the Rules made thereunder. వీటన్నిటికి సంబంధించినంత వరకు స్టాంప్ డ్యూటీ యాక్ట్ కాని రిజిస్టర్ ఆఫీసు కాని What powers they are having? They are not having any locus-standi to prove it. ఇదేదో ఫ్రాడ్ జరిగిందనో, కొల్యూజన్ జరిగిందనో అంటూ మనం ఇంకొక అవకాశం ఇస్తున్నట్టు. ఇన్‌సఫిషియంట్ డాక్యుమెంటుతో రిజిస్ట్రేషన్ చేసుకొని ఎంత కాజేస్తున్నారో , మంత్రిగారు మారు వేషంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళితే తెలుస్తుంది. అది పెట్టడం వల్ల ఇంకా సొమ్ము చేసుకోవడానికి ఉపయోగ పడుతుంది. అంటే బాణం వాడి చేతికి ఇచ్చినట్టు అవుతుంది. In case of fraud or collusion if it is proved before the Court of Law subsequently it will be cancelled. దాని కోసం మనకు ఆ ఇబ్బంది ఎందుకు? దీనిని లీగల్‌గా ఆలోచిస్తే మంచిగా ఉంటుంది. ఇన్‌సఫిషియంట్‌గా పెట్టి క్రింద చేయి పెట్టి, పైన చేయి పెట్టేది మేము చూస్తున్నాము. అందరికీ తెలుసు. ప్రజలకూ తెలుసు. మంత్రిగారు ఒప్పుకున్నారు. వారికి నా ధన్యవాదాలు. వారికి మరల అదనంగా వస్తుంది. దానిని గమనించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇంకొక చిన్న విషయం . స్టాంప్ డ్యూటీకి సంబంధించింది కాదు. యాభై పైస ల స్టాంపులు, రూపాయి స్టాంపులు దొరకడం లేదు. My advocate friends are very much suffering. అందువల్ల వారు రు.2 లేక రు.3లు పెట్టవలసి వస్తుంది. తక్కువ వాల్యూయేషన్ ఉన్న వాటిని తయారు చేయడంలేదనే భావన ఉంది. ఇన్‌సఫిషియంట్ ఉంటే మనం కలెక్ట్ చేయడంలో తప్పు లేదు. కాని ప్రజల డబ్బును మనం అలా గుంజవద్దు కదా. ఈ విషయాన్ని ఒకసారి ఆలోచించి ఈ చిన్న వాల్యూ ఉన్న స్టాంప్స్ ఎందుకు తయారు చేయడం లేదు? అది మీకు సంబందించినదైతే ఇఫ్ యు ఆర్ కన్‌సర్న్ అది చూడమని తమరి ద్వారా కోరుతున్నాను.

సా. 4.50

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, ఈ ఇండియన్ స్టాంప్ యాక్ట్,1899కు రెవెన్యూ మంత్రిగారు తెచ్చిన సవరణను పూర్తిగా బలపరుస్తున్నాను. మనకు తెలుసు, అగ్రికల్చర్ ల్యాండ్స్ విషయంలో కానీ ఇళ్ల స్థలాల విషయంలో కానీ అన్నిటికీ ఒక కమిటీ ఎక్కడ ఎంత వసూలు చెయ్యాలి అనేది డిసైడ్ చేస్తుంది. మనం కూడ ఆ రకంగా ఫిక్స్ చేసిన అమౌంట్‌ను చెల్లిస్తున్నాము. అటువంటి సందర్భాలలో ఈ రకమైన సవరణ ఉంటే కానీ యాక్షన్ తీసుకోరు. 41 (ఎ), ఇండియన్ స్టాంప్ యాక్ట్ provides for recovery of deficit stamp duty." the proper duty or the amount required to mke up the same should not be collected from him" ాదులుగా "" the amount required to make up the deficit stamp duty should not be collected from him along with penalty of three times of the deficit stamp duty" అని ఉంటుంది. ఎక్కడయినా డెఫిసిట్ ఉంటే కలెక్ట్ చేసుకోవచ్చు. In the Statement of Objects and Reasons it is stated like this: " Section 70 provide for compounding of such offences relating to stamp duty, But, neither of these sections specifically provides for levey of any penalty even when the non- payment of proper duty was by reason of fraud, collusion or any wilful mis-statement or suppression or contravention of any of the provisions of the Rct or the Rules made thereunder." పెనాల్టీ లేదు. పెనాల్టీ పెడుతున్నాము అంటే ఎక్కడయినా రిజిస్ట్రేషన్ చేయించేటప్పుడు తప్పుగా సమాచారం ఇస్తే పెనాల్టీ ఉంటుంది. అంటే ఒక ఇల్లు ఉన్నా లేదని చెప్పి, రిజిస్ట్రేషన్ చేయిస్తే, విల్‌ఫుల్‌గా తప్పుగా రిజిస్ట్రేషన్ చేయిస్తే, అటువంటి చోట దాని మీద ఈ పెనాల్టీ ఉంది కానీ, అగ్రికల్చర్

ల్యాండ్‌లో పెనాల్టీ వేసే అవకాశం లేదు. ఇళ్ల స్థలాలకు వేసే అవకాశం లేదు. ఎక్కడయినా మిస్ రిప్రజంటేషన్ చేస్తే అంటే రెండు అంతస్థుల ఇల్లును, ఒక అంతస్థుది గాను, నాలుగు అంతస్థులయితే మూడు అంతస్థులది కానీ ఆ రకంగా చూపిస్తే, ఖజానాకు దెబ్బ వస్తుందని పెట్టారు. గతంలో ఏదయినా రిజిస్ట్రేషన్ ఉంటే, స్పాట్‌ను ఇన్స్‌పెక్ట్ చేసే వారు. ఇప్పుడు అది లేదు. నిర్మాణాలు విపరీతంగా పెరుగుతున్నాయి. మనం ఇచ్చిన డాక్యుమెంట్‌నే యధాతధంగా రిజిస్టర్ చేస్తారు. ఈ ఎనాక్ట్‌మెంట్ మిస్‌రిప్రజెంట్ చేస్తే అప్లయ్ అవుతుంది కానీ వేరే కాదు.  హరిబాబు గారు చెప్పింది ఆలోచించవలసిన విషయం. సాధారణంగా రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు, ట్రాన్స్‌ఫర్ చేసే వారి సంతకం ఉండాలి కానీ ఎవరికి రిజిస్టర్ అవుతుందో వారి సంతకం ఉండదు. దానివల్ల తరువాతి ట్రాన్స్‌ఫర్‌లో ఎవరు అసలు వ్యక్తో తెలియదు. బినామీ వ్యక్తులు కూడా ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఫ్రాడ్ జరిగే అవకాశం ఉంటుంది. దాని గురించి ఆలోచించాలి. నేను సింహాచలం దేవస్థానం భూములపై హౌస్ కమిటీకి ఛైర్మన్‌గా ఉండగా చూశాను. సింహాచలం ల్యాండ్స్ విషయంలో అథరైజ్డ్ పర్సన్స్ ట్రాన్స్‌ఫర్ చెయ్యలేదు. ఒకరి ప్రాపర్టీని మరొకరు ట్రాన్స్‌ఫర్ చేసే అవకాశం ఉంటుంది. గతంలో కూడా అడ్వైజ్ చేశాము. ఆ పర్టిక్యులర్ ఇండివిడ్యువల్ మాత్రమే రిజిస్టర్ చెయ్యాలని అంటే సెంట్రల్ గవర్నమెంట్‌ది కనుక అక్కడకు అమెండ్‌మెంట్ పంపుతాము అన్నారు. అమెండ్‌మెంట్ వచ్చిందో ఏమో తెలియదు. ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు, ఎవరు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారో, వారి సంతకం కూడా ఉండాలి. ఐడింటిటీ ఉండాలి. దాని వల్ల ఎవరు ట్రాన్స్‌ఫర్ చేశారు, ఎవరికి చేశారు అనేది ఉంటుంది కనుక దాని గురించి ఆలోచించాలి. ఈ ఎన్‌యాక్ట్‌మెంట్‌ను నేను బలపరుస్తున్నాను. ఈ విధానంలో మిస్‌రిప్రజెంట్ చేస్తే రెవెన్యూ దెబ్బతింటుంది కనుక ఇది సమ్మతంగా ఉంది. అతి తెలివి ఎక్కువయింది కనుక సెక్షన్స్ కూడా ఇగ్నోర్ చెయ్యకుండా, సక్రమంగా రిజిస్ట్రేషన్స్ జరగడానికి వీలుంటుంది. తప్పుగా ఇస్తే, పెనాల్టీ వెయ్యడం మంచిదే. ఇన్స్‌పెక్షన్స్ అన్ని చోట్ల సాధ్యం కావడం లేదు. దీనికి పూర్తి సపోర్ట్ తెలియచేస్తున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, ఇది చాలా సింపుల్ ఇష్యూ. It became a source of dishonesty and we come out with inspections.  Then land values are fixed.  Land is not problem.  It is the structures that are becoming problem.  False declarations are there.  విల్‌ఫుల్‌గా ఫ్రాడ్ ఇంటెన్షన్‌తో చేస్తే ఖచ్చితంగా పెనాల్టీ ఉండాలని ఉంది. కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. Under the existing Act we can collect the deficit of the duty payable and ther is no deterrent. We put like this:" The amount required to make up the deficit stamp duty should not be collected from him along with a penalty of three times of the deficit stamp duty".  My question is why it should not be collected.  It is perfectly legal and there is no problem about it.  I thank the House for supporting this piece of legislation and together we will try to make this work properly.  It is a fact that there is shortage in stamps and I understand there is a problem in the Security Printing Press at  Nasik.  All States are suffering from this problem.  We are trying to overcome this.  We are taking temporary steps.  The permanent solution will be that the Government of India have to make available all the stamps and we will take it up.  The buyer's signature is not on the document.  If the buyer's signature comes up on the document then it is better.  Anyway, I thank the Hon'ble Members.

శ్రీ పి. కిష్టారెడ్డి ః అధ్యక్షా, ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తే మంచిదే. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌లో జరిగే అవినీతి గురించి చర్చ వచ్చింది. How to control corruption in the Registration Office అనే దానిపై చట్టం చెయ్యబోతున్నారా? రిజిస్ట్రేషన్ ఆఫీసులకు ఎవరయినా వెడితే, అక్కడి వారే చెబుతారు, '' రిజిస్ట్రేషన్ ఫీజు ఎందుకు ఎక్కువ, తక్కువకు చేసే వీలు ఉంటుంది'' అని '' ఈ విధంగా చేసుకోండి'' అని చెప్పి, ప్రభుత్వానికి లాస్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రకంగా అవినీతి జరుగుతోంది. I request the Chairman to direct the Government to clarify how best the Government can control the corruption.  Whether any Bill is going to be brought in this House towards this end.

సా. 5.00

అధ్యక్షా, మంత్రిగారు స్క్రుపులస్‌గా ఎవాయిడ్ చేశారు. When the amount required to make up should not be collected from him and when the duty is not collectable where is the question of levying penalty and it has to be clarified. The Officer will go scot-free and the innocent people will be levied with penalties. మరొక విషయం ఏమంటే, స్టాంప్ డ్యూటీ ఎవేజన్ చేసే వారి మీద త్రీ టైమ్స్ పెనాల్టీ అనే మాట అన్నారు. సంబంధిత అధికారి మీద బాధ్యత పెట్టవలసిన అవసరం వుంది. ఇన్నోసెంట్ పర్చేజర్ మీద యిప్పుడు భారం పడుతూ వుంది. సెక్షన్ రెండులోని సబ్ సెక్షన్ (ఎ)లో The amount of duty and penalty అనేది క్లారిటీ వుంది. సబ్ సెక్షన్ రెండులో the duty has to be substituted with amount. ఇందులో ఎమవుంట్ అన్నారు. ఎమవుంట్ మీన్స్ టోటల్ ఎమవుంట్. The amout of the total of the stamp duty and penalty and it has to be more clear. The amount of duty and penalty పైన ఎట్లా అయితే యిచ్చారో, The duty and penalty along with the amount. అంటే బాగుంటుందని చెప్పాను. మంత్రిగారు దయచేసి వినాలి. ఇక్కడ క్లియర్‌గా లేదు. With regard to collection of three times deficit stamp the mandatory provision has to be made discretionary. Otherwise, the Officers will become more powerful and abuse the law and they make the innocent people suffer. In some cases four thousand rupees amount has to be collected which is more than the land value. If three times provision is there then there is no discretion for the officer. Already, we are collecting so many taxes in so many shapes. Here the Officer can escape and therefore, he should be fixed with responsibility. The amount means the total amount. In the next para you are clear. In the following paras it is not clear. The tax should be made discretionary.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, రెండు ప్రశ్నలు వచ్చాయి. ఒకటి కంట్రోలింగ్ ఆఫ్ డిజ్ ఆనెస్టీ, దానికి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నదీ మొన్ననే హౌస్‌కు ఆన్సర్ చేయడం జరిగింది. ఆన్సర్‌లో చాలా విషయాలతోబాటు మేన్‌డేటరీ అనేది పెట్టాము. అందువల్ల సిస్టమ్స్ యింప్రూవ్‌మెంట్‌తో డిజ్‌ఆనెస్టీని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. It is a different matter and this piece of legislation is a different thing. ఇక్కడ The question is if anyone by fraud tries to get a document registered. If we take the issue of agriculture how the prices are fixed? It is fixed for land. I do not think that anybody reduces the extent. Otherwise, they will land up in other problems. ఎక్కడ సమస్య వస్తుంది? బిల్డింగ్స్‌కు సంబంధించి ప్రాబ్లమ్ వస్తుంది. Like an Hon'ble Member mentioned if a four storey building is mentioned as two storey building and something like that. Inspections are there and it is happening because of inspections. Anyway, if it is a wilful connivance notice has to be given and if he is given a notice then what he has to say? We have to say to him to show cause why the deficit should not be collected from him and also why the penalty should not be levied and it is a process of law. That is exactly what has been done. Nothing more and nothing less.

CHAIRMAN: He is asking about any action to be taken against the officers if they collect deficit stamp duty and that mandatory provision should be made discretionary.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The Officers are not having any discretion. Where discretion is there we are removing it. Ultimately, everything has to be very, very transparent.

CHAIRMAN: Now, the Question is:

" That the Indian Stamp Act (Andhra Pradesh Amendment) Bill, 2001 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered

**CLAUSES**

CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2001 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2001 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 2. 2001, భారత సుంకముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిల్లు నెం . 45)

SRI TUMMULA NAGESWARA RAO: Sir, I beg to move:

"That the Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion.

డా. జి. చిన్నారెడ్డి: దీని మీద విజయరామారావు గారి పేరు వుంది. కనీసం కొట్టివేయలేదు.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి: అధ్యక్షా, మొదటి ఆబ్జెక్షన్ చిన్నారెడ్డిగారు చెప్పినట్లు ఈ బిల్లు మొదట విజయరామారావు గారి పేరుతో వచ్చింది. మీకు పాత పేరు కట్ చేసి కొత్త పేరు స్టాంప్ చేసే ఓపిక కూడా లేదు. కానీ ప్రజల మీద భారం వేయడానికి ఉరికి వస్తూ వుంటారు. బ్రిడ్జెస్ కన్‌స్ట్రక్ట్ చేసినప్పుడు, నిర్మాణానికి అయిన ఖర్చుకు సంబంధించి టోల్ ట్యాక్స్ వసూలు చేసేవారు. ఇప్పుడు అది సరిపోదని, యింకా పన్నులు వేస్తూ వుంటామని , దాని కొరకు చట్టంలో మార్పు తెస్తామని అంటూ మమ్ములను పాస్ చెయ్యమని అంటారు. మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్ అన్న దానికి చిన్న సవరణ. బిల్డింగ్స్ అన్నప్పుడు పబ్లిక్ ప్రాపర్టీ అంతా అమ్మి వేశారు. దేర్ ఆర్ నో మోర్ బిల్డింగ్స్. మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బ్రిడ్జెస్ అంటే చాలా ప్రాపర్‌గా వుంటుంది. ఈరోజు పన్నుల మీద పన్నులు వేస్తూ పోతున్నారు. వెహికిల్స్ మీద లైఫ్ ట్యాక్స్ అని, వెహికిల్ ట్యాక్స్ అని ఆంధ్రదేశంలో నడుపుతున్న వెహికిల్స్ పైన దేశంలో ఎక్కడా లేని విధంగా ట్యాక్సను మన రాష్ట్రంలో కలెక్ట్ చేస్తున్నారు.లైఫ్ టైమ్ ట్యాక్స్, క్వార్టర్లీ

ట్యాక్స్ ఆన్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్స్ అంటూ ఈ రకంగా కలెక్ట్ చేయడం వల్ల సామాన్య ప్రజలకు దీని ఎఫెక్ట్ క్యాస్కేడింగ్‌గా వుంటుంది. దీని యింప్యాక్ట్ సామాన్య ప్రజల మీద పడుతుంది. దానివల్ల ఆర్‌టిసి ఛార్జెస్, ప్రైవేట్ వెహికిల్స్ ఛార్జెస్, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ పెరిగి కాస్ట్ కూడా పెరుగుతుంది. అంతే కాకుండా Apart from motor-vehicle tax you are collecting the maximum tax on diesel and petrol. అంతే కాకుండా వెహికిల్స్ పైన యూజర్ ఛార్జెస్ అంటూ మీరు చాలా చోట్ల పన్నులు వసూలు చేస్తున్నారు. ఈరోజు క్వాలిటీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో కానీయండి, మెయిన్‌టెనెన్స్‌లో కానీయండి, రోడ్లకు సంబంధించి మెయిన్‌టెనెన్స్‌లో క్వాలిటీ ఎన్‌ష్యూర్ చేయడంలో సరియగు పద్ధతిలో చేయలేకపోవడం వల్ల , రెగ్యులర్‌గా రిపెయిర్స్ వస్తున్నాయని, యింకా డబ్బు కావాలని ఈ బిల్లు తెచ్చారు. Congress Party totally opposes this Bill because as it is the people in the State are over-burdened. Compared to other States we are highly taxed and if this Bill is passed there is a possibility of not only people being over-burdened, but also the scope of giving such contracts to your own people will always be there. Therefore, we in the Congress Party oppose this Bill. కాబట్టి ఈ యాస్పెక్ట్స్‌లో , వీటిని దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను. నాలుగైదు రోజుల్లో నూతన సంవత్సరం రాబోతోంది. నూతన సంవత్సరంలో అదనపు భారంతో ప్రజలముందుకు ఎందుకు పోతారు? బిల్ పాస్ అవుతే దాని ఎఫెక్ట్ జన్మభూమిలో చూస్తారు. వెంటనే ఈ బిల్లును విత్‌డ్రా చేసుకొని, మా అందరి సహకారం పొందాలని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సా. 5.10

అధ్యక్షా, టోల్ ట్యాక్స్‌కు సంబంధించి 1851 నాటి చట్టానికి అనుబంధంగా , బూజు పట్టిన చట్టాలను సమగ్రంగా మార్చే విధానంతో ప్రభుత్వం ముందుకు వస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. నిజాం సర్కార్ కాలం నుండి ఈనాటి వరకు రకరకాల పన్నులు కడుతున్న విధానం వుంది. ' త్రాగే వాడే తాటి పన్ను కడతాడు ' అనే విషయం అందరికీ తెలిసిందే. ఈ బిల్లు వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుంది. ప్రజల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. రోడ్ల మెయిన్‌టెనెన్స్, బ్రిడ్జెస్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి యిప్పుడు బిల్లు రూపంగా తెచ్చినా, ఇంతకుముందు నుండి కూడా ఈ ట్యాక్స్‌ను కలెక్ట్ చేస్తున్నారు. బ్రిడ్జెస్ కన్‌స్ట్రకన్ కాస్ట్ యింత మొత్తం అయింది అని చెప్పి , సుమారుగా రెండు సంవత్సరాలో, మూడు సంవత్సరాలో ట్యాక్స్ కలెక్ట్ చేస్తామనే హామీని సభలో యివ్వవలసిందిగా కోరుతున్నాను. వరంగల్ టు హైదరాబాద్ వస్తూ వుంటే మార్గమధ్యంలో బీబీనగర్ దగ్గర టోల్ ట్యాక్స్ గత ఐదు సంవత్సరాలుగా కంటిన్యుయస్‌గా వసూలు చేస్తున్నారు. అయితే ఇంతకుముందు నేను చెప్పినట్లుగా నిర్దిష్ట సమయం నిర్ణయించకపోవడంవల్ల కాంట్రాక్ట్ వ్యవస్థలో పన్ను వసూలు చేస్తున్నారు. దాన్నే యిప్పుడు చట్టం చేయబోతున్నారు. ఇప్పటివరకు చట్టవిరుద్ధంగా వసూలు చేస్తున్న దానికి చట్ట రూపం యివ్వబోతున్నారు. ప్రభుత్వం యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బిల్డప్ చేసుకోవడానికి, ప్రజల సౌకర్యం కోసం నిర్మాణం చేసిన బ్రిడ్జెస్‌కు సంబంధించి ఎమవుంట్ కలెక్ట్ చేసినప్పుడు, దాన్ని డైవర్ట్ చేయకుండా అదే ఖాతాలో పొందుపరుస్తే బాగుంటుంది. బ్రిడ్జెస్ నిర్మించినప్పుడు టోల్ ట్యాక్స్ వసూలుకు సంబకధించి కాలపరిమితి నిర్ణయించవలసిన అవసరం వుంది. కలెక్షన్ చేసే వారు రెస్పాన్సిబుల్ అని చెబుతున్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఏజన్సీ ఏర్పాటు చేస్తున్నారా? రాబోయే సంవత్సరాల్లో కొత్తగా కన్‌స్ట్రక్ట్ చేసే బ్రిడ్జెస్‌కు సంబంధించి కాలపరిమితి నిర్ణయించి, కలెక్ట్ చేసే వారి పేరు, బ్రిడ్జ్ నిర్మాణానికి అయిన డబ్బు మొదలైన వివరాలు పెడితే ఎవరూ మోసపోరు. ప్రస్తుతం దౌర్జన్యంగా కూడా కలెక్ట్ చేసే పద్ధతి చూస్తున్నాము. బీబీనగర్ దగ్గర నిర్మాణం చేసిన బ్రిడ్జ్ దగ్గర చాలా సంవత్సరాలుగా రౌడీ షీటర్స్ దౌర్జన్యంగా డబ్బు వసూలు చేస్తున్నారు. అది సమంజసం కాదు. దానికి చట్టం చేస్తున్నారు. రాబోయే కాలంలో కాలపరిమితి ఫిక్స్ చేసి , బోర్డ్స్ ఏర్పాటు చేసి, కలెక్ట్ చేసే వారి పేర్లు లిస్టవుట్ చేయాలని నా అభిప్రాయం . నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ధర్మారావు గారు చెప్పిన దానికి ఒక్క పదం యాడ్ చేయదలచాను. పారదర్శకత వుండాలని ప్రతిసారీ

అంటున్నాము. బ్రిడ్జ్ మొత్తం కాస్ట్ ఎంత? అప్పటి దాకా , బిడ్డింగ్ అయ్యేవరకు ఎంత వచ్చింది? ఈ వివరాలన్నీ యిస్తే ఎక్స్‌ప్లాయిటేషన్ వుండదు. ఆంధ్ర ప్రాంతంలో కూడా తిరిగిచూశాము. సోదరుడు ధర్మారావు గారు చెప్పిన ప్రాంతంలో అధ్వాన్న పరిస్థితి వుంది. దీనికి సంబంధించి విజయరామారావు గారు మంత్రిగా వుండగా లెటర్ వ్రాశాను. **Nothing but more exploitation of the passengers.** ఇది బాగా లేదు. ఇప్పటికైనా పారదర్శకత మెయిన్‌టెయిన్ చేయడంవల్ల కొంత కంట్రోల్ కావడానికి అవకాశం వుంది. ఎంతో డబ్బు దుర్వినియోగం అవుతోంది. ఎవరెవరు ఎంత మెక్కుతున్నారో తెలియదు గాని ప్రభుత్వ ఖజానాకు వచ్చే డబ్బు కంటే ప్రైవేట్ వ్యక్తులు తినే డబ్బు ఎక్కువ వుంది. దాన్ని కర్బ్ చేయండి. గత సెషన్‌లో మనం యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కొరకు ఒక బిల్లు తెచ్చాము. కొన్ని లోపాలున్నాయని మొత్తుకున్నా, పాస్ చేసుకున్నారు. అందులో వున్న 15 రకాల్లో యిది కూడా వుంది. ఏ ఊరికి రోడ్డు వేసినా, హైవే, లోకల్ రోడ్స్, అన్నింటి గురించి అందులో వుంది. ఆ బిల్లు సరిపోవడం లేదా? దాన్ని అధ్యయనం చేశారా? ఆబిల్లుతో కంపేర్ చేసుకొని, కొత్త విధానంలో తెచ్చామని చెప్పడానికి ఈ బిల్లు తెస్తే ఫరవాలేదు. రెండూ కంపేర్ చేయకపోతే నష్టం వస్తుంది. ప్రభుత్వం గవర్నర్ గారి ద్వారా తమ విధానాలను తెలియజేసినప్పుడు తాము సంధానకర్తలమని చెప్పుకుంది. ఇది ఎలా వుందంటే '' తల్లికి గండం వుంది, బిడ్డకు గండం వుంది. మంత్రసానికి ఎట్లా అయినా పైసలు వస్తాయి కదా '' అన్నట్లుగా వుంది. ప్రజలు డబ్బు కట్టాలట. వారు రోడ్లు వేస్తారట. ప్రజలనుండి ఏయే పన్నులు వసూలుచేయదలచుకున్నారు? ప్రభుత్వానికి రైట్స్ తప్ప రెస్పాన్సిబిలిటీస్ లేవా? పన్నులు వసూలు చేస్తున్నారు, సరే. రోడ్లు బాగా వుంటున్నాయా? ప్రజలు డబ్బు కట్టిందే గాక రోడ్లు బాగా లేక వెహికిల్స్‌కు రిపెయిర్స్ వస్తున్నాయి. డబ్బు మాత్రం కలెక్ట్ అవుతూ వుంది. హైదరాబాదులోని హాస్పిటల్స్‌లో యూజర్స్ ఛార్జెస్ వసూలు చేసినంత మాత్రాన వైద్య సేవలు మెరుగుకాలేదు. పన్నులు వసూళ్లు చేసేటప్పుడు నిర్దిష్ట ప్రణాళిక వుండాలి కదా. ఆవిధంగా లేనందువల్ల ఇది దుర్వినియోగం అవుతోంది. ఇప్పటికి వున్న చట్టం సరిపోతుంది. ఆదరాబాదరాగా ఇవన్నీ చేయడం వల్ల ప్రజల నుండి ప్రైవేటు వ్యక్తులు దోపిడీ చేయడానికి అవకాశం యిచ్చినట్లవుతుంది. మనం '' ప్రజల కొరకు, ప్రజల వల్ల, ప్రజల చేత '' అని చెబుతూ వుంటాము. ఇది బాగా లేదు. ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, ఇంత వరకు మన రాష్ట్రంలో కట్టిన బ్రిడ్జెస్‌కు అయిన ఖర్చును టోల్ గేట్స్ పెట్టి వసూలు చేసేవారు. తిరిగి క్రొత్త బ్రిడ్జెస్ కట్టేవారు. దానికి విరుద్ధంగా రాబోయే రోజుల్లో కట్టే బ్రిడ్జెస్‌కో, రాబోయే రోజుల్లో వేసే రోడ్లకో డబ్బు రాబట్టడం కోసం ఈ బిల్లు పాస్ చేయడం ప్రజా వ్యతిరేక విధానంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఒక వంతెన కట్టినా, రోడ్డు వేసినా అక్కడ తిరిగే వాహనాలకు టోల్ గేట్స్ పెట్టి డబ్బు వసూలు చేసే విధానం వేరు .

సా 5.20

ఎందుకంటే అక్కడ ఆ రోడ్ పైన ఆ యజమాని తిరుగుతాడు ఆ లారీ కానీ, బస్ కాని లేకపోతే ఇంకో వెహికల్ కాని అంటే ఆ వెహికల్స్ కట్టడానికి అవకాశం ఉంటుంది. రాబోయే రోజులలో ఆ వెహికల్స్ తిరిగే అవకాశం ఉంటుందా, లేదా అన్న ఆలోచన లేకుండా ఈ రకంగా సుంకాలు వసూలు చేయడం ప్రజా వ్యతిరేక విధానానికి అద్దం పట్టినట్లు అవుతున్నది. ఇంతకు ముందు సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. వాహనాల మీద వేసుకునే టాక్సులు తీసుకుని దానికి అనుగుణంగా రోడ్ల రిపేర్ కావడం లేదు. దాని నుంచి నేషనల్ వేస్టేజ్ అయ్యి ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం 10, 15, 20 సంవత్సరాలైనా రిపేర్ చేయని రోడ్లు చాలా ఉన్నాయి. ఎస్పెషల్లీ స్టేట్ హైవేస్. అటువంటి వాటిని గుర్తించి రోడ్లు వేయవలసిన అవసరం ఉంది. వీటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకుని బిల్లులో సవరణ తీసుకు వచ్చి దీనిని ప్రజలకు అనుగుణంగా ఉండే రకంగా చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వెంకటేశ్వర రావు (ముదినెపల్లి) :- సర్, దీని పైన  మాట్లాడాలని ఎందుకు కోరానంటే విజయరామారావు గారు మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నారు.  రోజూ గుడివాడ నుంచి మా ఊరు వెళ్లడానికి జిపికే రోడ్ ఉంది.  అది చాలా అధ్వాన్న స్థితిలో ఉంది అని నేను ఆయనతో చెప్పాను.  ఎవరైనా హైదరాబాదు నుంచి డ్రైవర్ వచ్చి సంప్ పగలకుండా కారు తోలితే వారికి అవార్డు ఇవ్వవచ్చని చెప్పాను.  అంత ఛండాలంగా ఉంది.  దయచేసి దానికి నిధులు ఇప్పించవలసిందిగా కోరితే దానికి ఆయన ప్రత్యేకంగా నిధులు ఇవ్వడం జరగదు.  మీకు ఓపిక ఉంటే టోల్ పెట్టి వసూలు చేస్తే రోడ్లు మీరు బాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది అని చెప్పడం జరిగింది.  దాని మీద అక్కడున్న 20 గ్రామాల ప్రజలు పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల ప్రజలు రావడం జరిగింది.  మేము గవర్నమెంట్‌కు టాక్స్ కడుతున్నాము.  ఎమ్‌వి టాక్స్ వసూలు చేస్తున్నారు.  కాబట్టి దేని గురించైతే తీసుకుంటున్నారో  దాని క్రింద తీసుకోవాలి తప్ప రోడ్‌కు ప్రత్యేకంగా వసూలు చేసే అధికారం ప్రభుత్వానికి లేదు, కాబట్టి టోల్ గేట్‌కు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించే ప్రశ్నే లేదు అన్నారు.  ఏదైతే రెగ్యులర్ గ్రాంట్ గవర్నమెంట్ నుంచి వస్తుందో దాని ప్రకారం రోడ్ బాగు చేయాలి కాని మీరు వేయడానికి వీలు లేదని మొత్తం 20 గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు టిడిపి, కాంగ్రెస్ అని సంబంధం లేకుండా ఏకగ్రీవంగా చెప్పడం జరిగింది.  నేను తరువాత మినిస్టర్ గారికి చెప్పాను.  అయ్యా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఒప్పుకోవడం లేదు.  కాబట్టి మీరే ఏదైనా నిధులు ఎలాట్ చేసి మా రోడ్‌ను డెవలప్ చేయమని చెప్పడం జరిగింది.  ఎందుకు చెబుతున్నానంటే ఈ విషయం యావత్ ప్రజలు దీనిని తిరస్కరిస్తున్నారు.  ఆ భావం ప్రజలలో ఉంది కాబట్టి దీనిని ప్రవేశ పెట్టవద్దు.

బ్రిడ్జెస్  ఉన్నాయి.  13 సంవత్సరాల క్రితం,  14 సంవత్సరాల క్రితం కట్టిన గీతం బ్రిడ్జ్ ఉంది.  10 సంవత్సరాల క్రితం కట్టిన దుర్గావారధి ఉంది.  మా ఏరియాలో కట్టిన చిన్న చిన్న బ్రిడ్జెస్ ఉన్నాయి.  పెద్ద బ్రిడ్జ్‌లకు రు.5.00 లు వసూలు చేస్తున్నారు. చిన్న బ్రిడ్జ్‌లు 10 సంవత్సరాల క్రితం కట్టిన వాటికి రు.10 లు ఈచ్ సైడ్ వసూలు చేస్తున్నారు.  దీని వల్ల లోకల్ పీపుల్ మీద చాలా భారం పడుతున్నది.  దయచేసి మీరు ఏదైతే బ్రిడ్జ్‌లు కట్టడానికి ఖర్చు పెట్టినది కోటి రూపాయలు కానివ్వండి, 10 లక్షలు కానివ్వండి, 20 లక్షల రూపాయలు కానివ్వండి ఎంతైతే అంతా టోల్ గేట్ వసూలు అయిన తరువాత వెంటనే దానిని రద్దు చేసినట్లయితే ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ఉంటారు.  దాని ద్వారా వచ్చిన డబ్బు  ఏదైతే ఉన్నదో దానికే ఖర్చుపెట్టి ఆ ఎమౌంట్ జమ అయిన తరువాత రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను.

ప్రత్యేకించి మా ముదినేపల్లి కాన్‌స్టిట్యుయన్సీలో పోలరాజు కాలువ మీద 5 సంవత్సరాల నుంచి టోల్ గేట్ వసూలు చేస్తున్నారు.  రెండు కిలో మీటర్ల దూరంలో వంతెన శాంక్షన్ చేయడం జరిగింది.  దానికీ టోల్ గేట్ వసూలు చేస్తున్నారు.  రెండు కిలో మీటర్ల దూరంలో టోల్ వసూలు చేయడం అన్యాయంగా ఉంటుంది కాబట్టి దయచేసి మినిస్టర్ గారిని కోరుతున్నాను. ముదినేపల్లిలో మా ఏరియాలో ఉన్న పోలరాజు కెనాల్‌మీద, పోలరాజు డ్రైన్ మీద కడుతున్న ఒకదానిని రద్దు చేయండి.  కావాలంటే ఏదైతే ఖర్చు పెట్టారో అంతవరకు తీసుకుని మిగతా దానిని దయచేసి ఆపవలసిందిగా కోరుతున్నాను.  ప్రజలు కూడా తిరస్కరిస్తున్నారు కాబట్టి దయచేసి ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ:- అధ్యక్షా, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మినిస్టర్ గారు ప్రతిపాదించిన బిల్లును బలపరుస్తున్నాను. అదే సందర్భంలో మన వాళ్లు చెప్పినట్లు టోల్ కలెక్షన్‌లో సిస్టమటైజ్ చేయవలసిన అవసరం ఉంది.  ఎందుకంటే కొన్ని చోట్ల ప్రైవేటు వారు తీసుకున్న టోల్ కలెక్షన్‌లో ప్రతిబంధకాలు క్రియేట్ చేసే విషయం మా దృష్టికి వచ్చింది.  అందుకోసం అపోజిషన్ పార్టీ వారు చెప్పినట్లు ఇవ్వాళ దానిలో కొంత రెగ్యులరైజ్ చేయాలి.  టోల్ కలెక్షన్ గతంలో ఎంతవరకు కలక్టు చేసేవారమంటే రియలైజేషన్ ఆఫ్ ఎమౌంట్ వరకు చేసేవారం.  రియలైజేషన్ పూర్తి అయిన తరువాత ఒక ఎకౌంట్ ఓపెన్ చేసి బ్రిడ్జెస్ అండ్ రోడ్స్ కన్‌స్ట్రక్షన్

యుటిలైజ్ అండ్ రిపేర్స్ ఫండ్ అని పెట్టుకుంటూ టోల్స్ మీద వచ్చిన డబ్బు క్రెడిట్ చేస్తూ ఈనాడు బ్రిడ్జెస్ కాని, రోడ్స్ కాని మునుముందు టేకప్ చేయడానికి, మెయిన్‌టెయిన్ చేయడానికి సక్రమంగా వినియోగించి ఈనాడు ఈ చర్య తీసుకోవడం చాలా ముదావహం అని తెలియజేస్తున్నాను. సాధారణంగా డెవలప్‌మెంట్ నేషన్స్ గురించి ఆలోచించినప్పుడు సోషల్ ఇండికేటర్స్ గురించి ఆలోచించినప్పుడు విద్య, ఆరోగ్యం ఎంత ఇంపార్టెంటో అదే సందర్భంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతే ఇంపార్టెంటు అనుకోవడం మనకు తెలుసు. ఈనాడు బ్రిడ్జెస్ కాని రోడ్లు కాని ఏమైనా క్రియేట్ చేసుకున్నామంటే అవి నేషనల్ ఎసెట్స్ అవుతాయి. ఈ నేషనల్ ఎసెట్స్‌ను మెయిన్‌టెయిన్ చేసుకోవాలి. మెయిన్‌టెయిన్ చేసుకునేప్పుడు ఆటోమ్యాటిక్‌గా మన ప్రయాణం చాల సుఖంగా సాగుతుంది. మనకు టైమ్ చాలా ఇంపార్టెంట్. అలాగే ఆయిల్ కన్జంప్షన్ తగ్గించుకోవాలి. అదే సందర్భంలో మనం రోడ్ల మీద ప్రయాణం చేసేటప్పుడు చక్కగా ఉండేట్లు ప్రయుత్నం చేసుకోవాలి.

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రోడ్స్ వైడనింగ్ రిఫారమ్స్ తీసుకువచ్చినప్పుడు చాలామంది క్రిటిసైజ్ చేశారు. ఏమని క్రిటిసైజ్ చేశారంటే ఈరోడ్స్ వైడనింగ్ వల్ల చాలామందికి నష్టం వస్తుంది బిల్డింగ్స్ అన్నీ కొట్టివేస్తారు అని తెలియజేశారు. ఈ రిఫారమ్స్ తీసుకు వచ్చిన తరువాత నేను నా యొక్క అనుభవం అర్బన్ ఏరియాలో చూసినది చెబుతున్నాను. అర్బన్ ఏరియాలో ఈ రోడ్స్ వైడనింగ్ కార్యక్రమం సరిగా జరగలేదు. ఎందుకంటే ఎఫ్ఎమ్‌బి పాతగా ఉండడం 90 సంవత్సరాల నుంచి మునిసిపాలిటీలో ఉండడం వల్ల ఆ రోడ్స్ అన్నీ కొట్టడం జరగలేదు. ఈ రోజు చాలా మంది ప్రెషర్ చేస్తున్నారు. రోడ్స్ వైడనింగ్ చేయండి కలక్టర్ గారి మీద ప్రెషర్ తీసుకు రండి అన్న విషయం తెలియజేయడం జరిగింది. నేను అర్బన్ ఏరియాస్‌లో చూస్తున్నాను. అందుచేత ఒక రిఫారమ్ తీసుకువచ్చినప్పుడు కష్టం అయినప్పటికీ కూడా దాని వల్ల వచ్చే ప్రయోజనాలు చూసినప్పుడు డెఫినెట్‌గా పీపుల్ ఖచ్చితంగా సపోర్టు చేస్తారు. కాబట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యమైన అవసరం. డెవలపింగ్ నేషనల్ లో ఉన్నటువంటి ఇన్‌కమ్స్ తక్కువ ఉన్నాయి కాబట్టి ప్రతిసారి వరల్డ్ బ్యాంక్, నాబార్డ్ వంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ మీద డిపెండ్ అవుతున్నాము. మనం డబ్బులు తెచ్చేటప్పుడు దానికి రెమ్యూనరేటివ్‌గా లేనప్పుడు మునుముందు రోడ్స్ మెయిన్‌టెనెన్స్ కాని ఏదీ కూడా పూర్తిగా మనం అందుకోలేమన్నది నగ్న సత్యం. కాస్త కష్టం అయినప్పటికీ ఈ నాడు టోల్‌గేట్ అయిన తరువాత కూడా కలక్ట్ చేయడం మాకు సంతోషం అనుకోవడం లేదు. అయినప్పటికీ ఈ నాడు ఈ కలెక్షన్ వల్ల రోడ్స్ మెయిన్‌టెనెన్స్, బ్రిడ్జెస్ మెయిన్‌టెనెన్స్ బాగా ఉంది దాని వల్ల ప్రయాణీకులకు సదుపాయంగా ఉంటుంది. సివిలైజ్డ్ సొసైటీలో నవనాగరిక ప్రపంచంలో డెఫినెట్‌గా ప్రతి ఒక్కరూ సహకారం చేస్తారు. ప్రతి ఒక్కరు అర్థం చేసుకుంటారన్న విధానంలో ఈ నాడు రిఫారమ్స్‌కు వెళుతున్నప్పుడు డెఫినెట్‌గా సపోర్టు చేస్తాము. అయితే ఫండ్స్ మరొకవైపు డైవర్ట్ కాకుండా రోడ్స్ కోసం, బ్రిడ్జెస్ కోసం వినియోగించవలసిన అవసరం ఉంది. అది మీకు బైండింగ్ అని చెప్పి ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను.

రాజశేఖర రెడ్డి గారు మంచి విషయం చెప్పారు. ఏమి చెప్పారంటే మైండ్ సెట్ కావాలన్నారు. పార్లమెంట్ మీద ర్యాడికల్స్ దెబ్బతీసిన తరువాత ఆయన ఏమన్నారంటే దీనిని కాస్త బాగా ఎడ్యుకేట్ చేయాలని, ప్రతి ఒక్కరికీ చెప్పాలని అన్నారు. నేను వారిని ఆరోజే కంగ్రాట్యులేట్ చేద్దామనుకున్నాను. కాని నాకు టైమ్ దొరకలేదు. ఇవ్వాళ కంగ్రాట్యులేషన్స్ చెబుతున్నాను. నాకు ఆ రోజు టైమ్ దొరకలేదు. ప్రతి దానికి మైండ్‌సెట్ కావాలి. ఎక్స్‌ప్లనేషన్ కావాలి. ఈనాడు ముఖ్యమంత్రి గారు ప్రతి దానికి మైండ్‌సెట్ కావాలి అంటే ఆయన కూడా ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి. ప్రజానీకానికి తెలియజేయాలి. వారిని కూడా ఎడ్యుకేట్ చేయాలి అనే పంథాలో అపోజిషన్ పార్టీ లీడర్ రాజశేఖర రెడ్డి గారు కూడా అదే పాత్రను వహిస్తుంటే మీ తాలుకూ సజెషన్స్ ఫాలో అయ్యి ఇంకా ఎడ్యుకేట్ చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తూ నాకు ఈ చక్కటి అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంన్నాను.

సా.5.30

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో ఉద్దేశ్యాలు, కారణాలు చెపుతూ, ''రాజ్య ప్రభుత్వం వంతెనలు మరియు రోడ్ల నిర్మాణ ప్రయోజనము నిమిత్తము ఖర్చు చేసిన వ్యయమును తిరిగి రాబట్టు వరకు సుంకములను వసూలు చేయవచ్చును. ఆ విధంగా వంతెనలు మరియు రోడ్ల నిర్మాణము మరియు వాటి మరమ్మతులపై ఖర్చు చేసిన వ్యయమును రాబట్టుకొనిన తరువాత కూడా, అట్లు విధించినట్టి సుంకము నుండి భవిష్యత్తులో వంతెనలు మరియు రోడ్లు నిర్మించుటకు లేక వాటి మరమత్తులను చేపట్టుటకు సుంకములను విధించుటకై ఇప్పుడు ప్రతిపాదించడమయిందని'' అన్నారు.

అధ్యక్షా, ఇది ఎంత అన్యాయమంటే, ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేని కారణంగా, ప్రపంచ బ్యాంక్ నుండి , వివిధ ఎక్సటర్నల్ ఏజెన్సీల నుండి డబ్బును తీసుకొని వచ్చి, రోడ్లను , బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు. ఆ డబ్బుని తిరిగి పొందడానికి ప్రభుత్వం ఆ రోడ్డు మీద నుండి గాని, బ్రిడ్జి మీద నుండి కాని ఏ వెహికల్ అయితే వెళ్లుతుందో దాని నుండి మీరు టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు, బాగానే ఉంది. ఆ ఆనవాయితీ ఇప్పటి వరకు ఉంది. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా ఏమి చెపుతున్నది అంటే ఈ టోల్ ట్యాక్స్‌ను యధావిధిగా కొనసాగిస్తూ, ఆ మాదిరిగా వసూలు అయిన డబ్బును ఒక ప్రత్యేక నిధి క్రింద ఏర్పాటు చేసి , భవిష్యత్తులో వేయబోయే రోడ్సుకు గాని, కట్టబోయే బ్రిడ్జిలకు గాని , మరమ్మత్తులకు గాని ఆ డబ్బుని వాడుకొంటామని చెపుతున్నారు. ఇంతకు ముందే వరంగల్ శాసనసభ్యులు చెప్పారు. వారు చెప్పింది ఏమంటే, బీబీనగర్ దగ్గర ఉన్న బ్రిడ్జి దగ్గర ఆ బ్రిడ్జి నిర్మాణానికి అయిన 2 కోట్ల రూ.లు వసూలు అయినప్పటికీ, గత అయిదారు సంవత్సరాలుగా ఇంకా టోల్ ట్యాక్స్ వసూలు చేస్తూనే ఉన్నారని. బ్రిడ్జి మీద నుండి వెళ్లే వెహికల్స్ నుండి టోల్ ట్యాక్స్ వసూలు చేయడం న్యాయమైనప్పటికీ, అందులో ప్రయాణించే వ్యక్తుల నుండి కూడ వసూలు చేయడం న్యాయం కాదు. ఒక నిర్దిష్టమైన పీరియడ్ పెట్టవలసి ఉంది. ఎందుకంటే కంట్రాక్టు కుదుర్చుకొనేటప్పుడే రోడ్డు రిపేర్స్, మెయింటెనెన్స్ కొరకు దాదాపు నాలుగైదు సంవత్సరాలు ఆ కంట్రాక్టరే చేయవలసి ఉంటుందని అగ్రిమెంట్‌లోనే వ్రాసుకోవడం జరుగుతుంది. కాబట్టి మరమ్మత్తులకని చెప్పి ప్రత్యేకమైన నిధి అవసరం లేదు. ఈ విధంగా మీరు కంటిన్యూగా టోల్ ట్యాక్స్ వసూలు చేస్తూ పోతుంటే, ఆఖరికి రోడ్డు మీద ప్రయాణించడమే మరచిపోయే పరిస్థితి వస్తుంది. కాబట్టి టోల్ ట్యాక్స్ వసూలు చేసేందుకు ఒక నిర్దిష్టమైన సమయం కేటాయించవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.కిష్టారెడ్డి : సార్, రోడ్స్ మీద వెళ్లే వెహికల్స్ నుండి టోల్ ట్యాక్స్ వసూలు చేసేందుకు వీలు కల్పించే ఈ బిల్లును మా పార్టీ వ్యతిరేకిస్తుంది. మా మెదక్ జిల్లాలో మంజీరా నదిపైన, అలాగే రుద్రారం వాగు పైన రెండు బ్రిడ్జిలు కట్టారు. వాటి కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కన్నా పది రెట్లు వసూలు చేశారు ఇప్పటి వరకు. అదే విధంగా నిజాంసాగర్ వద్ద కూడ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయి ఎన్నో సంవత్సరాలు అయినా, దాని యొక్క కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కన్నా ఎక్కువ వసూలు చేశారు. మంత్రిగారు నోట్ చేసుకోవాలి. పేపర్లో కూడ వచ్చింది. టోల్ ట్యాక్స్ వసూలుకు ఒక పద్ధతి ఉంటుంది. ఆల్‌రెడీ కన్‌స్ట్రక్షన్ అయిన వాటికి సంబంధించి వసూలు చేయండి కాని భవిష్యత్‌లో నిర్మించబోయే రోడ్లకు, బ్రిడ్జిల గురించి ఇప్పటి నుండే వసూలు చేయడం భావ్యం కాదు. బిల్లు ఉద్దేశ్యం సరిగ్గా లేదు. It is only enacted with a bad intention to harass or to frighten people. గవర్నమెంట్‌కు ఏజెంట్లుగా పనిచేసే వారికి ఒక సోర్స్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లుగా కనిపిస్తున్నది. 30 లక్షల రూ.ల వ్యయం తో రుద్రారం దగ్గర కట్టిన బ్రిడ్జి నుండి 3 కోట్ల రూ.లు వసూలు చేశారు . ఇంకా ఎన్ని రోజులు వసూలు చేస్తారు? కాబట్టి ఒక నిర్దిష్ట పీరియడ్ పెట్టి వసూలు చేయాలి కాని, ఫ్యూచర్‌లో అది చేస్తాం, ఇది చేస్తాం, కలెక్టు అయిన అమౌంట్‌ను వేరే నిధికి జమ చేస్తాం అని చెప్పడం బాగోలేదు. కాబట్టి We strongly oppose this Bill.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : ఒక వెల్ఫేర్ స్టేట్‌లో ట్యాక్స్ వేయవలసిన అవసరం ఉంది. వేయవలసిందే. అయితే రాష్ట్రంలో ఇప్పుడు ట్యాక్స్‌లు లేవని కాదు. ఎన్ని ట్యాక్స్‌లు వేయాలో అన్నీ వేస్తున్నారు. హౌజ్ ట్యాక్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్, వెల్త్ ట్యాక్స్, ఇన్‌కమ్ ట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్, ఈ మధ్యనే వాటర్ యూజర్స్ ఛార్జీలు, ఇతర యూజర్స్ ఛార్జీలు ఉండనే ఉన్నాయి.

పూర్వ కాలంలో ఔరంగజేబు కాలంలో జుట్టు పన్ను ఉండేది. ఇప్పుడు దానిని తిరిగి పెట్టే అవకాశం కూడ ఉంది. కొత్తగా కట్టిన బ్రిడ్జిల నుండి కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వసూలు అయ్యే వరకు వసూలు చేయడంలో అర్థం ఉంది. గవర్నమెంట్ వెహికల్స్ విషయంలో కూడ డిప్రిసేషన్ తీసి వాల్యూ కడతారు. ఆ విధంగానే పాత బ్రిడ్జిల విషయంలో కూడ డెప్రిసియేషన్ తీసేసిన తరువాత టోల్ ట్యాక్స్ వసూలు చేస్తే బాగుంటుంది. ఈ బిల్లు ప్రకారం టోల్ ట్యాక్స్ వసూలు కొరకు నియమింపబడిన ప్రయివేట్ కంట్రాక్టరుకు మీరు విస్తృత అధికారాలు ఇవ్వబోతున్నారు. ఈ కంట్రాక్టరులు ఇప్పటి వరకు కామన్ పీపుల్‌ను ఎంగేజ్ చేసుకొని వసూలు చేస్తూ ఉంటారు. అయితే సెక్షన్ 2 ప్రకారం, "Power to cause levy of tolls and roads and bridges within certain rates, and to appoint Collectors. " కలెక్టర్సు అంటే డిస్ట్రిక్ట్ కలెక్టర్సా లేక టోల్ కలెక్టర్సా? టోల్ కలెక్టర్సు అంటారు. We ourselves have to interpret like that. Therefore, the designation itself is deceptive.

ల్యాండ్ రెవెన్యూ కలెక్షన్ అంటే, ఆర్.ఆర్. యాక్ట్ పవర్స్ కూడ ఉంటాయి. Sir, I will read the bottom portion, which says " All persons employed in the management and collection of such tolls shall be lible to the same responsiblities as would belong to them if employed in the collection of land revenue." అంటే కంట్రాక్టర్లుకు మనకు ఉన్న అధికారాలన్నీ ధారాదత్తం చేస్తున్నాం . బ్రిడ్జిల దగ్గర కామన్ పీపుల్ , యూత్ ఉంటారు. ఎం.ఎల్.ఏ.లుగా మా దగ్గర నుండి టోల్ ట్యాక్స్ చేయకపోవడం ఒకటే ప్రివిలేజ్. ఒక్కొక్కసారి అక్కడ వాళ్లు మిస్‌బిహేవ్ చేస్తే చేయగల్గింది ఏమీ లేదు. పోలీసు కంప్లయింట్ ఇచ్చే పరిస్థితి కూడ లేదు. కామన్ పీపుల్‌ను ఇక చెప్పనక్కర్లేదు. హ్రాస్ చేస్తారు. కాబట్టి ఈ పవర్స్ అన్నీ ఇవ్వడం బాగుండదేమో. సెక్షన్ 1 సబ్ సెక్షన్ 3 ప్రకారం " It shall come into force on such date as the State Government may, by notification, appoint. "ఇంతవరకు అకౌంట్ ఓపెన్ చేయలెదు. దాంట్లో ట్రాన్సపరెన్సీ లేదు. కొత్తగా కట్టే బ్రిడ్జిలకు మీరు వసూలు చేయండి కాని, ఆల్‌రెడీ కన్‌స్ట్రక్షన్ అయిపోయిన బ్రిడ్జిల రిపేర్సు పేరుతో వసూలు చేయదలిస్తే కంట్రాక్టర్లే బాగుపడుతారు. Sir, the collection will be given to respective contractors. It means.... that they an straight away attach the property, or they can straight away put to auction the attached property. But here, the point is, the contractor is guided by the terms and conditions of the contract but not by the provisions of the Act. So, they (contractors) can not be vested with the powers of the Land Revenue Act. They are only guided by the terms and conditions of the contract, which they enteres into with the Government. Beyond that they should not be vested with the magisterial powers or police powers, అసలు ఈ విధంగా వసూలు చేయబడిన డబ్బుని మీరు సద్వినియోగం చేస్తారా లేదా? లాస్ట్ పేజ్‌లో ఉంది. The amounts thus credited under sub-section (1) shall be applied for the construction of future bridges and roads and maintenance and repairs of existing bridges and roads in the State in such manner as may be prescribed." అంటే ఏ విధంగా వసూలు చేయాలో ఇంకా ప్రెస్క్రైబ్ చేయలేదు. ఈ విధంగా మీరు ఈ హౌస్ ద్వారా ఒక బ్లాంక్ చెక్ తీసుకొని మీ అవసరాలకుగాను మీ విమ్స్ అండ్ ఫ్యాన్సీస్ ప్రకారం తీసుకోవడం మంచి పద్ధతి కాదు. ఈ బిల్లుకు అమెండ్‌మెంట్స్ అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

సా.5.40

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి :- అధ్యక్షా, మా మిత్రుడు జుట్టు పన్ను గురించి ప్రస్తావించారు. అటువంటి ఆలోచనే వస్తే బట్టతల ఉన్న నన్ను, రోశయ్య గారి లాంటి వారిని దృష్టిలో ఉంచుకుని ఎగ్జంప్షను ఇవ్వండి సార్.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-అధ్యక్షా, గౌరవ సభ్యులు విషయం గుర్తించారు. ఎక్కడైతే సౌకర్యాలు లేవో, ఎక్కడ అవసరం ఉందో అక్కడ ప్రజల సౌకర్యం కోసం నిర్మాణం చేసిన బ్రిడ్జీల మీద, కొత్త రోడ్సు మీద నిధిని సమకూర్చుకోడానికి, జనరల్ పూల్‌లోకి వెళ్లకుండా ఒక సెపరేట్ నిధిని ఏర్పాటు చేయడానికి, దీని ద్వారా బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో గాని, కావలసిన చోట గాని సౌకర్యాలు కల్పించడానికి ఈ నిధిని సెపరేట్‌గా పెట్టడానికని ఈ యాక్టులో పొందుపరచడం జరిగింది. అయితే అన్ని బ్రిడ్జీలకు ఈ టోల్ టాక్సు వసూలు చేసే అవకాశం ఉండదు. గత నాలుగైదు సంవత్సరాలలో కొన్ని వేల బ్రిడ్జీలు కట్టినా వాటిలో ఏ 30 – 40 బ్రిడ్జీల

మీదనో ఈ టోల్ వసూలు చేసే అవకాశం ఉంది. ఎక్కడెక్కడ ప్రజలకు ఈ సౌకర్యాలు లేవో అక్కడ ఇవ్వాలని ఈ నిధిని అక్కడ వాడాలన్నది ఉద్దేశ్యం. అలాగే ఉన్న బ్రిడ్జీలను కరెక్టుగా మెయిన్‌టైన్ చేయలేకపోతే అవి త్వరగా పాడైపోయే అవకాశాలుంటాయని, అందుకు ఈ ఫండును వాడి, మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కల్పించడానికి దీనిని ఎమెండు చేస్తున్నాము. దాని కోసం గౌరవ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రేట్సుగాని, టెండర్సు గాని, ధర్మారావు గారు చెప్పినట్లు, ట్రాన్స్‌పరెంటుగా, ఏ వెహికిల్‌కు ఎంత వసూలు చేయాలో పెర్‌ఫెక్టుగా పెడతాము. అన్ని బ్రిడ్జీలకు పోయే అవకాశం లేదు. కొన్ని ప్రాంతాలలోనే టోల్ కలెక్టు చేసే అవకాశాలున్నాయి. వేరే మార్గం లేదు. కనుక వేరే ప్రాంతాలలో కూడా కొత్తగా ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కోసం దీనిని పెడతాము. కాబట్టి సభ్యులందరూ సహకరించి దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :– సార్, ఈ టోల్ టాక్సు యాక్టు 1851 అన్నారు. 1851వ సంవత్సరంలో చేసింది. తర్వాత సెక్షను చూస్తే, Sir, it says that " the State Government can levy toll on any root or a birdge and the toll can be levied even after the cost was recovered." కాస్టు రికవరీ అయినాక కూడా వేస్తారని అన్నారు. ఆ విషయం జోలికి కూడా నేను పోవడం లేదు. మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను, ఇప్పుడు ఈ వెహికిల్సు మీద రెండు టాక్సులు పడుతున్నాయి. ఎలాగంటే, మోటారు వెహికిల్ కొంటున్నపుడు రిజిస్ట్రేషను ఫీజు వసూలు చేస్తారు. లైఫ్ టాక్సు వసూలు చేస్తారు. మోటారు వెహికిల్ టాక్సు వసూలు చేస్తారు. తర్వాత రోడ్డు సెస్ పెట్రోలు, డీసిల్ మీద వసూలు చేస్తారు. రోడ్డు డెవలప్‌మెంటు సెస్ అంటున్నారు. పెట్రోలు, డీసిల్ మీద సేల్సు టాక్సు వేస్తున్నారు. ఇన్ని రకాల టాక్సులు రోడ్డు మీద తిరిగే వాటికి ఇప్పటికే వసూలు చేస్తూ, రోడ్డు నిర్మాణం, బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు రిపేరుకు టోల్ టాక్సు అంటూ మళ్లీ వసూలు చేయడం ఎట్లా న్యాయం?

తర్వాత, టోల్ గేట్సు వ్యవహారంలో రింగవుతున్నారు. కోట్లాది రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయి. రోడ్సు వేయడంలో కుంభకోణాలు జరుగుతున్నాయి. అలా అవుతూ, మళ్లీ ప్రజల మీద ఇంత భారం మోపితే ఎట్లా? నేను అడుగుతున్నాను, ఎంత వసూలైంది ఇంత వరకూ? ఎంత ఖర్చు అయింది? ఎస్టాబ్లిష్‌మెంటుకు ఎంత ఖర్చు చేస్తున్నారు? ఇలా పన్నులు వేస్తూ పోతే ఎంత భారం పడుతోందా తెలుసా? ఇలా పన్ను పడే కొద్దీ ఫ్రైట్ ఛార్జీలు, కమోడిటీస్ ఛార్జీలు ఇన్‌డైరెక్టుగా పెరుగుతున్నాయి. అది దృష్టిలో ఉంచుకోకుండా ఏదో రాబడదాం అనుకుంటే ఎట్లా? ఇన్ని పన్నులు వసూలు చేస్తూ మళ్లీ సెస్ అంటే అన్యాయం కాదా?

ఇంకో ప్రాబ్లెం ఉంది. రీజినల్ ఇంబేలెన్సెస్ వస్తాయి. కొన్ని ప్రాంతాలలోప్రభుత్వ నిధులు ఖర్చు చేసి రోడ్సు వేస్తారు. అక్కడ టాక్సు వసూలు చేయరు. వెనుకబడిన ప్రాంతాలలో రోడ్సు అభివృద్ధి కాని చోట్ల కొత్త బ్రిడ్జీలు వేసి టోల్ టాక్సు వసూలు చేస్తారు. అంటే వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం చేయడం కాదా? రీజినల్ ఇంబేలెన్సెస్ రావా?

శ్రీ జె. రత్నాకరరావు :– అధ్యక్షా, మంత్రి గారు పెట్టిన కార్యక్రమం మంచి కార్యక్రమమే కాదనడం లేదు. కనీసం ఈ వసూలు చేసేది నేరుగా ప్రభుత్వానికి వచ్చినా సంతోషించేవాళ్లం. కాని ప్రతి చోట రింగయి, తక్కువలో తక్కువ తీసుకుని వాళ్లు పబ్బం గడుపుకుంటున్నారు.

రెండవది, బ్రిడ్జి రిపేర్సు అంటున్నారు. ఒక బ్రిడ్జి కట్టేక దానికి గ్యారంటీ ఇవ్వడం జరుగుతుంది. ఆ గ్యారంటీ లోపల రిపేరు అవసరం ఉండదు. ఈ వసూలు చేసేది కనీసం లిమిట్ పెట్టాలి. మానేరు రోడ్డు మీద వసూలు చేస్తే, కోర్టుకు వెడితే తీసివేశారు. షామీర్‌పేట వద్ద 5 ఏళ్ల నుంచి వసూలు చేస్తున్నారు. ఇవి ఎప్పుడు తీసివేస్తారు?

కొన్ని రోడ్సు వరల్డు బ్యాంకు ప్రతిపాదన చేసినవి తీసుకున్నారు. వరంగల్లు నుంచి రాయపట్నం రోడ్డు రూ. 100 కోట్లతో తీసుకున్నారు. ఇది కరీంనగరు వరకూ ఫర్వాలేదు. ఆ తర్వాత అవసరం లేని రోడ్డు రూ.50 కోట్లతో చేశారు. ఇతర ప్రాంతాలలో

చేయాల్సినవి విడిచి పెట్టారు. కాబట్టి మంత్రి గారు ఏదైనా కార్యక్రమం తీసుకున్నపుడు మా జిల్లాకు సంబంధించినపుడు దయచేసి మమ్మల్ని సంప్రదించండి. దయచేసి, టోల్ టాక్సు లిమిట్ చేయమని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు లేకపోతే ప్రజలు ఇబ్బంది పడటం, నష్టాలు ఏమిటో, బ్రిడ్జి కట్టడానికి, రోడ్లు మంచిగా చేయడానికి, వాహనదారులు, నేషనల్ సేవింగ్సు, జాతీయాదాయం -- ఇవన్నీ తెలియనివి కావు. ఏదో ఫార్మల్‌గా చెప్పాలి కాబట్టి చెప్పారు.

కేవలం ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ మళ్లీ నోటిఫై చేసి వసూలుచేయాల్సిన అవసరం ఉంది. అక్కడి పరిస్థితులకు అనుగుణంగా నోటిఫై చేయడం జరుగుతుంది. ప్రభుత్వానికి గతంలో అవకాశం లేదు కాబట్టి ఆ అవకాశం తీసుకోడానికి మాత్రమే ఈ సెక్షనుకు అమెండుమెంటు చేస్తున్నాము. ఎప్పుడూ అన్ని బ్రిడ్జీలకు అవకాశాలు రావు. టోల్ వసూలు చేయడానికి కొన్ని వందల కోట్లతో కట్టినప్పటికీ అన్నిటికీ వసూలు చేసే పరిస్థితి లేదు. ఉన్న వాటిని సౌకర్యంగా, మళ్లీ చెడిపోకుండా ఉంచడానికి, పది కాలాల పాటు వినియోగించుకోడానికి, అవసరం లేకపోతే తీసివేయాలంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసివేయడానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తూ ఈ సవరణను ప్రవేశపెట్టడం జరిగింది. మైసూరారెడ్డి గారు ఈ నిధులను ఎంతవరకూ ఖర్చు చేస్తున్నారని అడిగేరు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- సార్, రిజిస్ట్రేషను ఫీజు ఎంత వసూలు చేస్తున్నారు? మోటారు వెహికిల్ టాక్సు ఎంత వసూలు చేస్తున్నారు? రూరల్ డెవలప్‌మెంటు సెస్ మీద నాకు గుర్తున్నంత వరకూ 4 శాతం డీసిల్ మీద, పెట్రోలు మీద వసూలు చేస్తున్నారు. మళ్లీ వీటి మీద సేల్సు టాక్సు వసూలు చేస్తున్నారు. ఇవన్నీ కలిపి ఎంత అవుతోంది? దీనిలో ఎస్టాబ్లిష్‌మెంటు, రోడ్డు డెవలప్‌మెంటుకు ఎంత ఖర్చు చేస్తున్నారు? రోడ్డు డెవలప్‌మెంటు కోసం వసూలు చేశాక మళ్లీ టోల్ టాక్సు విధించాల్సిన అవసరం ఏమిటి? మీరివన్నీ వేయవద్దు. ఒక విధంగా చెయ్యండి. యూజర్ ఛార్జెస్ అని వేసి, డెవలప్ చేయడానికి టాక్సు వేయండి. ఒక పక్క పన్ను, మళ్లీ టోల్ టాక్సు అంటూ రెండు పన్నులు పడకుండా, ఏదైనా ఒక పన్నుకు సిద్ధం కండి. ఏదైనా ఒక సిస్టంకు రండి. ఒక పక్క పన్ను, ఒక పక్క టాక్సు ఎందుకని అడుగుతున్నాను. ఇలా ఎంత ఆదాయం వస్తుంది? ఎంత రోడ్డు డెవలప్‌మెంటుకు ఖర్చు చేస్తున్నారు? మీరు రోడ్డు డెవలప్‌మెంటుకు కన్సాలిడేటెడ్ ఫండు లోంచి వాడుకుని ఇతర పనులకు మళ్లీ టోల్‌టాక్సు వేస్తామంటే ఎట్లా? ఇది ద్వంద్వ విధానం అవుతుంది కదా?

సా 5 . 50

శ్రీ జె రత్నాకర రావు : ఈ ట్యాక్స్‌కు సంబంధించి ప్రభుత్వపరంగా ఏదయినా ఆలోచన చేసి నేరుగా ప్రభుత్వానికే వచ్చే ఆలోచన ఉందా ? నేను ఒకసారి ఇజ్రేలు అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌కు వెళ్లినపుడు చూడడం జరిగింది . అక్కడ రోడ్‌కు అడ్డంగా ఒక రాడ్ ఉంటుంది . మనం అక్కడ టోల్ వెయగానే ఓపెన్ అవుతుంది . ఆ విధంగా మనం కూడా ప్రయత్నం చేస్తే డబ్బు పూర్తిగా ప్రభుత్వానికి రావడానికి అవకాశం ఉంటుంది . ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు చెప్పిన వివరాలు ఇందులో లేవు . ఉన్నదానిని సెక్షన్ 2 ద్వారా ఎమెండ్‌చేసి లేనిచోట ఇనస్పెక్షన్ చేయాలని చేసిన మాట వాస్తవం . దీనిని ఎప్పుడు అవసరం అయితే అక్కడ ఆపడానికి అవకాశం ఉంది . దీనిని సెపరేట్ నిధి క్రింద పెట్టి ఎగ్జిస్టింగ్ బ్రిడ్జెస్ రిపేర్లకు వాడుకోవడం జరుగుతుంది . రత్నాకర రావుగారు చెప్పిన సిస్టం ఇటువంటి కలక్షన్ మిస్‌యూజ్ కాకుండా ప్రతి పైసా గవర్నమెంట్‌కు వచ్చేదానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను .

శ్రీ పి . వెంకటేశ్వర రావు : అధ్యక్షా, మైసూరా రెడ్డిగారు చెప్పినట్లుగా ఎఫ్ సి ఐ నుండి వచ్చే వాహనాల దగ్గర రూరల్ డెవలప్‌మెంట్ ఫండ్ అని వసూలు చేస్తున్నారు . అది స్టేట్ గవర్నమెంట్‌కు జమ అవుతోంది . ఆ ఎమౌంట్ ఆ డబ్బుతో ఆ ఏరియాలలోని రోడ్ల మీద ఖర్చుచేస్తూ, అక్కడ అవసరమైనచోట వంతెనలు కట్టాల్సిన అవసరం ఉంది . ఆ డబ్బును అ విధంగా ఖర్చు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఆ విధమయిన డబ్బు కేవలం పంటలు బాగా పండే ప్రాంతాల నుండి వస్తుంది . రాయలసీమ వంటి ప్రాంతానికి ఈ విధంగా చేయడానికి అవకాశం లేదు . ఎఫ్‌సి ఐ మీదగ్గర వసూలు చేసింది మీకే ఎట్లా ఇస్తాము . ఈ విధంగా చేస్తే రాయలసీమకు అన్యాయం జరుగుతుంది . దీనికి ప్రభుత్వం అంగీకరించదు .

డా ఎం వి మైసూరా రెడ్డి : ఈ వసూలు చేసిన సెస్ ఏదయితే ఉందో, స్థానికంగా ఎక్కడ వసూలు చేస్తారో అక్కడ ఖర్చుపెడతారు . ఏ ప్రాంతంలో ఖర్చుపెట్టినా మాకు అభ్యంతరం లేదు . దీనిగురించి మంత్రిగారు మాలో మాకు వైరుధ్యాలు పెట్టాల్సిన అవసరం లేదు . మాపార్టీ తరపున ఇవన్నీకూడా రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయడానికి, రోడ్లను అభివృద్ధి చేయడానికి వంతెనలు కట్టుకునేదానికి, రిజిస్ట్రేషన్ ఫీజు, మోటారు వాహనాల ట్యాక్స్, రూరల్ డెవలప్‌మెంటు సెస్, సేల్స్‌ట్యాక్స్ ఆన్ డిజిల్, పెట్రోలు వంటివాటికి కూడా వసూలుచేసి రోడ్ల అభివృద్ధికి కేటాయించకుండా నిధులు దారి మళ్లించడానికి ఈ రోడ్ రిపేరు, టోల్‌ట్యాక్స్ వేసుకునే బిల్లు ప్రతిపాదించినందుకు నిరసనగా మాపార్టీ వ్యతిరేకిస్తూ, ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము .

( కాంగ్రెస్‌పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్య : నేను ఇంతకుముందే చెప్పాను . ఇది ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి వీలుంది . పారదర్శకతకు పూర్తి విరుద్ధంగా ఉంది ఇప్పటికే ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాను . దీనిని ఇంత ఆదరాబాదరాగా పెట్టి రేపే బ్రిడ్జిలు కట్టడకలేదు . ఈ బిల్లును ప్రస్తుతానికి డ్రాప్ చేసుకుంటే మంచిదని ఇదివరకే చెప్పాను . మంత్రిగారు ఆ వైపు పోలేదు . ఇందుకు మేము ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము .

( సిపిఐ పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

CHAIRMAN: The question is:

“That the Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001 be taken into consideration. “

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>CLAUSES :</u>**

CHAIRMAN: The question is:

" That Clause 2, Clause 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI TUMMALA NAGESWARA RAO: Chairman Sir, I beg to move:

"That the Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001 be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

"That the Indian Tolls (Andhra Pradesh Amendment) Bill, 2001 be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 3. 2001, ఆంధ్రప్రదేశ్ అధికార భాష (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం . 46)

SRI P.ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

" That the Andhra Pradesh Official Language (Amendment) Bill, 2001 be taken into consideration. "

CHAIRMAN: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : అధ్యక్షా, ఈ బిల్లును సమర్థిస్తూ, ఇది కేవలం రాజకీయ ఉద్దేశ్యంతో వచ్చే మునిసిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిందేమో అనిపిస్తున్నది . ప్రస్తుతం 8 జిల్లాల్లో ఉర్దూ అఫీషియల్ లాంగ్వేజికి బదులు 13 జిల్లాలకు పెంచారు . మేము దీనిని అపోజే చ్యయముగానీ సజెషన్స్ ఇస్తాము . మొత్తం రాష్ట్రంలో చేయండి తప్పు లేదు . దీనిని సమర్థవంతంగా అమలుచేయడానికి మంత్రివర్యులు వారికి అదనపు వసతులు ఏమి సమకూర్చారు ? ఎన్నో స్కూల్స్‌లో ఉర్దూ టిచింగ్ హ్యాండ్స్ లేరు . తక్కువ ఉన్నారు . ముస్లింలను ఎంకరేజ్ చేయడానికి ఉర్దూ, అరబిక్ స్కూల్స్ లేవు . దీనిని రెంవడ అధికారభాషగా చేసినపుడు, ఆఫీసులలో ఉర్దూ వచ్చినవారు లేకపోతే వచ్చిన లెటర్స్‌ను ఏవిధంగా డిస్పోజ్ చేస్తారు ? ఎట్లా ఆన్సర్ చేస్తారు ? ఇప్పుడు వచ్చినవారు తెలుగులో, ఇంగ్లీషులో వచ్చినదానికే జవాటు ఇవ్వడంలేదు . ప్రభుత్వానికి డబ్బు ఖర్చు లేదు కాబట్టి జివో ఇస్తే సరిపోతుందని వారిని సంతోషపెట్టాలని కాకుండా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనికి కావలసిన వసతులు, లైబ్రరీ, స్కూల్స్ ఏర్పాటు చేయండి . ఈ ఉర్దూను డెవలప్ చేయడానికి ప్రభుత్వం వద్ద ఎటువంటి వసతులు ఉన్నాయో వివరించాలని కోరుతున్నాను . కేవలం జివో ఇష్యూ చేసినంత మాత్రాన వారికి ఎటువంటి ప్రయోజనం కలుగదని మనవిచేస్తున్నాను .

శ్రీ కె హరిబాబు : అధ్యక్షా, రాష్ట్రంలో మరి కొన్ని ప్రాంతాలలో ఉర్దూభాష మాట్లాడేవారి సంఖ్య ఉన్న ప్రాంతాలలో ఉర్దూను రెండవ అధికారభాషగా చేయడానికి ఉద్దేశంపబడిన బిల్లు . ఆయా జిల్లాల్లో ఉర్దూభాషకు ప్రాధాన్యం, ప్రాముఖ్యం ఇచ్చే విషయంలో ఎటువంటి బేధాభిప్రాయాలు లేవు . ఈ భాషను ప్రోత్సహించడం సమంజసమైనదే . భాషకు ప్రాంతానికి తేడాలు లేకుండా అధికారభాష అయిన తెలుగు కూడా నిర్లక్ష్యం కాకుండా చూడాలని కోరుతూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాను .

డా ఎన్ సుధాకర రావు : అధ్యక్షా, బిల్ 46, 2001 ను ప్రవేశపెట్టినందుకు, ఈ ప్రభుత్వం మైనారిటీ వర్గాల గురించి ఆలోచించి వారి సౌకర్యాల కొరకు మరొక 5 జిల్లాల్లో 10 శాతం కంటే తక్కువ జనాభా ఉన్నప్పటికీ ఉర్దూను అధికారభాషగా గుర్తించడానికి తీసుకున్నచర్యలకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను .

సా.6.00

ఎందుకంటే, ఇదివరకు వున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఉర్దూ మాట్లాడే వారి గురించి మాటలు చెప్పడమే తప్ప వారు చేసిన చేతలు ఏమీ లేవు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీ సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ఈ చట్టాన్ని చేయడం. మొన్న ముఖ్యమంత్రి గారు వరంగల్లు వచ్చినపుడు ఉర్దూ మాట్లాడే వారిని గురించి అడగడం జరిగింది. ఈ బిల్లును తీసుకురావడం పట్ల నేను హర్షం వ్యక్తం చేస్తూ, దీనిని సమర్ధిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లును సపోర్ట్ చేయవలసిందే. ఎందుకంటే ఇది ఒక మంచి కార్యక్రమం. అయితే ఈ మంచి కార్యక్రమంలో కూడా ఒక చిన్న తిరకాసు వుంది. ఇంతకు ముందే మీరు ఉర్దూ పాఠశాలలు పెట్టబోతున్నట్లు అనౌన్స్ చేసినవి ఇప్పటిదాకా రాలేదు. ఉన్న చోట్ల టీచర్లు తక్కువ వున్నారు. ఎప్పుడూ, నా మిత్రుడు ఒవైసీ గారు బాధ పడుతూనే వుంటారు. ప్రభుత్వం దాని గురించి ఏమీ చెప్పడం లేదు. జూనియర్ కాలేజీలను పెట్టి లెక్చరర్స్ లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని మనం చూస్తూనే వున్నాము. ఆ విధమైన ఇబ్బంది ఇక్కడ ఉర్దూ పాఠశాలల విషయంలో రాకూడదు. డి.ఎస్.సి. కండక్ట్ చేసి ఉర్దూ మీడియం టీచర్లను రిక్రూట్ చేయడం లేదనే ఒక అపవాదు వుంది. ఆ విషయాలను ఆలోచించమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I thank this House for supporting this Bill. ఈ 5 జిల్లాలలో రెండవ అధికార భాషగా ఉర్దూను ప్రకటించాలి, స్టాట్యుటరీ స్టేటస్ కల్పించాలి అనేదాంట్లో everybody is supporting this Bill. I thank all of them. The other issues, which were raised, will be looked into.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Official Language (Amendment) Bill, 2001 (L.A.Bill No.46 of 2001) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES:**

CHAIRMAN: The question is:

“ That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was adopted and the Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P.ASHOK GAJAPATHI RAJU : Chairman sir, I beg to move:

“ That the Andhra Pradesh Official Language (Amendment) Bill, 2001 be passed. “

CHAIRMAN: Motion moved. The question is:

“ That the Andhra Pradesh Official Language (Amendment) Bill, 2001 be passed. “

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 4. 2001, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం .47)

SRI P. ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE CHIEF MINISTER): Chairman sir, I beg to move:

“ That the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Second Amendment) Bill, 2001 be taken into consideration. “

CHAIRMAN: Motion moved.

శ్రీ కె.హరిబాబు : అధ్యక్షా, ఇది టెక్నికల్ అమెండ్‌మెంట్ కాబట్టి మంత్రి గారిని బిల్లు యొక్క ఉద్దేశాలను చెప్పమనండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: This Act when it was enacted they were supposed to take cognizance of Officers drawing Rs.1150-1700 scale. Subsequently, various Pay Revision Commissions have come viz., PRC 1986, PRC 1993, PRC 1999 and that group has now become Rs.7400-15475. Now, we have brought this amendment. Further, PRCs., if any will also be taken into consideration through enactment of this Bill. I thank this House for supporting this Bill.

SRI BOMMA VENKATESWAR: We will support this Bill.

శ్రీ కె.హరిబాబు : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం కనీస వేతనపు స్కేల్‌ను సవరించడం. ఆ విధంగా సవరించేందుకు సవరణను తీసుకొస్తున్నారు కాబట్టి ఈ సవరణకు మేము మద్దతునిస్తున్నాం.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం మంచిదే, దీనిని బలపరుస్తూ, ఒక చిన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. లోకాయుక్త, ఉప లోకాయుక్త, సర్వీస్ మాటర్స్‌కు సంబంధించిన కొన్ని తప్పులకు సంబంధించి తీర్పులను ఇస్తే, ఆ తీర్పులను ప్రభుత్వం అమలు చేయలేకపోతోంది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఆవరణలో ఉన్న కమలా నెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అనేక అవకతవకలకు పాల్పడ్డారని ఉప లోకాయుక్త ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. He is not having locus standi to exist as Principal in view of his age and his activities. అయినా సరే, ఉపలోకాయుక్త క్లియర్ కట్‌గా ఒక జడ్జిమెంట్ పాస్ చేసిన తరువాత మంత్స్ టుగెదర్ కనీసం ఆ జడ్జిమెంట్ మీ దాకా చేరలేదు. వేతనాలను పెంచుతూ మీ ఆనెస్టీని, నిజాయితీని ప్రూవ్ చేసుకొంటున్నారు కాని వారి తీర్పులను మీరు అమలు చేయడం లేదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I thank all the Mermbers for supporting this Bill. The Hon'ble Member has brought about one issue of aberration. We will definitely look into it.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Second Amendment) Bill, 2001 (L.A.Bill No.47 of 2001) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

CHAIRMAN: The question is:

" That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Second Amendment) Bill, 2001 be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Second Amendment) Bill, 2001 be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

సా.6.10

# 5. 2001, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ విద్యా సిబ్బంది (వేతన క్రమబద్ధీకరణ)(సవరణ) బిల్లు

## ( ఎల్.ఎ.బిల్లు నెం . 43/2001)

SRI M ANDAVA VENKATESWARA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Aided Educational Staff (Regulation of Pay) (Amendment) Bill, 2001 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : ప్రైవేట్ ఎయిడెడ్ విద్యాసంస్థలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ పదవులను చేర్చుకున్నప్పుడు గతంలో 10.1.1980న విద్యాశాఖ మెమో నెం: 3,866 ఎఫ్2/78/6 ద్వారా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ మెమోను అడ్డం పెట్టుకొని పై ఆదేశాలను పూర్తిగా దుర్వినియోగం చేసి తప్పుగా వేతన స్థిరీకరణ అమలుచేసి రాష్ట్రం పై కోటానుకోట్ల అదనపు వ్యయాన్ని మోపడం జరిగింది. ఈ వాస్తవాలను ప్రభుత్వం పరిశీలించి ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ విద్యా సిబ్బంది వేతన క్రమబద్ధీకరణ చట్టం 2000 ఆక్ట్9 ఆఫ్ 2000 చేయడం జరిగింది. ఈ చట్టం అమలు 10.1.1980 నుండిఅని నిర్ణయించి రెట్రాస్‌పెక్టివ్ ఆ రోజు నుండి అంటే ఎవరయితే గ్రాంట్ ఇన్ ఎయిడ్ పదవులలో చేర్చుకోబడినారో వారికి వర్తించెటట్లు నిశ్చయించడం జరిగింది. దాని ప్రకారంగా ఎయిడెడ్ విద్యాసంస్థలలో పని చేసే సిబ్బంది గ్రాంట్ ఇన్ ఎయిడ్ పదవుల్లోకి చేర్చుకున్నప్పటి నుండి నిర్ణయించబడిన తారీఖు నుండి అతను ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణిస్తూ ఆ తేదీ నుండి వేతన స్థిరీకరణ, పెన్షన్‌కు అర్హుడని ఆ తారీఖు ముందు ఆ ఉద్యోగి ప్రైవేట్ విద్యాసంస్థలలో పని చేసిన సేవలను పొందిన ఇంక్రిమెంట్‌లను పరిధిలోకి తీసుకోవాలని కోరరాదు.

చట్టం అమలు తేదీ 10.1.80గా నిర్ణయించబడింది. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఆ తారీఖు తరువాత అంటే గ్రాంట్ ఇన్ ఎయిడ్ పదవులలో అనుమతించబడిన ఉపాధ్యాయ ఉద్యోగులందరూ ఈ చట్టం క్రిందకు వచ్చారు. అటువంటి ఉద్యోగులు ఎవరికయితే పే ఫిక్సేషన్‌లో అక్రమంగా లబ్ది లభించిందో వారి వేతన స్థిరీకరణచట్టం ప్రకారంగా మార్పు సవరణ చేస్తే వారు అధిక మొత్తంలో ఆర్థికంగా నష్టం పొందే అవకాశం ఉంది. కాబట్టి ఆ చట్టం రద్దు చేయాలని ఎన్‌జీవోల ఉద్యోగసంఘం, ఉపాధ్యాయుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటిగా ఏర్పడడం జరిగింది. ఈ ఎన్‌జీవోస్, జాయింట్ యాక్షన్ కమిటి డిమాండ్‌లను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటి , జెఎసిలతో ఈ చర్చ అనంతరం కుదిరిన ఒప్పందం ప్రకారంగా భవిష్యత్తు తేదీ నుండి అంగికారం అంటే, 10.1.80 చట్టం చేసిన నాటినుండిఅని చెప్పడం జరిగింది. ఈ విషయంలో కొందరు చట్టాన్ని కోర్ట్‌లో సవాలు చేశారు. అలాగే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం 25.4.2000నాటికి నిర్ణయించడం జరిగింది. ఈ రెట్రాస్‌పెక్టివ్‌ఎఫెక్ట్ వల్ల అధికమొత్తంలోటీచర్స్‌కి మళ్లీ రీపే చేయవలసిన సంధర్భం వచ్చింది. వారందరూ కోరిన మీదట భవిష్యత్తులో, అంటే చట్టం అమలుచేసిన నాటి నుండి వచ్చేవిధంగా సవరణ చేయడానికి అందరి ముందు పెట్టడం జరిగింది.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: తమ ద్వారా ఈ బిల్లును సమర్థించే ముందు ప్రభుత్వం చేసిన వైఫల్యాలను తమ దృష్టికి తేదలచాను. 2000 సంవత్సరంలో ఈ బిల్లు డిస్కషన్‌కి వచ్చింది. అప్పుడు కాంగ్రెస్ పార్టీతరఫు నుండి ఖచ్చితంగా రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ ఇవ్వరాదని చెప్పాము. పెడితే దీని పరిణామం తీవ్రంగా ఉంటుందని చెప్పాము. టీచర్స్ కమ్యునిటి మీద తీవ్ర పరిణామం ఉంటుందని చెప్పాము. దీనికి ఒక మంత్రిని బలి చేయవలసి వచ్చింది. ప్రభుత్వానికి హైకోర్ట్ నుండి చీవాట్లు పడ్డా, అక్షంతలు పడినా, అందరు ఎన్‌జీవోస్ ఎజిటేషన్ చేసినా, జాయింట్ యాక్షన్ కమిటి ధర్నాలు, స్ట్రయిక్‌లు చేసినా, హైకోర్ట్ డైరెక్షన్ ఇచ్చి

చీవాట్లు పెట్టిన తరువాత క్యాబినెట్ సబ్ కమిటి వేస్తే ప్రభుత్వానికి అప్పుడు ఆలోచన వచ్చిన సంగతి ఎంత శోచనీయమయినదో చెబుతున్నాను. ఇది ప్రభుత్వం యొక్కఆలోచనకు తార్కాణం. కావాలంటే పాత రికార్డ్సను వెరిఫై చేయమనండి. మేము అఫీషియల్గా అపోజ్ చేసాము. రెట్రాస్పెక్టివ్ వద్దు. ప్రాస్పెక్టివ్ కావాలన్నాము. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం వాటిల్లిందో, ఎంత ఇబ్బందిపాలయిందో, ఎంత ఎక్స్ చెకర్ నష్టం అయిందోఅని అంటున్నారు. ఈ జీ.వో, ఆ జి.వో మళ్లీ హైకోర్టుకి వెళ్లడం, ప్రభుత్వ చేతకాని తనానికి, ఆలోచనారాహిత్యానికి ఒక నిదర్శనం అయింది. ఇటువంటి పొరపాట్లు భవిష్యత్తులో చేయకుండా ఉండాలనిఅంటూ దీనిని మేము ఆమోదిస్తున్నాము.

శ్రీ కె. హరిబాబు: ఈ చట్టాన్ని నేను సమర్ధిస్తున్నాను. కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. గత బడ్జెట్ సమావేశంలో సాయంత్ర సమయంలో సమావేశాలు జరిగినప్పుడు ఈ బిల్లును పాస్ చేసే సంధర్భంలో మేము చాలా స్పష్టంగా చెప్పాము. ఈచట్టాన్ని అధికారులు మిస్ఇంటర్ప్రిట్ చేసి రెట్రాస్పెక్టివ్గా అధ్యాపకుల నుండి బకాయిలు వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తారు ఈ క్లాజ్ని మార్చుదాము. ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అనే పదాన్ని వాడదామని చెప్పాము. కావాలంటే రికార్డ్ను వెరిఫై చేయమనండి. మేము ఎంత గట్టిగా వాదించినా, ప్రాస్పెక్టివ్గా చేస్తామని ఆనాడు మంత్రిగారు సభలో హామీ ఇచ్చారా లేదా రికార్డ్ వెరిఫై చేయమనండి. ఒకవేళ సభలో హామీ ఇస్తే ఆ హామికి విరుద్ధంగా రెట్రాస్పెక్టివ్గా ఈ క్లాజ్ని అమలుపరిచారు. అమలుపరిచినవారి మీద బాధ్యత ఎవరు తీసుకుంటారు. మేము ఏ భయాన్ని వ్యక్తపరచామో ఆ భయం యదార్థం అయ్యేటట్లు జరుగుతున్నప్పుడు, మంత్రిగారు, మిగతా అధికారులు, ఈ విధంగా చేయవలసిన పరిస్థితి వచ్చింది.

ఆ రోజున మేము తెలియచేసిన అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ తీసుకుంటామని మళ్లీ అధ్యాపకుల చేత ఆందోళన చేయించి కోర్ట్లో కేసు వేయించి మళ్లీ ఆనాడు ఏమనుకున్నామో అదే పద్ధతికి ఈ రోజు ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ని అమలుచేస్తామని చట్టాన్ని సమర్ధించి మా ముందు పెడితే ఏ విధంగా అది భావ్యంగా ఉంటుందో సమాధానం చెప్పాలి. ఆనాడు గంట సేపు దీని మీద మాట్లాడాము. మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెట్రాస్పెక్టివ్ చేయము, ప్రాస్పెక్టివ్ చేస్తామని అన్నారు. ఆ ప్రాస్పెక్టివ్అనే పదాన్ని చట్టంలో ఎందుకు ఇన్క్లూడ్ చేయాలంటే మీరు భయపడవలసిన అవసరం లేదు మేము సరయిన చర్య తీసుకొని చేస్తామన్న హామీ ఎందుకు విఫలం అయింది. దీని మీద ఆలోచించాలని కోరుతున్నాను. ఇకముందు ఇటువంటి తప్పులు జరగకుండా సభ్యులు ఏదయినా సూచనలు చేసినప్పుడు, అది పది మంది మంచి కోసం చెప్పే విషయాలు, సభలోఎందుకు అభిప్రాయాలు చెబుతున్నారు, ఎందుకు భయాన్ని వ్యక్తపరుస్తున్నారు, అధికారులు ఏ విధంగా మిస్ఇంటర్ప్రేట్ చేసే అవకాశం ఉందిఅని చెప్పినా సభ్యుల అభిప్రాయాలను తీసుకోలేదు. ఇకముందు అయినా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. చట్టాన్ని విశ్లేషించి వారి చేతుల్లో అధికారం తీసుకునే విధంగా అధికారుల చేతుల్లో ఆ చట్టాన్ని నెట్టే పరిస్థితి నుండి రాష్ట్రాన్ని రక్షించాలని మరొకసారి మనవిచేస్తూ, ఈ బిల్లును సమర్ధిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: గౌరవసభ్యులు అనేక విషయాలు చెప్పారు. తమద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, క్రితంసారి చెప్పడం జరిగింది. మంత్రిగారి పోర్ట్ఫోలియో ఈమధ్యకాలంలో మారింది. అప్పుడు ఓటింగ్ కూడా పెట్టించాము. చర్చించమన్నాము, లేదు, మొత్తం మూజువాణి ఓటుతో చేస్తామన్నారు. ఇలా అవ్వదు అంటే వినిపించుకున్నవారు లేరు.
సా.6.20

గతంలో ఉన్న మంత్రి శ్రీహరి గారితో నేను చాలా చెప్పిచూశాను. అయ్యా, ఇది రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్ అంటే, నెల నెలా పంతుళ్లకొచ్చే జీతం రాకపోతే, ఇల్లు, గుడిసే అమ్మే పరిస్థితి వస్తుంది. ఆ విధంగా చేయవద్దంటే, ఆనాడు మంత్రి గారు ఆచరణ పూర్వకంగా చేసి చూపుతామని అన్నారు. మన విధాన సభ రూపొందించే విధానల వల్ల, మనకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు భంగం కలుగరాదు. కానీ, ఇవి మర్చేపోయి, అపోజిషన్ పార్టీల వారు చెప్పే మాటల్ని, ఎందుకు వినాలన్న ధోరణిలో ప్రభుత్వం ఉంది. ఈ

విధానాన్ని వారు మార్చుకోవాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఉన్న మంత్రి గారు సౌమ్యుడు. ఆయనకు పేద వారి ఆకలి బాధ గురించి తెలుసు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ కి పాఠశాలు, కళాశాలల్లో ఉన్న టీచర్లు, లెక్చరర్ల పరిస్థితి గురించి ఆలోచిస్తే, వారికి మూడు నెలలకు ఒక పర్యాయము జీతాలు వస్తున్నాయి. మార్కెటులో ఏవేని సరుకులు కొని మూడు నెలల తరువాత ఇస్తామంటే వ్యాపారస్థులు ఊరుకొంటారా ? మీరు నాలెడ్జ్ సొసైటీని తయారు చేస్తామంటున్నారు. మరి ఈ విధంగా చేస్తామంటే ఎట్లా ? నెల, నెల జీతాలు ఇవ్వడానికి గాను మీ ప్రయత్నం మీరు చేయండి. అలా ఇవ్వడం వల్ల వచ్చే నష్టమేమీ లేదు. ఎయిడ్ రానటవంటి స్కూల్స్ చాలా ఉన్నాయి. వాటిని మీరు తీసుకోడానికి ప్రయత్నం చేయండి. క్రొత్త వాటిని మీరు ఎట్లాగూ ఎస్టాబ్లిష్ చేయలేరు. వీటిని తీసుకోవడంలో తప్పు లేదు.

ఉపాధ్యాయులకు మీరిచ్చే వేతనాలు, నెల నెలా ట్రెజరీ ద్వారా ఇచ్చేట్లు చర్యలు తీసుకోండి. ఈ విషయాన్ని తప్పక పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను. మేనేజ్ మెంట్ ద్వారా ఇస్తే ఏమౌతోందో పరిశీలించండి. నిన్న ఒక క్రిష్టియన్ మైనారిటీ సోదరుడు ఏదీ తీసుకోకుండా ఉన్నాడు. ఇది ఏదో రకంగా వచ్చే ఫెస్టివల్ అడ్వాన్స్ కాదు. ఆ రకంగా ఎంతో మంది ఉన్నారు. మీరు అర్ధం చేసుకోండి. దీనిని సవరించాలి. ఇప్పటికైనా కోర్టు అక్షంతలు వేసినందుకైనా ఒప్పుకొన్నందుకు మేము దీనిని సమర్థిస్తున్నాము. ఉపాధ్యాయులకు మీరిచ్చే వేతనాలు నెల నెలా ట్రెజరీ ద్వారా ఇచ్చేట్లు చర్యలు తీసుకోవాలని మరోమారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.డి. శివరామ్ :- అధ్యక్షా, చాలా కష్టాల్లో ఉన్న టీచర్లను ఆదుకోడానికి, ఉన్న గందరగోళాన్ని నివారించడానికి, ప్రభుత్వం తీసుకు వస్తున్న ఈ అమెండ్‌మెంట్‌ని నేను మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను. నర్సింహయ్య గారు ఇతర సభ్యులు ఏవేవో విమర్శలు చేశారు. కానీ అమెండ్‌మెంట్ చదివి మాట్లాడితే బాగుండేది. మిగతా విషయాలు బయటైనా మాట్లడవచ్చు. ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకుల, హై కోర్టు, ఇతరుల సలహాల మేరకు ఉపాధ్యాయుల కష్టాలను తగ్గించడానికి ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్. ప్రాస్పెక్టీవా, రెట్రాస్పెక్టీవా అన్న అమెండ్‌మెంట్. దీంట్లో ఎక్కువగా ఆర్గ్యుమెంట్స్‌కి తావు లేదు. ఉపాధ్యాయుల సర్వీస్ కండీషన్స్‌ని ఇంకా చాలా బాగా చేయాలని కోరుతున్నాను. ఈ అమెండ్‌మెంట్‌ని నేను మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సపోర్టు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో తీసుకొన్నప్పుడు,కొంత అక్రమంగా జరిగింది. దానిని సరి చేయాలనే చేసి ఉండవచ్చు. అయినప్పటికీ, గౌరవ మంత్రిగారు ఇక్కడ చెప్పినట్లు, ఇచ్చిన అస్యూరెన్స్‌కి అనుగుణంగా ఎవరి వద్ద నుండి కలక్ట్ చేయలేదు. సెట్‌రైట్ చేయాలనే అమెండ్‌మెంట్ చేశారు. అయినా, ప్రాక్టికల్‌గా వచ్చిన ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని చేశాము. కోర్టుకి వెళ్లినప్పుడు కోర్టు ఏమీ అక్షంతలు వేయలేదు. జె.ఎ.సి. ఇతర యూనియన్స్ నుండి వచ్చిన రిక్వెస్ట్, రిప్రజంటేషన్స్‌పై సబ్ కమిటిలో చర్చించి తీసుకొన్న నిర్ణయం ప్రకారము దీనిని రెట్రాస్పెక్టీవ్ నుంచి మార్చడం జరుగుతోంది. సభ్యులందరూ ఈ అమెండ్‌మెంట్‌ని అభినందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నోముల నర్సింహయ్య గారు ఉపాధ్యాయుల జీతాలను ట్రెజరీ ద్వారా చెల్లించాలని చెప్పారు. దాంట్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని సరిచేయడానికి, మరియు నెల నెల జీతాలు ఇవ్వడానికి తగు చర్యలు చేపడతాము. ఎయిడెడ్ స్కూల్స్‌లో విద్యాప్రమాణాలు పెంచాలని అనుకొంటున్నాము కాబట్టి దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

> "That the Andhra Pradesh Private Aided Educational Staff (Regulation of Pay) (Amendment) Bill, 2001 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clauses 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."
(Pause)

The motion was adopted and Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI MANDAVA VENKATESWARA RAO: Sir, I beg to move:

" That the Andhra Pradesh Private Aided Educational Staff (Regulation of Pay) (Amendment) Bill, 2001 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Private Aided Educational Staff (Regulation of Pay) (Amendment) Bill, 2001 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము
## 2001, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపుపన్ను (సవరణ) ఆర్డినెన్సు (ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు నెం .9/2001)

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh General Sales Tax (Amendment) Ordinance, 2001 (A.P. Ordinance No.9 of 2001) promulgated by the Governor on 30th November, 2001."

CHAIRMAN: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు
## 6. 2001, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపుపన్ను (రెండవ సవరణ) బిల్లు

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2001 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Discussion.

సా.6.30

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి :- అధ్యక్షా, సేల్సు టాక్సు బిల్లు తేవాలన్నది టర్నోవరు పైన. యాక్చ్యువల్‌గా రాజగోపాలాచారి గారు ఆ రోజులలో రెండు ముఖ్యమైన విషయాలు చెప్పారు. అయ్యా, వందమంది తప్పించుకున్నా ఫరవా లేదు కానీ, ఒక్క నిరపరాధికి శిక్ష పడకూడదు అని. అదే విధంగా ఆ రోజులలో టాక్సు ఏదయితే ప్రజలపై రుద్దకూడదని చట్టాలను తెచ్చేరో, ఆ సమయంలో వాటిని సక్రమంగా తీసుకురాకపోతే ఆ చట్టాలే కరప్షనుకు దారి తీస్తాయన్న విషయం చెప్పిన ఆ మహానుభావుడు ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని సారా ఉండకూడదని ,ఒక శాతం సేల్సు టాక్సు విధించుకొని ప్రభుత్వాలు రన్ చేసుకునే విధంగా కార్యక్రమాల రూపంగా తీసుకువచ్చినట్లయితే బాగుండేది.

ఈ రోజు 10 శాతం సిక్ ఇండస్ట్రీస్‌కు మనం రాయితీ ఇస్తూ మళ్లీ రూ.40 లక్షలకు పైగా టర్నోవరు ఉన్న వాళ్లపై 2 శాతం టాక్సు విధిస్తామని చట్టం తెచ్చారు. అయినా సిక్ ఇండస్ట్రీకి ఎవరు సర్టిఫికేటు యివ్వాలన్నది సమగ్రంగా తెలపాలి.

దీనిలో చార్టెడ్ అకౌంటెంట్ వాళ్లు యిచ్చిన సర్టిఫికెట్ వున్నట్లయితే రూ. 40 లక్షలు టర్నోవరువున్నా సేల్స్ టాక్స్ రెండు శాతం వేయవచ్చు అన్నారు. కానీ దాని కన్నా కూడా ఈ రోజు ప్రైవేటు ఏజన్సీలలో అయితేనేమి, లేక బ్యాంకులలో అయితేనేమి మనం అప్రూవ్డ్ అడ్వకేట్స్‌ను, ఇంజనీర్స్‌ను గానీ ఏ విధంగా అయితే మనం తీసుకుంటామో, అదే విధంగా వారిని ఇన్వాల్వ్ చేసి ఆ విధంగా అప్రూవ్డ్ చార్టెడ్ అకౌంటెంట్‌ను తీసుకు రావలసిన అవసరం వుందన్నారు. దయచేసి దీని వల్ల ప్రజలకు భారం పడుతోంది కాబట్టి ఈ చట్టంలో మార్పులు తెచ్చి బిల్లును తీసుకు రావలసిందిగా కోరుతూ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ సేల్స్ టాక్స్ యాక్ట్‌కి కొన్ని సవరణలు సభ ముందుకు తెచ్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలన్న ఉద్దేశ్యం ఇందులో వుంది. ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఇందులో వున్న లొసుగులను సరిచేయడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని ఏ విధంగా పెంచాలన్న విషయాలపై అధ్యయన బృందాలను ఇతర రాష్ట్రాలకు , మిగతా ప్రాంతాలకు పంపించి వారు సమర్పించే నివేదికల ఆధారంగా మేము కొన్ని సవరణలు తెస్తున్నామని మన ముందు ప్రతిపాదన పెట్టారు. ఇందులో అయిదు అంశాలు ఉన్నాయి.

ఒకటి తమిళనాడు రాష్ట్రంలో ఒక విధానం వుంది. ఆ విధానాన్ని కూడా మన రాష్ట్రంలో ప్రవేశపెడితే బాగుంటుందని వారు చెప్పారు. కాబట్టి పెట్రోలియం ఉత్పత్తులపై రెండు శాతం , మోటారు వాహనాలపై ఒక శాతం చొప్పున టర్నోవర్‌పై పన్ను విధిస్తాము. అలా విధించిన పన్ను తమిళనాడు రాష్ట్రంలో వినియోగదారుల మీద రద్దు అంటూ జాగ్రత్త పడ్డారు. కాబట్టి వినియోగదారుల కష్ట నష్టాలను దృష్టిలో ఉంచుకుని ఏ విధంగా మన రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచడం కొరకు ఈ ఒక శాతం , రెండు శాతం టర్నోవర్ పన్ను తెస్తున్నారు? ఈ టర్నోవరు టాక్స్ విధించడం ద్వారా రాష్ట్రంలో వినియోగదారుని యొక్క హక్కులని

ఏ విధంగా పరిరక్షిస్తారు? అలా పరిరక్షించడాని ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? మా వినియోగదారులకు భారం కాకూడదని ఆర్డర్స్ పాస్ చేసినా క్రియాత్మకంగా అవి అమలు చేయగలరా? అమలు జరిగేందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో అది ఇందులో స్పష్టంగా లేదు. మంత్రి గారు దానిని తమ సమాధానంలో వినియోగదారుల పరిరక్షణ ఏ విధంగా జరుగుతోందో తెలియ చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

రెండవది, సరైన కారణాలు లేకుండా డీలర్‌లు.......

(అంతరాయం )

అధ్యక్షా, సభలో ఈ విధంగా వుంటే మాట్లాడటం చాలా కష్టం . దయచేసి ఎవరయినా మాట్లాడుకునే వారుంటే బయటకు వెళ్లి మాట్లాడితే, సభలో వున్న వారు వింటే బాగుంటుంది. స్ట్రెంగ్త్ బాగానే వుంది. ఫుల్‌గా వున్నారు. శ్రద్ధ చాలా తక్కువగా ఉంది.

అధ్యక్షా, వాణిజ్య పన్నుల వసూలు విషయంలో తగాదాలు ఎక్కువగా ఉంటున్నాయి. లిటిగేషన్స్ ఎక్కువగా వుంటున్నాయి. ఇటువంటి లిటిగేషన్స్ ద్వారా అప్పీలుకు వెళ్తే ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి అప్పీలుకు వెళ్లే వాళ్లు అప్పిలేట్ ట్రిబ్యునల్ అప్పీలుకు అనుమతించే ముందు, వారి యొక్క టాక్స్ డిమాండ్‌లో కొంత శాతాన్ని చెల్లించి, అప్పీలుకు వెళ్లే షరతును విధించాలని ప్రతిపాదించడం జరుగుతుందని సవరణలో తెలిపారు. నేను మంత్రి గారికి తెలిపేది సవరణ అప్పీలు కనుక ఎలవ్ చేయాలంటే కొంత శాతం అని ఆర్బిటరీగా వదలితే చాలా ప్రమాదం వుంది. ఈ శాతాన్ని కూడా చట్టం సవరణలో ప్రతిపాదించాలి. 10 శాతం చెల్లించాలా, 20 శాతమా, 25 శాతమా అన్న దానిని సవరణ చట్టంలో ప్రతిపాదించాలి. చట్టంలో లేకపోతే ఇందాక నేను చెప్పినట్లు మీరు వేగ్‌గా వదలి వేస్తే అధికారులు ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఇంటర్‌ప్రెట్ చేసి కొంతమందిని 90 శాతం కట్టమని, కొంతమందిని 10 శాతం కట్టమని ఆవిధంగా ఆర్బిట్రేట్‌గా వుండకుండా చర్యలు తీసుకోవాలి.

పన్ను నిర్ధారణ పథకం క్రింద రూ. 10 లక్షలకు తక్కువ టర్నోవర్ వున్న డీలర్స్ ఇబ్బందులు లేకుండా డీమ్డ్ ఎస్సెస్‌మెంట్ స్కీము ఏదయితే వుందో ఆ పథకం బాగా అమలు జరుగుతూ వుంది. కాబట్టి మేము ఈ పథకాన్ని రూ. 20 లక్షలకు తక్కువగా టర్నోవర్ డీలర్లకు విస్తరింపచేస్తామని సవరణ ప్రతిపాదించారు. అది హర్షదాయకం. నా సూచన ఏమంటే ఈ రూ.20 లక్షలు ఒకప్పటి ధరల ప్రకారం వుంది. ఈ నాడు గతంలో రూ. 10 ధర వున్న వస్తువు ఇప్పుడు 30 లేక 40 రూపాయల ధర కలిగి వున్నాయి. ఆ విధంగా ధరలు పెరిగాయి. కాబట్టి ఈ రూ. 10 లక్షల టర్నోవర్ దానికి డీమ్డ్ ఎస్టిమేట్ పథకం బాగా పనిచేస్తుందని నా అభిప్రాయం . కనుక దీనిని రూ. 40 లక్షలు, రూ.50 లక్షల టర్నోవరు వరకూ పెంచినా ఏ విధంగానూ ఇబ్బంది వుండదు. చాలా సులభతరమయిన పద్ధతిలో పన్నులు వసూలు చేసుకోవచ్చునని మనవి చేస్తున్నాను.

స్టేట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ బోర్డ్‌లో తేదీ. 20.08.2001 న 32 వ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. ఖాయిలా పడిన పరిశ్రమలు, వాటిని పునరుద్ధరించడానికి, బకాయిలు పడిన అమ్మకం పన్ను యొక్క చెల్లింపుల మీద 10 శాతం మాత్రమే వడ్డీ, ఆ వడ్డీ తక్కువని, దానిని అమలు చేయడానికి సవరణలు చేస్తున్నాం అన్నారు. ఇది చాలా సీరియస్‌గా ఆలోచించాలి. ఖాయిలా పడిన సిక్ ఇండస్ట్రీస్ ఈ రోజు పునరుద్ధరించబడి ఉత్పత్తి ప్రారంభించినట్లయితే, ఉత్పత్తికి ఉపయోగించే ముడి పదార్థాల మీద మనకు ఎక్కువ అమ్మకం పన్ను, రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం వస్తుంది.

రా. 6.40

అధ్యక్షా, అది ఉత్పతి చేసే అమ్మకం మీద కూడా మనకు సేల్సుట్యాక్సీ చాలా వస్తుంది. ఈ రోజు రాష్ట్రంలో అనేక పరిశ్రమలు మూతపడి పడి ఇబ్బంది పాలు అయిన విషయం . మనం అది గమనిస్తున్నాము. రాష్ట్రంలో మూతపడినటువంటి పరిశ్రమలు అన్నీటిని కూడా తెరిపించి నడిపించగల్గి నట్లయితే వాటి యొక్క కార్యకలాపాలు అధికమై ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. కాబట్టి నాయొక్క సూచన సిక్క్ ఇండస్ట్రీస్‌ను పున రుద్ధరించినప్పుడు ఈ యొక్క అమ్మకం పన్ను మీద మీరు విధించే వడ్డీనీ పూర్తిగా రాయితిగా ఇవ్వవలసిన అవసరం ఉంది మనవిచేస్తున్నాను. రాయితీ వచ్చినప్పుడు కూడా అది నిజంగా పునరుద్ధరింపబడినట్లయితే దానియొక్క పునహ కార్యకలాపాల వలన రాష్ట్ర ప్రభుత్వానికి చాలా బ్రహ్మాండమైన ఆదాయం వస్తుంది. కాబట్టి రాబోయేటటువంటి ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని పునరిద్ధరించడానికి కావలసినటువంటి ఒక చిన్న సదుపాయం సేల్సు ట్యాక్సీ లేకుండా వడ్డీని విధించకుండా చేసినట్లయితే ఎక్కువ మూతపడిన పరిశ్రమలు తెరవడానికి అవకాశాలు కల్గుతాయి కాబట్టి దీనిని ఆలోచించవలసిందిగా కోరుతునాను. అట్లాగే కొబ్బరికురిడి వ్యాపారస్థులకు వెసులుబాటు కల్పించారు. ఈయొక్క కొబ్బరి కురిడి వ్యాపారులు మీద మొదటి కొనుగోలు మీద పన్ను మార్చి చివరి కొనుగోలుకు మార్చడంవలన తప్పనిసరిగా కొబ్బరి వ్యాపారస్థులకు ఉపయోగం జరుగుతుంది. ఈ యొక్క సవరణను మనస్పూర్తిగా సమర్ధిస్తున్నాను. నేను ప్రతిపాదించిన ఈ సూచనలను గౌరవ మంత్రిగారు సానుకూలంగా స్పందించి ఇటువంటి సవరణ తీసుకురావడం ద్వారా ఈ చట్ట సవరణకు ఆమోదిస్తారని నేను ఆశిస్తూ ఈయొక్క చట్ట సవరణను సమర్ధిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య:అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యం కనుక పరిశీలనచేస్తే ఇది పూర్తిగా పేద వారిని ఏ రూపంగానైనా ఎట్లా అయినా చేయవచ్చు వారికి ఏరకమైనటువంటి కోర్టును అడ్డం పెట్టుకొని ప్రభుత్వం వేస్తున్నటువంటి పన్నును ఎవాయిడ్ చేయలేడు. దీనికి సంబంధించి ఉద్దేశాలు, కారణాలు అనే దాంట్లో నాలుగవ పేరాలో ఇది ఎంత హాస్యాస్పదంగా ఉంది అంటే సంవత్సరానికి రూ.10 లక్షలకు తక్కువ టర్నోవరు కలిగిన డీలర్ల విషయంలో అనుసరిస్తున్న పన్ను నిర్ధారణ పథకం సక్రమంగా పనిచేస్తున్నందువల్ల రూ.20 లక్షలకు తక్కువ టర్నోవరు కలిగిన డీలర్లకు కూడా ఈ పథకాన్ని విస్తరిపంజేయాలని ఇపుడు ప్రతిపాదించడం జరిగింది. ఈ ప్రతిపాదన వల్ల పన్ను నిర్ధారణ పని త్వరితంగా జరుగుతుంది మరియు బకాయిపడిన పన్ను నిర్ధారణ పని కూడా చాలావరకు తగ్గిపోతుంది. అసలు ఈ ప్రభుత్వాన్ని ప్రత్యేకించి పన్నులకు సంబంధించి నడిపించేది ప్రభుత్వమా, ట్రేడర్సు నడిపిస్తున్నారా? ట్రేడర్సు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారా? ఒక విషయం గమనించాలి, 10 లక్షల రూపాయలు టర్నోవర్ డీలరుకు ఏది అయితే వర్తింప చేస్తున్నామో 20 లక్షల లోపు టర్నోవర్ ఉన్న వారు కావాలని అంటున్నారు. ఈ పన్ను ఎగవేసేటటువంటి పెద్దలు డబ్బు చెల్లించ లేకనా ఏదో రకంగా ఇబ్బంది ఉండి కాదు. ఈ ప్రభుత్వాన్ని ఎట్లా మోసం చేయాలి, ఏ రకంగా డబ్బు సంపాదించాలి , బ్లాక్‌మనీ కుప్పలు, కుప్పలు పెట్టాలి అనే ఆలోచనలో ఉన్నారు తప్ప మరొకటి కాదు.
ఈ బిల్లులో ఉన్నటువంటి ఆంతర్యమే అది. ఈ రోజు 20 లక్షల రూపాయలు టర్నోవర్ చేస్తామని చెప్పి ఇప్పటికే వేల కోట్ల రూపాయాలు కమర్షియల్ ట్యాక్స్‌కి రాకుండా వుంటే, మనం గతంలో ఈ హౌస్‌లో చ ర్చించాము ఏమి చర్యలు తీసుకున్నారు అండీ. ఏమిలేని గోచి మిగిలిన అటువంటి రైతు ఆత్మహత్య చేసుకుంటూవుంటే విద్యుచ్ఛక్తి చార్జీలతో సహా వాళ్ల గోళ్లు ఊడగొట్టి వసూలు చేస్తున్నారు. వారి మీద మాత్రం ప్రభుత్వం ఏరకమైనటువంటి ఒత్తిడి తేవడానికి చేతకాదు. ఇది ఒక్కటి గమనించాలి. కుక్క తోకను ఊపుతుంది కాని ఇక్కడ మాత్రం తోకే కుక్కను ఊపుతుంది . ట్రేడర్సు ఈ రకమైనటువంటి పరిస్థితికి వచ్చారు. ప్రభుత్వం వారి కోసం ఇంత ఈల్డు అయిన తరువాత, వాటిని నాశనం చేసిన తరువాత ఈ రకమైన బిల్లు ప్రజల కొరకు తెచ్చామని అంటే ప్రజలు మిమ్ములను హర్షిస్తారు అంటే పొరపాటు. ప్రభుత్వం ఆలోచిస్తునట్టు ప్రజలు ట్రెడర్స్ దుర్నీతినిఎదుర్కోవాలి. ఇదే రకమైన పద్ధతుల్లో ప్రజల దగ్గర నుంచి పరోక్షంగా ఈ టర్నోవర్ మీద ట్రేడర్సు పన్ను ఎవరైతే ఎగగొట్టినారో వారు వసూలు చేసుకోలేదా? ఒకసారి పరిశీలించుకుంటే వసూలు చేసుకున్నారు. కాని మనకు వచ్చే దగ్గర మాత్రం రాకుండా పోయింది. ఈ విషయాన్ని మాత్రం ఆలోచించకుండా కొన్ని ఎలుకలు ఉన్నాయని చెప్పి ఆ ఎలుకలను వెళ్లగొట్టడానికి చేతకాక ఇల్లునే తగలుపెడదామనే గొప్పవారుగా తయారు అవుతున్నారు. ఈ రకమైన రాయితీలు ఇవ్వడంవలన

ఎంతోఉపయోగం జరుగుతుంది, టర్నోవర్ ట్యాక్స్ వస్తుంది అమ్మకం పన్ను బాగా కట్టలుకట్టలుగా పెరుగుతాయి అంటే ఇవ్వరు. ఇంకా లొసుగులు ఏమైనా ఉన్నాయని ఆలోచిస్తారు. దెఆర్ వెరీఇంటల్‌జంట్, ఈ చట్టంలో ఎక్కడెక్కడ ఏరకమైన లాభం తీసుకోవాలో ఆ రకంగా మిస్‌ఇంటర్‌ప్రిట్‌చేసి వాళ్ల డబ్బు ప్రోగు చేసుకొని మనకు వచ్చే డబ్బు ఎవాయిడ్ చేసి ఆ డబ్బును ఇవ్వకుండా , ప్రభుత్వం మాత్రం మాకు వచ్చేటటువంటి ముందు లాబాన్ని చూసుకొని పేద వాని మీద భారం వేసేదానికి ఉద్దేశించిన ఈ బిల్లు,ఈ బిల్లు పేద ప్రజలకు మోయరాని భారం వేసి , వాళ్ల మీద దోపిడి జరుగుతున్న పరోక్షంగా పెద్దలకు మాత్రం వీర బోజ్యంలాగా, పాల మీగడలాగా తినడానికి ఉపయోగపడుతుంది. ఈ బిల్లును డ్రాప్ చేసుకోకుంటే ప్రభుత్వా న్ని ప్రజలు క్షమించరని ఇది ఆలోచించాలని తమరి ద్వారా ఈ బిల్లును డ్రాప్ చేసుకోమని కోరుతున్నాను.

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి (పరుచూరు) :అధ్యక్షా , ఈ రోజు ప్రవేశపెట్టిన బిల్లు ఇంతకు ముందుఉన్న వాటికి ఎమెండ్‌మెంటు మాత్రం 5ఎ ఎమెండుమెంటులో బేసిక్ రేటుపన్ను చెల్లించని సెకండ్ సేల్సు వాళ్లు మాత్రమే ఒక శాతం టిఒటి ఉండదు. ఇప్పుడు మొదటి సేల్సు క్రింద అది మార్చడం జరిగింది. దీనివల్ల మనకు పెట్రోల్ కంపెనీస్ కోటా 2 శాతం, మోటారు వాహనాలు ఒక శాతం టిఒటి చెల్లిస్తున్నారు. కొత్త టిఒటి వ్యాపారస్థులు వాళ్ల లాభం నుంచే చెల్లించాలి కాని కన్స్యూమర్ మీద రుద్దడానికి వీలులేదు. ఆ విధంగా వాళ్లు పాస్‌ఆన్ చేస్తే పెనాల్టీ విధించడం కూడా ఉంటుంది. అందువల్ల ఇది ప్రజలకు భారం కాకుండా ఉండే బిల్లు. ఈ బిల్లు వల్ల సుమారు 20 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం వుంది. ఇటువంటి చట్టం తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో ఇప్పటికే అములులో ఉన్నాయి. అదే విధంగా ఆడిట్ ఇంతకుముందు 40 లక్షల రూపాయలు టర్నోవర్ మీద ఆడిట్ సర్టిఫికెట్ ద్వారా అసెసెమెంటు సమర్పించవచ్చునని మనం ఇదివరకే పెట్టడం జరిగింది. దీనిని హైకోర్టు అప్‌హోల్డు చేసింది. ఈ చట్టం ద్వారా ఫైలు చేయాలి చేయని వాళ్లకి పెనాల్టీ విదించే అవకాశం ఈ చట్టం ద్వారా తీసుకురావడం జరిగింది. ఆడిట్ సక్రమంగా చేయడంవల్ల పనిభారం తగ్గి త్వరగా ఎసెస్‌మెంటు చేయించుకొడానికి వీలౌతుంది. అట్లాగే సెల్ఫ్ ఎసెస్‌మెంటు క్రింద ఎఎ9 రిటర్న్ టర్నోవర్ లిమిట్ 10 లక్షల రూపాయల వరకు మనం టర్నోవర్ పెట్టడం జరిగింది. చిన్న వ్యాపారస్థులకు చాలా సులువుగా ఉండడంవల్ల సక్రమంగా వసూలు జరుగుతున్నందువల్ల దానిని ఇప్పుడు 20 లక్షల రూపాయలు పెంచాలని ప్రభుత్వం ఆలోచించడం మంచి సూచన. ఇప్పుడు 20 లక్షల రూపాయలు చేస్తున్నాము కాని కర్నాటక ఇప్పటికే 40లక్షల రూపాయలు టర్నోవర్ వున్నది. సిక్ ఇండస్ట్రీక్ కూడా మన రాష్ట్రంలో 36శాతం వడ్డీ రేటు చెల్లించాలని వుంది. అంత వడ్డీ రేటు ఎవరికి లేదు. సిక్క్ ఇండస్ట్రీస్ ఇంకా సిక్ అయ్యే అవకాశం ఉన్నది. వాళ్లు కోలుకొనే అవకాశం లేనందువల్ల ఇప్పుడు దానిని 10 శాతానికి తగ్గించడానికి ప్రభుత్వ ఈ బిల్లు పెట్టడం చాలా మంచి సూచన.
సా.6.50

సిక్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయటానికి ఇది ఎంతో సహాయకారిగా ఉంటుందని ఆశిస్తున్నాను. ప్రతిదానికి అప్పీలుకు వెళ్లటాన్ని నిరోధించేందుకు కొంత శాతం పన్నును ముందుగా చెల్లించాలనే షరతు విధించవలెనని ప్రతిపాదించటం మంచిది. ప్రతిఒక్కరూ అప్పీలుకు వెళ్లకుండా అక్కడే సెటిల్ చేయటానికి వీలుంటుంది. ప్రజలకు ఇబ్బందికలుగని ఇటువంటి మంచి బిల్లును మనస్పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విలువగల సజెషన్స్ అందచేశారు. వేణుగోపాలరెడ్డిగారు, నర్సింహయ్యగారు, పద్మావతిగారు మాట్లాడారు. ప్రథమంగా ఈ ఎమెండ్‌మెంట్‌వల్ల ప్రజలపైన కించిత్తు కూడా భారంపడదని తెలియచేస్తున్నాను. అటువంటి అంశమేదీ ఇందులో లేదని మొదట క్లియర్‌గా చెప్పదలచుకున్నాను. ఎటువంటి భారం కూడా ప్రజల మీద డైరెక్ట్‌గా పడదు, ఇన్‌డైరెక్ట్‌గా పడదు. నర్సింహయ్యగారు చాలా భయపడుతున్నారు, చాలా ఆవేదన వెలిబుచ్చారు. ప్రజలపై భారంపడుతుందని, పెద్దవారికి ఉపయోగపడుతుందని, 'వీరభోజ్యం' అని అన్నారు. ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం దానికి రివర్స్. సెల్ఫ్ అసెస్‌మెంట్ లిమిట్‌ను రూ.10 లక్షలనుండి రూ.20 లక్షలకు పెంచింది వారిని తప్పించటానికి కాదు, వారిని

నియంత్రించటం కోసమేనని మనవిచేస్తున్నాను. వారికి రాయితీలు ఇవ్వలేదు, వారిపైన నియంత్రణ పెట్టటం జరిగింది, వారిపైన బాధ్యత పెట్టటం జరిగింది. ఇందులో ఒక్క పైసా కూడా వారికి రాయితీ ఇవ్వటం జరగలేదు.

తమిళనాడులో కోటి రూపాయల వరకు పెంచారు. ఇది చిన్న వర్తకులకు సంబంధించింది, పెద్ద వర్తకులకు ఇది వర్తించదు. నర్సింహయ్యగారు చెప్పే ముఖ్యమైన చిన్నచిన్న వర్తకులు ఎవరైతే ఉన్నారో వారిమీద నమ్మకంతో సెల్ఫ్ అసెస్‌మెంట్‌కు సంబంధించింది తప్ప ఇందులో రాయితీలు, పన్నులు ఏవీ లేవు. సుమారు రూ.10 లక్షల లోపు అసెసీస్ సుమారు రెండు లక్షలకు పైగా ఉన్నారు. అనవసరంగా శాఖాపరమైన ఇబ్బందులు నివారించడం కోసం, వ్యాపారస్తులను మాటిమాటికీ పుస్తకాలు పట్టుకుని రమ్మనడం తొలగించటానికి తప్ప మరొకటి కాదు. అందుకొరకు ఈ లిమిట్‌ను రూ.20 లక్షలకు పెంచటం జరిగింది. అదేవిధంగా ఇతర రాష్ట్రాలలో చూస్తే తమిళనాడులో కోటి రూపాయలవరకు ఈ లిమిట్ ఉన్నది. రూ.40 లక్షల వరకు కొన్ని రాష్ట్రాల్లో ఉన్నది. అనవసరమైన పనిభారాన్ని తగ్గించటానికే ఈవిధంగా చేయటం జరిగింది. ఒకవేళ పొరపాటు ఉన్నప్పుడు చక్కదిద్దటానికి ఎప్పటికైనా అధికారం ఉంటుంది. ఇందులో రాయితీలు ఏవీ లేవనే విషయాన్ని స్పష్టంగా తెలియచేస్తున్నాను. రూ.20 లక్షలు పెంచినప్పటికీ [illegible]. వేణుగోపాలరెడ్డిగారు టాక్స్ ఆడిట్‌గురించి చెప్పారు. క్వాలిఫైడ్ ఇంజనీర్స్, డాక్టర్స్‌తో వారికి సంబంధించిన పని చేపిస్తే బాగుంటుందని అంటూంటాము. మనం పెట్టిందేమీ క్రొత్తది కాదు. టర్నోవర్ ఎక్కువగా ఉన్న కేసులలో ఛార్టెడ్ ఎకౌంటెంట్‌తో సర్టిఫికెట్ తీసుకుని పంపమని చెప్పాము. క్రమబద్ధీకరించటానికి, పైరవీకారులను తొలగించటానికి ఉద్దేశించింది తప్ప మరొకటి కాదు. ఛార్టెడ్ అకౌంటెంట్ ఇచ్చే సర్టిఫికెట్‌కు విలువ ఉంటుంది. చాలా జాగ్రత్తగా ఎకౌంట్స్ ఆడిట్‌చేసి పంపటంవలన పన్ను ఎగవేత తగ్గుతుంది కాబట్టి ఈ చర్య తీసుకున్నాము. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో, ఐ.టి. డిపార్ట్‌మెంట్‌లో మొదలగుచోట్ల ఈ విధానాన్నే అవలంభిస్తున్నారు.

హరిబాబుగారు చాలా చక్కటి సూచనలు ఇచ్చారు. సిక్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి అమ్మకపు పన్నుపై 10% వడ్డీని విధించటాన్ని వారు ప్రస్తావిస్తూ వీలైతే ఈ వడ్డీని పూర్తిగా తీసివేయాలని సూచించారు. ఇప్పటివరకు 36% ఉన్నదానిని 10%కు తగ్గించాము. అది కూడా బి.ఐ.ఎఫ్.ఆర్.కు వెళ్లినప్పుడు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది తప్ప మరొకవిధంగా కాదు. అడగిన వారికల్లా దీనిని ఇచ్చేట్లు ఉండదని తెలియచేస్తున్నాను. బి.ఐ.ఎఫ్.ఆర్. ప్రొసీజర్ అంతా మీకు తెలిసిందే. దానిగురించి వివరంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంట్లో ఉన్న ముఖ్య విషయాలను ఇప్పటికే తెలియచేయటం జరిగింది. అసెస్‌మెంట్‌గురించి చెప్పారు. ఇష్టం వచ్చినట్లు అప్పీలుకు వెళ్లటంవలన అది కోర్టులలో తేలేప్పటికి చాలా సమయం పడుతుంది మరియు చాలా ప్రభుత్వ డబ్బు నిలిచిపోయే పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఈనాడు సుమారు రూ.503 కోట్లు ఈవిధమైన లిటిగేషన్లలో ఉన్న విషయం మీకు తెలిసిందే. ఇష్టం వచ్చినట్లు అప్పీలు చేయటం, అప్పీలుకు వెళ్లాము కాబట్టి డబ్బు కట్టక్కర్లేదనే ప్రవృత్తిని మాన్పించటం కొరకు అప్పీలుకు వెళ్లేముందు పన్నెండున్నర శాతం డబ్బు కట్టాలని పెట్టాము. [illegible] పే చేస్తే, డిస్‌ప్యూటెడ్ ఎమౌంట్‌లో పన్నెండున్నర శాతం కట్టాలని ఇందులో పొందుపరచటం జరిగింది. అప్పీలుకు వెళ్లేముందు హయ్యర్ ఆఫీసర్‌కు అప్పీలు చేసి, ఎస్.టి.ఎ.టి.కి వెళ్లినప్పటికీ దానిపైన 25%, 50% అని ఒక ఆర్డర్ వేసిన తరువాత డిస్‌ప్యూటెడ్ ఎమౌంట్ విషయమై కోర్టులకు వెళ్లవచ్చునని చెప్పటం జరిగింది. ఇది అమలులోకి వస్తే రూ.503 కోట్లలో సగం డబ్బు అయినా మన ఖజానాలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ చర్యవల్ల కొంత నిబద్ధత వస్తుంది. ఈ బిల్లువల్ల ప్రజలపై ఎటువంటి భారంపడదు. గౌరవసభ్యురాలు పద్మావతిగారు చెప్పినట్లు టర్నోవర్ టాక్స్ పెట్రోల్‌పైన, పెట్రోలియం ప్రొడక్ట్స్‌పైన 2% వేయటం జరుగుతుంది. కాని దానిని వినియోగదారునికి [illegible] చేసే అధికారం ఎవరికీ లేదు. ఒకవేళ డీలర్‌లో ఎవరైనా ఆవిధంగా [illegible] చేస్తే వారికి జరిమాన కూడా వేయటం జరుగుతుంది. ఈ అంశాన్ని ఈ ఎమండ్‌మెంట్‌లోనే పొందుపరచటం జరిగింది. దానిని ఎన్‌ఫోర్స్ చేయటానికి వీలవుతుంది.

శ్రీ కె. హరిబాబు: డీజిల్, పెట్రోల్, మోటారు వాహనాలపై 1% పన్ను విధించటంవల్ల రేట్లు పెరిగే అవకాశం ఉన్నది.

శ్రీ కె. విజయరామారావు: పెట్రోల్ ధర, డీజిల్ ధర, మోటారు వాహనాలపై 1% పన్నును విధించటం జరిగింది. ఆర్డినెన్స్ ఇష్యూ చేసింది 30వ తేదీనాడు. ఈనాటివరకు ఏ మోటారు వెహికిల్ ధర దీనివల్ల పెరగలేదని తెలియచేస్తున్నాను. నావద్ద అన్ని వివరాలు ఉన్నాయి. సభ్యులకు అందచేస్తాను. రేట్లు పెంచిన డీలర్లపై జరిమానా వేసే అధికారం ఉన్నది. అది తేలిగ్గా తెలిసిపోతుంది, పెంచటానికి అవకాశం లేదు. సభ్యుల అన్ని ప్రజలకు ఆన్సర్ చేశాననే అనుకుంటున్నాను. కనుక ప్రోగ్రెసివ్‌గా తీసుకువచ్చిన ఈ ఎమెండ్‌మెంట్‌ను అంగీకరించి దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతున్నాను.

రా.7.00

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారేమో టర్నోవర్ ట్యాక్స్ 2% on petroleum products and 1% on motor vehicles అంటున్నారు. ప్రభుత్వం ఈ ట్యాక్స్‌ను డీలర్స్ దగ్గర నుండి, ట్రేడర్స్ దగ్గర నుండి వసూలు చేస్తాము తప్ప కన్స్యూమర్స్ దగ్గర నుండి వసూలు చేయమని చెబుతున్నారు. But, we are imposing a condition on the trader that it wil not be collected from the consumer. కేవలం ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ఏర్పాటు చేశాము తప్ప దీనివల్లకన్స్యూమర్‌కు ఏవిధంగానూ భారం పడదు అని సెలవిచ్చారు. అధ్యక్షా, ఇది నిజంగా ఆచరణ సాధ్యమని మంత్రి గారు అనుకుంటున్నారా? లేక ప్రజలను ఇంకొకసారి మోసం చేసే కార్యక్రమంలో ఉన్నారా? ఎందుకంటే దీని వల్ల ట్రేడర్‌కు మార్జిన్ పెంచుకోడానికి పూర్తిగా అవకాశాలున్నాయి. ప్రొడ్యూసర్, ట్రేడర్ కలిసి మాట్లాడుకొని వారికొచ్చే మార్జిన్ పెంచుకుంటారు. ఒకవేళ గవర్నమెంటు రూల్ ఇంపోజ్ చేస్తే ఎంట్రీ ట్యాక్స్ సెపరేట్‌గా వేయకుండా మీకు వచ్చే ఎంట్రీ ట్యాక్స్‌లోనే వేయమని చెప్పి ప్రొడ్యూసర్, ట్రేడర్ తను మార్జిన్ పెంచుకుంటారు. అప్పుడు సమస్య ఎక్కడకొస్తుంది? అల్టిమేట్‌గా అది కన్స్యూమర్ మీద పడుతుంది. కాబట్టి ఇది ప్రజలను మోసం చేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ టర్నోవర్ ట్యాక్స్ అనేది ఖచ్చితంగా ఎత్తివేయాలి in the interest of the general public. కనీవినీ ఎరుగని ట్యాక్సులన్నీ కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. మొత్తం దేశంలోని ఏ ఒక్క రాష్ట్రంలోనూ ఇన్ని ట్యాక్సులు లేవు. పోయిన సంవత్సరం జనవరిలో రేషనలైజేషన్ ఆఫ్ ట్యాక్సెస్ జరిగినప్పుడుమిగిలిన రాష్ట్రాలలో వేటిపై ఎక్కువ ట్యాక్సులున్నాయో వాటినన్నిటినీ మన ప్రభుత్వం పెంచింది. కాని మిగిలిన రాష్ట్రాలలోవేటిపై తక్కువ ట్యాక్సులున్నాయో వాటిని మాత్రం తగ్గించలేదు. కాబట్టి The highest taxed State in the country is Andhra Pradesh అని చెబుతూ కనీసం ఈ ఒక్క ట్యాక్స్ అయినా వేయకండని కోరుతున్నాను. లేకపోతే తప్పనిసరిగా ఈ బిల్లును వ్యతిరేకించవలసి వస్తుంది.

SRI BOMMA VENKATESHWAR: Sir, the Hon'ble Minister for Commercial Taxes has given an official amendment to Clause-7. దాని వల్ల ఒక అపాయముంది. ఐ విల్ రీడౌట్ ది కంటెంట్స్. " Provided also that the assessing authority shall refund the said amount of 12 1/2 per cent or 25 per cent or 50 per cent of the difference of the tax assessed by the assessing authority or divisional authority and the tax admitted and paid by the appelant with simple interest calculated at the rate of 18 per cent per annum if the refund is not made within 60 days from the date of receipt of the order passed under Section 19 or 21." అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యులను కోరేదేమంటే సామాన్యంగా బ్యాంకులలో ఇంటరెస్ట్ 12 నుండి 14 శాతం వరకు ఉంటుంది. ఇది పీనల్ ప్రొవిజన్ లాగా ఉంది కాబట్టి 18 శాతం పెట్టారనుకుందాము. దీనికి కన్సర్న్డ్ అసెస్మెంట్ ఆఫీసర్ కాని అప్పిలేట్ అథారిటీ మీద కాని బాధ్యత పెట్టారు. Suppose the Officer intentionally delays payment then it will be a burden on the State Exchequer. 18 per cent rate of interest is not ordinary rate of interest. It is money lender's rate of interest. Suppose the assessee who does not want to take money he will get 18 per cent rate of interest. If he invests his money in a bank he will get maximum 14 per cent simple interest. He will be in the advantageous position to keep his money in the State Exchequer because he can claim 18 per cent interest. Therefore, there is a possibility that the Officer and the trader being colluded. My submission is దీనికి ఆఫీసర్ మీద బాధ్యత పెట్టవలసిన అవసరముంది. ఎందుకంటే స్టేట్ ఎక్స్చెకర్‌లో బడ్జెట్

లేకపోవడం వల్ల రీఫండ్ చేయలేకపోతే దానికి వచ్చే ఇంటరెస్ట్‌ను చెల్లించలేని పరిస్థితిలో 60 రోజులలో పల రీఫండ్ చేయకపోతే అప్పుడు ఆఫీసర్ మీద రెస్పాన్సిబిలిటీ ఫిక్సప్ చేసే విషయం ఆలోచించాలి. ఎందుకంటే దీనివల్ల అధికారులు తమ పవర్స్‌ను దుర్వినియోగం చేసే అవకాశముంది. That too, it is a matter to be dealt with a selected affluent section of the society. It is not an act to be dealt with common man or poor man. It is the affluent man who always manages the bureaucratic system and if the Government gives scope it is definitely misused.

శ్రీ కె.విజయ రామారావుః అధ్యక్షా, గౌ. ప్రతిపక్షనాయకులు శ్రీ రాజశేఖర రెడ్డి గారు ప్రొడ్యూసర్, ట్రేడర్ కలిసి ఎట్లాగూ లాలూచీ అవుతారు. అందువల్ల తిరిగి ఆ భారం కన్స్యూమర్ మీదనే పడుతుందని చెబుతున్నారు. I would like to assure him that it is not possible to do so. అడ్మినిస్టర్డ్ ప్రైస్ ఇంక్రీజ్ చేసుకుంటే అది వేరే సంగతి. బట్.. అది ట్యాక్స్ మూలంగా పెంచడమనేది జరగదు. ఒక ఎగ్జాంపుల్ చెబుతాను అధ్యక్షా, చెన్నైలో ఇది చాలా రోజుల నుండి ఫోర్స్‌లో ఉంది. అక్కడ ఎప్పుడు కూడా ప్రైసెస్ ఎక్కువ చేసినట్లు సమాచారం అందలేదు. ఇక్కడ కూడా నెల రోజుల నుండి ఈ ఆర్డినెన్స్ అమలులో ఉంది. కార్ల ధరల విషయం చెబుతాను. లాన్సర్ అంబాసిడర్ కార్ల ధర విషయంలో ఏమాత్రం డిఫరెన్స్ లేదు. ఆర్డినెన్స్ ఇచ్చిన రోజున్న ధర రు.9,21,158/- ఇప్పుడు కూడా అదే ధర ఉంది. అంబాసిడర్ కారు రు.3,32,679/లు ఈ రోజున కూడా అదే ధర ఉంది. అదేవిధంగా రాహుల్ చేతక్ బజాజ్ చేతక్, బజాజ్ కాలిబర్ ఇవన్నీ కూడా ఏ మాత్రం ధరలు పెరగలేదు. మారుతీ కారు రు.2,10,392/లు అదే ధర ఉంది. ఏ కారు ధర ఒక్క పైసా కూడా పెంచడం జరగలేదు. ఒకవేళ పెరిగిన భారం వినియోగదారులపై మోపితే దానికి పీనల్ ప్రొవిజన్స్ ఉన్నాయి. We will definitely invoke the penal provisions if the price is increased because of this particular amendment. వినియోగదారులపై ఏమాత్రం భారం పడదని I would like to assure the House. ఈ అమెండ్‌మెంట్ మూవ్ చేయడంలో ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ధరల పెరుగుదలలో ఏమైనా బాధ్యత ఉంటే అది ప్రభుత్వం తీసుకోవడానికేనని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకోసారి ప్రభుత్వం అప్పీలు సక్సెస్‌ఫుల్ అయినా అసెస్మెంట్ ఆఫీసర్ల ఆర్డర్స్ తప్పు అని తేలినప్పుడు ముందుగా చెల్లించిన డబ్బును ఇంటరెస్ట్‌తో వాపసు చెల్లించడానికి వీలుంది. అసెస్మెంట్ ఆఫీసర్లు తప్పుడు మోటివ్‌తో అసెస్మెంట్ చేసినా వారిది తప్పు అని తేలినా లేక వారు మిసప్రాప్రియేషన్ చేసినా కొల్యూడ్ అయినా మన దగ్గర పవర్స్ ఉంటాయి కాబట్టి ఆ పవర్స్‌ను ఉపయోగించి తప్పుడు ఆఫీసర్ల మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడానికి, అవసరమైతే వారిని సర్వీసు నుండి రెమూవల్ చేయడానికి వీలుందని మనవి చేస్తున్నాను. కాబట్టి తమ అధికారాలను మిసప్రాప్రియేట్ చేసే దానికి గాని, ట్రేడర్స్‌తో కొల్యూడ్ కావడానికి గాని అవకాశం లేకుండా నివారించడానికి ఉద్దేశించింది ఈ బిల్లు. కాబట్టి I request the Hon'ble Members to pass this Bill.

రా 7.10

శ్రీ డి. నాగేందర్ః సర్, ఈ 49/2001 బిల్లును ఆమోదించాలనుకుంటే కేవలం మంత్రిగారి ముఖం చూసే ఆమోదించవలసి వస్తోంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏవిధంగా పన్నులు వేసిందో, ట్యాక్స్ ఆన్ టర్నోవర్ ఇంప్లిమెంటు చేస్తే ఏవిధంగా కామన్ మేన్ సఫర్ అవుతాడో ఆలోచించవలసిన అవసరం వుందని మా వాళ్లంతా చెప్పారు. పేజి-3, లాస్ట్ పేరాలో 'Every dealer whose turnover is not less than rupees forty lakhs in a year, shall, within such time as may be prescribed, furnish a certificate of audit along with the other statements as my be prescribed duly certified by a Chartered Accountant within the meaning of the Chartered Accountants Act, 1949; and if any dealer who fails to furnish the same shall be liable for penalty of rupees one lakh or an amount equivalent to one-half per cent of the total turnover relating to the relevant assessment year whichever is less" అని వుంది. నేను మీద్వారా మనవి చేసేదేమంటే డీలర్ ఒక ఆడిటర్‌ను మేనేజ్ చేయలేడా? సాధారణంగా మన సొంత వ్యక్తులను ఆడిటర్స్‌గా పెట్టుకుంటాం . ఆడిటర్ సర్టిఫికేట్‌ను ఆధారంగా చేసుకుని ట్యాక్స్ వేస్తామని చెబుతున్నారు, డీలర్ తన ఆడిటర్‌ను కన్విన్స్ చేయలేడంటే, ఇక దాన్ని మీరే అర్థం చేసుకోవాలి. ఎందుకంటే In fact, you are bureaucrat for quite a long time. అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి మేము విషయంలో చెబుతున్నాం, మీరు చేసే ప్రతి పని వల్ల

సామాన్య ప్రజల మీద భారం పడకుండా చూసే బాధ్యత మీమీద వుందని ప్రతిసారీ చెబుతున్నాం . In the larger interest of the public .. దయచేసి మీరే ఆలోచించండి. ప్రతి బిల్లును కూడా మీరు హడావుడిగా ప్రవేశపెడుతున్నారు. ఎంతో ప్రధానమైన సమస్యల గురించి చర్చించడానికి హౌస్‌ను ఎక్స్‌టెండ్ చేయమన్నాం, సాయంత్రం పూట కూర్చుందామని చెప్పాం. దానికి కూడా ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు. హౌస్‌ను మూడు రోజులో, నాలుగు రోజులో లేక తొంభై రోజులో పెడితే సరిపోదు, ప్రొద్దున, సాయంత్రం కూర్చున్నా ప్రధానమైన అంశాలు చర్చకు రావడం లేదు. మేము అసెంబ్లీ పని దినాలను పొడిగించమని, పెంచమని కోరడానికి కారణం అదే . Mr. Krishna Yadav, you are very active since you have lost your job and now, you are at liberty. మీరు ఇప్పుడు వేస్తున్న టిఓటి వల్ల కామన్ మేన్ మీద భారం పడుతుంది కాబట్టి, మంత్రిగారు మంచి వ్యక్తి కాబట్టి ఈ విషయాన్ని ఆలోచించి, ప్రస్తుతానికి ఈ బిల్లును పెండింగులో పెట్టి, పబ్లిక్ ఇంట్రెస్ట్‌ను సేఫ్‌గార్డు చేసే విధంగా చర్యలు తీసుకుని, మరెప్పుడైనా దీన్ని ప్రవేశపెట్టాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇది టర్నోవర్ ట్యాక్స్ స్థిరీకరణ, నిర్ధారణకు సంబంధించిన బిల్లు అని మంత్రిగారు చెబుతున్నారు. డీలర్ మీద తప్ప వినియోగదారునికి అసలు భారం వుండనే వుండదని, కన్జ్యూమర్‌కు అసలు సంబంధం లేదని గౌరవ సోదరీమణి, మాజీ మంత్రివర్యులు చెప్పారు. ప్రజల మీద భారం వేయలేదని మీరంటున్నారు. డీలర్, మాన్యుఫ్యాక్చరర్ మీద పన్ను వేస్తే వాళ్లు తమకున్నటువంటి ఆస్తులను అమ్మి ప్రభుత్వానికి పన్ను రూపేణా కడతారా? తెలియక అడుగుతున్నాను అధ్యక్షా, తెలిస్తే అడుగుతానా? డీలర్స్, మాన్యుఫ్యాక్చరర్స్ ఏవిధమైన ట్రాన్‌జాక్షన్స్ చేస్తున్నారో, టిఓటి నుంచి మినహాయింపు పొందడానికి ఎటువంటి తంతులు చేస్తున్నారో ఈ మైకు ద్వారా చెప్పకూడదు. మంత్రిగారు పోలీసు ఆఫీసర్‌గా పని చేశారు కాబట్టి ఈ విషయాలన్నీ ఆయనకు బాగా తెలుసు . మీకు ఇప్పుడున్న పద్ధతుల్లోనే బాగా ఎఫెక్టివ్‌గా పని చేస్తే ప్రభుత్వానికి రావలసిన వేలకోట్ల రూపాయల ట్యాక్సును వసూలు చేసుకోవచ్చు . ప్రభుత్వానికి బకాయి పడిన పన్నులు కొన్ని వేల కోట్ల రూపాయలుంటుంది. నేను అడిగేదేమంటే, మీరు ఈ డీలర్స్, మాన్యుఫ్యాక్చరర్స్ విషయంలో ఉదారవాదంతో వ్యవహరిస్తున్నారా? లేదా? ఆవిధంగా మీరు వ్యవహరించకుంటే పన్నులకు సంబంధించి వేల కోట్ల రూపాయల బకాయిలు ఎలా వుంటాయి? నేను ఒక నాలుగువేలు బకాయి వుంటేనే, విద్యుత్ ఆఫీసర్ ఫోన్ చేసి కట్టమంటారు, మరి వీరికి సంబంధించి ఏవిధంగా వేల కోట్ల రూపాయలు బకాయిలు వుంటున్నాయి? వాళ్లు ఏమి అమ్మి కడతారో చెప్పండి.

శ్రీ కె. విజయరామారావుః అధ్యక్షా, ఆడిట్ సర్టిఫికేట్ గురించి గౌరవ సభ్యులు నాగేందర్‌గారు చెప్పారు. Audit certificate is not a burden. ఐ.టి. యాక్ట్‌లో కూడా కూడా ఈ ఆడిట్ సర్టిఫికేట్ కోసం ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. సేల్స్‌ట్యాక్స్ విషయంలో కూడా ఆదే విధంగా చేస్తున్నారు. The same auditor can represent. నిజానికి ఇది పన్నుల నియంత్రణ కోసం ఉద్దేశించబడింది. ఆడిట్ సర్టిఫికేటును నూటికి నూరు శాతం బ్లైండుగా మనం ఒప్పుకుంటామని కాదు. ఒక క్వాలిఫైడ్ ఆడిటర్ ఇచ్చిన సర్టిఫికేటును యాక్సెప్ట్ చేస్తాం . ఉదాహరణకు ఒక క్వాలిఫైడ్ డాక్టర్ ట్రీట్‌మెంటు చేసినపుడు, ఏదైనా పొరపాటు చేస్తే మనం అతన్ని **sue** చేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి క్వాలిఫైడ్ ఆడిటర్ సర్టిఫికేట్ మీద కొంత రిలయన్స్ వుంటుంది. బిల్డింగ్ నిర్మాణ విషయంలో కూడా ఆర్కిటెక్ట్ గాని బిల్డర్ గాని డిజైన్ చేస్తారు, అయితే వాళ్లు చేసిందాన్ని నూటికి నూరు శాతం ఆమోదించాలని ఎక్కడా లేదు. ఆడిట్ సర్టిఫికేటును కూడా వెరిఫై చేయడం జరుగుతుంది. ఇది ఎవ్వరికీ బర్డెన్ కాదని మనవి చేస్తున్నాను.

ఈరోజు తీసుకొస్తున్న అమెండుమెంటు గురించి నరసింహయ్య గారికి మరీమరీ చెబుతున్నాను. పన్ను ఎగవేతకు సంబంధించి చర్యలు తీసుకోవడానికే ఈ బిల్లు అని మనవి చేస్తున్నాను. పన్ను ఎగేయడం లేదు, కరప్షన్ లేదు, పన్నుల బకాయిలు లేవని నేను చెప్పడం లేదు. ఇవన్నీ తగ్గించడానికి ఈరోజు చర్యలు తీసుకుంటున్నాం . చర్యలు తీసుకోవడం వల్ల

ఈరోజు రూ.8300కోట్లు కమర్షియల్ ట్యాక్స్ ద్వారా వస్తోంది. 8శాతం గ్రోత్ రెవెన్యూలో వుంది. ఎప్పటికపుడు లూప్‌హోల్స్‌ను ప్లగ్ చేసుకుంటూ వెళుతున్నాం . అందులో భాగంగా కొన్ని మార్పులు తీసుకొస్తున్నాం తప్ప ప్రజల మీద భారం వేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవి చేస్తూ, ఈ బిల్లును యునానిమస్‌గా పాస్ చేయాలని మరొకసారి గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం) ః అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం చెప్పారు. కన్స్యూమర్స్ మీద భారం పడదనే మాట చెప్పారు. గతంలో అడ్మినిస్టర్డ్ ప్రైస్ ను రెయిజ్ చేసినపుడు, అయ్యా, రేట్లు ఎక్కువ చేశారని చెప్పాం. అప్పుడూ వినిపించుకోలేదు. ఇప్పుడు ఏమంటున్నారంటే, కన్స్యూమర్స్ నుంచి కాదు , ట్రేడర్స్‌నుంచి రెండు శాతం పెట్రోలియం ఉత్పత్తుల మీద, ఒక శాతం మోటారు వెహికల్స్ మీద టిఓటి వసూలు చేస్తున్నామని చెబుతున్నారు. మొదట రేట్ల పెంపును ఆపలేదు, ఇప్పుడేమో వాళ్ల మార్జిన్ మీద ఎక్కువగా 2శాతం వసూలు చేస్తున్నామని అంటున్నారు. అసలు మీకు ప్రజల సంక్షేమం, వారి బాగోగుల పట్ల నిజంగా మీకు చిత్తశుద్ధి వుంటే, ఇప్పుడు ట్రేడర్స్ మీద వేస్తున్న 1,2శాతం పన్నును తగ్గించండి, ఎలాగూ వాళ్లు చివరికి కన్స్యూమర్ మీద వేస్తారు గనుక. That is the real contribution by this Government. Otherwise, you are delaying, increasing it and coming back and again, you want to increase the tax. రెండవదేమంటే, ఈ 1,2శాతం ట్యాక్స్ వసూలు మొదలైన తర్వాత, రాష్ట్రానికి ఈ ట్యాక్స్ రూపేనా ఎంత వస్తుందనే విషయం చెప్పడం లేదు. అది ఒకసారి చెబితే, ఏమేరకు ప్రైస్ ఇన్‌క్రీజ్ చేశారో జనం తెలుసుకుంటారు.

శ్రీ కె. విజయరామారావుః అధ్యక్షా, ఇందులో dilly-dally ఏమీ లేదు. On the floor of the House I am declaring that turnover tax is a tax on the dealer.

SRI D. NAGENDER: Sir, I want to seek a small clarification. I am sorry to say. How can you expect a dealer to bear this turnover tax? సీనియర్ ఆఫీసర్‌గా పని చేసిన మీరు దీన్ని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. No dealer will bear this tax. అల్టిమేట్‌గా ఈ టిఓటి కన్స్యూమర్ మీద పడుతుంది. It is not correct. You are senior and intellectual person. మేమే పనికి రాని వాళ్లం . ఏ ట్రేడర్ కూడా మనం వేసే ట్యాక్స్‌లను బేర్ చేయడు.
రా.7.20

మనం టాక్సులను 2 శాతం, 3 శాతం డీలరు దగ్గర నుండి తీసుకుంటామంటున్నారు. This is an important thing. How can you expect that a dealer will bear this tax? Never in the history there is an example that a dealer has borne a tax.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః డీలరు ఒక్కొక్క నెలకు సంవత్సరాకి ఒక ఇల్లు కాని ఒక పొలం కాని అమ్మి టాక్సు కడతాడని అనుకుంటున్నారు. ఆయనగారి అమాయకత్వానికి నవ్వాలో, ఏడ్వాలో తెలియని పరిస్థితి. వారెక్కడి నుండి పన్ను కడతారు? జనం దగ్గర నుండి తీసుకొని కట్టాలి తప్ప, వేరొకటి కాదు. ఇది ఏ విధంగాను సమర్థనీయం కాదు. మీకొచ్చే ఆదాయం తగ్గించుకోండి. ప్రజల మీద భారం పడుతుంది. ఇదొక్కటి ఆపండి. ఈ రెండు శాతం, ఒక్క శాతం టర్నోవర్ టాక్సు వల్ల డీలర్ల వద్ద నుండి ఎంత ఆదాయం వస్తుందనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.విజయ రామారావుః మనకు టర్నోవర్ టాక్సు వల్ల నెలకు రు. 20 కోట్లు వస్తుంది. అంటే సంవత్సరాకి రు.240కోట్లు. This will not be passed on to any person in the State of Andhra Pradesజ. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఎక్కడి నుండి వస్తుందని అడిగారు. ఆయిల్ కంపెనీల నుండి కడుతున్నారు. They will bear from their surpluట ఇదిఁన రాష్ట్రంలో మొట్టమొదటి సారి కాదు. మిగతా రాష్ట్రాలలో ఇది అమలులో ఉంది. The manufacturers and

the dealers will share the burden. No part of it is passed on to the consumer. వారు నా అమాయకత్వం అంటున్నారు. అమాయకత్వమైనా ప్రజల మీద పడడం లేదు. కాబట్టి అంగీకరించాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః తమిళనాడులో ఇలా జరుగుతుందంటున్నారు. తమిళనాడు ప్రకారం చేస్తున్నామని అంటున్నారు. తమిళనాడులో పెట్రోలియం మీద మనతో పోలిస్తే తక్కువ సేల్స్‌టాక్సు ఉంది. అంటే ఇక్కడ కూడా తగ్గిస్తారా?

శ్రీ కె.విజయ రామారావుః అది కాదు. టాక్స్ స్ట్రక్చర్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. We are not the highest. పెట్రోలియం వివరాలు కూడా ఇస్తాను. అంతకు ముందు తమిళనాడులో ఉన్న టాక్స్ రేట్ల కంటే ఎక్కువగా ఉందని చెప్పడం లేదు. ఒక డీజిల్‌లో ఎక్కువ ఉండవచ్చు. కాని మిగతా వాటిలో లేదు. ఇక్కడ నేను కాటగారికల్‌గా ఇన్‌ఫార్మ్ చేశాను. ఏ సోర్సు నుండి మీట్ అవుతున్నామనేది తెలియచేస్తున్నాను. We are not the highest tax imposing State in the country. కొన్ని చోట్ల ఎక్కువ ఉంది. We are not the highest. In every respect we are not the highest. వివరాలు కూడా చదువుతాను so that you do not have any doubt and I hope that you will co-operate to pass the Bill. ఆంధ్రప్రదేశ్ డీజిల్‌పై 19.33 శాతం ఉంది. తమిళనాడులో 21 శాతం మన కంటే ఎక్కువ ఉంది. మహారాష్ట్రలో 31 శాతం ఉంది. కర్నాటకలో డీజిల్ 20.5 శాతం ఉంది. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం ఎక్కువ కాదు. పెట్రోలియంలో మనం ఎక్కువ ఉన్నాము. వారు రెండు శాతం తక్కువ ఉన్నారు. We are not the highest except perhaps in Petrol. కాబట్టి ఆ వివరాలు ఇచ్చాను. కాబట్టి ప్రజల మీద భారం పడదని చెబుతున్నాను. ధరల నియంత్రణ కోసం కొన్ని కొన్ని మార్పులు చేశామని తెలియ చేస్తున్నాను. సిక్ ఇండస్ట్రీస్‌కు రాయితీ కల్పించారు. దయచేసి దీనిని అంగీకరించి ఏకగ్రీవంగా పాస్‌చేయాలని కోరుతున్నాం

CHAIRMAN:Thequestion is:

"That this House disapproves heAndhra Pradesh General Sales Tax (Amendment)

:

"That this House disapproves heAndhra Pradesh General Sales Tax (Amendment)

"That this House disapproves heAndhra Pradesh General Sales Tax (Amendment) Ordinance, 2001 (A.P. Ordinance No.9 of 2001) promulgated by the Governor on 30th November, 2001."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2001 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 6 were added to the Bill.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః దీనిలో చిన్న సజెషన్. 1994లో ఈ రాష్ట్రంలో కేవలం 2,300 సేల్స్ టాక్స్ కలెక్ట్ చేశామన్నారు. 2001 వచ్చేసరికి 8,600 అంటే నాలుగొందలు శాతం పెంచారు. ఇది న్యాయమా? రాష్ట్ర ప్రజలు అన్యాయం అయిపోతున్నారు. విపరీతమైన పన్నుల భారాన్ని మోయలేకపోతున్నారు. కనీసం విజయ రామారావుగారు వచ్చిన తరువాత తగ్గిస్తారనుకుంటే ఇంకా ఇబ్బంది పెడితే ఎలా? మీ స్పెషాలిటీ చూపించండి.

శ్రీ కె.విజయ రామారావుః రెండు వేల కోట్ల నుండి 8వేల కోట్ల వరకు అన్నారు. ఇందులో చాలా యాక్ట్సున్నాయి. జనరల్ సేల్స్ టాక్సు, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్సు, గ్రాస్ రెవిన్యూ మొదలైనవి ఉన్నాయి. వాటి నియంత్రణ చక్కగా చేపట్టి రేషనలైజ్ చేయడం జరిగింది. అందువల్ల మన ఆదాయం పెరిగింది కాని పన్నుల భారం వేయలేదని మరొక్క తెలియ చేస్తున్నాను.

CLAUSE 7

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

"That in Clause 7 of the Bill the following proviso shall be inserted after the second proviso to Section 21:

' Provided also further that the assessing authority shall refund the said amount of twelve and half per cent or twenty five per cent or fifty per cent of the difference of tax assessed by the assessing authority or revisional authority and the tax admitted and paid by the appellant, with simple interet calculated at the rate of 18% per annum if the refund is not made within 60 days from the date of receipt of the order passed under Section 19 or 21"

CHAIRMAN:Amendment moved. The question is:

CHAIRMAN:Amendment moved. The question is:

"That in Clause 7 of the Bill the following proviso shall be inserted after the second proviso to Section 21:

' Provided also further that the assessing authority shall refund the said amount of twelve and half per cent or twenty five per cent or fifty per cent of the difference of tax assessed by the assessing authority or revisional authority and the tax admitted and paid by the appellant, with simple interet calculated at the rate of 18% per annum if the refund is not made within 60 days from the date of receipt of the order passed under Section 19 or 21"

(Pause)

The motion was adopted and the amendment was carried.

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: Now the question is

CHAIRMAN: Now the question is

"That Clause 7 as amended do stand part of the Bill

(Pause)

The motion was adopted and Clause 7, as amended was added to the Bill.

CHAIRMAN: The question is:

"That Clause 3, Clauses 8 to 12, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, Clauses 8 to 12, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 2001 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Generl Sales Tax (Second Amendment) Bill, 2001 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 7.29 P.M to meet again at 8.30 A.M on Friday, the 28th December, 2001.)